RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



సంపుటి: 17 | సంచిక: 106 | శనివారం, 02 ఆగస్టు, 2025 | పేజీలు: 08 | వేల: 05/-

# నగరం నడిబొడ్డున సరోగసీ దందా

## అంగట్లో సరుకుగా అమ్మతనం

- హైదరాబాద్ టూ అహ్మదాబాద్
- పాత సామెత మూడు పువ్వులు ఆరు కాయలు
- కొత్త సామెత మూడు స్పెర్మ్ లు ఆరు అండాలు
- ఒక్కో క్వాలిటీ కి ఒక్కో రేటు
- అండానికి ఆసరాగా అడ్డా కూలీలు
- నో సెంటిమెంట్ ఓన్లీ అమౌంట్
- వీర్యానికి ఐదు వేలు అండానికి పది వేలు
- నెక్స్ట్ టార్గెట్ కాలేజీ యువత



హైదరాబాద్:

హైదరాబాద్ లో సరోగసి దందాలో సంచలన విషయాలు బహిర్గతం అవుతున్నాయి. ఇటీవల ఒకట్రెండు వెబ్సరీస్లో, సినిమాల్లో స్పెర్మ్ కలెక్షన్కు సంబంధించిన సీన్లు వెగటు పుట్టేలా ఉన్నా.. అవి పూర్తిగా బిజినెస్ మోడ్లో ఉన్నాయనేది వాస్త–వం. ఇందులో స్పెర్మ్ కోసం వారికి పోర్న్ వీడియోలు చూపించడం, అమ్మాయిలను ఎరగా వేసి వారి నుంచి కలెక్ట్ చేసి వాటిని ఒక కంటైనర్ లో పెట్టి స్టోర్ చేయడం వంటి దృశ్యాలు ఇలా కూడా చేస్తారా అనే రీతిలో ఉన్నప్పటికి ఈ తరహా దందా భాగ్యనగరంలోనే జరుగుతున్నదంటే ఆశ్చర్యపోనక్కర్లేదు.

మిగత 8 లో

## అనిల్ అంబానీకి షాక్

బిజినెస్ డెస్క్: రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) షాక్ ఇచ్చింది. 3 వేల కోట్ల లోన్ మోసం కేసుకు సంబంధించి ఇవాళ(శుక్రవారం) లుక్ అవుట్ నోటీస్ జారీ చేసింది. గురువారం నాడు విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తూ ఈడీ సమన్లు జారీ చేసింది. అనంతరం మరుసటి రోజే లుక్ అవుట్ నోటీసులు ఇచ్చింది. సాధారణంగా ఈడీ కేసు ఎదుర్కొంటున్న వ్యక్తులు దేశం విడిచిపోకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేస్తుంటారు. లుక్ అవుట్ నోటీసులు జారీ అయిన వ్యక్తులు దేశం విడిచిపోవటానికి అవకాశం ఉండదు. ఒకవేళ వారు దేశం విడిచి పారిపోవడానికి ప్రయత్నిస్తే.. ఎయిర్ పోర్టులు, సీ పోర్టులు, ఇతర మార్గాల దగ్గర వారిని గుర్తించి అదుపులోకి తీసుకుంటారు. కేసు విచారణ ఎలాంటి అంతరాయం లేకుండా సాఫీగా సాగడానికి లుక్ అవుట్ నోటీసులు ఉపయోగపడతాయి. లుక్ అవుట్ నోటీసులు జారీ అయిన నేపథ్యంలో అనిల్ అంబానీ దేశం విడిచిపోవడానికి లేకుండా పోయింది. ఆఖరికి ఎంత అర్జెంట్ బిజినెస్ పని మీద అయినా సరే.. బయటి దేశం వెళ్లాలంటే ఈడీ పర్మిషన్ కావాల్సిందే.

## దూకుడు పెంచిన ఏసీబీ

- లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఆర్ఐ..
- తెలంగాణలో అవినీతి నిరోధక శాఖాధికారులు దూకుడు పెంచారు.
- మహబూబ్‌నగర్ జిల్లాలో ఆర్ఐ బాలసుబ్రమణ్యం రూ.4,000 లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు.
- కళ్యాణలక్ష్మి పథకం కోసం లంచం అడిగినట్టు ఫిర్యాదు అందింది.
- జులైలో 22 కేసులు నమోదు కాగా.. రూ.5.75 లక్షల నగదు, రూ.11.5 కోట్ల ఆస్తులు గుర్తించారు. అవినీతిపై ఫిర్యాదు చేయడానికి 1064 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని ఏసీబీ అధికారులు ప్రజలకు సూచించారు.
- ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.




## ఖాళీ కుర్చీల ఫొటోలు పెట్టి అటెండెన్స్

- ప్రభుత్వ ఉద్యోగుల హాజరు కోసం కొత్త టెక్నాలజీలు వచ్చినా మోసాలు ఆగడం లేదు.
- జగిత్యాల జిల్లాలో ఒక పంచాయతీ కార్యదర్శి ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఫోటోతోనే హాజరు వేసుకున్నాడు.
- అధికారులు తనిఖీ చేయగా విషయం బయటపడటంతో సస్పెండ్ చేశారు.
- ఇంకా చాలా మంది ఉద్యోగులు ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారని తేలింది.
- ఈ వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.
- మరి కొందరు ఖాళీ కుర్చీలను పెట్టి హాజరు వేసుకుంటున్నట్లు గుర్తించామని అధికారులు తెలిపారు.

## డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీకి ముహూర్తం ఖరారు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు
ఇది నిరంతర ప్రక్రియ అని మంత్రి తెలిపారు.
ఎప్పుడైన మీ సేవా కేంద్రంలో కొత్త సభ్యులను యాడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు.
అంతే కాకుండా.. డబుల్ బెడ్రూం ఇళ్ల ప్రారంభం శ్రావణ మాసంలో మొదలు పెడతామని తెలిపారు.
దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.



## గ్రేటర్ వరంగల్ పరిధిలో కొత్త పార్కులు




- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి.
- ఈ నేపథ్యంలో వరద నీరు వృథాగా పోకుండా అధికారులు చర్యలు చేపట్టారు.
- ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

# చర్చకు రండి



- బీఆర్ఎస్ నేతలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఓపెన్ ఛాలెంజ్
- తెలంగాణలో ఇప్పుడు రేషన్ కార్డుల పండుగ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.
- రేషన్ కార్డులు రాని పేదలు దరఖాస్తు చేసుకుంటే పార్టీలకు అతీతంగా అందజేస్తామని స్పష్టం చేశారు.
- హైదరాబాద్‌లో రోడ్లు, విద్యుత్, ఇతర సమస్యలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

హైదరాబాద్: తెలంగాణలో ఇప్పుడు రేషన్ కార్డుల పండుగ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. గ్రెస్ ప్రభుత్వంలో ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఉచిత బస్సులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని సంతోషం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ 3,500 ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొత్తగా 5500 రేషన్ కార్డులు ఇస్తున్నామని నొక్కిచెప్పారు. ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు మంత్రి పొన్నం ప్రభాకర్. రేషన్ కార్డుల్లో అర్హులు ఉంటే లబ్ధిదారులందరికీ అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. రేషన్ కార్డుల్లో 2,30,000 మంది నూతన పేర్లు చేర్చామని చెప్పుకొచ్చారు.

# నవేగూడ లో పోలీస్ మిత్ర అవగాహన కార్యక్రమం



వాంకిడి ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):- వాంకిడి మండలం లోని నవేగూడ లో "పోలీస్ మిత్ర" కార్యక్రమం లో భాగంగా యువకులకు ఎస్సై ప్రశాంత్ అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ..నేటి యువత గంజాయి, గుట్కాలు, మద్యపానం మరియు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు బానిసై బంగారం లాంటి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, వాహ దరులందరు రోడ్డు నియమ నిబంధనలు పాటించి,ద్విచక్ర వాహనాన్ని నడిపే టప్పుడు శిరస్త్రాణం ధరించాలని, సరైన పత్రాలు కలిగి ఉండాలని ఎస్సై ప్రశాంత్ సూచించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది తో పాటు గ్రామ పెద్దలు, యువకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలి



జన్నారం బోజనపు సురేందర్ ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక): ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామ కార్యదర్శి శ్రీనివాసు నాయక్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామంలోని పలు కాలనీలలో పర్యటించి ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఇళ్ల పరిసరాలలో నీటి గుంతలు ఏర్పడి దోమలు పెరిగే అవకాశం ఉందన్నారు. సీజనల్ వ్యాధులపై అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు మరింత చేరువగా సఖి





జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 1 జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కె వెంకట మల్లిక సుబ్రమణ్య శర్మ సఖి కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొన్నారు. వన్ సెంటర్ సఖి ఆపదలో ఉన్న మహిళను అన్నివిధాలా ఆదుకునే చోటు. గృహహింస,వేధింపులు, దాడులు, ప్రమాదాలకు గురైన మహిళలకు తక్షణవైద్యం,న్యాయ, ఆర్థికసాయం అందించే కేంద్రం. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ఈ కేంద్రాలను మహిళలకు మరింత చేరువ చేసే దిశగా రాష్ట్ర మహిళాభివృద్ధి,శిశు సంక్షేమశాఖ కసరత్తు చేస్తోంది అని వివరించారు. అలాగే మహిళలకు ఉన్న చట్టాల మీద అవగాహన కలిపించారు. మహిళలపై దాడులు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ కేంద్రం ద్వారా అందించే సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ న్యాయవాదులు కె.చంద్ర మోహన్, పి.సతీష్,ఆర్.విజయ్ కృష్ణ,సిఎచ్ అనురాధ డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ సూపరింటెండెంట్ వెంకన్న సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసుపత్రికి అవసరమైన మందులను ప్రభుత్వం సరఫరా చేసింది



జన్నారం బోజనపు సురేందర్ ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక) జన్నారం ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన మందులను ప్రభుత్వం సరఫరా చేసింది. జన్నారం ప్రభుత్వాసుపత్రి 4 జిల్లాలకు వెళ్లే ప్రధాన సరిహద్దులో ఉంది. దీంతో ప్రభుత్వాసుపత్రికి వివిధ మండలాల నుండి ప్రజలు, రోగులు వస్తుంటారు. దీంతో ఆస్పత్రిలో ఓపి సంఖ్య కూడా పెరిగింది. ఆస్పత్రిలో రోగులకు పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేస్తామని వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ తెలిపారు. ఇండెంట్ ప్రకారం ఆసుపత్రికి నూతన మందులు వచ్చాయని ఆమె తెలిపారు.

# ఇచ్చోడ..లో నాక బంధి...

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -01ఆగస్టు :- ఆదిలాబాద్ జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం ఇచ్చోడ మండల కేంద్రంలోని సిరిచెల్మ చౌరస్తాలో స్తానిక పోలీ సులు నాలుగు దిక్కులు (నాక బంధి) నిర్వహించారు. ద్విచక్ర వాహనాలను క్షుణంగా తనిఖీలు చేపట్టారు. ధృవీకరణ పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమాన విధించారు. నంబర్ ప్లేట్ లేని 14 వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించినట్లు ఎస్సై పురుషోత్తం తెలిపారు.

# సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న బోయినిపల్లి మండలం.



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,ఆగస్టు 01) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం గ్రామాల వారిగా చూసుకుంటే అభివృద్ధి పనులు ఎక్కడ కనబడడం లేదు. మరి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ఎన్నికల ముందు అభివృద్ధి పనులు చేపడతానని చెప్పి అధికారంలోకి వచ్చి రేపో, మా పో రెండు సంవత్సరాలు పూర్తి కావడానికి వస్తుంది. మరి ఇప్పటివరకు మండల కేంద్రంలో గాని, గ్రామాల వారిగా సిమెంట్ రోడ్లు, ఇతర సమస్యలు,చూసుకుంటే నూతన బ్రిడ్జిల నిర్మాణంలో గాని, రోడ్ల దుస్థితి గాని, చాలా అధ్వానంగా తయారయ్యాయి. అలాగే మండలంలో అతి ముఖ్యమైన చౌరస్తా పాయింట్ కొదురుపాక రౌండప్ బోర్డ్ చూసుకుంటే సుందరీకరణ నిర్మాణం పనులు,చేపట్టడంలోగాని, మహిళలకు కొదురుపాక, వెంకట్రావుపల్లి, చౌరస్తాల వద్ద బస్సు షెల్టర్ ఏర్పాటు చేయడంలో గాని పూర్తిగా అభివృద్ధి పనుల విషయంలో చాలా అశ్రద్ధ వహిస్తున్నారు. ఇప్పటికైనా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అభివృద్ధి విషయంలో దూకుడు పెంచి ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు చేపట్టాలని,పత్రిక ముఖంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురుజాల శ్రీధర్ విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ



తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ 1 ఆగస్టు 2025 మండల పరిధిలో సామూహిక భవనంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఈరోజు మధ్యాహ్నం చేపట్టారు. తాసిల్దార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెగా రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో 10 సంవత్సరాల పాటు పాలన అందించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు 10 లక్షలు, ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుండి పది లక్షల వరకు పెంచడం, ధరణి ఎత్తివేసి దాని స్థానంలో భూభారతి తీసుకురావడం, కులగనన కార్యక్రమం, ఎస్సీ వర్గీకరణ కార్యక్రమం, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ, నేడు రేషన్ కార్డు లేనటువంటి కుటుంబాలకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ, శ్రీరంగాపూర్ మండలంలో 345 కొత్త రేషన్ కార్డులు, అలాగే 2150 కుటుంబాలకు వారి యొక్క పిల్లలను వారి రేషన్ కార్డులో స్థానం కల్పించడం జరిగింది అని వారన్నారు. అలాగే బీసీ కుల గణన కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది, ఈనెల నాలుగో తేదీ నుండి ఏడో తేదీ వరకు ఢిల్లీలో కులగనున్న సాధించే కార్యక్రమాలను చేపట్టబోతున్నాము అని తెలియజేశారు. తెలంగాణలో ఉండే బిజెపి నాయకులు బిఆర్ఎస్ నాయకులు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే, ఈ కార్యక్రమానికి ఢిల్లీకి వచ్చి బీసీలకు అండగా ఉండాల్సిందిగా కోరారు. లేదంటే బీసీలు మిమ్ములను క్షమించరని తెలిపారు. కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా, కలెక్టర్ చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డులను జారీ చేశారు. తదుపరి కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులకు ఎమ్మెల్యే భోజనాలు వడ్డించడం జరిగింది. విశిష్ట అతిథిగా ఆదర్శ సురభి జిల్లా కలెక్టర్, డిసిసి ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ యాదవ్, పెబ్బేరు మండల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల నాయకులు వాయిద్దీన్, నరేందర్ రెడ్డి, శ్రీరంగాపూర్ పట్టణ అధ్యక్షులు కుమ్మరి గోవిందు, ఆర్డిఓ, ఎమ్మార్వో, ఎంపీడీవో, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# నాయి బ్రాహ్మణుల మరిపెడ నూతన కమిటీ ఎన్నిక

**– నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మునేష్, రమేష్**

**– మరిపెడ పట్టణ నూతన కమిటీ ఎన్నిక**





డోర్నకల్ ఆగస్టు 01(తెలంగాణ పత్రిక) నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేస్తామని, ఏళ్ల తరబడి వారు పడుతున్న సమస్యల సాధన దిశగా పని చేస్తామని మరిపెడ పట్టణ శ్రీరామ నాయిబ్రాహ్మణ నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిడాల మునేష్, ఉప్పల రమేష్ అన్నారు. శుక్రవారం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఉప్పల సోమయ్య, ఉప్పల సత్యంల ఆధ్వర్యంలో మరిపెడ పట్టణ నూతన కమిటీని మునిసిపాలిటీ కేంద్రంలోని రామాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఈ ఎన్నికలో గౌరవ అధ్యక్షుడిగా గుడిమల్ల యాదగిరి, అధ్యక్షుడిగా మామిడాల మునేష్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పల రమేష్, కోశాధికారి నాగవెల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ఉల్లందుల యుగంధర్, సహాయకార్యదర్శులు ఉప్పల మహేష్, ఉబ్బనపల్లి నవీన్, సభ్యులు మామిడాల వెంకన్న, గుడిమల్ల మల్లేషం, ఉల్లేందుల సతీష్, కుమ్మరికుంట్ల యాకయ్య, ఉప్పల రామకృష్ణ లను ఎన్నుకోవటం జరిగింది. తమపై నమ్మకం ఉంచి తమను ఎన్నుకున్న సభ్యులకు, తమ ఎన్నికకు సహకరించిన నాయి బ్రాహ్మణ మండల కమిటీ బాధ్యులకు అధ్యక్ష, కార్యదర్శులు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పలమల్లు, సునీల్, నవీన్, గడ్డం నరేష్, అభిరాం, యాకయ్య, పాపులు, శ్రీను, రాములు, మల్లేషం, తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన నందివాడ సీతారాం



వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,01 (తెలంగాణ పత్రిక): మెదక్ జిల్లా వెల్దుర్తి మండల విద్యాధికారిగా నందివాడ సీతారాం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంఈఓ గా విధులు నిర్వహించిన యాదగిరి పదవి విరమణ పొందగా, కుక్కునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న నందివాడ సీతారాం కు ఎంఈఓ గా ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కృషి చేస్తానని ఎంఈఓ తెలిపారు. విద్యార్థులకు సరైన విద్యా బోధన అందించేందుకు కృషి చేస్తామన్నారు

# మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గానికి సన్మానం

**– ముదిరాజ్ లు ఐక్యంగా పోరాడాలి**



ముస్తాబాద్ ఆగస్టు 01(తెలంగాణ పత్రిక ) ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గానికి పెద్దమ్మ ఆలయం వద్ద సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించి మెమంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ సభ్యులు మాట్లాడుతూ ముదిరాజులు ఐక్యంగా ఉండాలని అన్నిట్లో పేరు ప్రఖ్యాతలు పొందాలని అన్నారు. స్థానిక ఎన్నికల్లో కూడా ముదిరాజుల కలిసి కట్టుగా ఉండి సత్తా చాటాలి అని అన్నారు. పార్టీలు వేరైనా ముదిరాజ్ సంక్షేమం గురించి అందరూ పోరాడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పిట్ల విట్టల్ ఉపాధ్యక్షులు కంచం నరసింహులు,జింక మల్లేశం,ఈర్ల విద్యాధర్,గాడిచర్ల రామచంద్రం,ప్రధాన కార్యదర్శి జింక పవన్,జెల్లా శ్రీకాంత్,సహాయ కార్యదర్శి జాల బిక్షపతి,నిమ్మల రాములు,గీస బిక్షపతి,సోమరిపేట నర్సింలు,కోశాధికారి బోయిని గంగాధర్,సంఘం నాయకులు మాజి మండల అధ్యక్షులు పిట్ల రాంగోపాల్ గజ్జల రాజు మాజీ ఎంపీటీసీ గాడిచర్ల దేవయ్య ముదిరాజ్ సంక్షేమ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్న బహు సాటే జయంతి వేడుకలు



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 1. కోటగిరి మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణ ప్రాంతంలో అన్నబావు సాటే 105 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జెండాను మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు హస్తుల శ్రీకాంత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోచిరాం మాట్లాడుతూ.... 1920 ఆగస్టు 1న మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లా వాటేగావ్ గ్రామ మంతంగి సమాజంకు చెందిన వాలు బాయ్ బాబురావు సాటేకు జన్మనిచ్చారని తెలిపారు. ఆయన గొప్ప కవి రచయితగా లో షాహిర్ గా పేరు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేని సాయిలు హస్తుల విజయ్ నాయకులు కన్నం సాయిలు పేగులాలయ్య లాలయ్య శంకర్ యాదవ్ సంజీవ్ గంగారం పోశెట్టి శ్రీకాంత్ సాయిలు రాజు తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మహారాజులకు కృతజ్ఞతలు

**– అంబేద్కర్ పూలే మహాజన సంఘం జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న**



డోర్నకల్ ఆగస్టు 01 (తెలంగాణ పత్రిక) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, యుపీఎస్ స్కూల్ లో , ప్రైమరీ స్కూల్ లలో, మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని, ప్రైమరీ స్కూల్ లలో, విద్యార్థిని ,విద్యార్థులు, 270 మందికి, అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న , విద్యార్థిని, విద్యార్థులకు, నోట్ బుక్స్ పెన్నులు, పెన్సిల్స్, పంపిణీ చేసినట్లు తెలిపారు, జిల్లా అధ్యక్షులు, చింత వెంకన్న మాట్లాడుతూ, విద్యార్థిని, విద్యార్థులు, 270, మందికి , నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ , పంపిణీ కార్యక్రమానికి సహకరించిన, మనసున్న మహారాజులకు, అంబేద్కర్ పూలే మహాజన సంఘం, కు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాని. అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న, అన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవం గ్రామాలలో జరపండి



డోర్నకల్ ఆగస్టు 01 (తెలంగాణ పత్రిక) ఆగస్టు9ప్రపంచ ఆదివాసీ దినోత్సవం గ్రామాలలో జరపాలని ఈ సందర్భంగా జిల్లాలో గ్రామ గ్రామాన సభలు సమావేశాలు ప్రదర్శనలు జరపాలని కోరుతూ ఈరోజు జిల్లా కేంద్రంలో గల సిపిఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ ఆఫీసు లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. సిపిఐ(ఎంఎల్) న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 9న ఆదివాసీ దినోత్సవం జరుపాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చింది, పేరుకి మాత్రం ఆదివాసీ దినోత్సవం జరుపాలని,ఆదివాసీలకు అన్నిరకాలుగా అండగా ఉంటున్నామని ప్రగల్భాలు పలుకుతున్న పాలకులు ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఈదేశానికి మూలవాసులైన ఆదివాసీలసాంప్రదాయాలు,సంస్కృతులు వేరుగా ఉంటాయి. వేల సంవత్సరాలుగా అడవులలో భయంకరమైన క్రూర మృగాల మధ్యన జీవనం సాగిస్తు కొండలలో,కోణలలో పోడు వ్యవసాయం చేసుకుంటూ అడవి బిడ్డలుగా జీవిస్తున్న ఆదివాసీలను అడవులనుండి వెళ్లగొట్టే కుట్రలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతంలో 46రకాలకు పైగా ఖనిజ సంపదలు ఉన్నాయి,ఈ ఖనిజ సంపదను బడావ్యాపారాస్తులకు,కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసం అడవులనుండి వెళ్ళగొట్టే కుట్రలు చేస్తుంది. అందులో భాగంగానే ఆదివాసీలకు అండగా ఉన్న విప్లవకారుల ను నక్సలైట్ల పేరుతో భూటకపు ఎన్ కౌంటర్ లో పాలక వర్గాలు కాల్చి చంపుతున్నారని అన్నారు. అందుకే ఆదివాసీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ,ఆదివాసీల హక్కుల రక్షణకై ఆదివాసీల ఐఖ్యంగా ఉద్యమించాలని,అందులో భాగంగానే ఆగస్టు1నుండి9వరకు జిల్లాలో గ్రామ గ్రామాన సభలు సమావేశాలు ప్రదర్శనలు జరపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐయాఫ్ టియు )రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె. మదార్. (ఐయాఫ్ టియు )జిల్లా నాయకులు కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి.సట్ల యాకయ్య.(ఏఐకెఎమ్ఎస్) నాయకులు బాలు,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



కామారెడ్డి ఆగస్టు 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం భారత కమ్యూనిస్టు పార్టీ . సిపిఐ మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సబ్ అధ్యక్షతనగా ఎందేవయ్య వహించగా. %ట% సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్ సిపిఐ సహాయ కార్యదర్శి పి బాలరాజ్ హాజరు కావడం జరిగింది. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను బిజెపి ప్రభుత్వము 12 సంవత్సరాలుగా పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు దగ్గరవుతున్న ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందని వారన్నారు కేంద్ర ప్రభుత్వము నల్ల చట్టాలతో స్వామినాథ కమిటీని కూడా సిఫార్సును అమలు చేయకుండా 44 చట్టాలను నాలుగు చట్టాలు కుదింపజేయడం దాంట్లో వ్యవసారంగాన్ని చేర్చడం కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయంగాను అప్పజెప్పడానికి ముందడుగు వేస్తుందని వారన్నారు ఇప్పటికైనా మాచిరెడ్డి మండలం కేంద్రంలో రైతులు కార్మికులు నిరుపేదలు ఉన్నటువంటి మండలాన్ని రైతులు సాగు చేసుకుంటున్నా అడవు భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని తప్పుడు పడ్డదాని సరి చేసి ఇవ్వాలని అట్లాగే నిరుపేదలకు భూమి ఇందిరమ్మ ఇండ్లు భూమి కలిగిన వారికి ఐదు లక్షల రూపాయలు షాదీముఖ ముబారక్ కళ్యాణ లక్ష్మి రేషన్ కార్డులు పింఛన్లు ఇవ్వాలని కానీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను గత పది సంవత్సరాలుగా నిరుపేదలకు ఎలాంటి పథకాలు ఇవ్వకుండా గత ప్రభుత్వము కేవలం వారి కార్యకర్తలకే ఇవ్వడం జరిగిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము ప్రజల సంక్షేమ ధ్యేయంగా అందరికీ అందేలాగా చూడాలని వారన్నారు అదేవిధంగా ఈనెల 6 ఆరో తేదీ కామారెడ్డి మున్నూరు కాపు సంఘం లో సిపిఐ జిల్లా 3 వ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నందున ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూ నంనేని సాంబశివరావు కొత్తగూడెం ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కామారెడ్డి జిల్లా ఇన్చార్జి పశ్య పద్మ గారు. సిపిఐ కామారెడ్డి సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది. వి ఎల్ నరసింహారెడ్డి గారు హాజరవుతారు కావున మండల సంబంధించిన సిపిఐ మరియు ప్రజా సంఘాల కార్మిక సంఘాల కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. బాలరాజ్ సిపిఐ మండల కార్యదర్శి ఎం దేవయ్య బి గంగాధర్ ఏ. భూమయ్య దేవరాజు ఎం రమేష్ అహ్మద్ ఖాన్ ఎల్లయ్య జి కృష్ణ కే మల్లేష్. సిపిఐ మార్చి రెడ్డి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# దేవాలయ అభివృద్ధికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విరాళం



ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– కల్వకుర్తి: గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాలు గ్రామ చరిత్రకు ఆనవాలుగా ఉంటాయని అట్టి దేవాలయాలు అభివృద్ధి చెందితేనే గ్రామంలో శాంతి మానసిక ప్రశాంతత పెంపొందుతుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధికి ధనవంతుడు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని చెప్పారు. వెల్దండ మండలం కుందారం తండా శ్రీ వీరాంజనేయస్వామి విగ్రహప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమానికి సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి గురువారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆలయాలు అభివృద్ధి చెందితేనే ఆధ్యాత్మికత పునఃజన్మిస్తుందని, కుందారం తండా దేవాలయ అభివృద్ధికి గత పర్యటనలో రూ. 2,50, 000 విరాళం ఇస్తానని చెప్పిన మాట ప్రకారం మొదటి విడతగా ఒక లక్ష రూపాయల చెక్ ను ఆలయ నిర్వాహకులకు అందజేశారు. అదేవిధంగా దేవాలయ నిర్మాణం పూర్తి చేసుకొని విగ్రహప్రతిష్ఠాన చేస్తున్న సందర్భంగా, రెండో విడతగా ఒక లక్ష యాభై వేల రూపాయల చెక్ ను దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. శ్రీ వీరాంజనేయ స్వామి ఆశీస్సులతో కుందారం తండా ప్రజలందరు పాడిపంటలతో సుఖసంతోషాలతో దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని అన్నారు. దేవాలయ అభివృద్ధికి అడిగిన వెంటనే రూ.2,50,000 లు సహకారం అందించి దేవాలయ నిర్మాణానికి తోడ్పాటునందించినందుకు కుందారం తండా తరుపున సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, వారి స్వామి వారి ఆశీస్సులతో గొప్ప లక్ష్యాలను చేరుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో.దేవాలయ కమిటీ సభ్యులు,మాజీ ఎంపీటీసీ గన్య నాయక్, మాజీ సర్పంచ్లు సవేందర్, లోక్య నాయక్, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మోతిలాల్, భగ్య, లోకేష్, సోమ్లా, శంకర్, నవీన్, సురేష్, ప్రవీణ్, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్ లో లంబాడీలకు గుర్తింపు లేదు: దశరథ్ నాయక్



ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– కల్వకుర్తి (కడ్తాల్): కాంగ్రెస్ ప్రభుత్వంలో లంబాడీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని.. రేవంత్ రెడ్డి క్యాబినెట్లో ఒక్క లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వలేదని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. లంబాడీలకు జరిగిన అన్యాయం గురించి లంబాడి విద్యార్థి సంఘాలు గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చాయి. ఈ సందర్భంలో ముందస్తుగా ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ తో పాటు పలువురు నాయకులను కడ్తాల్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. మాయ మాటలు చెప్పి లంబాడీల ఓట్లను దండుకున్న రేవంత్ రెడ్డి సర్కార్ లంబాడీలకు తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో లంబాడీలకు ప్రత్యేక గుర్తింపు ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి కావాలని లంబాడీలకు అనుగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లంబాడీలు రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, నాయకులు పాండు నాయక్, శీను నాయక్, మోతిలాల్ నాయక్, కిషన్ నాయక్, చందర్ నాయక్, కిషన్ నాయక్, భిక్య నాయక్ నాయకులు తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాలు.. సీసీ కెమెరాల ఆవశ్యకత పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

**– రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలి**

**– కల్వకుర్తి డీఎస్పీ వెంకట్ రెడ్డి**



ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– కల్వకుర్తి: కల్వకుర్తి డివిజన్ పరిధిలోని గ్రామాలతో పాటు కల్వకుర్తి పట్టణ ప్రజలకు సైబర్ నేరాలు.. సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకత గురించి అవగాహన కల్పించాలని కల్వకుర్తి డిఎస్పి వెంకట్ రెడ్డి సూచించారు. గురువారం ఆయన కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో రికార్డులను, కేసు ఫైల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్వకుర్తి పట్టణంలో రాత్రి వేళల్లో దొంగతనాలను అరికట్టేందుకు పకడ్బందీగా పెట్రోల్ చేపట్టాలని సిఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి లకు సూచించారు. పాత నేరస్తులపై నిఘా పెంచాలని చెప్పారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలి చెప్పారు. పోలీసులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటూ విధుల పట్ల ఏకాగ్రత కలిగి ఉండాలని సిబ్బందికి చెప్పారు. ఏఎస్సై లు హనుమంత్ రెడ్డి, శ్రీనివాసులు, సిబ్బంది ఉన్నారు.

# చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా యాదవ సంఘం నాయకులు




ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– మహాదేవ్ పూర్ ప్రతినిధి: ఇటీవల అంబటిపల్లి గ్రామానికి చెందిన సింగినేని మల్లేష్ యాదవ్ కూతురుని ప్రైవేట్ స్కూల్ బస్ చేసిన తప్పిదం వల్ల మరణించడం జరిగింది, విషయం తెలుసుకున్న యాదవ్ సంఘం నాయకులు గురువారం రోజు సింగినేని మల్లేష్ యాదవ్ కుటుంబాన్ని నాయకులు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మేకల సంపత్ యాదవ్ మాట్లాడుతూ సింగినేని మల్లేష్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాటారం డివిజన్ నాయకులు బోయిని రాజయ్య యాదవ్, కోడారి చిన్న మల్లయ్య యాదవ్, మలహర్ మాజీ ఎంపిపి ఏదండ్ల రామన్న యాదవ్, పోలినేని అశోక్ యాదవ్, మహాదేవపూర్ మండల గౌరవ అధ్యక్షులు కాట్రేవుల లచ్చయ్య యాదవ్, మాజీ మండల అధ్యక్షులు కన్నెవేనా ఐలయ్య యాదవ్, చల్ల ఓదెలు యాదవ్, మరియు యూత్ మాజీ అధ్యక్షుడు పిడుగు బాపు యాదవ్, పర్శవెన నగేష్ యాదవ్, కాట్రేవుల నవీన్ యాదవ్, అప్పాల ఐలయ్య యాదవ్, పర్శేవెన ఐలయ్య యాదవ్, మారవేనా రాజశేఖర్, అంబటిపల్లి యాదవ సంఘం అధ్యక్షులు, కాట్రేవుల మల్లేష్ యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్, ములకల రాకేష్ యాదవ్, ఆది యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**– మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు టి.ప్రేమ్‌గౌడ్**



గండిపేట్03: గండిపేట ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తు సకాలంలో పూర్తి చేయాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు టి.ప్రేమ్‌గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని వినాయకనగర్‌లో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులు సాంక్షన్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం ఈ రోడ్డు పనులను నాయకులు పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోని అధికారులతో పాటు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తున్నామన్నారు. ఆయన చొరవతో నిధులు మంజూరు చేయిస్తు అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సన్నాహుల్లా, లక్ష్మారెడ్డి, అనిల్, ఖలీల్, అంజిగౌడ్, అనిల్, యంజల శేఖర్ నేత, బాలకృష్ణగౌడ్, శ్రీకాంత్, యాదగిరి, గోపి, బాబురావు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ల సాధన కొరకై..

**– కల్వకుంట్ల కవిత 72 గంటల నిరాహార దీక్ష**

**– నిరాహార దీక్ష పోస్టర్ను లిఆవిష్కరించిన జాగృతి నాయకులు**



ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– కల్వకుర్తి: తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, బీఆరేఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇందిరా పార్క్ వద్ద ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటల పాటు చేపట్టబోయే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ సమన్వయకర్త విజేందర్ సాగర్ అన్నారు గురువారం కల్వకుర్తి పట్టణంలోని వై ఆర్ ఆర్ కాంప్లెక్స్ లో తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కు ముందు ఉమారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మాట ఇచ్చి బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఆడినెస్ తీసుకువచ్చి మళ్లీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీ నేతను ముఖ్యమంత్రిని చేస్తామని చెప్తున్నారు తప్ప బీసీలకు రిజర్వేషన్ బిల్లును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎందుకు ఆమోదింప చేయడం లేదని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు లక్ష్యంగా తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద చేపట్టబోయే నిరాహార దీక్షకు అన్ని కుల సంఘాల మద్దతు కూడా కడుతున్నట్లు ఆయన తెలిపారు. దీక్ష కు నాగర్ కర్నూల్ జిల్లా తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్, నాగర్ కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్ కర్నూల్, అచ్చంపేట నియోజకవర్గాల్లోని మేధావులు, కవులు, బిసి సంఘాల మద్దతు ఉందన్నారు. 72 గంటల పాటు నిరాహార దీక్షకు తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ పూర్తి మద్దతును ప్రకటించడం జరిగిందన్నారు. సమావేశంలో తెలంగాణ జాగృతి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, తెలంగాణ బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ జాగృతి జిల్లా మహిళా కన్వీనర్ చిలుక మంజుల రెడ్డి, తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షురాలు మేకల మంజుల శ్రీనివాస్ నేత, జాగృతి జిల్లా నాయకురాలు సుశీల ఈశ్వరయ్య, అనిల్, శేఖర్ గౌడ్, శ్రీరాములు సాదిక్, పార్వతి సాగర్, అనీషా, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# నేడు భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ 49వ వ్యవస్థాపక దినోత్సవం

గండిపేట్02: ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) వారి భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ(ఐఐఓఆర్) 49వ వ్యవస్థాపక దినోత్సవం ఆగస్టు 1వ తేదీన రాజేంద్రనగర్‌లోని కార్యాలయంలో జరుపుకోనున్నట్లు సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్.కె.మాథుర్ తెలిపారు. ఈ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమానికి ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్(క్రాప్ సైన్స్) డాక్టర్ డి.కె.యాదవ అధ్యక్షతన వహించనున్నారు. విశిష్ట అతిథులుగా అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్(నూనె గింజలు, పప్పు దినుసులు) డాక్టర్ సంజీవ్‌గుప్త, హెల్ ఇండియా చైర్మన్ ఎండి కుల్దీప్‌సింగ్, ఐసీఏఆర్%–%ఏటిఏఆర్ఐ(జోన్%–%6) డైరెక్టర్ డాక్టర్ కదిరి వేల్ గోవిందస్వామి, ఎంపియూఏటీ ఉదయపూర్ పూర్వ విస్తరణ విభాగ అధిపతి డాక్టర్ ఇంద్రజిత్‌మాథూర్ పాల్గొని తమ సందేశాలు అందించనున్నారన్నారు. కావేరి విశ్వవిద్యాలయ ప్రస్తుతం ఉపకులపలతి, పిజేటిఏయూ పూర్వ ఉపకులపతి డాక్టర్ వి.ప్రవీణ్‌రావు ముఖ్య అతిథిగా వ్యవసాయ వనరుల యాజమాన్యంలో నూతన సాంకేతికత అనే అంశంపై వ్యవస్థాపక దినోత్సవ ప్రసంగం చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థలో విశేష ప్రతిభ కనబరిచిన సైంటిస్ట్‌లకు, టెక్నికల్, అడ్మినిస్ట్రేటి విభాగ ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నారు. అంతేకాక నూనెగింజల సాగులో నూతన అవిషకరణలను అందిపుచ్చుకుని ఆధునిక సాగు పద్దతుల్లో ప్రతిభ చూపిన రైతు సోదరులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐవోఆర్‌లో ఏబీఐసీ ద్వారా ఇంక్యూబేట్ కానున్న వివిధ ఔత్సాహిక అంకుర సంస్థలతో అవగాహనా ఒప్పంద పత్రాలు మార్చుకోవనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని వివిధ ఐసీఏఆర్ పరిశోధన సంస్థల డైరెక్టర్స్‌తో పాటుగా వ్యవసాయ, అనుబంధ రంగ అధికారులు ఈ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమంలో పాలు పంచుకోనున్నారన్నారు. సంస్థ పూర్వ ఉద్యోగులు, సాంకేతిక సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున ఐసీఏఆర్%–%ఐఐవోఆర్, 49వ వ్యవస్థాపక దినోత్సవం సంబరాలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

# వెల్దండ మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన డీఈవో



ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– కల్వకుర్తి: వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ ను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. బాలికల వసతిగృహాన్ని తనిఖీ చేసి వసతులపై ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన భోజనాన్ని అందించాలని సూచించారు. గత సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో మోడల్ స్కూల్ లో ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉందని.. ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో 100 % ఉత్తీర్ణత సాధించేలా
ఉపాధ్యాయులు కృషి చేయాలని డిఇఓ ఆదేశించారు. ఇంటర్ సబ్జెక్టుల్లో విద్యార్థులు ఫెయిల్ అయితే అందుకు బాధ్యులైన సబ్జెక్టు ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్ నిలుపుదల తో పాటు చర్యలు ఉంటాయన్నారు. అనంతరం కోట్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన తనిఖీ చేశారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులతో డీఈవో మాట్లాడుతూ.. ప్రాథమిక తరగతులకు బోధించే ఉపాధ్యాయులు తరగతి వారి అభ్యాసనపై దృష్టి సారించాలని సూచనలు చేశారు. ఇందులో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అంతకుముందు పెద్దాపూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు పదవీ విరమణ కార్యక్రమానికి హాజరయ్యారు. డీఈఓ వెంట మండల విద్యాధికారి చంద్రుడు నాయక్, జిల్లా టెక్స్ట్ బుక్ మేనేజర్ నరసింహులు ఉన్నారు.

# ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా షేక్ బాజీ బాబా



ఖమ్మం(ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):–: ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా షేక్ బాజీ బాబాను రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ షకీల్ నియమించారు. హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా షేక్ బాజీ బాబాకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ షకీల్ మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా పనిచేసిన బాజీ బాబాను ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని యువకుడిగా ఉత్సాహవంతుడిగా ప్రస్తుత రాజకీయాలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్న బాజీ బాబా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీలో చేరటం మరియు కీలక బాధ్యతలు తీసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో ముస్లిం లీగ్ పార్టీని తిరుగులేని శక్తిగా నిలబెట్టాలని అదేవిధంగా బడుగు బలహీన వర్గాలకు అండగా నిరంతరం వారి పక్షాన ఉండి పోరాటాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా షేక్ బాజీ బాబా మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షుడుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ షకిల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఐయుయంల్ పార్టీ అభివృద్ధి కోసం తన వంతుగా జిల్లాల కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

# భారతీయ యోగా సంస్థాన్ ప్రకాశలాల్ జీకి నివాళులు



గండిపేట్ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):–మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ నేతాజీ పార్కులో జీవించు జీవింపజేయు అనే నినాదంతో ప్రతి రోజు ఉదయం ఉచిత యోగా సాధన చేయిస్తామని యోగా టీచర్ బి.సుగుణ తెలిపారు. ఒక దీపం లక్షలాధి జీవితాలకు వెలుగుని ప్రసాదిస్తూ వారి జీవితాల్లో ప్రకాశాన్ని నింపడమే యోగా సెంటర్ ముఖ్య ఉద్దేశమని సంస్థాన్ వ్యవస్థాపకుడు దివంగత ప్రకాశలాల్ జీ16వ వర్ధంతి నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సంంరద్భంగా సంస్థ సభ్యులు సద్గురు ప్రసిడెంట్ మంజు అగర్వాల్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయనకు నివాళులు అర్పించారు. నూకరాజు, విజయసింహ, మహాజన్, ఉష తదితరులు యోగా సాధకులు పాల్గొని ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి రోజు సంస్థ ఆధ్వర్యంలో నిస్వార్థ సేవతో ముందుకు నడిపించడమే తాము ఆయనకు అర్పించే నిజమైన నివాళిగా భావిస్తున్నామన్నారు. 4000 మంది పైగా సాధక్స్‌తో భారతీయ యోగా సంస్థ ప్రస్తుతం సేవా భావంతో ఉచితంగా యోగా నేర్పిస్తుందన్నారు. ఈ సదావకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని యోగా ట్రైనర్ సుగుణ తెలిపారు. యోగా పరిపూర్ణ సాదకుడిగా నేర్చుకోని వారు కూడా సేవాభావంతో సంస్థ ఆశయాలను విజయవంతంగా ముందుకు కొనసాగించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన గోలి శ్రీనివాస్ రెడ్డి



ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– కల్వకుర్తి: తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ్ కిషన్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు.. హైదరాబాదులోని సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన గోలి శ్రీనివాసరెడ్డి ఆయనకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఫుడ్ కమిషన్ వ్యవహారాలతో పాటు పలు విషయాలపై చర్చించినట్లు గోలి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, గోవర్ధన్, జ్యోతి తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో 8వ వార్షికోత్సవం



కోదాడ ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):–కోదాడ: మున్సిపల్ పరిధిలోని స్థానిక తమ్మర బండ పాలెం మూడో వార్డులో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ ఎనిమిదో వార్షికోత్సవం గురువారం భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బాబాకు ప్రత్యేక పూజలు హారతి కార్యక్రమాలను నిర్వహించారు దేవాలయ కమిటీ ట్రస్ట్ వారు ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం దాతల సహకారంతో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు

# ఐఐటీ పేద విద్యార్థులకు కత్రం విద్య చేయూత ద్వారా ఆర్థిక సహాయం.



అనంతగిరిఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):–: కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని మొగలాయికోట గ్రామంలో కత్రం విద్యా చేయూత అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా కత్రం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కత్రం శ్రీకాంత్ రెడ్డి తన ట్రస్టు ద్వారా అదే గ్రామానికి చెందిన నెమ్మాది శ్రావ్య గురుకుల లో చదువుకుంటూ ఐఐటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కేరళ రాష్ట్రంలో సీటు పొందారు కాగా విద్యార్థిని తల్లిదండ్రులు ఆర్థిక స్తోమతతో చదువు భారంగా మారడంతో విషయాన్ని తెలుసుకున్న కత్రం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు విద్యార్థినికి ఐఐటి పూర్తయ్యే వరకు బాధ్యతను తము తీసుకొని విద్యార్థిని తల్లిదండ్రులకు మొదటి సెమిస్టర్ కు రూ. 45వేలు చెక్కును అందజేశారు. అదేవిధంగా మోతే గ్రామానికి చెందిన భాను సంజీవ్ ఎన్ఐఐటిలో బీటెక్ ఈసీఈ 4వ సంవత్సరం చదువుతుండగా ఫీజు కట్టేందుకు ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న కత్రం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కత్రం విద్య చేయుత ద్వారా రెండు సెమిస్టర్స్ కి సంబంధించి రూ. 90వేలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కత్తరం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, కిష్టాపురం,మొగలాయి కోట గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత- బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర




గండిపేట్ ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):–పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా 4వ డివిజన్‌లోని శ్రీరాంనగర్ కాలనీలో తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్, జి.వెంకట్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ మధుసూధన్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో భాగస్వామ్యం కావాలి

**– బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**






ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో భాగస్వాములు అవ్వాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. కమీషనర్ అండ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా డాన్ బాస్కో స్కూల్‌లో తడి, పొడి, హానిక చెత్తపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తడి చెత్తతో కంపోస్టు ప్రక్రియ దాక్వరా సేంద్రీయ ఎరువు తయారు చేసి మొక్కలకు వేయడం, పోడి చెత్త నురి సైకిల్ చేసి రియూస్ చేయడం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ విషయం ఇంట్లో తల్లిదండ్రులకు వివరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నాథన్, డైరెక్టర్ శరత్, జి.వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలు శరీర ధారుధ్యానికి దోహదం

**– నార్సింగి మున్సిపాలిటీ కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి**





గండిపేట ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– క్రీడలు శరీర దారుధ్యానికి ఎంతో దోహదపడతాయని నార్సింగి మున్సిపాలిటీ కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. కమీషనర్ ఆదేశాల మేరకు నార్సింగి మున్సిపాలిటీలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా అన్ని విభాగాల సిబ్బందికి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. మొత్తం నాలుగు టీమ్‌లుగా డివైడ్ చేసి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను వట్టినాగులపల్లిలో ఉన్న అర్బన్ క్రికెట్ ప్లే గ్రౌండ్‌లో జరిపగా కమీషనర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. నాలుగు టీమ్‌లకు గాను లాస్ట్ టీం ఫైనల్‌కు రెండు టీమ్‌లు మేనేజర్ నాగేంద్రబాబు టీం, డిఈ నరేష్‌కుమార్ టీమ్‌లు ఫైనల్స్‌కు చేరాయి. ఇందులో మేనేజర్ నాగేంద్రబాబు టీమ్ విజయం సాధించగా డీఈ నరేష్ టీమ్ రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా టీమ్‌కు ట్రోఫీ, బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయ 4వ వార్షికోత్సవం



బాలాపూర్ ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):–మీర్పేట్ కార్పొరేషన్ అయోధ్య నగర్ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయ నాలుగవ వార్షికోత్సవ వేడుకలు ఆలయ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఆలయంలో గణపతి హోమం, చండీ హోమం నిర్వహించి విచ్చేసిన భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఇంద్రావతి రవి నాయక్, చెవ్వ శ్రవణ్, పల్లె జంగయ్య గౌడ్, ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ మాదరి శ్రీనివాస్, కళ్లెం వెంకటరెడ్డి, జానయ్య, మూర్తి, టింకు, కూర రమేష్, కిరణ్, రాజేష్ రెడ్డి, తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# జనహిత పాదయాత్రలో కప్పాటి పాండురంగారెడ్డి



బాలాపూర్ ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):–టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన జనహిత పాదయాత్రలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ వికారాబాద్ జిల్లా పరగి నియోజకవర్గంలో ప్రారంభించిన జనహిత పాదయాత్రలో మాజీ చేవెళ్ళ పార్లమెంట్ సభ్యుడు గడ్డం రంజిత్ రెడ్డి, మాజీ శాసనసభ్యుడు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తో పాటు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డితో పాటు సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, సభావట్ గణేష్ నాయక్,కంబాల పల్లి మదన్ పాల్ రెడ్డి, వుండల బాబూరావు, ఎగ్గిడి కృష్ణ మహేందర్ తదితరాలు పాల్గొన్నారు.

# మూడో నేత్రాలను బాగు చేసి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలి

**– భారత రాష్ట్ర సమితి యువజన విభాగం అధ్యక్షులు సంగం శ్రీకాంత్**



గండిపేట్ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– నేరాలను నియంత్రించడంలో ముఖ్యభూమిక పోషించే నిఘా నేత్రాలు పని చేయకపోవడంతో ప్రజాధనం దుర్వినియోగంగా మారిందని భారత రాష్ట్ర సమితి యువజన విభాగం అధ్యక్షులు సంగం శ్రీకాంత్ అన్నారు. ఈ మేరకు సీసీ కెమెరాలను బాగు చేయాలని కోరుతూ మణికొండ మున్సిపాలిటీ కమీషనర్ ప్రదీప్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో రోడ్డు ప్రమాదాల వివరాలను పరిశీలించడం, దొంగతనాలను పసిగట్టడం, నేర చరితులను కనిపెట్టడం వంటి కీలక సమాచారిన్ని కనుగోనే పాత్ర సీసీ కెమెరాలు చాలా కీలకం అన్నారు. దాదాపు ఒక కోటి ఇరవై లక్షలు వెచ్చించి మణికొడలో సీసీ కెమెరాలను బిగించడం జరిగిందని తెలుస్తుంది. వాటిని ఒక సంవత్సరం పాటు పర్యవేక్షణ గావించడం తత్పర్యంతరం ఈ సీసీ కెమెరాల పర్యవేక్షణ చేసే నాధుడు లే ఎండకు ఎండి వానకు తడిసి గమ్మున ఎక్కడివక్కడ పడి ఉండడం జరిగిందన్నారు. గోల్డెన్ టెంపుల్ వద్ద వేణుగోపాల్ వారి ఇద్దరు పిల్లలను పాఠశాలకు వదలడానికి వెళ్తి వస్తున్న సందర్భంగా ఆటో ద్వారా ప్రమాదం జరిగి గాయాలకు గురైయ్యారని, మూడు రోజుల క్రితం సాఫ్ట్‌వేర్ ఉద్యోగినికి పైపులైన్ రోడ్డులో జరిగిన ప్రమాదం చేసిన కారకులను పసి కట్టడానికి స్థానిక పోలీసులు నానా ఇబ్బందులకు ఉగరవుతున్నారన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సీసీ కెమెరాల పర్యవేక్షణ నిమిత్తం తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అందే లక్ష్మణ్‌రావు, కందాడ ప్రవీణ్, తిరుపతి, కిరణ్, బాబురావు, వేణుగోపాల్‌రెడ్డి తదితరులున్నారు.

# ఎట్టకేలకు లభ్యమైన చిరుత పులి

**– మంచిరేవుల ట్రెక్‌పార్క్‌లో ఏర్పాటు చేసిన బోన్‌లో చిరుత లభ్యం**

**– ఊపిరి పీల్చుకున్న అధికారులు, ప్రజలు**





గండిపేట్ ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– గత 25 రోజులుగా నార్సింగి ప్రాంతంలో సంచరిస్తున్న చిరుత పులిని అటవీ శాఖ అధికారులు ఎట్టకేలకు పట్టుకున్నారు. నార్సింగి మున్సిపాలిటీ మంచిరేవుల ట్రెక్ పార్కులో ఏర్పాటు చేసిన బోన్‌లో చిరుత కోసం ఒక మేకను ఏరగా వేసి ఉంచడంతో దానిని తినేందుకు వచ్చిన చిరుత పులి చిక్కింది. బుధవారం రాత్రి చిరుత బోన్‌లో పడడం జరిగింది. ఈ మేరకు గురువారం ఉదయం బోన్‌లను పరిశీలించేందుకు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది వెళ్లి చూసే సరికి చిరుత పులి బోన్‌లో చిక్కుకోని అరుస్తూ కనిపించింది. గత కొన్ని రోజులుగా చిరుతను పట్టుకునేందుకు ప్రయత్నించిన అధికారులు, సిబ్బంది చిరుత చిక్కడంతో ఊపిరి పీల్చుకున్నారు.

**ప్రత్యేక బృందాలు, సీసీ కెమెరాలు, బోన్‌ల ఏర్పాటుతోనే సాధ్యం...**

ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, బోన్‌లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి గట్టి నిఘాను పెట్టి 24 గంటల పాటు వాటిని క్షుణంగా పరిశీలించారు. హిమాయత్‌సాగర్ పక్కనే ఉన్న వన మూలికలో జూలై 9వ తేదీన చిరుత పులి ఆనవాళ్లు ఉన్నట్లు సమాచారం అటవీ శాఖ అధికారులకు సమాచారం అందింది. చిరుత ఆనవాళ్ల కోసం వెంటనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. దాదాపు ఎనిమిది రోజుల పాటు చిరుత కోసం వేచి చూసిన ఏ కెమెరాలో చిరుత దృశ్యాలు రికార్డు కాలేదు. అనంతరం వ్యాస్‌నగర్‌లోని గ్రేహౌన్స్ క్యాంపస్‌లో వెళ్లిందని డీఎస్పీ జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు అక్కడకు వెళ్లి అధికారులు సమీక్షించారు. చిరుత అడుగులు తదితర వాటిని క్షుణంగా పరిశీలించి చిరుత ఆనవాళ్లుగా గుర్తించారు. అక్కడ కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిఘాను పెంచడం జరిగింది. ఈ మేరకు చిరుత పులి ఆనవాళ్లు సీసీ కెమెరాలో రికార్డు కావడం అధికారులు గమనించి నిర్ధారణకు వచ్చారు. అక్కడే ఉన్నట్లు పక్కాగా నిర్ధారించుకోని చిరుతను పట్టుకునేందుకు నాలుగు బోన్‌లను, అందులో మేక పిల్లలను ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 24వ తేదీన అర్ధరాత్రి ఓఆర్ఆర్ నుంచి ఫారెస్ట్ ట్రేక్ పార్క్ వైపు వెళ్లినట్లు స్థానికులు తెలపడంతో ఉదయం వెళ్లి పాదముద్రులను పరిశీలించి నిర్ధారించుకున్నారు. దీంతో టేక్ పార్కు పరిసరాల్లో సైతం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి చిరుత జాడ కోసం కనుగోనేందుకు నిఘా పెంచారు. ఏడు సీసీ కెమెరాలతో పాటు ఒకటి చిరుతను పట్టుకునేందుకు బోన్‌ను సైతం ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 24 గంటలు పని చేస్తూ చిరుత జాడ కోసం వెతికారు. అధికారుల వివరణ.... పులికంటే చిరుతపులి తెలివైనదని చీఫ్ కన్జర్వేటర్ ఫారెస్ట్ ప్రిన్సిపల్ సువర్ణ అన్నారు. చిరుత ఓఆర్ఆర్‌ను రెండుసార్లు దాటిందన్నారు. ఇప్పటి వరకు ఎవరిపైనా దాడి చేయలేదన్నారు. నగరంలో చుట్టు పక్కల అటవీ ప్రాంతం అంతరించిందని అడవిలో సరైన ఆహారం దొరక్కపోతే బయటకు వస్తాయన్నారు. జంతువులు, మానవులపై ఎక్కువ దాడి చేసే అవకాశం ఉందన్నారు. ఈరోజు చిక్కిన చిరుత మగది అని 4%–%5 సంవత్సరాల వయస్సు ఉంటుందన్నారు. ఈ ఒక్క చిరుతకే ఇంత సమయం పట్టిందన్నారు. రాష్ట్రంలో ఇంకా చిరుతపులులు సంచరిస్తున్నాయన్నారు. కృరమృగాల దాడిలో మనుషులు చనిపోతే పది లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నామన్నారు. కానీ విషం పెట్టి వాటిని చంపవద్దు అని సూచించారు. చంపితే అటవీ చట్టం కేసులు నమోదు చేస్తామని తెలిపారు. పులులు కనిపిస్తే ట్రోల్ ఫ్రీ నెంబర్ 040 23237177 2కి కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. చిరుత పులుల సంచారం పెరుగుతుందని ఫారెస్ట్ సీనియర్ ఆఫీసర్ శంకరన్ తెలిపారు. పులుల సంతానం పెరగలేదని మహారాష్ట్ర నుంచి ఎక్కువగా వస్తున్నాయన్నారు. మహబూబ్‌నగర్‌లో రెండు చోట్ల చిరుత పులులు సంచరిస్తూన్నాయన్నారు. మనుషుల మీద దాడులు చేస్తున్నాయన్నారు. గత రెండేళ్లల్లో ఏడు చిరుత పులలను పట్టుకున్నామన్నారు.

# అన్నదానం మహా పుణ్యకార్యం: నరసింహారావు



కోదాడ ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– కోదాడ: సృష్టిలో అన్నదానం మహా పుణ్యకార్యమని నల్లబండగూడెం సాయి మందిర ట్రస్ట్ చైర్మన్ నల్లపాటి నరసింహారావు అన్నారు గురువారం సాయి మందిరములో ప్రసాద్ రెడ్డి దంపతులు సహకారంతో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు గురువారం కావడంతో మందిరములో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు హారతి సమర్పించారు ఈ సందర్భంగా దాత ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సాయి మందిరంలో అన్నదాన పుణ్యకార్యం చేయటం చాలా సంతోషంగా ఉందని సాయిబాబా నాకిచ్చిన ఈ అవకాశానికి బాబాకు రుణపడి ఉంటానని తెలిపారు అలాగే అన్నదాన కార్యక్రమాన్ని మందిరంలో నిర్వహించటానికి అనుమతి ఇచ్చిన సాయి మందిర చైర్మన్ కు ఆలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో శరేశ్వరరావు, ముంద్రా రమేష్, శ్యాము, కొల్లూరు శేషు, దేవాలయ ప్రధాన అర్చకులు సాయి శర్మ , భక్తులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ కు సన్మానం



బాలాపూర్ ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ క్లస్టర్ 1, 2వ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మీర్పేట్ పోలీస్ స్టేషన్ కి నూతనంగా బాధితులు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మీర్పేట్ కార్పొరేషన్ లో శాంతి భద్రతలను కాపాడాలని అట్టి విషయంలో మా సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, బిజెపి ప్రధాన కార్యదర్శులు, ధ్యాసని తిరుపతిరెడ్డి, ఇంద్రావతి రవి నాయక్, సిద్దాల శ్రీనివాస్, మాజీ ప్రజా ప్రతినిధులు కీసర హరినాథ్ రెడ్డి, బీమ్ రాజ్, నీలా రవి నాయక్, గౌరీ శంకర్, చేవ్వ శ్రావణ్, స్థూల ప్రభాకర్, లత శ్రీ, రజిని, అమర్నాథ్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మల్లేశం, బీజేవైఎం జిల్లా నాయకులు రాఘవేందర్ ముదిరాజ్, తుమ్మల రమేష్, మన్నెం రవీందర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కాశీరాం యాదవ్, జగన్ ముదిరాజ్, మల్లికార్జున్, గోలి శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ ప్రభాకర్ చారి భాస్కర్ రెడ్డి, కోట్ల గోపాల్ ఆకుల రాజు, కార్తీక్ సాగర్ మనీష్ ముదిరాజ్, సుభాష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# నూతన సీఐని కలిసిన బీఆర్ఎస్ నేతలు




ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– తుర్కయంజాల్: ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన బి.రవికుమార్‌కు తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. రవికుమార్‌ను కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. నేరాలను అరికట్టడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మాజీ సర్పంచ్ చెవుల దశరథ, సీనియర్ నాయకులు మేతరి అశోక్, చందు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది ఎండి. ఇస్మాయిల్ స్ఫూర్తితో న్యాయవాదుల సమస్యల పరిష్కారంకై పోరాడుదాం

**– ఐలు జిల్లా అధ్యక్షులు, జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. బొల్లెపల్లి కుమార్**




భువనగిరి, ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– ప్రముఖ న్యాయవాది, ఐలు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి. ఇస్మాయిల్ స్ఫూర్తితో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకై ఐక్యంగా పోరాడుదామని ఐలు జిల్లా అధ్యక్షులు, జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. బొల్లెపల్లి కుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ హాలులో ఎండి. ఇస్మాయిల్ 2వ వర్ధంతి సందర్భంగా న్యాయవాదులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఎండి ఇస్మాయిల్ న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని, పేదలకు, ప్రజలకు చట్టపరంగా వస్తున్న సమస్యల విషయంలో వృత్తిపరంగా వారికి అండగా ఉంటూ పరిష్కారంలో ముందు బాగాన ఉన్నారని తెలిపారు. నేటికీ న్యాయవాదులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఇప్పటికైనా 2019 ఎన్రోల్మెంట్ అయిన న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, కార్పస్ ఫండ్ ను రూ.500 కోట్లకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ వారు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వి గౌడ్, సీనియర్ న్యాయవాదులు వి. దామోదర్ రెడ్డి, నాగారం అంజయ్య, ఎం.ఏ రహీం, జి. బాబురావు పాల్గొని మాట్లాడగా పి. లింగారెడ్డి, కేశవరెడ్డి, నరసింహ యాదవ్, విద్యాసాగర్, గోద వెంకటేశ్వర్లు, ఎండి. నేహాల్, రేణుక, యం. చంద్రశేఖర్ రెడ్డి, బొడ్డు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో బోనాల పండుగ ఉత్సవాలు



సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో తెలంగాణ సంప్రదాయ పండుగ బోనాల పండుగను పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థి విద్యార్థినులు బోనాలు ఎత్తుకొని పోతురాజుల వేషాలలో అలరించారు. ఈ సందర్భంగా చైర్మన్ వీణ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతు..తెలంగాణ బోనాల పండుగ యొక్క ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నూతన మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ.

**– నేరం జరిగిన ప్రదేశంలో నమూనాలను సేకరించి దర్యాప్తులో కచ్చితమైన ఫలితాలు సాధించవచ్చు**

**– సాంకేతికతతో ఇక నుండి సులభ తరం కానున్న కేసులు.**




నల్లగొండ ప్రతినిది ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):–– జిల్లా క్లూస్ టీమ్ కి కేటాయించిన నూతన మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇక నుంచి నేరం జరిగిన ప్రదేశానికి క్లూస్ టీం త్వరితగతిన చేరుకొని, నేర నమూనాలను సేకరించుటకు నూతన సాంకేతిక టెక్నాలజీతో, డిఎన్ఎ శాంపిల్ కలెక్షన్ కిట్, రక్త నమూనా, సేమన్ కలెక్షన్ కిట్, నార్కోటిక్ డిటెక్షన్ కిట్, పేలుడు పదార్థాల డిటెక్షన్ కిట్, ఎల్‌ఈడీ సెర్చ్ లైట్, గ్యాస్ డిటెక్టర్, నేర ఆధారాలను భద్రపరచి, ఫోరెన్సిక్ సేఫ్ డ్రాయింగ్ క్యాబినెట్ లాంటి అన్ని సదుపాయాలు ఈ వాహనంలో కలిగి ఉంటాయన్నారు. ఎప్పుడైన హత్యలు, మానభంగాలు, అనుమానస్పద మరణాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు, ఈ పరికరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుంటూ, నేరదర్యాప్తు విషయంలో కచ్చితమైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. అన్ని సదుపాయాలు ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో ఉండడం వలన, నేర పరిశోధన సులభతరం అవుతుందన్నారు. ఈ మొబైల్ వాహనాల ఉపయోగం వల్ల దర్యాప్తు త్వరిగతన పూర్తి అవుతుందని, నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, డిసిఆర్బి సీఐ శ్రీను నాయక్, ఆర్ఐలు సూరప్ప నాయుడు, సంతోష్, నరసింహ క్లూస్ టీమ్ ఇంచార్జి ఎస్ఐ శివ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కిరణ్ స్టార్ ఫ్లెక్సీ వార్షికోత్సవ వేడుక.

**– నిరుపేద కుటుంబాలకు 25 కేజీల చొప్పున ఇద్దరికీ 50 కేజీల బియ్యం వితరణ.**



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):–వార్షికోత్సవం, పుట్టినరోజు, పెళ్లిరోజు నాడు మనకి ఉన్నదాంట్లో ఇతరులకు సహాయం చేయడం, నిరుపేదలకు, యాచకులకు ఒక పూట కడుపు నింపినవారము అవుతామని స్టార్ ఫ్లెక్స్ కిరణ్ అన్నారు. పట్టణంలోని చర్ల రోడ్డు నందు ఉన్న కిరణ్ స్టార్ ఫ్లెక్స్ 13వ వార్షికోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ముందుగా శ్రేయోభిలాషులు, మిత్రుల సమక్షంలో షాపు వద్ద కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం పట్టణానికి చెందిన ఇద్దరు నిరుపేద మహిళలకు 25 కేజీలు చొప్పున 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా స్టార్ ఫ్లెక్స్ కిరణ్ మాట్లాడుతూ... 2012 లో నిఖిత హాస్పిటల్ పక్కన స్టార్ ఫ్లెక్స్ షాప్ ను స్థాపించడం జరిగింది. కొన్ని అనివార్య కారణాల రీత్యా 3 సంవత్సరాల క్రితం షాప్ ను పాంచ్ జన్య సూపర్ మార్కెట్ పక్కకు మార్చడం జరిగింది. షాప్ ఎక్కడ ఉన్నప్పటికీ స్టార్ ఫ్లెక్స్ కిరణ్ అనే అభిమానంతో... 13 సంవత్సరాల నుంచి ఆధార అభిమానాలు చూపిస్తున్న మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు.రానున్న రోజుల్లో వ్యాపార అభివృద్ధి తో పాటు, సమాజ సేవలో మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టైలర్ మోహన్, కోకిరాల రవి, మీసాల గోపి, పావురాల హరీష్, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలి సంఘం ఆధ్వర్యంలో ఎస్సై పి.లక్ష్మీకాంత రెడ్డి కి సన్మానం



హత్నూర, ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– గుమ్మడిదల పోలీస్ స్టేషన్ కి కొత్తగా వచ్చిన ఎస్సై పి.లక్ష్మీకాంత రెడ్డి కి ఎఐటియుసి అనుబంధ సంఘం బొంతపల్లి కనకదుర్గ అమాలి సంఘం ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఆయనతొ మర్యాద పూర్వకంగా కలిసినట్టు మండల ఎఐటియుసి హమాలి సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.గోపాల్, జె.అంజయ్య, ఎర్ర.నర్సింలు, వై. బాల వీరేష్, వై. నరేష్ , ఎం. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో అందరికీ సంక్షేమ పథకాలు

**– సర్వేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**



సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల సర్వేల్ గ్రామంలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను సర్వేల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ షబ్బీర్,కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం రోజున పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని,రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ నిరంతర ప్రక్రియని పేద ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్ కుమార్,గ్రామశాఖ కోశాధికారి వీరమల్ల పెంటయ్య,గ్రామశాఖ ఉపాధ్యక్షులు సుక్క స్వామి,గ్రామశాఖ కార్యదర్శి రాజేష్ యాదవ్,కార్యదర్శులు బోయ నరసింహ,పగిళ్ల శీను,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్త శేఖర్ రెడ్డి,ఎల్లంకి చంద్రయ్య,వెనుముల శంకర్ రెడ్డి,బాజా అంజయ్య,రమేష్,జమాల్,రఘు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు మహేష్,గోపి, సాయి,పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, పంచాయతీ కారోబార్ ఈశ్వర్,గ్రామ ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.

## పార్టీ జిల్లా అధ్యక్షుడిగా షేక్ బాజీ బాబా నియామకం.



ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– ఖమ్మం జిల్లా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (IUML)పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా షేక్ బాజీ బాబాను రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ షకీల్ నియమించారు. హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా షేక్ బాజీ బాబాకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ షకీల్ మాట్లాడుతూ, విద్యార్థి నాయకుడిగా పనిచేసిన బాజీ బాబాను ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని, యువకుడిగా ఉత్సాహవంతుడిగా ప్రస్తుత రాజకీయాలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్న బాజీ బాబా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీలో చేరటం మరియు కీలక బాధ్యతలు తీసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో ముస్లిం లీగ్ పార్టీని తిరుగులేని శక్తిగా నిలబెట్టాలని అదేవిధంగా బడుగు బలహీన వర్గాలకు అండగా,నిరంతరం వారి పక్షాన ఉండి పోరాటాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా షేక్ బాజీ బాబా మాట్లాడుతూ, తనను జిల్లా అధ్యక్షుడుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ షకిల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి కోసం తన వంతుగా జిల్లాల కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

# శ్రీవాణి విద్యాలయానికి నూతన బస్సు అందజే చేసిన పూర్వ విద్యార్థి

**– పిన్నపురెడ్డి శ్రీధర్ రెడ్డి కంట్రోల్ ఎస్ డేటా సెంటర్ ఎం. డి.**







భువనగిరి ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– భువనగిరి పట్టణంలోని స్థానిక విద్యానగర్ పరిధిలోని శ్రీవాణి విద్యాలయం ప్రైవేటు పాఠశాలలో పిన్నపురెడ్డి శ్రీధర్ రెడ్డి, కంట్రోల్ ఎస్ డాటా సెంటర్ – మేనేజింగ్ డైరెక్టర్ ఫౌండర్ వీరు గతంలో శ్రీవాణి విద్యాలయంనందు విద్యభ్యాసం పూర్తి చేసి ఉన్నత స్థాయికి వెళ్ళి కంట్రోల్ ఎస్ డాటా సెంటర్ సంస్థను ఏర్పాటు చేసుకొని లక్షలాది మంది యువతకు ఉపాధి కల్పిస్తూ చదువుకున్న పాఠశాలను మర్చిపోకూడదని తన జీవితానికి మైలురాయి పాఠశాల విద్య అని భావించి , ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న దూర ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థుల సౌకర్యార్థం ఉచితంగా కొత్త బస్సు సౌకర్యం కల్పించాలనే ఒక గొప్ప సంకల్పంతో 24 లక్షల రూపాయల విలువగల నూతన బస్సుని శ్రీవాణి విద్యాలయానికి వారి తండ్రి పిన్నపురెడ్డి మోహన్ రెడ్డి చేతుల మీదుగా శ్రీవాణి విద్యా సమితి అధ్యక్షులు పులిమామిడి బాలకృష్ణారెడ్డికి అందజేశారు. అనంతరం పాఠశాల అభివృద్ధి కొరకై వివేరా హొటల్స్ రిసార్ట్స్ అధినేత మరియు రాష్ట్ర హొటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు, సద్ది వెంకట్ రెడ్డి ఒక లక్ష రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా కంట్రోల్ ఎస్ మరొక డైరెక్టర్ ఆర్.ఎస్. ప్రసాద్ పరిసరాల పరిశుభ్రత – పరిరక్షణ గురించి విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి, భవిష్యత్తులో కూడా ఈ పాఠశాల అభివృద్ధికై తమ వంతు సహకారం తప్పకుండా అందజేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... పాఠశాలలో అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యని అందిస్తూ... ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నందుకు పాఠశాల యాజమాన్యాన్ని ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అదే విధంగా తమ సహకారం పాఠశాల అభివృద్ధికై ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. మా పాఠశాల అభివృద్ధి కొరకై విద్యార్థుల సౌకర్యార్థం నూతన బస్సుని అందజేసిన పిన్నపురెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసిన సద్ది వెంకటరెడ్డి కి శ్రీ వాణి పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం దాతలకు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం శాలువాలతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి విద్యాలయం హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం, ప్రిన్సిపాల్ పులుగం నరసింహారెడ్డి , ఆర్ ఎస్. ప్రసాదరావు డైరెక్టర్ – కంట్రోల్ ఎస్ డాటా సెంటర్ , పాఠశాల కన్వీనర్ కోశాధికారి బొక్క మాధవ రెడ్డి , పాఠశాల కరస్పాండెంట్ మంచికంటి వెంకటేశం శ్రీవాణి విద్యా సమితి డైరెక్టర్లు కన్నయ్య , సోమిరెడ్డి , మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎమ్.ఎస్.ఓ జయశ్రీ

**– వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం**





సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పర్యవేక్షించేందుకు ఎంఎస్ఓ మేడమ్ యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె పలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల నాణ్యత, పురోగతిపై లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల తాజా స్థితిగతులు, ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని ఆర్థిక సహాయం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమోద్, పంచాయతీ కార్యదర్శిలు శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పెద్దిరెడ్డి నర్సిరెడ్డి ఆత్మ శాంతి చేకూరాలని నివాళులర్పించిన పలువురు నాయకులు



ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– నాంపల్లి: నాంపల్లి మండల కేంద్రంలో శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో పెద్దిరెడ్డి సంజీవరెడ్డి తండ్రి(నర్సి రెడ్డి) దశదినకర్మకి విచ్చేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి తాజా మాజీ జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీను, మాజీ జెడ్పిటిసి సభ్యులు మేతరి యాదయ్య, బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తాజా మాజీ మండలం రైతు బంధు సమితి మాజీ కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, ఇట్టెం వెంకట్ రెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు కోరే యాదయ్య, వెంకటేశ్వర్లు,కొమ్ము బిక్షం, తల్లోజు హనుమంతా చారి, కొండ్రెడ్డి వెంకటయ్య, నేతల నరసింహ, శేఖర్ రెడ్డి, పి శ్యాంసుందర్, న్యాయవాదులు కోరే కిషన్, కోరే శ్రీనివాస్, కోరే మహేష్, త్రివేణి సంగమం చైర్మన్ ఈద శేఖర్, నాంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పానుగంటి వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ ఏదుల రాములు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గాదెపాక రమేష్, మాజీ వార్డు సభ్యులు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గుండె బోయిన సత్తయ్య, పంగ కొండయ్య, కర్నాటి మహాత్మా, డైరెక్టర్ పూల యాదగిరి, మండల యూత్ కాంగ్రెస్ కోరే శివ, గాదెపాక నాగరాజు, నవీన్, కామిశెట్టి నాగరాజు తదితరముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నవాబ్ పేట రిజర్వాయర్ ను సందర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**– గుండాల చెరువులు నింపేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



గుండాల ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– యాదాద్రి భువనగిరి జిల్లా : గుండాల మండలానికి నవాబ్ పేట రిజర్వాయర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సందర్శించారు. నవాబ్ పేట రిజర్వాయర్ కు నీటిని విడుదల చేసి అదే క్రమంలో గుండాల మండలానికి నీరు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కృషి చేస్తున్నారు నవాబ్ పేట వద్ద కెనాల్ గేటు ను తిప్పి నీటిని విడుదల చేశారు తక్కువ వర్షాల ప్రభావం వల్ల సాగు తాగు నీటికి ఇబ్బంది ఏర్పడిన నేపథ్యంలో ఈరోజు నవాబుపేట రిజర్వాయర్కు నీటిని విడుదల చేసి అక్కడ నుండి గుండాల మండలానికి వీటిని అందించనున్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి గుండాల మండల ప్రజల కోసం ఎక్కువ శాతం నీటిని విడుదల చేయాలని గతంలో మీరు చేసిన కృషి బాగుందని ఇప్పుడు కూడా గుండాల మండలంలోని పలు చెరువులను నింపేందుకు రైతుల ప్రజల పట్ల కృషి చేయాలని చేరవాణి ద్వారా మాట్లాడారు..

## ఇక్ఫాయ్ విశ్వవిద్యాలయం, గ్రాంట్ థారంటన్ భారత్ ఎల్ ఎల్ పి మధ్య విద్యా–పరిశ్రమ భాగస్వామ్యానికి వ్యూహాత్మక ఒప్పందం






ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):–శంకర్ పల్లి ఇక్ఫాయ్ విశ్వవిద్యాలయం మరియు గ్రాంట్ థారంటన్ భారత్ ఎల్ ఎల్ పి మధ్య విద్యా–పరిశ్రమ భాగస్వామ్యానికి వ్యూహాత్మక ఒప్పందం ఇక్ఫాయ్ విశ్వవిద్యాలయం, భారతదేశంలో ప్రముఖ ప్రొఫెషనల్ సర్వీసెస్ సంస్థలలో ఒకటైన గ్రాంట్ థారంటన్ భారత్ ఎల్ ఎల్ పి తో అవగాహన ఒప్పందాన్ని ఎమ్ ఓ యు చేసుకున్నందుకు గర్వంగా భావిస్తోంది. ఈ ఒప్పందం ఇక్ఫాయ్ విశ్వవిద్యాలయం యొక్క విద్యా విశిష్టత మరియు పరిశ్రమతో సంబంధాలను బలోపేతం చేసేందుకు తీసుకున్న కీలకమైన ముందడుగు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా పరిశ్రమ–విద్యా పరస్పర సహకారాన్ని ప్రోత్సహిస్తూ, విద్యార్థులకు జ్ఞాన మార్పిడి, అనుభవపూర్వక విద్యనందించడం మరియు ఉద్యోగోన్ముఖ అభివృద్ధికి దోహదపడే విధంగా రూపొందించబడింది. ఈ ఒప్పందం ప్రకారం, రెండు సంస్థలు కలసి అనేక కార్యక్రమాలను అమలు చేయనున్నాయి. వీటిలో పరిశ్రమ నిపుణుల అతిథి ఉపన్యాసాలు, శిక్షణ (ఇంటర్న్షిప్) అవకాశాలు, సంయుక్త కోర్సులు, ప్రొఫెషనల్ అభివృద్ధి ప్రోగ్రాములు మరియు పరిశోధనలపై కలిసికట్టుగా పని చేయడం వంటివి ఉంటాయి. వీటి ప్రధాన లక్ష్యం విద్యా మరియు పరిశ్రమల మధ్య ఉన్న ఖాళీని తగ్గించడం, విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలు మరియు సమకాలీన పరిశ్రమ అవగాహన కల్పించడం. ఈ ఒప్పందాన్ని గ్రాంట్ థారంటన్ భారత్ ఎల్ ఎల్ పి తరపున శ్రీ ప్రదీప్ పాండే (పార్ట్నర్) మరియు డా. వినయ్ కుమార్ (మెనేజర్ %–% యూనివర్సిటీ రిలేషన్స్) లు, మరియు ఇక్ఫాయ్ తరపున రిజిస్ట్రార్ డా. విజయలక్ష్మి కలిసి అధికారికంగా సంతకం చేశారు. ఈ ఒప్పందం ఎమ్ ఓ యు సమావేశానికి ప్రొఫెసర్ ఎల్.ఎస్. గణేష్, ప్రొఫెసర్ ఓఆర్ఎస్ రావు, డాక్టర్ సి. పద్మావతి, డాక్టర్ ఎస్. వేణుగోపాల్, డాక్టర్ సంజయ్ ఫులోరియా, డాక్టర్ డి. సతీష్, డాక్టర్ శైలజన్, ప్రొఫెసర్ సింధుజా, డాక్టర్ సీతమ్మ, డాక్టర్ సరవణన్, ఆర్కిటెక్ట్ మునవార్ పాషా, డాక్టర్ దామోదర్ రెడ్డి, ప్రొఫెసర్ అక్బర్ ఖాన్, డాక్టర్ సంజిబ్ దత్తా, డాక్టర్ రాజ్యలక్ష్మి, డాక్టర్ ముకేశ్ కుమార్ మిశ్రా, డాక్టర్ చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ భాగస్వామ్యం ద్వారా పరిశ్రమ నిపుణులతో కలిసి పనిచేస్తూ, విద్యార్థులను నైపుణ్యాలతో తీర్చిదిద్దడం, కొత్త ఆవిష్కరణలకు అవకాశం కల్పించడం, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం మరియు ప్రొఫెషనల్ ప్రావీణ్యాన్ని పెంపొందించడంలో విశ్వవిద్యాలయం తన నిబద్ధతను మరోసారి నిరూపించుకుంది.

## మర్రిగూడ ఎంపిడివోకి షో కాజ్ నోటీసులు.

**– విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు**

**– జిల్లా కలెక్టర్ సీరియస్.**



మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):– రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా, ఇండ్ల గ్రౌండింగ్ లో నిర్లక్ష్యం వహించడంతోపాటు, పిఎంఏవై గ్రామీన్ ఆన్ లైన్ ఎంట్రీ వివరాల నమోదులో కూడా నిర్లక్ష్యం వహించిన కారణంగా, మర్రిగూడ ఎంపీడీవో మునయ్యకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. గురువారం మునుగోడు ఎంపీడీవో కార్యాలయంలో, చండూరు డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా, మర్రిగూడ ఎంపీడీవో మునయ్య, ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ లో నిర్లక్ష్యం వహించారని, అంతేకాక తప్పని సరిగా నమోదు చేయాల్సిన వివరాలను సైతం, ఆన్లైన్లో నమోదు చేయడం లేదని తెలిపారు. అందువల్ల షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు ఆమె తెలిపారు. చండూరు డివిజన్ పరిధిలో సోమవారం నాటికి, ఇండ్ల గ్రౌండింగ్ 50 శాతం పురోగతి తీసుకురావాలని చెప్పారు. ఇండ్లు మంజూరై కట్టుకునేందుకు ఆర్థికంగా స్తోమత లేని లబ్ధిదారులను గుర్తించి, స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించేలా ప్రోత్సహించాలన్నారు. ఎల్ 3నుండి ఎల్ 1కు వచ్చే లబ్ధిదారుల జాబితాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎట్టి పరిస్థితులలో జాబితాలో అనర్హులు రావడానికి వీలులేదని తెలిపారు. సమీక్ష అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, వైద్య కేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, ఓపి, మందులు స్టాక్ రిజిస్టర్ ను, ఇతర వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఎంపీడీవో, తహసిల్దార్, ఇతర అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## పార్ధి భక్తిలో స్థానిక సమస్యలపై పర్యటించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



బాలానగర్, ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– కూకట్ పల్లి నియోజకవర్గ, మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పార్ధీ బస్తి లో (పిట్టల బస్తి లో) జిహెచ్ఎంసి ఏఈ రాధాకృష్ణ, జలమండలి సానిటరీ సూపర్వైజర్ సాయి, స్వామి తో కలిసి పిట్టల బస్తీలో స్థానిక కార్పొరేటర్ మండల సతీష్ గౌడ్ పర్యటించారు. పర్యటనలో భాగంగా కార్పొరేటర్ దృష్టికి వచ్చిన సమస్యలు ఒక వీధిలో కొంత భాగం డ్రైనేజీ వేయాలని, అనంతరం రోడ్డు వేయాలని, స్థానికులు కోరారు. రోడ్డు కొరకు నిధులు మంజూరు చేసి గుత్తేదారు కూడా పనులు చేయడానికి రెడీగా ఉన్నాడని త్వరలో జలమండలి పై అధికారులతో మాట్లాడి భూగర్భ డ్రైనేజీ నూతన లైన్ వేసి అనంతరం రోడ్డు కూడా వేయిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం పిట్టల బస్తీ యువత కోసం ఏర్పాటుచేసిన జిమ్ ను పరిశీలించి వారికి కొద్దిపాటి వ్యాయామ పరికరాలు కావాలని కోరడంతో అవి కూడా త్వరలో ఏర్పాటుచేసి జిమ్ ను ప్రారంభిస్తామని యువతకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బబ్లు, జయమ్మ, గణేష్, రాజేశ్వర్, సురేందర్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం

**– ప్రజా ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రతి పథకాన్ని అమలు చేస్తుంది, ఇచ్చిన మాట తప్పదు**

**– టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



కూకట్ పల్లి, ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– ఈ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని, ప్రతి పథకాన్ని అమలు చేస్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. గురువారం ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ బొమ్మ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జనహిత పాదయాత్ర కార్యక్రమానికి పరిగి నియోజకవర్గం రంగాపూర్ గ్రామం నుండి శ్రీకారం చుట్టారు. ఈ పాదయాత్రలో పాల్గొని సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం సన్నదం చేయడానికి, కాంగ్రెస్ కేడర్లో ఉత్సాహంతో పాటు క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు అవకాశం ఉందని దానిని పరిష్కారించేందుకు శ్రమదానం ఉపయోగపడుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు, మాజీ శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంస్థ చైర్మన్లు, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, సప్పిడి భాస్కర్, రఘుపతి రెడ్డి, కుమార్ యాదవ్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో అడ్మిషన్లు ప్రారంభం




సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):–యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో 6 వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఇంటర్మీడియట్ సీట్ల కోసం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ దీపు జోషి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆగస్టు 1 నుండి 10 వరకు టిసి, సర్టిఫికేట్ విద్యార్థులు తీసుకొని హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 966658876,9553836108 నెంబర్లకు సంప్రదించవలసిన కోరారు

## విద్యార్థులకు గుర్తింపు కార్డులు పంపిణీ




నూతనకల్ ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– మండల పరిధిలోని అలుగునూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాత పడిదల మాధవరావు మంగతాయి విద్యార్థులకు ఐడి కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, రేణుక పంచాయతీ కార్యదర్శి రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయం విద్యార్థినికి క్రీడారంగంలో ఘనత

**– బాక్సింగ్ అండర్..14 విభాగంలో మెరిసిన యోగిత**



మిర్యాలగూడ, ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామ శివారులోని కేంద్రీయ విద్యాలయం ఏడవ తరగతి విద్యార్థిని బి.యోగిత జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చింది. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో జూలై 27న జరిగిన 54వ కెవిఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్.. 2025లో ఆమె బాక్సింగ్ అండర్..14, 34..36 కేజీల విభాగంలో కాంస్య పతకంను సాధించింది.ఈ ఘనతకు జిల్లా స్థాయి అధికారులు ప్రశంసలు కురిపించారు. నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, జిల్లా యువజన క్రీడాభివృద్ధి శాఖ అధికారి అక్బర్ ఆలీ యోగితను ప్రత్యేకంగా అభినందించారు.యోగిత మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియంలో కోచ్ రవీందర్ గౌడ్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందింది. ఆమె విజయం వెనుక ఉన్న శ్రమను గుర్తించిన అధికారులు శిక్షకుడు రవీందర్ గౌడ్‌తో పాటు యోగిత తల్లిదండ్రులను కూడా అభినందించారు.ఈ విజయంతో జిల్లా క్రీడా రంగంలో మరో గర్వకారణమైన అడుగు పడిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఆత్మ రక్షణకు కరాటే సాధన అవసరం

**– సబ్ ఇన్స్‌పెక్టర్ విజయ్ భార్గవ్**




చౌటుప్పల్, ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– ఇటీవలి కాలంలో అమ్మాయిలపై జరుగుతున్న దాడుల దృష్ట్యా ఆత్మరక్షణ కోసం కుంగ్ ఫూ, కరాటే ఎంతో అవసరమని సబ్ ఇన్స్‌పెక్టర్ విజయ్ భార్గవ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటి పరిధిలోని గాంధీ పార్క్ వద్ద ఉన్న ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాల, శ్రీ మేధ జూనియర్ కళాశాలలో విద్యార్థినీలకు ఉచిత కుంగ్ ఫూ, కరాటే శిక్షణా కార్యక్రమాన్ని కుంగ్ ఫూ, కరాటే బ్లాక్ బెల్ట్ బొడ్డు పరమేష్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ విజయ్ భార్గవ్ హాజరై ప్రారంభించి మాట్లాడుతూ... విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ లలో తమ వ్యక్తిగత సమాచారాన్ని ఉంచకూడదని తెలిపారు. విద్యార్థులు విద్యపై ఆసక్తి పెంచుకొని లక్ష్యసాధనకై కృషి చేయాలని సూచించారు. విద్యార్థినీల ఆత్మరక్షణ కోసం కుంగ్ ఫూ, కరాటే లాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కళాశాల యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మీ, ప్రిన్సిపల్ సిలివేరు శ్రీనివాస్, లింగస్వామి, రాజు, నిరంజన్, బాలక్రిష్ణ, రాజేష్, జ్యోతి, రజిత, నవ్య, జ్యోతి, భాగ్యలక్ష్మి, రాణి , విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో జూలకంటి రంగారెడ్డికి వినతిపత్రం అందజేత

**– చౌటుప్పల ప్రైవేటు జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు**



చౌటుప్పల్, ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, కోయ్యలగూడెం గ్రామంలో ప్రైవేటు జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం వినతిపత్రం అందజేశారు. గత నాలుగు సంవత్సరాల నుండి స్కాలర్‌షిప్‌లు రాక ఇబ్బందులు పడుతున్నామని, కనీసం కరెంటు బిల్లులు కట్టలేని పరిస్థితిలలో ప్రైవేటు జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు ఉన్నాయని, అధ్యాపకులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితులు ఉన్నాయని, కళాశాలల అద్దె భవనాలకు అద్దెలను చెల్లించలేని పరిస్థితులలో కాలేజీల యాజమాన్యాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి సిపిఎం పార్టీ తరపున తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు జూనియర్ కళాశాలల నిర్వాహకులు బత్తుల శంకర్, గంగాపురం జంగయ్య, వలమల్ల రాజశేఖర్, సిలివేరు శ్రీనివాస్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పలలోని రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన జి వెంకట్రామ్ రెడ్డి

చౌటుప్పల్, ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ ప్రభుత్వ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ అభ్యర్థన మేరకు మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామ్ రెడ్డి పాఠశాలను సందర్శించి పాఠశాల ఆవరణాన్ని, భోజనశాలను, ఆట స్థలాన్ని పరిశీలించారు. భోజనశాలను




పరిశుభ్రంగా ఉంచుకోవాలని, హైజెనిక్ గా మెయింటైన్ చేయాలని, వార్డెన్ కు తగు సూచనలు చేశారు. నీటిని వృధా చేయరాదని విద్యార్థినీలకు తెలిపారు. పారిశుధ్య సమస్యలు ఉంటే తెలియజేయాలని సూచించారు. కోతుల బెడదను నియంత్రణ మార్గాలను అనుసరించి పరిష్కరిస్తామని తెలియజేశారు.

# యాదాద్రి థర్మల్ స్టేషన్– స్టేజ్–2 యూనిట్ ప్రారంభానికి మంత్రుల హాజరు



మిర్యాలగూడ, ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటిపిఎస్) లో శంకుస్థాపన, యూనిట్ ప్రారంభ కార్యక్రమాలకు ఆగస్టు 1న రాష్ట్ర స్థాయి మంత్రులు పర్యటించనున్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు–భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరవుతారని అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ఉదయం 9:00 గంటలకు బయలుదేరి, ఉదయం 10:00 గంటలకు వైటిపిఎస్ చేరుకోనున్నారు. అనంతరం ఉదయం 10:15 నుంచి 11:00 గంటల వరకు సమీకృత టౌన్‌షిప్ శంకుస్థాపన కార్యక్రమం జరుగనుంది. 11:05 నుంచి 11:45 గంటల వరకు వైటిపిఎస్ స్టేజ్–2లో 800 మెగావాట్ల యూనిట్–1 ను జాతికి అంకితం చేయనున్నారు.అలాగే మధ్యాహ్నం 12:10 నుంచి 1:00 గంటల వరకు జెన్కో, బిహెచ్ఇఎల్ అధికారులతో కలిసి ప్రాజెక్టు పనులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, చర్చా గోష్టి నిర్వహించనున్నారు.మధ్యాహ్నం 1:45కు దామరచర్ల నుంచి తిరిగి బేగంపేట వెళ్తారని వెల్లడించారు.

# ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరగాలి.

**– కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయనఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఔషధ నిల్వలు, శుభ్రత, రోగులకు అందిస్తున్న సేవల నాణ్యతను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్నటువంటి ఆపరేషన్ గది మరియు లేబర్ రూమును కలెక్టర్ పరిశీలించి ఆపరేషన్ గదిలో మందులు నిల్వ ఉండటాన్ని గమనించి ఇక్కడ ఎందుకు నిల్వ చేశారు, ఆపరేషన్ థియేటర్ ఉపయోగిస్తున్నారా లేదా అని వైద్యులను ప్రశ్నించారు. వైద్యులు మూడు నెలలకు సంబంధించి మందులను ముందుగా నిల్వ చేసినట్లు తగిన ప్రదేశం లేక ఇక్కడ నిల్వ చేసినట్లు వివరించారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్ సిబ్బందిని అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రజల్లో ప్రభుత్వ వైద్య వ్యవస్థపై నమ్మకం పెరగాలి అని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రాలు గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలందించాలంటే వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తమ విధుల్లో నిబద్ధతతో, సమయపాలన పాటిస్తూ సేవలందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో రోగుల కోసం అవసరమైన రక్తపరీక్షలు, సీజనల్ వ్యాధుల నివారణకు మందుల సరఫరా, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో దోమల వల్ల వ్యాపించే వ్యాధులు ఎక్కువగా ఉన్నందున తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజల ఆరోగ్యం సంరక్షణలో ఆరోగ్య కేంద్రాల పాత్ర కీలకమని అన్నారు. ఆసుపత్రి రికార్డుల నిర్వహణ, వైద్య సేవల నాణ్యత పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులకు సిబ్బందికి సూచించారు. ఆస్పత్రి ఆవరణలో నాటిన మునగ, కరివేపాకు మరియు ఉసిరి చెట్లను కలెక్టర్ పరిశీలించి ఇంకా మిగతా ఖాళీ ప్రదేశంలో కూడా ఈ మొక్కలను నాటాలని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు దగ్ధం కేసులో ఇద్దరు అరెస్ట్

- నిందితులిద్దరూ పాత నేరచరిత్ర ఉన్నవాళ్లు
- గ్రామస్తుల విమర్శల దృష్టిని మళ్లించేందుకే దాడి
- డీజిల్, కాగడాతో పథకం ప్రకారం నిప్పుపెట్టిన ఘటన
- నిందితుల నుంచి లైటర్, ఫోన్లు, నేరానికి వాడిన బట్టలు స్వాధీనం
- మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య వివరాలు



మిర్యాలగూడ, ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):–: తడకమళ్ల గ్రామంలో ఆర్టీసీ బస్సు దగ్ధం ఘటనలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్టు మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య గురువారం రాత్రి వెల్లడించారు. జూలై 23 అర్ధరాత్రి 2 గంటల సమయంలో తడకమళ్ల గ్రామ సెంటర్లో ఎంపీపీ పాఠశాల ఎదుట పార్క్ చేసిన టిజి 05 జడ్ 0047 నంబర్ గల మిర్యాలగూడ డిపో ఆర్టీసీ బస్సును గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టిన ఘటనపై విచారణ ప్రారంభించగా, పలు నిజాలు వెలుగులోకి వచ్చాయి. వివరాల్లోకి వెళ్తే...బస్సు దగ్ధం చేయడంలో స్థానికులు కుసుమ సుదర్శన్ రెడ్డి, తంగేళ్ల జానకి రెడ్డి పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. సుదర్శన్ రెడ్డి తన పొలం పక్కన ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ భూమిని అక్రమంగా ఆక్రమించుకున్న వ్యవహారాన్ని గ్రామస్తులు విమర్శించడంతో, దృష్టి మళ్లించేందుకు ఈ దాడికి పాల్పడ్డట్లు దర్యాప్తులో తేలింది.వారిద్దరూ పథకం ప్రకారం సుదర్శన్ ఇంటి నుండి డీజిల్ తీసుకొని, కాగడాతో కలిపి బస్సులో నిప్పంటించారు. అనంతరం ఎవరికీ తెలియకుండా గ్రామం విడిచి వెళ్లగా, మళ్లీ గ్రామానికి వస్తుండగా సబ్‌స్టేషన్ వద్ద పట్టుబడ్డారు. విచారణలో నేరాన్ని ఒప్పుకోవడంతో పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించారు. వారితో పాటు దాడికి ఉపయోగించిన బట్టలు, లైటర్, సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితుల్లో సుదర్శన్ రెడ్డిపై ఇప్పటికే 8 కేసులు, జానకి రెడ్డిపై 5 కేసులు ఉన్నాయి.ఈ ఘటనపై సెక్షన్ 379, 426 ఐపీసీ, 303(2), 329(3), 351(2), 61(2), 326(%+%) రీడ్ విత్ 3(5) బిఎన్ఎస్, సెక్షన్ 3 ఆఫ్ పీడీపీపీ యాక్ట్ – 1984 కింద కేసు నమోదు చేసి, ఇద్దరిపైనా రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.ఇలాంటి చర్యలు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించడమే కాక ప్రజల భద్రతను కూడా ప్రమాదంలో పడేస్తాయని హెచ్చరించిన ఎస్ఐ లక్ష్మయ్య, భూములు ఆక్రమించడమో, హింసాత్మక చర్యలకో పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరికైనా ఇలాంటి నేరస్తుల వల్ల ఇబ్బంది ఉంటే పోలీసులను నిర్భయంగా ఆశ్రయించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# లక్కారంలో అక్రమ మద్యం పట్టివేత




చౌటుప్పల్, ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని, లక్కారం గ్రామంలో ఉన్న సిరి కిరాణా జనరల్ స్టోర్ లో తనిఖీ చేయగా షాపు నిర్వాహకురాలు సిలువేరు కవిత అక్రమంగా మద్యం అమ్మకాలను ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని గుర్తించామన్నారు. అట్టి తనిఖీలలో ఓసి 180 ఎంఎల్ 04 బాటిళ్లు, ఐబి 180 ఎం ఎల్ 02 బాటిల్, డక్కన్ బ్లూ 180 ఎంఎల్ 06 బాటిల్స్ గుర్తించి, అట్టి మద్యం సీసాలను స్వాధీన పరుచుకున్నామని సిఐ తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న సిలువేరు కవిత పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ తెలిపారు.

# నేటి నుంచి రేషన్‌కార్డుల పంపిణీ

హైదరాబాద్ సిటీ: హైదరాబాద్ జిల్లాలో నూతన ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) పంపిణీ చేసేందుకు ప్రభుత్వం షెడ్యూలు ఖరారు చేసింది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి (రవాణా శాఖ) పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతుల మీదుగా శుక్రవారం నుంచి నగరంలోని మూడు చోట్ల పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామని కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. ఆగస్టు 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు కొత్త రేషన్‌కార్డులను అర్హులకు పంపిణీ చేస్తారని తెలిపారు.ముందుగా ఖైరతాబాద్, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గాలలో అందజేస్తామన్నారు. కొత్త కార్డులు 55,378 ఉండగా, లబ్ధిదారుల సంఖ్య 2,01,116. ఇప్పటికే ఉన్న పాత రేషన్‌కార్డుల్లో 1,37,947 మంది అర్హులను చేర్చడం ద్వారా 2,32,297 మందికి లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు.

# ఆటోడ్రైవర్ పట్ల మానవత్వం చాటుకున్న కుల్కచర్ల గ్రామ నివాసి వడ్డే శివప్రకాష్



ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– కుల్కచర్ల: గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ లో ఆటో డ్రైవర్ గా బతుకుదెరువు కోసం డ్రైవిం చేస్తూ సాటి ఆటో డ్రైవర్ల పట్ల కుల్కచర్ల గ్రామ నివాసి వడ్డే శివ ప్రకాష్ మానవత్వం చాటుకుంటున్నాడు. హైదరాబాద్ నగరంలోని మైండ్ స్పేస్ వద్ద ఈ నెల 26న ఒక ఆటో డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఖమ్మం జిల్లాకు చెందిన ఆ డ్రైవర్ ఆటోలోనే విగతజీవిగా కనిపించాడు. ఈ విషయం తెలుసుకున్న తోటి ఆటో డ్రైవర్లు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. వారందరూ కలిసి సహచర ఆటో డ్రైవర్ మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆసరాగా ఉండాలని మానవత్వం చాటుతున్నారు. ఈ సంఘటనను తెలుసుకున్న ఆటో డ్రైవర్ వడ్డే శివప్రకాష్,వెంకట్ డ్రైవర్లు వెంటనే స్పందించారు. తమ మేలుకో ఆటో డ్రైవర్ అన్న టీమ్‌లోని సభ్యులతో చర్చించి, ప్రతి ఒక్కరి నుండి కొంత డబ్బు సేకరించి, మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించారు. కుటుంబానికి అండగా: మృతునికి ఇద్దరు కూతుర్లు ఉండటంతో, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, 22,350 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా, ఆ డబ్బును వారిద్దరి పేరు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని సూచించారు. ఈ సంఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. అయితే, తోటి ఆటో డ్రైవర్లు చూపిన మానవత్వం అందరినీ కదిలించింది. ఈ కార్యక్రమంలో వడ్డే శివప్రకాష్, వెంకట్ డ్రైవర్ ఆర్ యాదగిరి, వెంకటేష్,జైపాల్, నరసింహ, తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీ ఆయా దాష్టీకం

**– విచక్షణ రహితంగా బాలుడికి వాతలు**



నూతనకల ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– విచక్షణ లేకుండా బాలుడిని తీవ్ర గాయాలు పాలు చేసిన సంఘటన మండల పరిధిలోని మాచనపల్లిలో గురువారం జరిగింది. తల్లిదండ్రులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మాచనపెల్లి అంగన్వాడీ సెంటర్1లో ఆయాగా పనిచేస్తున్న సోమమ్మ అంగన్వాడి కేంద్రానికి వచ్చిన బాలుడిని విచక్షణ రహితంగా కొట్టడంతో బాలుని తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు. అంగన్వాడీలో పిల్లలకు ఆటపాటలతో అమ్మ ఒడిని తలపించేలా పాఠశాల అంటే భయం పోయేలా తీర్చిదిద్దాల్సిన సిబ్బంది పిల్లల పట్ల అమానుషంగా ప్రవర్తించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలపై అమానుషంగా ప్రవర్తించిన ఆయా పై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. సంఘటనపై సూపర్వైజర్ మంజులతను వివరణ కోరగా అంగన్వాడి టీచర్లు సెక్టార్ మీటింగ్ ఉన్నందున నూతనకల్ కు వచ్చారని, ఆయాలు డ్యూటీలు ఉన్నారని తెలిపారు.సంఘటనపై విచారణ జరిపి శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# విద్యుత్ శాఖలో పదవీ విరమణ వేడుక ఘనంగా

- విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం
- సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలన్న డిఇ శ్రీనివాసచారి సూచన
- అన్ని ఉద్యోగ సంఘాల సమన్వయంతో ఘన సన్మానం
- పలువురు అధికారులు, నాయకులు పాల్గొని శుభాకాంక్షలు



మిర్యాలగూడ, ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– ఉద్యోగ జీవితంలో నేర్చుకున్న అనుభవాన్ని సామాజిక సేవలకే అంకితం చేయాలి అని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ ఎం. శ్రీనివాసచారి అన్నారు. మిర్యాలగూడ డివిజన్ విద్యుత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన పదవీ విరమణ సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ విద్యుత్ బిసి ఉద్యోగులు పగిడి పుల్లయ్య, వెంకటమ్మ లైన్ మెన్ దంపతులు పదవీ విరమణ పొందిన సందర్భంగా విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున ఘనంగా సన్మానం చేశారు. సంఘం డివిజన్ అధ్యక్షుడు బచ్చు రామచందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంలో ఎం.ఏడిఈ కోడిరెక్క రవికుమార్, రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, టౌన్ టూ ఏఈ రవీందర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు వై.వి. గిరి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి 1104 యూనియన్, 327 యూనియన్, టీఆర్‌వీకేఎస్ యూనియన్, ఎస్సీ, ఎస్టీ సంఘాలు, మైనార్టీ, ఓసి అసోసియేషన్లు సహా పలువురు మహిళా ఉద్యోగులు, కార్మికులు హాజరై సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.డివిజన్ ప్రధాన కార్యదర్శి రాచకొండ వెంకన్న, చంద్రశేఖర్, గంజి పాండురంగ, హరికిషన్,కొండల్, వినయ, అనుష, నవీన్, మురళి, హరి, షఫీ, తోట వెంకటేశ్వర్లు, కొండల్ నాయక్,రిజ్వాన్, సైదులు, కృష్ణారెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు అర్హులకు అందేలా చూడాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- ఇళ్ల నిర్మాణాల్లో విమర్శలకు తావివ్వోదు
- స్థోమతలేని లబ్ధిదారులను గుర్తించాలి
- మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలి
- మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ
- పలు రికార్డులు పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి
- మర్రిగూడెం ఎంపిడిఓ మునయ్య కు షోకాజ్ నోటీసులు జారీ



మునుగోడుఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):– : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో విమర్శలకు ఆరోపణలకు తావివ్వోదు అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు..మునుగోడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ మండలాల ఎంపీడీవోలు, తహశీల్దార్లు ,గృహనిర్మాణ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సమీక్ష నిర్వహించారు..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమములో ఇండ్ల గ్రౌండింగ్ లో నిర్లక్ష్యం వహించడంతోపాటు పీ ఏం ఏ వై గ్రామీణ్ ఆన్లైన్ ఎంట్రీ వివరాల నమోదులో నిర్లక్ష్యం వహించిన మర్రిగూడ ఎంపిడిఓ మునయ్య కు కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు..కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ..ఇండ్ల గ్రౌండింగ్ సోమవారం నాటికి 50 శాతం పురోగతి తీసుకురావాలని అన్నారు.ఇల్లు మంజూరు అయ్యి కట్టుకునేందుకు ఆర్థికంగా స్థోమతలేని లబ్ధిదారులను గుర్తించి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించేలా ప్రోత్సహించాలని సూచించారు..ఇళ్ల విషయములో పూర్తి పారదర్శకత పాటించాలని సూచించారు..మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు..ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవలు,ఓపీ,వివిధ రికార్డులు పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు..చండూరు ఆర్డీఓ శ్రీదేవి, గృహ నిర్మాణశాఖ పిడి రాజ్ కుమార్, ఎంపీడీవో లు,తహశీల్దార్ లు,పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు..

# దేవలమ్మ నాగారంలో అక్రమ మద్యం పట్టివేత



చౌటుప్పల్, ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):–యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, దేవలమ్మ నాగారం గ్రామంలో అక్రమంగా మద్యం అమ్మకాలను ఎలాంటి అనుమతులు లేకుండా అమ్ముతున్నారన్న సమాచారం మేరకు స్థానిక పోలీసులు దాడులు నిర్వహించారు. సిఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... చౌటుప్పల్ మండలం, దేవలమ్మ నాగారం గ్రామంలో కోయగుర వెంకటేష్ ఇంట్లో తనిఖీ చేయగా ఐబీ 180 ఎం.ఎల్ 09 బాటిల్స్, ఓసి 180 ఎం ఎల్ 07 బాటిల్స్, కేఎఫ్ లైట్ బీర్ మూడు బాటిల్స్ గుర్తించమన్నారు. అట్టి మద్యం సీసాలను స్వాధీన పరుచుకున్నామని సిఐ తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ తెలిపారు.

# జోరుగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు...



తల్లాడ, తెలంగాణపత్రిక ఆగస్టు 1 తల్లాడ మండలం లోని పాత మిట్టపల్లి గ్రామంలో పలు వీధుల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగాయి వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు దరి చేరకుండా బ్లీచింగ్ చల్లడం దోమలు ప్రబలకుండా మురికి కాలువలో ఆయిల్ బాల్స్ వేయడం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం ప్రజలకు వివరిస్తూ పనులను పర్యవేక్షిస్తున్న పంచాయతీ కార్యదర్శి ముదిగొండ రమ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు పట్ల అందరూ జాగ్రత్త వహించాలని మురికినీరు నిల్వ ఉంచకూడదని పాత టైర్లు . కొబ్బరి బోండాలు లాంటివి పరిసర ప్రాంతాల్లో ఉండటం వల్ల నీరు నిలిచి వాటి లోపల దోమలు పెరుగుతాయని అలా దోమలు పెరగడం వల్ల అవి కుట్టడం గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధులైన డెంగ్యూ మలేరియా బారిన పడతారని ప్రజలతో మాట్లాడారు గ్రామ పారిశుధ్యంలో ప్రతి ఒక్కరూ తమవంతుగా భావించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు

# ముత్యంపేటలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



మల్లాపూర్ ఆగస్టు 01 (తెలంగాణ పత్రిక) మండలంలోని ముత్యంపేటలో శుక్రవారం అంగన్వాడి పాఠశాలలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ ఆగస్టు ఒకటి నుండి ఏడవ తారీఖు వరకు ప్రతి సంవత్సరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈరోజు ముత్యంపేటలో తల్లిపాల వారోత్సవాలు, అన్న ప్రసన్న, అక్షరాభ్యాసాలను ఘనంగా నిర్వహించారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టాలని అలాగే తల్లిపాలు పట్టడం వల్ల బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలకు సంబంధించిన విశిష్ట పోషక విలువలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఓ లింగ రామ్మోహన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ, ఎంఎల్ హెచ్ పి నిర్మల,హెల్త్ అసిస్టెంట్ కృష్ణారావు, పంచాయతీ కార్యదర్శి మోబిన్, ఏఎన్ఎం రమ, అంగన్వాడి టీచర్లు ఆమెటి శ్రీలత,దాసరి లక్ష్మి,సుద్దాల కృష్ణవేణి,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పేదలకు ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి

- ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
- ప్రభుత్వం ఇవ్వకపోతే ఆందోళన చేస్తాం



సదాశివపేట, ఆగస్టు 01, (తెలంగాణ పత్రిక ) సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామంలో పేదలకు ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. నేడు సిపిఎం ఆధ్వర్యంలో సదాశివపేట మండలంలోని ఆత్మకూరులో బస్తీ బాటలో భాగంగా గ్రామం లో పర్యటన చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో సర్వే నం170 లో సుమారు 20 సంవత్సరాల క్రితం 6 ఎకరాలు భూమిని కొనుగోలు చేసిందని అన్నారు.ప్రభుత్వం స్థలం లో ఇండ్ల స్థలాలు ఇచ్చినప్పటికీ నేటికీ లబ్దిదారులకు పొజిషన్ చూపలేదని అన్నారు. ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి పట్టాలు పంపిణీ చేసినా, ప్రజలకు పొజిషన్ చూపకపోవడం వల్ల పేదలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వంఎన్నికలు ముందు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం పేదలకు వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.. యువత కు ఉపాధి చూపించాలని డిమాండ్ చేశారు. మహిళలకు ప్రభుత్వం ఇస్తానని చెప్పిన 2500/ చెల్లించాలని అన్నారు. ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలని అన్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండలం కార్యదర్శి వి ప్రవీణ్, గ్రామ నాయకులు పుష్పమ్మ, రాములు తదితరులు పాల్గొన్నారు..

# మోదీ కానుకగా నేరెళ్లలో విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఆగస్టు 01 తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 26 సైకిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోదీ కానుకగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బండి సంజయ్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా 20,000 సైకిళ్లు పంపిణీ చేస్తున్నామని అందులో భాగంగా తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు 26 సైకిళ్లు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ విద్యాసాగర్,మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కాసు గంటి రాజు రావు,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ జూకంటి అఖిల్, మండల ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు,కోని వినయ్,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డ్ అన్యాయం అక్రమం

- జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్.



మందమర్రి టౌన్ ఆగస్టు ఒకటి 01 (తెలంగాణ పత్రిక) మందమర్రి హెచ్ ఎం ఎస్ కార్యాలయంలో సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో హెచ్ ఎం ఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, మాట్లాడుతూ హైయ్యర్ రిఫరల్స్ పేరుతో 9 నెలలు 52 మంది కార్మికులకు జీతాలు రాకుండా చేసి కోతపెట్టి చివరకు కేవలం ఐదుగురిని మాత్రమే ఇన్వాలిడేషన్ చేయడంలో ఆంతర్యం ఏమిటి 47మంది కార్మికులను అన్యాయంగా ఫిట్ ఫర్ సేం జాబంటే ఇంతకంటే దారుణం ఏముంటుందని కామెడ్ రియాజ్ అహ్మద్ మండిపడ్డారు. ఫిట్టైతే 9నెలల క్రితమే వాళ్లపని వాళ్లకిస్తే 9నెలల జీతం, దగ్గరదగ్గరగా 15 నుండి 20 లక్షల రూపాయలు నష్టపోకుండా ఉండురుకదా అని రియాజ్ అహ్మద్ ప్రశ్నించారు.52 మంది కార్మికులు ఆల్రెడీ హయ్యర్ రిఫరల్స్ కు పోయినవారిని 9నెలలు అన్ ఫిట్లు ఉంచి ఇప్పుడు అందరూ ఫిట్టంటే అర్థమేంటి, మీకు బేరం కుదరలేదా,పైసలు ముట్టలేదా, ఎందుకు ఫిట్ చేసిర్రు ఒకవేళ నిజంగానే వాళ్లు ఫిట్టుగుంటే ఈరోజు ఫిట్టన్నాక మరి ఆరోజు ఫిట్టైందుకనలేదని హెచ్చరించారు. వెంటనే వీల్లందరికీ మళ్లీ మెడికల్ బోర్డ్ నిర్వహించి అందరినీ అన్ ఫిట్ చేయాలని హెచ్ ఎం ఎస్ డిమాండ్ చేస్తోంది. ఈ అక్రమ ఫిట్టమీద హెచ్ ఎం ఎస్, తో పాటు సింగరేణి కార్మికులందరికీ అనుమానాలు ఉ న్నాయని వారన్నారు. రెండు సంవత్సరాల సర్వీస్ ముందుగా మెడికల్ కావాలి అని అప్లికేషన్ పెట్టుకున్న కార్మికులకు హైదరాబాద్ డాక్టర్లు, కొత్తగూడెం డాక్టర్లు కాకుండా ప్రతీఏరియా హాస్పిటల్ లో ఎక్కడివారికి అక్కడే మెడికల్ పెట్టుకున్న ప్రతీకార్మికున్ని అన్ ఫిట్ చేస్తే మెడికల్ దందానే ఉండదుకదా అనివారన్నారు. ఇదేకాకుండా మళ్లీఇందులో డిజిగ్నేషన్ ప్రొటెక్షన్ లేకుండా ఓవర్ మెన్లను , సర్వార్లను , ఫిట్టర్ , ఎలక్ట్రీషియన్, అందరినీ జనరల్ అసిస్టెంట్లుగా డీప్రమోట్ చేస్తూ కార్మికుల కడుపు కొట్టడమా సూటబుల్ జాబంటే, హై డిజిగ్నేషన్ కార్మికులను జనరల్ అసిస్టెంట్లుగా మార్చి వారిని మానసిక్షోభకు గురిచేస్తే హార్ట్ ఎటాక్ లు రావచ్చు, సూసైడ్ అటెంప్ట్ కావచ్చని వీటికి బాధ్యత యాజమాన్యానిదేనని, రియాజ్ అహ్మద్, హెచ్చరించారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సిగ్గుపడాలి. మైనింగ్, టెక్నీషియన్స్ కు డిజిగ్నేషన్ ప్రొటెక్షన్ మాట్లాడమని వారికి వారివారి పనులనే ఇచ్చేవిధంగా ఒప్పందం చేశామని పేపర్లలో మీటింగుల్లో ఊదరగొట్టారు ఇదేనా మీరు చేసుకున్న%ం% అగ్రిమెంట్ అని రియాజ్ తీవ్రంగా ఖండించారు. 52మంది కుటుంబాలను సింగరేణి సంస్థ ఆదుకోవాలని, వారందరినీ తిరిగి అన్ ఫిట్ చేయాలని హెచ్ ఎం ఎస్ డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఎస్ జనరల్ సెక్రటరీ కామెడ్ రియాజ్ అహ్మద్, హెచ్ ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపుసారయ్య, మందమర్రి ఏరియా హెచ్ ఎం ఎస్ వైస్ ప్రెసిడెంట్ జె.శ్రీనివాస్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి, కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ సి ఏ మంచిర్యాల జిల్లా బాధ్యులు ప్రదీప్ పైన సిఐడి అధికారులకు ఫిర్యాదు.




మందమర్రి టౌన్ ఆగస్టు 01 (తెలంగాణ పత్రిక) గత 15 సంవత్సరాలుగా బీసీసీఐ పంపే లక్షలాది రూపాయల అవినీతి జరిగిందని దీనికి బాధ్యులైన లిహైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా బాధ్యులు ప్రదీప్ పై హైదరాబాద్ సిఐడి కార్యాలయంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పైడిమల నర్సింగ్,జిల్లా కోఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు, మరియు టి సి ఏ రాష్ట్ర కమిటీ,సభ్యులు అందరూ కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది గతంలో మంచిర్యాల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ భాస్కర్.కి ప్రదీప్ పైన చేసిన నిధుల దుర్వినియోగం పైన కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. దీనిపై ఇంత వరకు ఎటువంటి విచారణ చేయనందున తెలంగాణ రాష్ట్ర సిఐడి కార్యాలయంలో సాక్షాధారాలతో సహా హెచ్సీఏ మంచిర్యాల జిల్లా బాధ్యులు ప్రదీప్ పైన కంప్లైంట్, ఇచ్చి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి దోచుకున్న నిధులను మంచిర్యాల జిల్లా క్రికెట్ క్రీడాకారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని టి సి ఏ మంచిర్యాల జిల్లా పక్షాన సిఐడి అధికారులను కోరడం జరిగింది.

# ప్రభుత్వ సంస్థల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

- కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి ,ఆగస్టు 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి ,ఆగస్టు 1,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు, రెసిడెన్షియల్ సంస్థలు మరియు సంక్షేమ హాస్టళ్లకు 2025–26 సంవత్సరానికి అవసరమైన కోడి గుడ్ల సరఫరా కోసం నిర్వహించిన టెండర్ ప్రక్రియలో అర్హత పొందిన బిడ్డర్ల ఆర్థిక బిడ్లను తేదీ 01-08-2025 న ఉదయం 11:00 గంటలకు కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్, కామారెడ్డిలో జిల్లా కలెక్టర్ జిల్లా కొనుగోలు కమి టీ చైర్మన్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో, డి పి సి సభ్యుల సమక్షంలో, బిడ్డర్ల సమక్షంలో తెరవటం జరిగింది. ఈ సందర్భంగా కోడిగుడ్ల సరఫరాకు ఎంపికైన ఏజెన్సీని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే ప్రభుత్వ ఉద్దేశం మేరకు అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో కోడిగుడ్ల సరఫరాను ఎంపిక చేయడం జరిగిందనిప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశ బరువుతో కూడిన నాణ్యమైన కోడిగుడ్లని మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, డిఎస్పిడిఓ వెంకటేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ %డి% డిస్ట్రిక్ మైనార్టీ వెల్ఫేర్ అధికారి దయానంద్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సతీష్ యాదవ్, జిల్లా కొనుగోలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 77 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు

- రక్తదానం చేసే వారికి క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువ



కామారెడ్డి ,ఆగస్టు 1,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ వైద్యశాలలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ఈ రోజు 77 వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే తోటి వారి ప్రాణాలను కాపాడడం మాత్రమే కాకుండా రక్తదానం చేసిన వారికి ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం గుండె సంబంధిత,కొలెస్ట్రాల్,క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని అన్నారు రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని రక్తదానం చేయడానికి ఇప్పటికీ సమాజంలో కొంతమంది వెనకడుగు వేస్తున్నారని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,ఉపాధ్యక్షులు పర్వ వెంకటరమణ,టెక్నీషియన్ ప్రమోద్ లు పాల్గొన్నారు

# జేత్వాన్ బుద్ధ విహార్ లో దళిత నేత అన్నభావు సాటె జయంతి



వాంకిడి ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):- అంబేద్కర్ వాది,దళిత ఉద్యమకారుడు, సాహిత వేత్త, కవి అన్నాభావు సాటె 105వ జయంతిని శుక్రవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర విముక్తి, అంటరానితనం దళితులను, శ్రామిక వర్గాల ప్రజలకు స్వేచ్ఛ లభించ కుండ భారత దేశ బూర్జువా వర్గం అణచి వేస్తుందని , 1947 ఆగస్టు 16 తేదీన బొంబాయి లో 20 వేల మంది కార్మికులతో మహా పాదయాత్ర చేసిన నిజమైన ప్రజాస్వామ్య వాది నాయకులు అని కొనియాడారు. ఆయన జీవిత కాలంలో 35 నవలలు, 13 కథ సంకలనాలు, 3 నాటకాలు, 10 మరాఠీ పాటలు, 14 జానపద నాటకాలు, మరియు 12 వ్యాసాలను రాశారని,ఆయన రచనలు భారత శ్రామిక వర్గం జీవన విధానం,దోపిడికి గురైన వారి గురించి, అణగారిన వర్గాల కష్టాలను కళ్ళకు కట్టినట్లు వర్ణించి, ప్రజలను చైతన్య వంతులుగా చేయడానికి దోహద పడ్డాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ వాంకిడి మండల అధ్యక్షులు దుర్గం దుర్యాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, ఉపాధ్యక్షులు దుర్గం సునీల్, సమాజ అధ్యక్షులు శ్యామ్ రావు లహూజి దుర్వే, కార్యదర్శి రెంబెడే ప్రశాంత్, సంయుక్త కార్యదర్శి రోషన్ ఉప్రే, కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు దుర్గం ప్రశాంత్,సిద్ధార్థ యువజన సంఘం నాయకులు దుర్గం దీపక్ జైపాల్,మారుతి, రమేష్ జాడే,లద్దు చునార్కర్,పెరుగు తుకడు,తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు 5నెలల వేతనాలు చెల్లించాలి

- సిఐటియు డిమాండ్



కామారెడ్డి ,ఆగస్టు 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీల కార్మికులకు గత ఐదు మాసాలుగా రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా నాయకులు డిమాండ్ చేశారు మద్నూర్ మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు ధర్నా నిర్వహించి కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు. జిల్లా నాయకులుసురేష్ గొండ పాల్గొని మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా9 నెలల నుండి కోడిగుడ్ల బిల్లులుఐదు నెలల పెండింగ్ వేతనాలు కూరగాయల బిల్లులుఇతర కిరాణా సామాన్ బిల్లులు లేక కార్మికులు. కిరాణా షాప్ యజమాన్యం దగ్గర ఉద్దెర సామాన్లు కొరకుతము దగ్గర ఉన్నబంగారము పుస్తెలతాడులుకొన్నిచోట్ల తాకట్టు పెట్టి వడ్డీ కింద కిరాణా సామాన్లు తెచ్చితము గ్రామాల్లో ఉన్న పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు మంచి భోజనాలు అందిస్తూ సేవలు చేస్తున్న వీరికి నెల తరబడి. బిల్లులు ఇవాక. వేతనాలు రాక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా ఈ రెండు మూడు రోజుల్లో బిల్లులు రాకుంటేహైదరాబాద్ లోనివిద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముందు. ఆగస్టు ఆరు వదేతనేదు ధర్నా నిర్వహిస్తామని ఈ సందర్భంగా సిఐటియు. జిల్లా నాయకులుసురేష్ గొండ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మిక సంఘం. జిల్లా కార్యదర్శి సరస్వతి మద్నూర్ మండల అధ్యక్షురాలు సావిత్రిబోగ్గి మండల అధ్యక్షురాలువిజయ బాయ్మండల కార్యదర్శి ఫర్జానామండల కోశాధికారి. లాలాబాయిసహాయ కార్యదర్శిమొగులన్ కార్మికులురేఖ భాయ్. ద్రోపత భాయ్మద్నూర్ మండలంలోని డోంగ్లిమండలంలోనివివిధ పాఠశాలల మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి డిగ్రీ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు ప్రవేశపెట్టాలి



కామారెడ్డి ,ఆగస్టు 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు ప్రవేశపెట్టాలని విద్యార్థి సేన సంఘం డిమాండ్ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయ్ కుమార్ కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్తీర్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ.. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ, విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు ప్రవేశపెట్టడం ఎంతో అవసరమన్నారు. దూర ప్రాంతాల పేద, మధ్యతరగతి కుటుంబ విద్యార్థులు అధిక ఖర్చుల కారణంగా ఈ కోర్సులు చదవలేకపోతున్నారని తెలిపారు. కళాశాలల్లో ఈ కోర్సులు ప్రవేశం పెట్టడం వల్ల ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్లో డిమాండ్ ఉన్న ఐటీ, కార్పొరేట్ రంగాల్లో విద్యార్థులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు రూ ఉన్నత విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు ప్రద్యుమ్న, గోపాల్, అంజి, వంశీ, రవళి, ప్రవళిక, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి ,ఆగస్టు 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సహకారంతో శుక్రవారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబర్పేట గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారునికి చెక్కు అంద చేశారు దుండగుల రజనీకాంత్ కు అనారోగ్యంతో బాధపడుతుండగా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 60 వేల రూపాయల చెక్కును అందజేసినట్లు మాజీ జెడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి, పల్లె రామస్వామి గౌడ్, సీతారాం మధు, ఆశ బోయిన శీను, గ్రామ అధ్యక్షులు ఈశ్వర్ గౌడ్, దేవుని పల్లి రాజాం, నిమ్మ వివేక్, రాజయ్య, లింగ గౌడ్, మైస గౌడ్, బాబు, రాజు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# "విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేత"




సదాశివనగర్ మండలం ధర్మరావుపేట ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన నామాల కిషన్ సుమారు 5000 విలువగల ఆట వస్తువులను తెలుగు రాజు కోరిక మేరకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నామాల కిషన్ మాట్లాడుతూ....విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు మానసికల్లాస్ని కలిగిస్తాయని శారీరక ఆరోగ్యం మానసిక ఆరోగ్యం కలిస్తేనే విద్యార్థి పరిపూర్ణవంతుడు అవుతాడని తెలియజేశారు.విద్యార్థులు చదువుతోపాటు ఆటలో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలనితెలిపారు. ఈ సందర్భంగా క్రీడావస్తులను అందజేసిన కిషన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దీకొండ సంతోష్,ఉపాధ్యాయ బృందం నరేందర్,చిన్నయ్య,రాజు,స్వామి,కృష్ణహరి,విజయశ్రీ,అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ మండల సంఘం అధ్యక్షుడిగా దేవిసింగ్ ఎన్నిక



ఎల్లారెడ్డి, ఆగస్టు 1(తెలంగాణ పత్రిక): సదాశివనగర్ మండల జాతీయ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా మాలోత్ దేవిసింగ్ ను ఎన్నుకున్నారు.ఉ పాధ్యక్షులుగా మారా బాల్ రెడ్డి,సెక్రటరీగా పొన్న నర్సింలు,కోశాధికారిగా కొండ రాజశేఖర్,సలహాదారుడిగా పుష్పాంజలిని నియమించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను అభినందనలు తెలియజేశారు.నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు.

# వెహికల్స్... చెకింగ్.... సరైన పత్రాలు లేకుంటే సీజ్

- ఎస్సై పురుషోత్తం

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజునా వాహనాల తనిఖీ నిర్వహించిన. ఎస్ఐ పురుషోత్తం ఆధ్వర్యంలో అదనపు ఎస్సై రాజేందర్ వాహనాల పత్రాలు పరిశీలించి జరిమానా విధించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. వాహనానికి సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని లేదా ఆన్లైన్ కూడా చూపించవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఇచ్చోడ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమోషన్ల షెడ్యూల్ వచ్చేసింది

ఈ నిర్ణయంతో చాలా మంది ఉపాధ్యాయుల కల నెరవేరనుంది. అయితే.. పదోన్నతి పొందిన స్కూల్ అసిస్టెంట్‌లను అవసరమైన బడుల్లోనే నియమిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. గురువారం నాడు పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్ ఈ విషయమై ఉత్తర్వులు జారీ చేశారు.

**పదోన్నతుల షెడ్యూల్ విడుదల..**

ఈ పదోన్నతుల ప్రక్రియ కోసం ప్రభుత్వం ఒక షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. ఆగస్టు 2వ తేదీ నుంచే ఈ ప్రక్రియ మొదలవుతుంది. మొత్తం పది రోజుల్లో ఇది పూర్తవుతుంది. రీజనల్ జాయింట్ డైరెక్టర్లు, జిల్లా విద్యా శాఖాధికారులకు ఈ షెడ్యూల్‌ను పంపించి.. అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆగస్టు 2: గెజిటెడ్ హెడ్ మాస్టర్, స్కూల్ అసిస్టెంట్ ఖాళీలు, అలాగే గెజిటెడ్ హెడ్ మాస్టర్ పోస్టులకు పదోన్నతి పొందాలనుకునే స్కూల్ అసిస్టెంట్‌ల సీనియారిటీ జాబితాలు, స్కూల్ అసిస్టెంట్‌ల పదోన్నతికి సెకండరీ గ్రేడ్ టీచర్స్ సీనియారిటీ జాబితాలను ఆన్‌లైన్‌లో, డీఈఓల వెబ్‌సైట్లలో పెడతారు. ఆగస్టు 3: ప్రభుత్వ, స్థానిక సంస్థల బడుల్లోని స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్ల తాత్కాలిక సీనియారిటీ జాబితాలపై అభ్యంతరాలను తీసుకుంటారు. ఆగస్టు 4, 5: వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి, తుది సీనియారిటీ జాబితాలను విడుదల చేస్తారు. ఆగస్టు 6: పదోన్నతి కోసం స్కూల్ అసిస్టెంట్‌లు తమకు నచ్చిన చోటు కోసం వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలి. ఆగస్టు 7వ తేదీన.. గెజిటెడ్ హెడ్ మాస్టర్ పోస్టులకు స్కూల్ అసిస్టెంట్‌లకు పదోన్నతి ఉత్తర్వులు ఇస్తారు. ఆగస్టు 8, 9వ తేదీల్లో.. గెజిటెడ్ హెడ్ మాస్టర్ పోస్టులకు పదోన్నతి ఉత్తర్వులు ఇచ్చాక, స్కూల్ అసిస్టెంట్, ఇతర క్యాడర్లలో ఖాళీలు ఎంత ఉన్నాయో చూపిస్తారు. సెకండరీ గ్రేడ్ టీచర్స్ సీనియారిటీ జాబితాలపై అభ్యంతరాలు తీసుకుని పరిష్కరించాక, తుది జాబితాలు ప్రకటిస్తారు.

ఆగస్టు 10వ తేదీన స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి కోసం సెకండరీ గ్రేడ్ టీచర్స్ వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలి. ఆగస్టు 11వ తేదీన జిల్లా కలెక్టర్ ఆమోదం వచ్చాక సెకండరీ గ్రేడ్ టీచర్స్ పదోన్నతి ఉత్తర్వులు జారీ చేస్తారు.

# చర్చకు రండి

రేషన్ కార్డులు రాని పేదలు దరఖాస్తు చేసుకుంటే పార్టీలకు అతీతంగా అందజేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రోడ్లు, విద్యుత్, ఇతర సమస్యలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. 56941 రేషన్ కార్డులు ఉంటే 2లక్షల మందికి సన్నబియ్యం అందజేస్తున్నామని ప్రకటించారు. అభివృద్ధి పనుల్లో తమ ప్రభుత్వం రాజకీయం చేయదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇవాళ(శుక్రవారం ఆగస్టు1) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రేషన్ కార్డుల పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన, కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, దేదీప్య, రాజ్‌కుమార్ పటేల్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 11 ఏళ్ల తర్వాత తొలిసారిగా ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను అందజేసిందని ప్రకటించారు గత కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించలేదని.. తమ ప్రభుత్వంలో రేషన్ కార్డుల కోసం ప్రజల ఎదురుచూపులకు తెరపడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సభలో వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృతంలోని తెలంగాణ ప్రభుత్వం సుమారు 6 లక్షల పై చిలుకు కార్డులను అందజేశామని తెలిపారు. దేదీప్య మాట్లాడుతుండగా మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డు తగిలారు. అప్పుడు మీ ప్రభుత్వం చేసిన ప్రతి విషయం ప్రజలు గమనించారని అన్నారు. అనంతరం దేదీప్య మాట్లాడిన తర్వాత ఆక్వా చైర్మన్ రాఘవరెడ్డి గత కేసీఆర్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

ఆ సమయంలో దేదీప్య మాట్లాడేందుకు ప్రయత్నించగా చాల్లే అమ్మ కూర్చో అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. పేదలకు నిజమైన సేవ చేసే పార్టీ కాంగ్రెస్ అని ఉద్ఘాటించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణలో భారీ సంఖ్యలో రేషన్ కార్డులను తమ ప్రభుత్వం అందజేస్తోందని ఆక్వా చైర్మన్ రాఘువరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మీడియాతో మాట్లాడారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాజకీయ సభగా నిర్వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తులను సభపై కూర్చోబెట్టారని మండిపడ్డారు. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు ఇస్తామని గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైందని ధ్వజమెత్తారు కార్పొరేటర్ దేదీప్య. ఉచిత కరెంటు, గ్యాస్ పథకం సరిగా అమలు కావడం లేదని కార్పొరేటర్ దేదీప్య విమర్శించారు. ఇప్పటికైనా గత ప్రభుత్వాలను విమర్శించడం మాని ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబంలో కేసీఆర్ ఎవరికీ సీటు కేటాయించిన బీఆర్ఎస్ శ్రేణులంతా కలిసి పనిచేస్తామని ఉద్ఘాటించారు. ఉప ఎన్నికలో సీటు ఆశిస్తున్నారా అని మీడియా ప్రతినిధులు అడిగిన సమాధానానికి బదులుగా పార్టీ సీటు కేటాయిస్తే బరిలో ఉండేందుకు తాను సిద్ధమని ప్రకటించారు. అదే సమయంలో పార్టీ తరఫున ఎవరికీ సీటు కేటాయించిన పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని దేదీప్య పేర్కొన్నారు.

# సిగాచీ ప్రమాదంపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

పాశమైలారం సిగాచీ పరిశ్రమలో చోటు చేసుకున్న రియాక్టర్ బ్లాస్ట్ ప్రమాదం భారీ ప్రాణ నష్టాన్ని మిగిల్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో సుమారు 40 మందికి పైగా చనిపోయారు. 8మంది ఆనవాళ్లు కూడా దొరకలేదు. ప్రమాద బాధితులకు కంపెనీ కోటి రూపాయల పరిహారం ప్రకటించింది. ఇదిలా ఉంటే తాజాగా సిగాచీ పరిశ్రమ ప్రమాదంపై తెలంగాణ హైకోర్టు సీరియస్ అయ్యింది. ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం సహాయం చేయాలని సూచించింది. ప్రమాదంపై దాఖలైన పిటిషన్‌పై గురువారం నాడు కోర్టు విచారణ జరిపింది. బాధితులకు పరిహారం చెల్లించడంలో ఆలస్యం జరగకుండా చూడాలని కోర్టు.. ప్రభుత్వాన్ని ఆదేశించింది. మూడు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని సూచించింది. తదుపరి విచారణను ఆగస్టు 27కి వాయిదా వేసింది.సిగాచీ ప్రమాదంపై విశ్రాంత శాస్త్రవేత్త కె. బాబూరావు హైకోర్టులో కొన్ని రోజుల క్రితం ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పీఐఎల్) దాఖలు చేశారు. సిగాచీ పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని ఆయన కోరారు. కర్మాగారంలో భద్రతా ప్రమాణాలు లేకపోవడం, బాధితులకు పరిహారం చెల్లించడంలో ఆలస్యం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ మొహినుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం నాడు విచారణ జరిపింది. ఈక్రమంలో పిటిషనర్ తరఫు న్యాయవాది మాట్లాడుతూ, కార్మికుల్లో ఎక్కువ మంది కాంట్రాక్ట్ పద్ధతిలో చేరిన వలస కార్మికులని కోర్టుకు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు, గాయపడిన కార్మికులకు పరిహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకునేలా.. న్యాయస్థానం ఆదేశించాలని కోరారు. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా ప్రమాదంపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ దర్యాప్తు పురోగతిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ప్రశ్నించారు. ఈ ప్రమాదానికి సంబంధించి ఇంత వరకు ఎవరినైనా అరెస్ట్ చేశారా అని ప్రశ్నించగా.. ప్రభుత్వం లేదని సమాధానం చెప్పింది. ఈ క్రమంలో కోర్టు.. ప్రమాదం జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో ఎంతమంది కార్మికులు ఉన్నారు.. వారిలో శాశ్వత, సాధారణ, రోజువారీ వేతన కార్మికుల వివరాలు ఎక్కడ అని ప్రశ్నించింది. కార్మికులకు చెల్లించిన పరిహారం వివరాలను కౌంటర్‌లో వెల్లడించాలని ఆదేశించింది. దీనిపై ప్రభుత్వ తరఫు న్యాయవాది స్పందిస్తూ.. ప్రమాదంపై ఉన్నత స్థాయి కమిటీ, నిపుణుల కమిటీ నివేదికల కోసం ఎదురు చూస్తున్నామని కోర్టుకు తెలిపారు. దీంతో ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. ఈ రెండు కమిటీల నివేదికలపై ప్రమాద దర్యాప్తు ఆధారపడి ఉంటుందా ప్రశ్నించారు. అందుకు ప్రభుత్వ తరఫు న్యాయవాది లేదని సమాధానం చెప్పారు. సిగాచీ ప్రమాదంపై పిటిషనర్ లేవనెత్తిన అన్ని సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశిస్తున్నామని ధర్మాసనం తెలిపింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయడానికి అదనపు అడ్వొకేట్ జనరల్ 4 వారాల సమయం కోరగా.. ధర్మాసనం 3 వారాల సమయం సరిపోతుందని బదులిచ్చింది. ఆగస్టు 27కి తదుపరి విచారణను వాయిదా వేసింది.

# హైడ్రాకు మరో బాధ్యత.

హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంలో తనదైన ముద్ర వేసిన హైడ్రా బృందాలు ఇప్పుడు మరో కీలక బాధ్యతను భుజానికెత్తుకున్నాయి. నగరంలోని నాలాలు, క్యాచ్‌పిట్‌లు, కల్వర్టుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తూ, వర్షాకాలంలో ఎదురయ్యే వరదల ముప్పును తగ్గించే కృషిలో నిమగ్నమయ్యాయి. కొందరు హైడ్రా కార్యకలాపాలను స్వాగతిస్తుంటే.. మరికొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా.. నాలాల ఆక్రమణలు, చెరువుల కబ్జాలను అరికట్టడంలో హైడ్రా చురుకుగా ఉందనడంలో సందేహం లేదు. ఇప్పుడు వారి దృష్టి పట్టణ ప్రాంతాల్లోని నీటి ప్రవాహ మార్గాలను శుభ్రం చేయడంపై కేంద్రీకృతమైంది. హైడ్రా డీఆర్ఎఫ్ (డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) మరియు ఎంఈటీ (మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్) బృందాలు నిరంతరాయంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లోని నాలాల్లో చెత్తను తొలగిస్తున్నాయి. కల్వర్టులు, క్యాచ్‌పిట్‌లు, వరద కాలువల వద్ద లారీల కొద్దీ పూడిక, ప్లాస్టిక్ వ్యర్థాలు బయటపడుతున్నాయి. ఈ వ్యర్థాలు సాధారణంగా వర్షపు నీటి ప్రవాహానికి అడ్డుపడి, లోతట్టు ప్రాంతాల్లో వరదలకు కారణమవుతాయి.అల్వాల్‌లోని బృందావన్ కాలనీ కల్వర్టులో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, సిల్ట్‌ను తొలగించడంతో వరద నీరు సాఫీగా పారుతోంది. బుల్కాపూర్ నాలాలో దశాబ్దాలుగా పేరుకుపోయిన సిల్ట్‌తో పాటు, చెత్తను తొలగించే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. టోలిచౌకి ప్రాంతంలోని హకీంపేట, హఫీజ్‌బాబానగర్, సాబాజ్‌కాలనీ అయేషా మసీద్ రోడ్డు తదితర ప్రాంతాల్లో టన్నుల కొద్దీ చెత్తను తొలగించారు. బోరబండ పెద్దమ్మనగర్‌లో గతంలో వర్షం పడితే రహదారులు పూర్తిగా జలమయం అయ్యేవి. ఇప్పుడు సిల్ట్‌ను తొలగించడంతో నీరు సాఫీగా పోతోంది, ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. కూడికుంట లేక్ ఔట్‌లెట్‌లో పేరుకుపోయిన చెత్తను కూడా హైడ్రా బృందాలు సమర్థవంతంగా తొలగించాయి.

# స్కూల్ విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.6వేలు



ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థులకు అద్భుత అవకాశం కల్పించింది. రవాణా ఖర్చుల కోసం ప్రభుత్వం డబ్బులు ఇస్తోంది.. ఈ మేరకు సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు మార్గదర్శకాలు విడుదల చేశారు. ఈ ఏడాది దాదాపు 79,860 మంది విద్యార్థులకు మొత్తం రూ.47.91 కోట్లు రవాణా భత్యంగా చెల్లిస్తారు. పాఠశాల దూరం ఎక్కువగా ఉంటే ఈ డబ్బులు ఇస్తారు. ఎవరూ బడి దూరం అనే కారణంతో చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ (టీఏ) ఇస్తోంది. గతంలో డబ్బులు ఒకేసారి ఇచ్చేవారు. విద్యా హక్కు చట్టం ప్రకారం.. 1 నుంచి 8వ తరగతి విద్యార్థులకు టీఏ (ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్) పొందే అవకాశం ఉంది. పిల్లలు ఉండే చోటు నుంచి ప్రాథమిక పాఠశాల ఒక కిలోమీటరు కంటే ఎక్కువ దూరం ఉంటే డబ్బులు ఇస్తారు. ప్రాథమికోన్నత పాఠశాల మూడు కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉంటే కూడా డబ్బులు ఇస్తారు. సెకండరీ పాఠశాల ఐదు కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉంటే రవాణా భత్యం ఇస్తారు. ఒక్కో విద్యార్థికి నెలకి రూ.600 చొప్పున అందిస్తారు.. ఏడాదికి అయితే రూ.6 వేలు ఇస్తారు. ఈ డబ్బుల్ని విద్యార్థులు స్కూల్‌కు వెళ్లడానికి బస్సు లేదా ఇతర రవాణా మార్గాలను ఉపయోగించుకోవచ్చు. ఈ ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్‌ను నేరుగా విద్యార్థుల తల్లిదండ్రుల బ్యాంకు అకౌంట్‌కు జమ చేస్తారు. ప్రైవేటు స్కూళ్లలో చదివే విద్యార్థులు ఈ పథకానికి అర్హులు కాదు. పాఠశాల విద్యాశాఖ ఇప్పటికే అర్హులైన విద్యార్థులను గుర్తించి.. వారి వివరాలను లీప్ యాప్‌లో నమోదు చేసింది. అనంతరం ఎంఈవోలు పరిశీలిస్తే సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్లు ధృవీకరిస్తారు. ఆగస్టు 10 నాటికి లబ్ధిదారుల తుది జాబితాను అధికారులు ఖరారు చేస్తారు.. త్వరలోనే అర్హులైన విద్యార్థులకు టీఏ జమ చేస్తారు. ప్రతి ఏటా 10 నెలల పాటూ ఈ ట్రావెల్ అలవెన్స్ అందజేస్తారు. ఈ మేరకు సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ ఈ వివరాలను ఓ ప్రకటనలో తెలిపారు.

# గ్రేటర్ వరంగల్ పరిధిలో కొత్త పార్కులు

2024-25 సంవత్సరానికి గానూ జీహెచ్ఎంసీలో 22 మంది సూపరింటెండెంట్లకు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లుగా(ఏఎంసీ) ప్రమోషన్ ఇచ్చారు. ఈమేరకు ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇలంబరితి గురువారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రమోషన్ ప్రక్రియలో భాగంగా ఈ ఏడాది జులై 29న డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ(డీపీసీ) సమావేశం నిర్వహించింది. ఈ భేటీలో సూపరింటెండెంట్ల సీనియారిటీ, వారి పని తీరు, సర్వీస్ నిబంధనలును క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని అర్హతలను పరిగణలోనికి తీసుకుని 22 మందికి ఏఎంసీలుగా ప్రమోషన్ కల్పించేందుకు ప్రభుత్వం సిఫార్సు చేసింది. ఈ నిర్ణయంతో జీహెచ్ఎంసీలోని పలు విభాగాల్లో ఖాళీగా ఉన్న కీలక ఏఎంసీ పోస్టులు భర్తీ కానున్నాయి. డీపీసీ సిఫార్సులను ఆమోదించిన ప్రభుత్వం, తాత్కాలిక ప్రాతిపదికన పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రమోషన్ పొందిన ఉద్యోగులు ఉత్తర్వులు అందిన 15 రోజుల్లోగా వారికి కేటాయించిన కొత్త పోస్టుల్లో చేరాలని ఆదేశాలు జారీ చేసింది. గడువులోగా విధుల్లో చేరకుంటే.. అలాంటి ఉద్యోగుల పదోన్నతి రద్దవుతుందని ఉత్తర్వుల్లో హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ పదోన్నతులు.. కోర్టులు, ట్రిబ్యునళ్లలో పెండింగ్‌లో ఉన్న కేసులలో వెలువడే ఫైనల్ తీర్పులకు లోబడి ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగా, పదోన్నతి పొందిన వారిలో సూపరింటెండెంట్ బి.స్వామి అనే ఉద్యోగి గురువారం రిటైర్డ్ కావడం గమనార్హం. ఇదిలా ఉంచితే ఇటీవల తెలంగాణ సర్కార్.. నీటి పారుదల శాఖలో ప్రమోషన్లకు లైన్ క్లియర్ చేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ నిర్ణయం వల్ల ఈ శాఖలో పనిచేస్తున్న దాదాపు 127 మంది ఏఈఈలుగా ప్రమోషన్ పొందారు. వీరంతా 18 ఏళ్లుగా ప్రమోషన్ కోసం ఎదురు చూస్తూ ఉన్నారు. ఈక్రమంలో వీరి సమస్య తెలుసుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. అన్నట్లుగానే వారు పదోన్నతులు పొందడానికి ఉన్న అడ్డంకులను తొలగించి.. పదోన్నతులకు లైన్ క్లియర్ అయ్యేలా చేశారు. దీంతో ఉద్యోగులు మంత్రి ఉత్తమ్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఇప్పుడు తాజాగా జీహెచ్ఎంసీలో కూడా 22 మందికి ప్రమోషన్ ఇచ్చారు.

# దూకుడు పెంచిన ఏసీబీ

తెలంగాణలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దూకుడు పెంచింది. తాజాగా.. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని ఆర్ఐ (రెవెన్యూ ఇన్‌స్పెక్టర్) బాలసుబ్రమణ్యం ఒక వ్యక్తి నుంచి రూ. 4,000 లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. కళ్యాణలక్ష్మి పథకానికి సంబంధించిన పని కోసం లంచం అడిగినట్లు బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగుచూసింది. భూత్పూర్ రెవెన్యూ కార్యాలయంలో వివిధ పనుల కోసం వచ్చే వారి నుంచి పెద్ద ఎత్తున లంచాలు వసూలు చేస్తున్నారని గతంలోనూ ఆరోపణలు ఉన్నాయి. ఈ కళ్యాణలక్ష్మి కేసులో, ఒక గ్రామస్థుడు పక్కా ఆధారాలతో ఏసీబీ అధికారులకు సమాచారం అందించాడు. దీంతో వ్యూహాత్మకంగా వ్యవహరించిన ఏసీబీ అధికారులు, మండల ఆసుపత్రి సమీపంలో బాధితుడి నుంచి డబ్బులు తీసుకుంటుండగా ఆర్ఐ బాలసుబ్రమణ్యంను వల పన్ని పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సీహెచ్ బాలకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది ఈ ఆపరేషన్ నిర్వహించారు. ప్రస్తుతం తహసీల్దార్ కార్యాలయంలో బాలసుబ్రమణ్యంపై విచారణ కొనసాగుతోంది. తెలంగాణలో ఏసీబీ అధికారులు అవినీతిపరుల ఆట కట్టించడానికి మరింత అగ్రెసివ్‌గా వ్యవహరిస్తున్నారు. లంచాల పేరిట ప్రజలను వేధిస్తున్న అధికారులను పట్టుకునేందుకు పకడ్బందీ ప్రణాళికలు రచిస్తున్నారు. అక్రమాలు ఎక్కువగా జరుగుతున్న ప్రభుత్వ కార్యాలయాలపై ఆకస్మిక దాడులు చేపడుతున్నారు. జులై నెలలో మొత్తం 22 కేసులు నమోదయ్యాయి. వీటిలో 13 ట్రాప్ కేసులు, ఒక అసమాన ఆస్తుల కేసు, ఒక క్రిమినల్ దుష్ప్రవర్తన కేసు, ఒక రెగ్యులర్ ఎంక్వైరీ, ఆరు ఆకస్మిక తనిఖీలు ఉన్నాయి. జులైలో ఏసీబీ మొత్తం 20 మందిని అరెస్టు చేసింది. ఇందులో 17 మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఇద్దరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, ఒక ప్రైవేట్ వ్యక్తి ఉన్నారు. వీరిని కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించారు. ట్రాప్ కేసుల్లో రూ. 5.75 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. అక్రమాస్తుల కేసులో రూ. 11.5 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించారు. కామారెడ్డి జిల్లా పొందుర్తి ఆర్టీఏ చెక్‌పోస్టు, సదాశివపేట, బీబీనగర్, జడ్చర్ల సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి, లెక్కల్లో చూపని రూ. 1,49,880 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి జులై వరకు ఏసీబీ మొత్తం 148 కేసులను నమోదు చేసింది. పది మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు/ప్రైవేట్ వ్యక్తులతో సహా 145 మంది ప్రభుత్వ ఉద్యోగులను అరెస్టు చేసింది. ట్రాప్ కేసుల్లో రూ. 30.32 లక్షల నగదు స్వాధీనం చేసుకోగా, అక్రమాస్తుల కేసుల్లో రూ. 39 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించారు.

# డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీకి ముహూర్తం ఖరారు

తెలంగాణ రాష్ట్రంలోని పేదలందరికీ శుభవార్త. డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీని శ్రావణ మాసంలో ప్రారంభిస్తామని రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. శుక్రవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ప్రజాపాలన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ.. అర్హులైన ప్రతి కుటుంబానికీ సొంతింటి కలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోందని ఆయన స్పష్టం చేశారు. గత దశాబ్దకాలంగా రాష్ట్రంలో రేషన్ కార్డులు, ముఖ్యంగా కొత్త రేషన్ కార్డులు పొందలేని పరిస్థితి ఉండేదని, ఎంతో మంది అర్హులు ఈ సేవలకు దూరమయ్యారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. కొత్తగా పెళ్లయిన వారికి, ఇంట్లో పుట్టిన పిల్లలకు రేషన్ కార్డుల్లో పేర్లు నమోదు చేయలేని పరిస్థితులు ఉండేవని, దీంతో ప్రజలు అనేక అవస్థలు పడ్డారని ఆయన గుర్తు చేశారు. అయితే.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీని చేపట్టిందని మంత్రి తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని, ఎప్పుడైనా మీ సేవా కేంద్రంలో కొత్త సభ్యులను యాడ్ చేసుకునే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో హుజురాబాద్, నాగార్జునసాగర్ లాంటి ఉప ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రేషన్ కార్డులు వచ్చేవని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం కొత్త రేషన్ కార్డులు అందజేయడమే కాకుండా, వాటి ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుండటంతో ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరుస్తోందని మంత్రి అన్నారు. గత నెలల్లో రైతు భరోసా పథకం కింద పంట సాయం అందిందని, ఇందిరమ్మ ఇళ్ల పండగ కూడా జరిగిందని గుర్తు చేశారు. ఇప్పుడు శ్రావణ మాసంలో రేషన్ కార్డులు, ఆ వెంటనే డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. గతంలో దొడ్డు బియ్యం తినలేక తిరిగి అమ్ముకునే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం తీసుకొని హాయిగా భోజనం చేస్తున్నారని చెప్పారు. పెద్దలకు, ధనవంతులకు మాత్రమే పరిమితమైన సన్న బియ్యం ఇప్పుడు పేదలకూ అందుతోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో.. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నామని.. ఎక్కడ ఉపాధి ఉంటే అక్కడే ఇల్లు ఉండాలనేది తమ ప్రభుత్వ పాలసీ అని మంత్రి స్పష్టం చేశారు.

# గరం నడిబొడ్డున సయూ దందా

యువతకు డబ్బుల ఆశ చూపి వారికి గాలం వేసి ఏదో ఒక రీతిలో స్పెర్మ్ కలెక్ట్ చేస్తున్నారు నిర్వాహకులు. ఈ దందా పూర్తిగా అక్రమమే అయినా మూడు స్పెర్ల్ఞు ఆరు అండాలుగా పె-రిగిపోతున్నదని పోలీసులే చెబుతున్నారు. డబ్బు ఆశ చూపించి హైదరాబాద్ లో పురుషుల నుంచి వీర్యాన్ని, మహిళల నుంచి అండాలను సేకరించి అహ్మదాబాద్ లో ఫెర్టిలిటీ సెంటర్కు తరలిస్తున్న ముఠాలో ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. 'ఇండియన్ స్పెర్మ్ క్' పేరుతో వారు నిర్వహిస్తున్న స్పెర్మ్ బ్యాంకులోని యంత్రాలు, రిజిస్టర్లతో పాటు సరగసీ అప్లికేషన్లనూ స్వాధీనం చేసుకున్నట్టు డీసీపీ రష్మి పెరుమాళ్ వెల్లడించారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం. సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్ సమీపంలోని బ్లూ సీ హోటల్పై అంతస్తులో ఇండియన్ స్పెర్మ్-క్ క్రయోసిస్టం క్లినిక్ ఉంది. గుజరాత్, ఢిల్లీలోని సరోగసీ, టెస్ట్ ట్యూబ్ సెంటర్ల కోసం శాంపిల్స్ సేకరణ జరుగుతున్నదని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలిం-ది. సరోగసి కోసం స్పెర్మ్ సేకరిస్తున్న క్లినిక్ నిర్వాహకులు స్పెర్మ్ను అహ్మదాబాద్కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. స్పెర్మ్ క్వాలిటీని బట్టి దాతలకు రూ.5వేల నుంచి రూ.10వేల వరకు ఇస్తున్నారు. అండాలకు కూడా ఇదే విధంగా ఇస్తున్నారు. కాలేజీ యువతను అట్రాక్ట్ చేసి వారి నుంచి స్పెర్మ్, ఎగ్స్ సేకరిస్తున్నారని, ఇందులో ఎగ్స్ కోసం ఎక్కువ మొత్తంలో డబ్బులు ఖర్చు పెడుతున్నట్లు తెలిసింది.

**విస్తుపోయే నిజాలు**

సికింద్రాబాద్ స్పెర్మ్ టెక్ సంస్థపై జరిగిన పోలీసుల దాడుల్లో విస్తుపోయే నిజాలు వె-లుగుచూశాయి. అద్దె గర్భాల కోసం అక్రమంగా వీర్యాన్ని, అండాలను సేకరిస్తున్న ఇండియన్ స్పెర్మ్ టెక్ మేనేజర్ పంకజ్సోనిని ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఇప్పటివరకు పోలీసులు పంకజ్తో పాటు సంపత్, శ్రీను, జితేంద-ర్, శివ, మణికంఠ, బోరోలను అదుపులోకి తీసుకున్నారు. సికింద్రాబాద్లోని ఇండి-యన్ స్పెర్మ్ టెక్ సంస్థపై జరిగిన పోలీసుల దాడుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 16 స్పెర్మ్, ఎగ్ శాంపిల్స్ స్వాధీనం చేసుకున్నారు. అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ చట్టం 2021, సరోగసి చట్టం 2021లను ఈ సంస్థ ఉల్లంఘించినట్లు పోలీసులు గుర్తించా-రు. మనదేశంలో సరోగసీ, స్పెర్మ్ కలెక్షన్లకు సంబంధించి నిర్దిష్ట చట్టాలున్నాయని డీఎం అండ్ హెచ్ ఓ వెంకటి తెలిపారు. కమర్షియల్ సరోగసీ మన దేశంలో పూర్తిగా నిషేధమని ఆయన వెల్లడించారు.

# ఉప ఎన్నికకు మూడు నెలల సమయం ఉంది - కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):- పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు నిర్వహించిన తీర్పుపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ తీర్పును బిఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని ఆయన అన్నారు. పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు మూడు నెలల సమయం ఉందని, పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ తీర్పు ద్వారా సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడిందని ఆయన పేర్కొన్నారు. సీజేఐకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని సుప్రీంకోర్టు తీర్పు నిరూపించిందని కేటీఆర్ అన్నారు. గత ఎన్నికల సందర్భంగా పార్టీ మారితే ఆటోమేటిక్ గా అనర్హత వర్తించాలని చెప్పిన మాటలకు, నీతినియమాలకు కట్టుబడి ఉండాలని సూచించారు. దమ్ముంటే, నిజాయితీ ఉంటే అనర్హత వేటు విషయంలో 'పాంచ్ న్యాయ్' పేరుతో చెప్పిన నీతులను ఆచరణలో చూపించాలని రాహుల్ గాంధీకి సవాల్ విసిరారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ స్పీకర్ అధికారాలను అడ్డం పెట్టుకొని భారత రాజ్యాంగాన్ని ఇకపై అవహేళన చేయబోరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ మారిన పదిమంది ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో మరింత విచారణ అవసరం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారిక కార్యక్రమాల్లో ప్రతిరోజు పాల్గొంటున్న ఈ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు వేస్తూ నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ తరఫున సుప్రీంకోర్టులో వాదించిన న్యాయ బృందానికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ తరఫున ఎన్నికైన పదిమంది ఎమ్మెల్యేలు ప్రలోభాలకు లొంగి పార్టీ మారినా, కష్టకాలంలో పార్టీ వెంట నిలిచిన లక్షలాదిమంది కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతిమంగా సత్యం, ధర్మం గెలిచాయని ఆయన పేర్కొన్నారు.

# మాలేగావ్ పేలుళ్ల కేసు తీర్పుపై స్పందించిన అసదుద్దీన్ ఓవైసీ

హైదరాబాద్, ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక):-: మాలేగావు పేలుళ్ల కేసులో నిందితులంతా నిర్దోషిలేనని కోర్టు తీర్పు విలువరించడంపై ఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ స్పందించారు. నిందితులు అందరూ నిర్దోషిలే అయితే ఆ ఆరుగురుని ఎవరు చంపినట్టు అని ప్రశ్నించారు. ఆధారాలు లేవంటూ నిందితులకు క్లీన్ చీట్ ఇవ్వడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. నమాజ్ చేస్తున్న వారిని మతం పేరుతో టార్గెట్ చేసి దాడి చేశారని ఆయన ఆరోపించారు. బాంబు పేల్చి ఆరుగురుని బలి తీసుకున్నారని, పేలుడు దాటికి 100 మందికి పైగా గాయపడ్డారని ఎంపీ గుర్తు చేశారు. మతం పేరుతో జరిగిన ఈ దారుణం కోర్టులో నిరూపణ కాలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. కోర్టు తీర్పు అసంతృప్తిని కలిగించిందని వ్యాఖ్యానించారు. ముంబై సబర్బన్ రైలు పేలుళ్ల తీర్పు పై మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయాన్ని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ గుర్తు చేశాడు. ఆ కేసులోను ఆధారాలు స్పష్టంగా లేవని కారణంతో నిందితులను కోర్టు నిర్దోషులుగా విడుదల చేసిందని చెప్పారు. కోర్టు తీర్పు వెలువడిన తర్వాత మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించారన్నారు. ఆ కేసు తరహాలోనే మాలేగా పేలుళ్ల కేసు తీర్పు పైన ఫడ్నవీస్, మోదీ ప్రభుత్వాలు సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాయా? అని అసదుద్దీన్ ఓవైసీ ప్రశ్నించారు.

# ఖాళీ కుర్చీల ఫొటోలు పెట్టి అటెండెన్స్

ఈ ఘటన జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చందయాపల్లి గ్రామ పంచాయతీలో జరిగింది. అక్కడి పంచాయతీ కార్యదర్శి రాజన్న, విధులకు హాజరు కాకుండా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫేషియల్ రికగ్నిషన్ యాప్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను అప్‌లోడ్ చేసి తన హాజరును నమోదు చేసుకుంటున్నాడు. పంచాయతీ కార్యదర్శుల హాజరును పర్యవేక్షించేందుకు ప్రభుత్వం ఈ మొబైల్ యాప్‌ను తీసుకొచ్చింది. దీని ప్రకారం, ఉద్యోగులు తాము విధులు నిర్వహిస్తున్న గ్రామాల నుంచే ఈ యాప్ ద్వారా అటెండెన్స్ వేసుకోవాలి. అయితే.. కొందరు ఉద్యోగులు రోజూ ఒకే ఫోటోను అప్‌లోడ్ చేస్తుండటంతో అధికారులకు అనుమానం వచ్చింది. వెంటనే తనిఖీలు చేపట్టగా.. జగిత్యాల జిల్లాలో రాజన్న నిర్వాకం చూసి అధికారులు అవాక్కయ్యారు. సీఎం ఫోటోతో అటెండెన్స్ వేసుకుంటున్న విషయాన్ని గుర్తించి షాక్‌కు గురయ్యారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పంచాయతీ కార్యదర్శి రాజన్నను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఒక్క రాజన్న ఘటనే కాదు, అటెండెన్స్ విషయంలో మరికొందరు ఉద్యోగులు కూడా అక్రమాలకు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. కొందరు ఉద్యోగులు అసలు విధులకు వెళ్లకుండానే, ఇతరుల సహాయంతో తాము లేకుండానే హాజరు నమోదు చేసుకుంటున్నారు. ఇంకొందరు మరింత తెలివిగా.. ఖాళీ కుర్చీల ఫోటోలు పెట్టి అటెండెన్స్ వేసుకుంటున్నట్లు తేలింది. ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న ఉద్యోగులందరిపై అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

## ప్రజలకు స్వచ్ఛమైన కల్లు అందించాలి

**- బోధన్ ఎక్సైజ్ సీఐ భాస్కర్**



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 1. కోటగిరి మండల కేంద్రంలో రాంపూర్ ఈత వనంలో వన మహెూత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ అధికారి శ్రీనివాస్ రెడ్డి సీఐ భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరై ఈత మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం సందర్భంగా బోధన్ సిఐ మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం నిజామాబాద్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కోటగిరి సహకార సంఘం గౌడ కులస్తుల సహకారంతో రాంపూర్ రోడ్ ఈత వనంలో 500 మొక్కలు నాటడం జరిగిందన్నారు. గీత కార్మికులు గీత వనాన్ని పెంపకం చేసుకొని రాబోయే రోజుల్లో ఆర్థికంగా అభివృద్ధి చెంది ప్రజలు స్వచ్ఛమైన కళ్ళు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గీత పనివారి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ. విటల్ గౌడ్ కోటగిరి టిసిఎస్ అధ్యక్షుడు శంకర్ గౌడ్ గీత కార్మికులు గౌడ సంఘం నాయకులు శ్రీధర్ గౌడ్ సాయిబాబా గౌడ్ శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ కృష్ణ గౌడ్ అర్జున్ గౌడ్ నాగ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మండల ఇన్ చార్జి తహసీల్దార్ గా ఉదయ్ కుమార్.




రాయికల్ ఆగస్టు1(తెలంగాణ ప్రతిక): జగిత్యాల జిల్లా రాయికల్ మండల తహశీల్దార్ నాగార్జున ఆగస్టు1వతేదీ నుండి 17వ తేదీ వరకు సెలవులో వెళ్లిన నేపథ్యంలో జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న ఉదయ్ కుమార్ ఇన్ చార్జి తహసీల్దార్ గా గురువారం తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

## కోమనపల్లి గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా రీసర్వే



బీర్పూర్ మండలం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 1 జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొమనపల్లి గ్రామం పైలట్ ప్రాజెక్ట్ రీ-సర్వే పై తెలంగాణ.రాష్ట్ర సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్ ఆదేశాల మేరకు.జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కొమనపల్లి గ్రామ రైతులతో ముఖాముఖి చర్చించారు పైలట్ ప్రాజెక్ట్ గురించి వారి యొక్క సూచనలు తెలుసుకోవడం జరిగినది.అట్టి గ్రామ రీ సర్వే చేసినందుకు, మా రికార్డు లేని గ్రామాలకు నక్షా, సేత్వార్ కల్పిస్తున్నందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కలెక్టర్ ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేయు సమయంలో ఈఈ ఇరిగేషన్, పంచాయతీ రాజ్ వారిని కెనాల్ మరియు రోడ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జగిత్యాల, ఏడి సర్వే వెంకటరెడ్డి,తహసీల్దార్ సుజాత బీర్పూర్,ఇరిగేషన్ ఈఈ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వృద్ధులకు భారీ కానుక..




బహుభాషా నటుడు సోనూసూద్ గొప్ప మనసు గురించి ఎంత చెప్పినా తక్కువే. దాదాపు నాలుగేళ్లనుంచి ఆయన చేయని సాయం అంటూ లేదు. దేశం ఈ మూల నుంచి ఆ మూల వరకు అడిగిన వారికి లేదనకుండా సాయం చేస్తూనే ఉన్నారు. మొన్నీమధ్య ఓ వృద్ధ జంట పొలం దున్నడానికి కష్టపడుతుండటం చూసి ఆయన చలించిపోయారు. వారికి ఎద్దులు కొనిస్తానని మాటిచ్చారు. ఇప్పుడు ఏకంగా 500 మంది వృద్దుల కోసం ఎంతో గొప్ప నిర్ణయం తీసుకున్నారు. బుధవారం సోనూసూద్ 52వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా కూడా ఆయన ఓ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఓ భారీ అనౌన్స్‌మెంట్ చేశారు. వృద్ధుల కోసం ఓ భారీ వృద్ధాశ్రమాన్ని నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. దాదాపు 500 మంది వృద్ధులు ఉండేందుకు వీలుగా ఆ వృద్ధాశ్రమం నిర్మించనున్నట్లు తెలిపారు. అనాథలు, కుటుంబం వదిలేసిన వృద్ధులు ఎలాంటి కష్టాలు పడకుండా ఉండాలనే ఆలోచనతో సోనూసూద్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

## పెద్ద సబ్ స్టేషన్ పెద్ద ఆఫీసర్లు ముందు ప్రమాదకరంగా విద్యుత్ వ్యవస్థ టవర్స్ మరియు స్తంభాలు.







సంగారెడ్డి ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం: సంగారెడ్డి జిల్లా కేంద్రమైన పట్టణంలోని మెయిన్ ఆఫీస్ కరెంటు కు పెద్ద ఆఫీస్, ఏఈలు, డీ ఈలు, అందరూ లైన్మెన్లు, అందరు స్టాపు ఉన్నటువంటి సంగారెడ్డి ఆఫీసులో అందులోనే పనిచేస్తారు. కానీ ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంది కరెంటు సార్ల పని తనం. సంగారెడ్డి పట్టణంలోని సాయి నగర్ కాలనీకి ఆనుకుని ఉన్న సబ్ స్టేషన్ పరిస్థితి స్తంభాలకు చెట్లు పెంచి మొక్కలు ఎక్కిన ఎవరు పట్టించుకోరు, అంటే పరిస్థితి అర్థం అయి ఉంటుంది 11 కెవి,33 కివి మరియు ఎల్ టి లైన్లకు, టవర్స్ కు కూడా పిచ్చి మొక్కలు అల్లుకొని ఉన్నాయి పట్టించుకునే నాథుడే లేరు. సంగారెడ్డి జిల్లా సబ్ స్టేషన్లు ఇలా ఉంటే మిగతా వంటి ఊర్ల పరిస్థితులు ఎలా ఉంటాయి అన్నది సందేహంగా ఉంది. ప్రజలకు హాని చేసే విధంగా ఉన్నటువంటి టవర్స్ లు మరియు స్తంభాలను సరి చేసే విధంగా ఏయూ డిఈలు పనిచేయాలి కానీ వచ్చిన మా పోయినమా కాలమాన ప్రకారం జరుగుతున్నటువంటి మార్పులకు కరెంటు పనులు మాత్రం ఎలాంటి మార్పు కనబడడం లేదు. టైం కొచ్చామా జీతం తీసుకున్నామా వెళ్లిపోయామా అని ధోరణిలో పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. చెట్ల కటింగ్ పేరుతో టవర్స్ కటింగ్ పేరుతో స్తంభాలను కటింగ్ పేరుతో బిల్లులు మాత్రం లేపడం ఆగడం లేదు పని మాత్రం తూతూ మంత్రంగా చేసి చేతులు దులుపుకుంటున్న ఆఫీసర్ల సంగతేంటి. ఇక్కడ జరిగినవన్నీ అందరూ పెద్ద సార్ల ముంగటే ఉన్నాయి మరి ఏం చేస్తారో చూద్దాం.

## బాల్య మిత్రుడి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి బీపీ మిషన్ వితరణ



చర్ల ఆగస్టు 1( తెలంగాణ పత్రిక) చర్ల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి బాల్య మిత్రుడు సిద్ధి రాజేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని మిత్రులు లక్ష్మీనరసింహ రెడ్డి, విజయ్ అరుణ్ బాబులు ప్రభుత్వ హాస్పటల్ కి బీపీ మిషన్ ను వితరణ గా అందజేశారు. గత కొద్ది రోజులుగా హాస్పటల్ నందు బీపీ మిషన్ లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని మిత్రుడి జన్మదిన సందర్భంగా రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బీపీ మిషన్ ను ఇచ్చామని,మిత్రుడు లక్ష్మీ నరసింహ రెడ్డి తెలిపారు. యువత పుట్టినరోజు పెళ్ళి రోజు అంటూ వృధా ఖర్చు చేయకుండా సమాజ సేవకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి వర్ధన్, డాక్టర్ పెద్దాడ గీతానంద, పార్వతి, కాంత్, సీనియర్ జర్నలిస్ట్ బొబ్బిలిపాటి రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంకెన్నాళ్లు శ్రీశైలం నిర్వాసితుల గోసలు

**- ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలి**

**- మల్లయ్య మాదాసి కురువ**

**- వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక ,చిన్నంబావి మండలం తేదీ01**



శ్రీశైలం నిర్వాసితులకు ఇచ్చిన మాటను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుల పోరాట సమితి నాయకులు కే పెద్ద మల్లయ్య మాదాసి కురువ అన్నారు .శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జటప్రోలు గ్రామానికి విచ్చేసిన సందర్భంగా శ్రీశైలం నిర్వాసితులకు 98 జీవోను అమలు చేసే విషయమై జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదరం రాజనర్సింహకు అప్ప చెప్పడం జరిగింది. గత పాలకుల మాదిరి కాకుండా త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరారు. చిన్నంబావి మండలం వెల్లటూరు గ్రామానికి ఉపముఖ్యమంత్రి విక్రమార్క వస్తున్న సందర్భంగా వారికి కూడా విలేకరుల ద్వారా ఇట్టి విషయాన్ని ఆయన దృష్టికి కూడా తెలియజేస్తున్నాము. మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు దృష్టి పెట్టి నిర్వాసితుల జీవితాలలో వెలుగులు నింపాలని అన్నారు.ఆంధ్ర పాలకుల నిర్లక్ష్యానికి గురైన జీవో 98 అమలు చేసే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని చెప్పారు. లేనియెడల నిర్వాసితులకు పోరాటాలే మార్గం అని తెలిపారు .ఈ సమావేశంలో పాల్గొన్న వారు అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షుడు పెద్దమారుర్ సుధాకర్, కాశన్న యాదవ్, మునిస్వామి. తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ లో రోస్టర్ పాయింట్ విధానాన్ని రద్దు చేయాలి

**- నల్ల బ్యాడ్జీలు ధరించి నిరాసన తెలిపిన మాల నాయకులు**

**- రద్దు చేయని యెడల ఉద్యమాలను ఉధృతం చేస్తాం**

**- డివిజన్ మండల మాల సంఘ నాయకులు డిమాండ్**



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 1. కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బాన్స్ వాడ డివిజన్,కోటగిరి మండల మాల సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఎస్ సి. రిజర్వేషన్ లో రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నాయకులు నిరాసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం సందర్భంగా డివిజన్ మండల అధ్యక్షులు మీర్జాపూర్ సాయన్న దండు భూమేష్ మాట్లాడుతూ.... 2025 సం:న ఏప్రిల్ 14 న ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తూ జీవో నంబర్ 99 ద్వారా ఎస్సీలలో 3 గ్రూపులుగా విభజించి మాల సామాజిక వర్గం వర్గానికి ఐదు శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. రోస్టర్ పాయింట్ లో 22 న కేటాయించి మాల సామాజిక వర్గానికి విద్యారంగంలో ఉద్యోగ రంగంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే రోస్టర్ పాయింట్ విధానాన్ని ఉపసంహరించికోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు రోస్టర్ పాయింట్ విధానాన్ని ప్రోత్సహిస్తున్న నాయకులకు ప్రభుత్వాలకు గద్దె దింపే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. స్థానిక ఎన్నికల్లో మాల సంఘం నాయకులు ఓటు బ్యాంకు ద్వారా తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాన్స్ వాడ డివిజన్ అధ్యక్షులు మీర్జాపూర్ చిన్న సాయన్న డివిజన్ కార్యదర్శిలు బ్యాగరి రాములు, పుప్పల సైదయ్య, మోరే జీవన్ కోటగిరి మండల అధ్యక్షులు దండు భూమేష్ ఉపాధ్యక్షులు పాల గంగారం, కాలే సాయిలు ఎత్తోండ గంగాధర్, లక్ష్మణ్, విట్టల్,మారుతి, ఆవుల గంగారం, కిషన్, మొగులప్ప, ఉమ్మడి మండలాల వివిధ గ్రామాల మాల సంఘ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న శంకరంపేట మహిళా సమైక్య ఏపీయంగా రాములు



చిన్న శంకరంపేట. ఆగస్ట్ 1 (తెలంగాణ పత్రిక) చిన్నశంకరంపేట మహిళా సమైక్య ఏపీఎంగా రాములు శుక్రవారం పదవీ బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన ఏపిఎం లక్ష్మీనారాయణ కొల్చారం మండలానికి బదిలీపై వెళ్లారు. డీ ఆర్ డి ఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఏపీయంగా రామాయంపేటలో పనిచేసిన ఎన్. రాములు శుక్రవారం బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కస్టర్ కోఆర్డినేటర్స్ యశోద, రాజు, కృష్ణ, అకౌంటెంట్ ధనలక్ష్మి పాల్గొన్నారు

## శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ సందర్శించిన ఆర్ బి వి ఆర్ ఆర్ డైరెక్టర్ అభిలాష్ బిస్తు ఐపీఎస్



శ్రీరాపూర్, తెలంగాణ పత్రిక , జిల్లా స్టాఫర్, జులై 1: రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధి శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ఆర్ బి వి ఆర్ ఆర్ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ అడిషనల్ డీజీ సందర్శించడం జరిగింది. పోలీస్ స్టేషన్ చేరుకొన్న మేడమ్ ని జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్ ఎస్సై సంతోష్ లు మేడం కి మొక్కలు అందజేసి స్వాగతం పలకడం జరిగింది. అనంతరం ఏఆర్ మహిళా సాయిధ దళ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి రిసెప్షన్ సెంటర్ ను సందర్శించి రిసెప్షన్ డ్యూటీలు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందితో మాట్లాడి బాధితులు వచ్చినప్పుడు ఏ విధంగా వారిని రిసీవ్ చేసుకుంటున్నారు వారి సమస్యలు ఏ విధంగా తెలుసుకుంటున్నారు అని అడిగి తెలుసుకోవడం జరిగింది. పోలీస్ స్టేషన్ లోని రూమ్స్, లాకప్, విమెన్, మెన్ బ్యారక్ పరిసరాలను, వాష్ రూమ్స్ పరిశీలించారు, టెక్నికల్ రూం, సిసి కెమెరాలను పని తీరు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంబంధించిన సూచనలు చేశారు. సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఎల్లవేళలా ఫిర్యాదులు స్వీకరించడం, బాధితుల ఫిర్యాదు పై సత్వరం స్పందించి సేవలు అందించాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ పరిసరాల శుభ్రత, వాతావరణం, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన వసతుల పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్, ఆర్ ఐ సంపత్,శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్, లక్ష్మి ప్రసన్న, తదితరులు ఉన్నారు.

## బాల భవిత కార్యక్రమంలో విద్యార్థులకు హెల్త్ కార్డుల పంపిణీ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 01 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట లోని గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బాల భవిత ప్రోగ్రాంలో భాగంగా హెల్త్ కార్డుల పంపిణీ చేశారు అనంతరం డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం గంభీరావుపేట మండల కేంద్రం లోని కేజీబీవీ దమ్మన్నపేట మోడల్ స్కూల్, నర్మాల గురుకుల సాంఘిక సంక్షేమ హాస్టల్ లోని పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సిహెచ్ రమేష్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## ప్యాలెస్ లో కంటోన్మెంట్ చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ

**- జిల్లాకలెక్టర్ దాసరి హరిచందన**

**- రేషన్ కార్డులు పొందుతున్న కుటుంబాలకు శుభాకాంక్షలు..**

**- హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్**



సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్01తెలంగాణ పత్రిక : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీ అందరి ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నాం.అన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.కంటోన్మెంట్ నియోజకవర్గ లీ ప్యాలెస్ లో కంటోన్మెంట్ చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూగత 10 సంవత్సరాలుగా కొత్తగా పెళ్లి అయి రేషన్ కార్డులు పొందాలని పరిస్థితి కొత్తగా ఇంట్లో పుట్టిన పిల్లలకు కూడా రేషన్ కార్డులు పేర్లు ఎక్కించలేని పరిస్థితి ఉండేది, ఆషాఢ మాస బోనాలు పండగ జరిగింది. ఇప్పుడు శ్రావణ మాస రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుంది. వారికి సన్న బియ్యం పంపిణీ కుడా జరుగుతుంది,గత నెలల్లో రైతు భరోసా పండగ..ఇందిరమ్మ ఇళ్ల పండగ జరిగింది. శ్రావణ మాసంలో డబుల్ బెడ్ రూం లబ్ధిదారులకు ఇస్తాం,అర్హత ఉండి రేషన్ కార్డులు రావివారు అప్లికేషన్ పెట్టుకోవాలి.. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ.. ఎప్పుడు కావాలనుకున్న అప్పుడు పేర్లు యాడ్ చేసుకోవచ్చు,గత ప్రభుత్వంలో హుజురాబాద్ ,నాగార్జున సాగర్ లాంటి ఉప ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రేషన్ కార్డులు వచ్చేవి,హైదరాబాద్ నగరంలో కొత్తగా 55 వేల రేషన్ కార్డులు ఇస్తున్నాం మొన్నటిదాకా దొడ్డు బియ్యం తినలేక తిరిగి అమ్ముకునే పరిస్థితి ఉండేది.ఇప్పుడు ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. పెద్దలకు ధనవంతులకు పరిమితమైన సన్న బియ్యం పేదలకు కూడా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.కంటోన్మెంట్ లో ఉపాధి ఉంటే కల్లూరు లో ఇల్లు ఉన్నాయి అది ఎలా సాధ్యం.ఎక్కడ ఉపాధి ఉంటే అక్కడ ఇల్లు ఉండాలనేది మా పాలసీ,ఆర్టీసీ లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు..200 కోట్ల మంది 6800 కోట్ల విలువైన ఉచిత ప్రయాణం చేశారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రతి కుటుంబానికి ఇస్తున్నాం.ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది.మీ అందరి ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రభుత్వం. ఇప్పుడుకంటోన్మెంట్ నియోజకవర్గంలో 1150 కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం 4220 మంది కొత్త రేషన్ కార్డులో పేర్లు నమోదు అయ్యాయి.కంటోన్మెంట్ నియోజకవర్గంలో మొత్తం రేషన్ కార్డులు 33,971 నుండి 35 121 కి పెరిగాయి.లబ్ధిదారుల సంఖ్య లక్ష్యా 1162 నుండి 1, 19080 కి పెరిగింది.ఇంకా 4664 అప్లికేషన్ లు వెరిఫికేషన్ నడుస్తుంది ..702 సభ్యుల సంఖ్య విచారణ చేయాల్సి ఉంది. ఇంకా రేషన్ కార్డు రావివారు అప్లికేషన్ చేసుకోండి..అర్హత ఉన్నవారికి రేషన్ కార్డులు ఇస్తున్నాం.హైదరాబాద్ లో కొత్తగా 55,378 రేషన్ కార్డులు 3,79,249 రేషన్ కార్డులో లబ్ధిదారుల సంఖ్య పెరిగింది.జిల్లాలో 6,39,451 నుండి 6,94,829 లక్షలకు రేషన్ కార్డులు పెరిగాయి, ఇంకో లక్ష రేషన్ కార్డుల వెరిఫికేషన్ నడుస్తుంది. అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం అన్ని ప్రభాకర్ తెలిపారు.ఈకార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ముకుంద రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్,కంటోన్మెంట్ ఎమ్మెల్యే ,కార్పొరేటర్ దీపిక,కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు నర్మదా ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు..

## ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్న జహీరుద్దీన్ అలీఖాన్ల రెండో వర్ధంతి సభ కరపత్ర ఆవిష్కరణ



నర్సంపేట తెలంగాణ పత్రిక నర్సంపేట లోనిఅమరవీరుల స్థూపం వద్ద. (డిబిఆర్పి) వ్యవస్థాపక నాయకుడు కామ్రేడ్ ఇమ్మడి బాబు అధ్యక్షతన అమరుడు గద్దరన్న రెండో వర్ధంతి సభ కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కన్నం వెంకన్న మాట్లాడుతూ ఆగస్టు 6 2025 రోజున సాయంత్రం ఐదు గంటలకు వరంగల్ లోని క్రిస్టియన్ కాలనీ యందుజరగబోయే సభను విజయవంతం చేయాలని వారు నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు కల కల కోసం కాదు కల ప్రజల కోసం అంటూ ఆనాడు ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న గ్రామ గ్రామాన పల్లె పల్లెనా ప్రజలను చైతన్యం చేస్తూ తన యొక్క ఆటపాటలతో ప్రజా ఉద్యమాలను నిర్మించిన గొప్ప కళాకారుడు గద్దర్ అన్న అన్నారు అంతేకాదు గోసి గొంగడి కి గద్దర్ అన్న పెట్టింది పేరుగా నిలిచినాడు అని అన్నారు ఈ రెండు తెలుగు రాష్ట్రాలలో ఒక సాంస్కృతిక జానపద సామాజిక ఉద్యమ కళాకారుడు సామాజిక విప్లవ కళాకారుడు తయారు అవుతున్నాడు అంటే అది కేవలం గద్దర్ అన్న యొక్క పాటను గోసి గొంగడిని ఆదర్శంగా తీసుకొని ఆ కళాకారుడు ముందుకు కొనసాగుతున్నాడు ఈ యొక్క గొప్పతనం అమరజీవి ప్రజా యుద్ధనౌక గదరన్నకే దక్కుతుంది అని వారు అన్నారు నేను కళా రంగంలో ఈ స్థాయికి ఎదగడానికి కారణం కూడా గద్దర్నే అంటూ గద్దర్ అన్నను నర్సంపేట ప్రాంతానికి తీసుకువచ్చిన రోజు ఈ గడ్డను చూసి మురిసిపోయినాడు విప్లవాలకు పురిటిగడ్డగా ఎర్రజెండాకు పెట్టింది పేరుగా ఈ నర్సంపేట గడ్డ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ అంటూ ఓంకార్ చనిపోయేటప్పటికి ఆయన ఒంట్లో బుల్లెట్ ఉంచుకొని చనిపోయాడు అట్లాగే నా ఒంట్లో కూడా బుల్లెట్ ఉంది అంటూ పోరాటాల వీరుడు ఓంకార్ను ఆనాడు గద్దర్ అన్న గుర్తు చేశారు అన్నారు అంతేకాదు నేను ఎర్రజెండాను భుజంపై మోస్తూ ప్రజల పాటలు పాడుతూ ప్రజా ఉద్యమాలలో నిలవడానికి గద్దర్ అన్న ఒక కారణమని వెంకన్న అన్నారు అదే రకంగా సామాజిక ప్రజా కవుల కళాకారుల స్మారక రాష్ట్ర కమిటీ కన్వీనర్ గద్దం శరత్ పాల్గొని మాట్లాడుతూ ప్రజాయుద్ధ నౌకగద్దరన్న రెండో వర్ధంతి సభ కార్యక్రమం వరంగల్ లో జరుగుతుందన్న విషయాన్ని తెలియజేస్తూ సభను విజయవంతం చేయాలని నర్సంపేట ప్రజలను కోరినాడు ఇంకా ఈ కార్యక్రమంలో బుల్లెట్ వెంకన్న (తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారుల రాష్ట్ర నాయకులు సూధమల్ల అశోక్ (సామాజిక ప్రజాకవుల కళాకారుల స్మారక కమిటీ రాష్ట్ర నాయకులు )అలాగే డాన్స్ మాస్టర్ పోగుల కన్నయ్య నర్సంపేట తెలంగాణ ఉద్యమ కళాకారులు తాళ్ల సునీల్ కొడెపాక మొగిలి గణిపాక అశోక్ బాదావత్ సక్రు. తదితరులు పాల్గొన్నారు

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
శనివారం, 02 ఆగస్టు, 2025

# దేశ అభివృద్ధికి విద్యార్థులే పునాదులు.

**– బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ .**





తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ – ఆగష్టు 01 :– బోథ్ మండల కేంద్రంలో స్థానికస్థానిక ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలను సందర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు శుక్రవారం రోజునా శుష్ (పాద రక్షకాలు) 93 మంది విద్యార్థులకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో అన్ని వసతులు కల్పనకు కృషి చేస్తాను అని అన్నారు.అదేవిధంగా నేటి బాలలే రేపటి దేశ అభివృధికి పునాదులు అని అన్నారు. అందరూ కష్టపడి కాకుండా ఇష్టం తో చదువుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పరంజ్యోతి






మెదక్ జిల్లా చేగుంట మండల్ తెలంగాణ పత్రిక 01/08/2025 మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రానికి చెందిన. బండి రాములు తల్లి బండి ఎల్లవ్వ మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకుడు సంఘ సేవకులు అయిత పరంజ్యోతి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయంగా దహన సంస్కారాల నిమిత్తం అయిత పరంజ్యోతి. 3000 .వేల రూపాయలు అందచేశాడు ఇట్టి ఈ కార్యక్రమంలో బండి రాములు టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ సోమరాజు సొసైటీ డైరెక్టర్. అయిత. రఘురాములు తదితరులు పాల్గొన్నారు

# కూన వెంకటేష్ గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన...కూన శ్రీశైలం గౌడ్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కీ"శే కూన వెంకటేష్ గౌడ్ సేవలు మరువలేనివి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. అనంతరం గాజులరామారం కెవిఎస్ కన్వెన్షన్ లో కీ"శే కూన వెంకటేష్ గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూన వెంకటేష్ గౌడ్ జ్ఞాపకాలు చిరుకాలం ప్రజల మదిలో మేదిలే విధంగా ఆయన సేవ చేశారని అన్నారు. కీ"శే కూన వెంకటేష్ గౌడ్ జన్మదినం సందర్భంగా కెవిఎస్ కన్వెన్షన్ లో కూన అంత్తయ్య గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కీ"శే కూన వెంకటేష్ గౌడ్ జ్ఞాపకార్ధంగా తన కుమారులు శ్రీ శ్రీ వెంకటేశ్వరా స్వామి దేవాలయానికి బంగారు తోరనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, కూన కుటుంబ సభ్యులు, నాయకులు, ప్రజలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గోన్నారు..

# నిజాంపేట్ లో హర్ష టయోటా యూస్డ్ కార్స్ మేఘా ఎక్సేంజ్ కారు మేలా

**– ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్**




తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నిజాంపేట్ రోడ్డులో హర్ష టయోటా మెగా ఎక్స్చేంజ్ కార్స్ మేళాను శుక్రవారం ఏర్పాటు చేశారు. 1వ తేదీ నుంచి మూడు రోజులు పాటు సాగే మేళాకు ఎన్ ఎం సి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, నాచారం మురళి యాదవ్ ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. మేఘా ఎక్సేంజ్ మేళా ప్రారంభించిన సందర్భంగా పలు ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హర్ష టయోటా వైస్ ప్రెసిడెంట్ వైవి స్వామి , జనరల్ మేనేజర్ రాజ శేఖర్, సేల్స్ మేనేజర్ లు స్వరూప్ రాజ్, కృష్ణారెడ్డి, వేణు బాబు, మార్కెటింగ్ మేనేజర్ శంకర్, నాయకులు శంకర్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతాలపై సమగ్ర నివేదిక తయారీకి కమిటీ నియామకం

అమరావతి, ఆగస్టు 1: సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా అటవీ ప్రాంతాలపై సమగ్ర నివేదిక సమర్పించడానికి ప్రభుత్వం శుక్రవారం నిపుణుల కమిటీని నియమించింది. అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన 10 మంది సభ్యులు ఉంటారు. చట్ట ప్రకారం గుర్తించబడిన, వర్గీకరించబడిన, భూయాజమాన్యంతో సంబంధం లేకుండా 'అడవి'గా ఉన్న ప్రాంతాలను గుర్తించాలని, గతంలో అడవిగా ఉండి, క్షీణించిన, తొలగించబడిన, శుభ్రం చేయబడిన భూమిగా మారిన ప్రాంతాలను గుర్తించాలని, ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తులకు చెందిన తోటలు, తీగ చెట్లతో కప్పబడిన ప్రాంతాలను గుర్తించి, నెలలోగా నివేదిక సమర్పించాలని ప్రభుత్వం నిర్దేశించింది. భూపరిపాలన శాఖ అడిషనల్ చీఫ్ కమిషనర్ చైర్మన్‌గా మరో కమిటీని నియమించింది. దీనిలో సీసీఎల్ఏ, అటవీ, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ప్రతిని?ధులు సభ్యులుగా ఉంటారు.

# తెచ్చుకున్న తెలంగాణ ఎవరికోసం



జహీరాబాద్ ప్రతినిధి ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక ): ఒకప్పుడు ఆంధ్రుడు దోచుకో పట్టిండు ఇప్పుడు పక్క రాష్ట్ర వాళ్ళు సంపదను దోచుకుంటున్నారు రాజస్థాన్ మార్వాడి తెలంగాణ ప్రతి మండలానికి చేరుకొని దుకాన్లు వాళ్ళే కంపెనీలు పని చేసే వాళ్లే కార్మికులు వాళ్లే డ్రైవర్లు వాళ్లే స్వీట్ షాపులు వల్లే చెప్పులు ఎదుటి వాళ్ళు వాళ్ళే బట్టల దుకాణాలు వాళ్లే హార్డ్వేర్ షాపులు వాళ్లే ప్లైవుడ్ షాపులు వల్లే పిల్లలు చదివే బుక్ షాపులు కూడా వాళ్ళే బంగారం షాపులు వాళ్లే తెలంగాణ రాష్ట్ర రాజధానిలో పాదా వేస్తున్న పక్క రాష్ట్రం వాళ్లు కిరాయిలు కట్టలేని పరిస్థితిలో తెలంగాణ నిరుపేద ప్రజలు ప్రభుత్వ ఏర్పాటుకు తెలంగాణ ప్రజల ఓట్ల అవసరం కానీ తెలంగాణ ప్రజలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రతి వ్యవస్థలో పక్క రాష్ట్రం వాళ్లకే ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు వేరే రాష్ట్రాలకు వలస వెళ్లే ప్రతి పరిస్థితి వస్తుంది రాజస్థాన్ నుండి హర్యానా పంజాబ్ యూపీ బీహార్ మహారాష్ట్ర కర్ణాటక ఒడిస్సా ఛత్తీస్గడ్ నేపాల్ మధ్యప్రదేశ్ ఢిల్లీ కలకత్తా అనేక రాష్ట్రాల నుండి హైదరాబాద్ మహారాజువరానికి లక్షలాదిగా తరలివచ్చి ఇక్కడున్న స్థానిక నిరుపేద ప్రజలకు పని లేక అప్పు దొరకక ప్రాణాల సైతం లెక్కచేయకుండా ఏదైనా పని చేసుకొని బతుకుదామంటే పని కూడా దొరకని పరిస్థితి ప్రస్తుతం చూస్తున్నాం ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఆంధ్రుడు దోచుకుంటున్నాడని నిధులు గాని నియామకాలుగాని మనయి మనకు కావాలని కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణ ఎవరి పాలో అవుతుంది ఒక రాజకీయపరంగానే కాకుండా ఆర్థిక శంశభంలో వక్క రాష్ట్రం వాళ్లు పెద్దపెద్ద షాపులు ఏర్పాటు చేసుకొని ఉన్న సంపదను మొత్తం దోచుకొని వాళ్ల రాష్ట్రంలో అభివృద్ధి చేసుకుంటున్నారు ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో తెలంగాణ దివాలా తీస్తుంది బీసీ మైనార్టీ సంగారెడ్డి జిల్లాఅధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ తెలంగాణ స్టేట్ సీనియర్ జర్నలిస్ట్ గా ఇప్పటికైనా ప్రభుత్వం కన్నులు తెరవాల్సిందిగా దీని పైన తక్షణమే దృష్టి పెట్టాల్సిందిగా రాబోయే రోజుల్లో ఆర్థిక సంక్షేమం రాకముందే ఫస్ట్ తెలంగాణ ప్రజలకు ప్రాధాన్యత ఇచ్చి ఆ తర్వాత బయట రాష్ట్రాల వారిని ఇవ్వాల్సిందిగా ప్రతి ఇండస్ట్రియల్ లో కూడా తెలంగాణ ప్రజలు 500 పనిచేసే బయటి రాష్ట్రం వాళ్లు 200 కే పని చేస్తున్నారు కాబట్టి అందుకే ప్రాధాన్యత ఇస్తున్నాం అనుకుంటే రోజుల్లో మీ స్థానం కూడా 200 పనిచేయాల్సి వస్తుంది

# తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త వేరువేరుగా వేయాలి మున్సిపల్ కమిషనర్



సంగారెడ్డి ఆగస్టు1(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం... సంగారెడ్డి మున్సిపాలిటీలో తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త, వేరువేరుగా చేసి చెత్త బండిలో వేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా చేసి అందరూ చెత్త బండిలో వేయడం అలవాటు చేసుకోవాలని వేరువేరుగా చేయకపోవడం వల్ల బండ్ల వారికి ఇబ్బందిగా కలుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలు రోడ్లపై చెత్త వేస్తే జరిమానా విధిస్తామని తెలిపారు. వందరోజుల పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా సంపూర్ణ పారిశుద్ధ మున్సిపాలిటీగా మార్చేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. మున్సిపల్ అధికారులకు కూడా ప్రజలు అందరూ సహకరించాలని అలాంటప్పుడు పొడి చెత్త తడి చెత్త చేసి వేస్తే నేరుగా డంప్యాడ్ లో వేరువేరుగా పోయడం జరుగుతుందని తెలపడం జరిగినది ఇలాంటి అప్పుడు ప్రజలు కూడా సహకరించి దాని ప్రకారం వేసినట్లయితే మున్సిపల్ ఏరియాలో చెత్త లేకుండా ఉంటుందని ఆయన తెలిపారు. దీని వెనక ప్రజల సహకారం కూడా ఉండాలని రోడ్లపై చెత్త వేయకుండా వేసిన వారికి జరిమానాలు కూడా విధిస్తామని హెచ్చరించారు. అలాగే ప్లాస్టిక్ కవర్స్ గాని ప్లాస్టిక్ బాటిల్స్ గాని వాడరాదని ఇలాంటి అప్పుడు వాడే వస్తువులను తీసుకొని ప్లాస్టిక్ నిషేధాన్ని మార్చి మున్సిపాలిటీలో ఒక మార్పు వచ్చే విధంగా పనిచేయాలని ప్రజలకు కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ అధికారులు రోజు పనిలో ఉంటారు కాబట్టి ఎవరన్నా పని చేయకపోతే మాకు నేరుగా వచ్చి చెప్పండి కానీ సతాయించకుండా పని చేయించుకుని చెత్త వేయడంలో కూడా చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజలు సహకరిస్తే మున్సిపల్ సంపూర్ణ పారిశుద్ధ మున్సిపాలిటీగా మార్చేందుకు వీలవుతుందని ఆయన తెలిపారు. దీనికి ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరడం జరిగినది.

# విజయవంతంగా ముగిసిన బిజెపి పార్టీ అధ్యక్షుల శిక్షణ



నర్సంపేట ఆగస్టు 1 తెలంగాణ పత్రిక భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మండల, డివిజన్ అధ్యక్షులు ప్రశిక్షణ శిబిరంలో భాగంగా 2రోజుల శిక్షణ శిబిరం ఈరోజు 2వ రోజు వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ, వరంగల్, ములుగు, ఖమ్మం సహా 10 జిల్లాల మండల/డివిజన్ అధ్యక్షుల కోసం నిర్వహించిన బీజేపీ శిక్షణా శిబిరం సమావేశంలో పాల్గొని మోదీ పాలన, రాబోయే ఎన్నికల వ్యూహాల పార్టీ బలోపేతం కోసం అవసరమైన ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గంలోని నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నర్సంపేట రూరల్ మండలం అధ్యక్షులు తనుగులు అంబేద్కర్, ఖానాపూర్ మండలాధ్యక్షులు రాధారపు అశోక్, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్, చెన్నరావుపేట మండల అధ్యక్షులు దామరుప్పల శేఖర్ పాల్గొన్నారు

# కలెక్టర్ ఆదేశాలను సైతం పక్కన పెట్టిన అధికారులు




కామారెడ్డి టౌన్, ఆగస్ట్ 1 ( తెలంగాణ పత్రిక) సమాచార హక్కు చట్టంలో భాగంగా రాష్ట్ర ప్రధాన కమిషనర్ పలు జిల్లాలు పర్యటిస్తూ సమాచార హక్కు చట్టం పైన అవగాహన కల్పిస్తూ ముందుకు వెళుతూ ఉంటే కామారెడ్డి జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యంగా అమలుపరుస్తూ ఆర్టీఐ దరఖాస్తులను పక్కన పెడుతున్నారు. కామారెడ్డి పట్టణానికి చెందిన హర్షవర్ధన్ రెడ్డి సమాచార హక్కు చట్టంలో భాగంగా పెద్దకొడప్గల్ మండలం బూరుగుపల్లి, కుల్య నాయక్ తండా గ్రామపంచాయతీ ల యొక్క నిధులు ఖర్చుల వివరాలను సమాచార హక్కు చట్టం ద్వారా అడగడం జరిగింది. ఇందులో భాగంగా సదరు అధికారులకు సమాచారాన్ని సేకరించి ఇవ్వడానికి గాను పెన్ డ్రైవ్ కూడా అందించడం జరిగింది. కానీ అట్టి దరఖాస్తు అమలులో నిర్లక్ష్యం వహిస్తూ అధికారులు దానిని పక్కదోవ ప్రకటిస్తున్నారు. సాక్షాత్తు కలెక్టర్ గారి నుంచి (హెచ్4/1416/2025) ఉత్తరం ద్వారా ఆదేశాలు జారీ అయినా కానీ అట్టి ఆదేశాలను పట్టించుకోకుండా ఈ దరఖాస్తు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ సమయాన్ని వృధా చేస్తున్నారు. దీనిని గమనించిన సదరు దరఖాస్తుదారుడు ఇట్టి విషయాన్ని ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ ఇట్టి దరఖాస్తు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అట్టి సమాచారాన్ని దరఖాస్తుదారుడికి అందివ్వడం లేదు. ఇట్టి క్రమంలో కలెక్టర్ గారి ఆదేశాలను కూడా పక్కన పెట్టడం వెనక కొన్ని అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇట్టి సమాచారం లో పెద్ద ఎత్తున లోటుపాట్లు ఉన్నట్టు అనుమానంగా ఉంది అని దరఖాస్తుదారుడు పేర్కొన్నాడు. అట్టి ఖర్చుల విషయంలో ఏలాంటి అవకతవకలు జరగకపోయినట్లయితే వాటి సమాచారాన్ని అందజేయడానికి అధికారులు ఎందుకు జంకుతున్నారని దరఖాస్తుదారుడు పేర్కొన్నాడు.

ఇప్పటికీ దరఖాస్తు పెట్టినప్పటి నుంచి ప్రజావాణిలో దాదాపు మూడుసార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించకుండా సదరు విషయాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే ఇలా సామాన్య ప్రజలకు చట్టాలను దూరం చేస్తు ఉండడం సరి కాదు అని వాపోయాడు . అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించినా కానీ ఇట్టి విషయంలో వెనక్కి వెళ్ళేది లేదని ఇట్టి విషయాన్ని ప్రధాన సమాచార కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్తానని దరఖాస్తుదారుడు తెలియజేశారు. సాక్షాత్తు కలెక్టర్ ఆఫీస్ నుంచి ఆదేశాలు వచ్చినా కానీ తనకు సమాచారాన్ని అందించకుండా సమయాన్ని వృధా చేస్తూ తనని తప్పుదోవ పట్టిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలియజేశాడు.

# ఆటో డ్రైవర్ కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలి

**– గ్గ టి ఏ డి యు రాష్ట్ర అడ్వాయిజరి బోర్డు మెంబర్ శానబోయిన రాజ్ కుమార్.**

**– గ్గముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్సై రావుల రణధీర్ రెడ్డి.**




నర్సంపేట ఆగస్టు 1 తెలంగాణ పత్రిక ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్బంఘా టిఏడియు ఆధ్వర్యంలో గిర్నీబావిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దుగ్గొండి ఎస్ ఐ రావుల రణధీర్ రెడ్డి పాలుగొని కార్మికులకు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయడం జరిగింది. 1 ఆగస్టు ప్రపంచ ఆటో డ్రైవర్ దినోత్సవ వర్ధిల్లాలి! కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికిల హామీలో భాగంగా ప్రతి ఆటో డ్రైవరికి 12000/–రూపాయలు తక్షణమే అమలు చేయాలి, ప్రతి కార్మికునికి లేబర్ కార్డ్ వచ్చే విధంగా కృషి చేయాలి, ప్రతి డ్రైవరికి 5లక్షల ఎక్స్ గ్రెషియా ప్రకటించాలి, 1000 కోట్ల ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ కోసం ఆటో డ్రైవర్లు అందరూ పాటు పడాలి అని పిలుపునిచ్చారు ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన మహా లక్ష్మి పథకం వలన ఆటో డ్రైవర్ కార్మికులు రోడ్డున పడ్డాయి. తెలంగాణ రాష్ట్రంలో 6 లక్షల మంది ఆటో డ్రైవర్ల త్యాగపూరిత ఉద్యమాన్ని, 22 మంది ఆటో డ్రైవర్ల ఆత్మబలిదానాలు 6000 మంది ఆటో డ్రైవర్ల పై నమోదైన క్రిమినల్ కేసులు, 700 రోజులు బందులు సజీవంగా చరిత్రలో నిక్షిప్తం చేస్తూ వారి ఆత్మగౌరవాన్ని నిలిపేవిధంగా వారి శ్రమను,శక్తిని కొలిచేవిధంగా ఒకరోజు ఉండాలని తలచి 1 ఆగస్టు రోజున ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవంను సగౌరవంగా 2014లో వేలాది మంది ఆటో డ్రైవర్ల సమక్షంలో ప్రకటించుకొని 11 సంవత్సరాలుగా 1 ఆగస్టు రోజున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్లు ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవం ఘనంగా జరుపుకొంటున్నారు. ఈ ఒక్కరోజు, ఒక్క పూట ఆటో డ్రైవర్లు తాము అనుభవిస్తున్న బాధలను,దుఃఖాన్ని, కష్టాలను,నష్టాలను మరచి ఆనందంతో తమ భవిష్యత్తు కోసం చేయవలసిన కార్యక్రమాలకు రూపకల్పన చేసుకుని ఆచరిస్తూ తమ హక్కుల కోసం నినదిస్తున్నారు. ఎంతో త్యాగపూరిత చరిత్ర కలిగిన 1 ఆగస్టు రోజున 6 లక్షల మంది ఆటో డ్రైవర్లు పవిత్రంగా భావిస్తూ పండుగ జరుపుకుంటున్నారు. మీ ఎదుగుదల కోసం మీ తోటి ఆటో డ్రైవర్ల కోసం ఆలోచించి, ఆచరణాత్మక నిర్ణయాలు తీసుకునే రోజు మీ అస్తిత్వాన్ని ప్రపంచాన్ని చాటుకునే రోజు,గర్వంగా రొమ్ము విరిచి వేము ఆత్మగౌరవంతో జీవించే ఆటో డ్రైవర్లము అని చాటి చెప్పే రోజు,365 రోజులు ఒక్కరోజు మనం రోజు మన గురించి ఆలోచించే రోజు,మన పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించే రోజు,మన రాజ్యాంగ హక్కుల గురించి ఆలోచించే రోజు. మనం ఒక్కటిగా నింగిని తాకేలా నినదించే రోజు,మన హక్కులను ప్రస్తావించే రోజు,మన సంఘటిత శక్తిని చాటి చెప్పే రోజు. ఇంత మహోన్నతమైన రోజున విస్మరించవద్దు తెలంగాణ రాష్ట్ర సాధనతోనే ఆటో డ్రైవర్ సంక్షేమం సాధ్యమని భావించి 2000 సంవత్సరంలో ప్రముఖ గుడిమళ్ళ రవికుమార్ ఆటో డ్రైవర్ల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ స్థాపించారు.ఆనాటి తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆటో డ్రైవర్లను మమేకం చేస్తూ తెలంగాణ రాష్ట్ర బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని నినదిస్తూనే మరోవైపు ఆటో డ్రైవర్లకు 1000 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ముందుకు కదిలారు. 1 ఆగస్టు 2011 పార్లమెంటులో తెలంగాణ రాష్ట్రం బిల్ ప్రవేశపెట్టాలి. 1000 కోట్లతో ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పోచమ్మమైదాన్ నుండి హన్మకొండలోని ఏనుగుల గడ్డ వరకు వేలాది మంది ఆటో డ్రైవర్లతో మహార్యాలీ చేపట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి అయ్యాయి కానీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 6లక్షల మంది ఆటో డ్రైవర్ల చిరకాల వాంఛ 1000 కోట్ల ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ మాత్రం కలగానే మిగిలింది. ఆటో కార్మికులపై చేస్తున్న దాడులు మాములు కాదు ఆర్టీవో మొదల్కొని ఆటో ఫైనాన్స్ దాకా ఫిట్నెస్ లేదు అని అధికారులు, ఫైనాన్స్ కిస్తీలు కట్టాలి అని ఫైనాన్స్ బ్రోకర్స్ అనేక ఇబ్బందులకు గురి చేస్తూ వారు కనీసం కుటుంబం తొ మనశాంతిగా ఉండలేని పరిస్థితి ఆటో డ్రైవర్లు రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి కార్మికులది! బడా ఫైనాన్స్ ఆగడాలు, అధికారుల లాలుచ వేవహారాలకు అడ్డు కట్ట వేసి న సంఘం ఏమిటి అంటే ఒక టిఏడియు అని చెప్పవచ్చును. ఆటో డ్రైవర్లు ఆర్థికంగా స్థిరంగా ఉండాలంటే వ్యవహారికంగా దృఢంగా ఉండాలంటే, దర్జాగా జీవించాలంటే 1000 కోట్ల ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ ఒకటే మార్గం. తాడు రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు 1000 కోట్ల ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ సాధన కోసం,మహాలక్ష్మి పథకం రద్దు కోసం, ఆటో డ్రైవర్ల హక్కుల కోసం ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ ఉద్యమించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో టిఏడియు మండల గౌరవ సలహాదరుడు మోడెం విద్యాసాగర్, టిఏడియు సీనియర్ నాయకులు నరసింహ, టి ఎ డి యు మండల అధ్యక్షులు బూర రామకృష్ణ గౌడ్,కార్యదర్శి దండు రాజు, అడ్డాల అధ్యక్షులు పొగాకు దేవేందర్, తెప్పే శెంకర్, గణేష్, రాజేందర్, రహీం, ప్రశాంత్, దేవేందర్, అశోక్,రాజు, నాగరాజు, రాంరాజు, సాంబయ్య, నరేష్,సాంబమూర్తి మండలములోని అన్ని అడ్డాల డ్రైవర్ కార్మికులు పాలుగోన్నారు.

# గత ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణ శాఖ నిర్వీర్యం అయింది

**– ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి.**



జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) ఆగస్టు 1 జగిత్యాల రూరల్ నర్సింగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణ భూమి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎప్పుడు లేని విధంగా గృహ నిర్మాణ కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వబడే విధంగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు నిర్వహణ చేపట్టే విధంగా రాష్ట్రంలో నాలుగు లక్షల ఇండ్ల నిర్మాణం ఈ సంవత్సరం చేపట్టబడడం హర్షించదగ్గ విషయం.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ గత దశాబ్ద కాలం టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గృహ నిర్మాణ కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం జరిగింది.ఒక విధంగా గృహ నిర్మాణ కార్యక్రమం కనుమరుగైందని చెప్పక తప్పదు. గృహ నిర్మాణ శాఖనే రద్దు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖని పుననిర్మాణం చేయడంతో పాటుగా 2025–2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నాలుగు లక్షల ఇండ్ల నిర్మాణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.కాబోయే మూడు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద వర్గాలు ఎవరు ఉండకూడదు అనే ప్రణాళికతో స్యాచిరేషన్ ప్రాతిపదికన అందరిని స్వంత ఇంటి వారిని చేయాలనే లక్ష్యంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు పోవడం హర్షించదగ్గ విషయం, అభినందించదగ్గ విషయం.ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన గాని స్యాచిరేషన్ ప్రాతిపదికన లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుంది.రేషన్ కార్డు ప్రక్రియ గత దశాబ్ద కాలంలో రేషన్ కార్డు మంజూరు చేపట్టడం జరగలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డు లేని ఎవరైనా గాని అర్హత ప్రాతిపదికన మంజూరు చేయడం జరిగింది.సన్న బియ్యం పంపిణీ కానీ నిరుపేద వర్గాలకు గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం మహిళలకు ఉచిత రవాణా 500 రూపాయలకే గ్యాస్ పంపిణీ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు ఏవైనా అర్హత కలిగిన వారందరికీ కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు పోవడం జరుగుతుంది.ఇల్లు లేనటువంటి నిరుపేద వర్గాలను గుర్తించి నిర్మాణ కార్యక్రమాలు ఆరంభింప చేయడానికి కార్యక్రమం చేపట్టడం జరిగింది.ప్రభుత్వ కార్యక్రమాలు అన్నీ కూడా సత్ఫలితాలు చెందబడే విధంగా నర్సింగాపూర్ గ్రామం పర్యావరణానికి పెట్టని కోటగా భావించాలి.పర్యావరణ పరిరక్షణ కూడా అత్యంత ప్రాధాన్యత సాధించుకున్నది పర్యావరణాన్ని కాపాడుకోవడానికి అందరూ కూడా ప్రభుత్వ స్థలాలు కూడా అన్యాకాంతం కాకుండా కాపాడుకునే బాధ్యత మనందరి పైన ఉన్నది ప్రభుత్వ స్థలాలు కాపాడుకోవడంతో పాటు పర్యావరణాన్నీ కాపాడుకోవడం కూడా మన పై బాధ్యత ఉన్నది.

వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న నేత ...కూన వెంకటేష్ గౌడ్

**– బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: గాజుల రామారం పరిధి కె.వి.ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన కూన వెంకటేష్ గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కూన వెంకటేష్ విగ్రహానికి పూలమాలవేసి వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాడంబరుడు, పేదల పాలిటి పెన్నిధి కూన వెంకటేష్ గౌడ్ అని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలతో పేదల అభ్యున్నతికై కృషిచేసిన నేత కూన వెంకటేష్ గౌడ్ ప్రజల గుండెల్లో కలకాలం ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, గుబ్బల లక్ష్మీనారాయణ మూసా ఖాన్, ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, సమ్మయ్య యాదవ్, హమీద్, శివా నాయక్, జునైద్, ప్రసాద్, వాహీద్, గుబ్బల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్ముగూడెం గ్రామపంచాయతీలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 1 దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామ పంచాయతీలో గురువారం రాత్రి పర్యటించిన గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ నూతనంగా మంజూరైన సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు కోట్లతో ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసే హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేస్తున్న తరుణంలో కొమ్ముగూడెం గ్రామంలో పనులు పూర్తయిన రెండు హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు అదేవిధంగా గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామంలో ఉన్న సమస్యలు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించారు అనంతరం అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలను పరామర్శించి మెరుగైన



వైద్యం అవసరం ఉంటే తనను సంప్రదించాలని భరోసా ఇచ్చారు కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్ మన్నెం అప్పారావు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వనమహోత్సవం

దమ్మపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 1 ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లిలో నిర్వహించిన వనమహోత్సవంలో పాల్గొన్నారు అశ్వారావుపేట ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు కాంగ్రెస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటి ముందు ఒక్క మొక్క నాటి సంరక్షించి పెద్ద చెట్టుగా పెంచితే పచ్చదనం పెరుగుతుందన్నారు పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలన్నారు భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణం అందించాలిని వాతావరణ మార్పులు ఎదుర్కొనాలంటే ప్రకృతిని సంరక్షించాల్సిన అవసరం మనందరి మీద ఉ



ందన్నారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అటవీ శాఖ మరియు వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిన్నెలగూడెం గ్రామానికి చెందిన కొమరం నరసింహారావు జ్ఞాపకార్థం

**– హాట్ కూల్ నార్మల్ డిస్పెన్సర్ ఫ్రిడ్జ్ ని మర్కోడు వ్యవసాయ రైతు వేదికకు అందజేసిన కుటుంబ సభ్యులు**



తెలంగాణ పత్రిక (న్యూస్)ఆగస్టు1: ఆళ్లపల్లి మండలం:మండలంలోని మర్కోడు గ్రామం పంచాయతీ వ్యవసాయ రైతు వేదికకు జీన్నెలగూడెం గ్రామానికి చెందిన గత కొన్ని రోజుల క్రితం మరణించిన కొమరం నరసింహారావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు (12000)వేల రూపాయల విలువ గల హాట్ కూల్ నార్మల్ డిస్పెన్సర్ ఫ్రిడ్జ్ అందజేత. ఈ కార్యక్రమంలో కొమరం అనసూర్య మాట్లాడుతూ నా భర్త కొమరం నరసింహారావు గత కొన్ని రోజుల క్రితం హఠాత్తుగా గుండెపోటుతో మరణించాడని వారి జ్ఞాపకార్థం తో మర్కోడు గ్రామపంచాయతీ లోని వ్యవసాయ రైతు వేదికకు వచ్చే వ్యవసాయ రైతులకు ప్రజలకి అధికారులకు దాహం తీర్చేందుకు (12000) వేల రూపాయల విలువ గల హాట్ హీట్ నార్మల్ డిస్పెన్సర్ ఫ్రీజ్ ని ఏఈవో విజయ్ కుమార్,కి అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో (లేటు) కొమరం నరసింహారావు కుమారుడు కొమరం వినోద్,కుమార్తె కొమరం అనూష కుమారి పాయం నరసింహారావు,కొమరం వెంకటేశ్వర్లు,కొమరం నవీను, కొమరం సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతను పాటిద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

**– ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి**

తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి: పరిశుభ్రతను అందరు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకుందామని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు .శుక్రవారం నూతనంగా నిర్మించిన సామూహిక మరుగుదొడ్లను ఆమె ప్రారంభించారు. ఆసిఫాబాద్ నియోజకవర్గం జైనూర్ పట్టణ కేంద్రం లో నూతనంగా నిర్మించిన సామూహిక మరుగుదొడ్ల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిధిగా ఆసిఫాబాద్



ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రత అనేది ఇంటి నుంచే మొదలవ్వాలి. అలాగే, మన గ్రామం, పట్టణం కూడా పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటాం. ఈ సామూహిక మరుగుదొడ్లు మన ప్రజల సౌకర్యం కోసమే. వీటన్నింటిని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉపయోగించుకుని, పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా మార్చుకోవచ్చు. ఈ మరుగుదొడ్లు ముఖ్యంగా బహిరంగ మల విసర్జనను తగ్గించి, ప్రజారోగ్యాన్ని కాపాడటానికి దోహదపడతాయి. ప్రజల అవసరాలను తీర్చడమే మా ప్రధాన కర్తవ్యం. ఇలాంటి కార్యక్రమాలకు అందరి సహకారం ఎంతో అవసరం అని అన్నారు. ఎమ్మెల్యే వెంట అదనపు కలెక్టర్ దీపక్ తివారి ఉన్నారు. ఈ కార్యక్రమం లో పి ఎస్ సి ఎస్ చైర్మన్ కొడప హన్ను పటేల్, మాజీ సర్పంచ్ మాడవి బీమ్ రావ్, కనక యాదవ్ రావ్, మండల అధ్యక్షులు లాల, ముండే సతీష్, నాయకులు తదితరులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విప్లవాగ్నిని రగిలించిన ధీరుడు కాచం కృష్ణమూర్తి

**– వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్**

దేవరుప్పుల, ఆగస్టు 1( తెలంగాణ పత్రిక): తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటంలో నిజాం, రజాకారు దౌర్జన్యాలను ఎదిరించి ప్రజల్లో విప్లవాగ్నిని రగిలించిన ధీరుడు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్ కొనియాడారు. శుక్రవారం జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కాచం



కృష్ణమూర్తి 19 వర్ధంతిని పురస్కరించుకొని ఆయన స్మారక స్తూపానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు సిపిఎం మండల కార్యదర్శి ఇంటి వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగారపు రమేష్ మాట్లాడుతూ ప్రజల కోసం అనేక ఆటుపోట్లు నిర్బంధాలను అధిగమించి పీడిత ప్రజల పక్షాన నిలిచిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కృష్ణమూర్తి సముచిత పాత్రను పోషించాన్నారు. విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు మెలకువగా చాకచక్యంగా వ్యవహరించడంలో బహు నేర్పరి ఐలమ్మ భూ పోరాటం, దొడ్డి కొమురయ్య నేలకొరిగిన ఉదాంతం నుంచి కృష్ణమూర్తి కార్యచరణ ముమ్మురమైందన్నారు. బాంచన్ దొర నీ కాల్మొక్త దొర అనే బానిస బంధాల నుంచి విముక్తి కల్పించారన్నారు. దళాలు ఏర్పడి బందూకులు చేతబట్టి దొరలను, వారి అనుచరులను తరిమి కొట్టారన్నారు. దున్నేవాడికి భూమిని పంచి వేలాది గ్రామాలకు విముక్తి కల్పించారన్నారు. పేద ప్రజల పక్షాన నాయకత్వం వహించి అండగా నిలిచారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ప్రయోజనం కోసం పని చేస్తుందని విమర్శించారు. పేద ప్రజల పొట్టగొట్టి దేశాన్ని కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతున్నదన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉపాధిహామీ కూలీలకు 200 రోజులు పని కల్పించి రోజువారి వేతనం 600 రూపాయలు ఇవ్వాలన్నారు. కృష్ణమూర్తి పోరాటం నేటి తరానికి ఆదర్శమన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు పయ్యావుల బిక్షపతి, కాసర్ల యాదవ రెడ్డి, మాధవరెడ్డి, యాది రెడ్డి, అయోధ్య, హుస్సేన్, నర్సిరెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# బీసీల రిజర్వేషన్ కొరకు కాంగ్రెస్ బిజెపిలు సమన్వయంతో ఉండాలి

**– బీసీ నేత ధనుంజయ నాయుడు ఉద్ఘాటన**

నేరేడుచర్ల: ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక) స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొరకు మరియు చట్టసభల్లో 50% సాధించేంతవరకు దేశంలోని రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు సమన్వయంతో ఉండాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల



ధనుంజయ నాయుడు పిలుపు నిచ్చారు శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపల్ కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సత్రంలో జరిగిన బీసీ జేఏసీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.... బీసీ రిజర్వేషన్ పట్ల రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం సరికాదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణలోని అన్ని రాజకీయ పక్షాలు జేఏసీగా ఏర్పాటు చేసుకొని సకల జనుల సమ్మె ద్వారా ప్రపంచానికి ఉద్యమ ధాటిని చవిచూపించి, తెలంగాణ సాధించుకున్నామని ఆ సందర్భంలో కాంగ్రెస్ మరియు బిజెపి సమన్వయంతోపని చేయడం ద్వారానే తెలంగాణ సిద్ధించిన విషయాన్ని అందరూ గమనంలో ఉంచుకోవాలని ఆయన గుర్తు చేశారు . బీసీ లందరూ ఐక్యమైతే రాజ్యాధికారం సాధించుకోవడం అతి దగ్గరలోనే ఉందన్న విషయాన్ని అందరూ అర్థం చేసుకోవాలని, ఇవాళ దేశవ్యాప్తంగా అస్తిత్వ ఉద్యమాలకు ఊపిరి లూదరడమే మనం చేయాల్సిన పని అని, బీసీ రాజ్యాధికారం కోసం ఎస్సీలు బీసీలు మైనారిటీలు ఎస్టీలు సిద్ధంగా ఉన్నారని నాయకులే తమలో తాము కలహించుకొని, ఉద్యమాన్ని ఈనగాచి నక్కల పాలు చేస్తున్నారుఅని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కార్యక్రమంలో బొడ్డుపల్లి సుందరయ్య, సరికొప్పుల నాగేశ్వరరావు, గుర్రం మార్కండేయ కీత భద్రయ్య, సులువ యాదగిరి ఆకారపు వెంకటేశ్వర్లు బాల వెంకటేశ్వర్లు అంబటి నాగేశ్వరరావు చిలకరాజు శ్రీను కొమ్మరాజు వెంకట్ ముత్యాల భాస్కర్ పర్వత%శీ% నాగేశ్వరరావు, తమ్మిశెట్టి రాజేశ్ గోపిశెట్టి సతీష్, బుడిగే చంద్రయ్య కొప్పు సోమేశ్వర్ సురోజు వెంకటేశ్వర్లు లంకలపల్లి శంకరాచారి ఆవుల కోటి కాలం సైదులు గంగాపురం తులసి బోనగిరి నాగమ్మ చిలకరాజు చంటి పాల్గొన్నారు.

# సిపిఎం మంచిర్యాల జిల్లా విస్తృతస్థాయి సమావేశం

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక): ప్రజల పక్షాన ఉండి నిరంతర పోరాటాలు చేసేది సిపిఎం పార్టీనేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవి కుమార్ అన్నారు. శుక్రవారం జన్నారంలోని జ్యోతి గార్డెన్స్ లో నిర్వహించిన సిపిఎం మంచిర్యాల జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆదివాసులు, గిరిజనుల ఉనికిని ప్రశ్నార్థకం చేసే విధంగా జీవోలను జారీ చేస్తుందని మండిపడ్డారు. సిపిఎం ప్రజల పక్షాన ఉంటుందని తెలిపారు. అనంతరం పలు అంశాలపై జిల్లా కమిటీ సభ్యులు చర్చించారు. ఈ కార్యక్రమంలో



సిపిఎం రాష్ట్ర నాయకులు ఆశయ్య, మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి, మండల కార్యదర్శి కనికరపు అశోక్, ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పోతు విజయశంకర్, సీపీఎం నాయకులు బుచ్చయ్య, లింగన్న, అంబటి లక్ష్మణ్, దాసండ్ల రాజన్న, పలు ప్రాంతాల నుండి వచ్చిన సిపిఎం నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

**– మరిపెడ వైద్యాధికారి గుగులోతు రవి నాయక్**

డోర్నకల్ ఆగస్టు 01 (తెలంగాణ పత్రిక): ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని మరిపెడ వైద్యాధికారి డాక్టర్ రవి నాయక్ అన్నారుతెలంగాణ రైజింగ్ వంద రోజుల ప్రణాళికలో భాగంగా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో సిబ్బందికి శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు సిబ్బందికి మరియు మెప్మా సిబ్బంది కి బిపి, షుగర్, జ్వరం పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమం



లో మున్సిపల్ కమిషనర్ ఆర్ విజయనంద్, మేనేజర్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది సాయి శ్రీ,నర్సబాయి, నాగమణి, హెల్త్ అసిస్టెంట్ వీరన్న, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆగస్టు 2న బీసీల మహాధర్నకు పెద్ద ఎత్తున తరలిరండి

- **బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి,కరీంనగర్ జిల్లా ఇన్చార్జి నిట్టు శ్రీశైలం**
- **బీసీల పట్ల కాంగ్రెస్ వైఖరి కడుపులో కత్తెర్లు నోట్లో చక్కెరలా ఉంది**
- **బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ కడుపులో విషం నింపుకొని కపట నాటకాలు ఆడుతుంది**
- **బీసీలకు మంచి చేసే ఏకైక పార్టీ బిజెపినే**



ఇబ్రహీంపట్నం ఆగష్టు 01 (తెలంగాణ పత్రిక):-కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ డిమాండ్ చేస్తూ బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆగస్టు 2 ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ దగ్గర నిర్వహించే మహా ధర్నాకు బీసీలందరూ వేలాదిగా తరలిరావాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి,కరీంనగర్ జిల్లా ఇన్చార్జి నిట్టు శ్రీశైలం పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా బీసీలను మోసాలకు గురి చేస్తుందని కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లను ఇప్పటికీ అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా హలో బిసి చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం బీసీలందరూ సమాయత్తం కావాలని అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మీద ప్రతి బీసీ ఒక సైనికుడి వలె యుద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.బీసీలకు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో ప్రతి ఏడాది 20 వేల కోట్లు కేటాయిస్తాము ఐదేళ్లలో లక్ష కోట్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఏ ఒక్క హామీని బీసీలకు నెరవేర్చలేదని అన్నారు.కులవృత్తులను ప్రోత్సహించే పథకాలకు సబ్సిడీ కింద రుణాలను ఇచ్చే పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం గండి కొట్టిందని తెలిపారు.56 శాతానికి పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడి వేటాడుతామని అన్నారు.ముస్లింలను 10 శాతం జనాభాగా చూపించి 42% రిజర్వేషన్లలో 10% ముస్లింలకు ఇచ్చే కుట్ర జరుగుతుందని దీన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని అన్నారు.బీసీలకు విద్యా,ఉద్యోగ,ఉపాధి,రాజకీయ ఆర్థిక రంగాలలో సమానమైన వాటా దక్కేవరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా సాధించేవరకు పోరాటాలు చేస్తామని తెలిపారు.ఈ దేశానికి ప్రధానమంత్రి ఒక బీసీగా ఉన్న నరేంద్ర మోడీ బీసీల అందరికీ పెద్దన్న పాత్ర పోషిస్తూ గత 11 ఏళ్లలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని,బీసీలను ఆదుకునే ఏకైక ప్రభుత్వం బిజెపి పార్టీ అని తెలిపారు.కాబట్టి బీసీలంతా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారని రాబోయేది తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమే అని ఈ సందర్భంగా అన్నారు.

# విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను నేర్పించాలి

**– సారంగాపూర్ మండలం కస్తూర్బా**

**– గాంధీ బాలికల విద్యాలయం పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.**

సారంగాపూర్ మండలం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 1 ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి.విద్యార్థులను క్రమశిక్షణ పద్ధతిలో నడిపించాలి.విద్యార్తులతో కలసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. విద్యార్థులకు మంచి భోజనం అందించాలి.కస్తూర్బా గాంధీ విద్యాలయం పాఠశాలలో ఎనిమిదవ తరగతిలో విద్యార్థులకు గణిత బోధన విధానాన్ని టీచర్ గా వ్యవహరించడం జరిగినది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు లీనరీ ఈక్వేషన్స్ పై సమస్యలకు సాధన బోర్డుపై చేసి సమాధానములను తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ అడిగిన ప్రశ్నలకి విద్యార్థులు చురుకుగా సమాదానాలు ఇవ్వడం జరిగింది.బ్రైటర్ మైండ్ క్లాస్ విని విద్యార్థులు కళ్లకు గంతలు కట్టుకొని రంగులను గుర్తించడం, ఒక అపరిచిత వ్యక్తి తను వేసుకున్న దుస్తులను సైతం రంగులను గుర్తుపట్టి చెప్పడం జరిగింది.ఈ విషయముపై జిల్లా కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. పరిసరాలు పరిశుభ్రత తప్పకుండా పాటించాలి.విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం అందించాలి పాఠశాలలో కిచెన్ గార్డెన్, పరిసరాలను పరిశీలించి అన్ని వసతులు బాగుండేలా అని స్పెషల్ ఆఫీసర్, సిబ్బందిని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్,జిల్లా విద్యాధికారి కే రాము తహసిల్దార్ ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# పదేళ్ల పరిపాలనలో బీఆర్ఎస్ కు ప్రజా సమస్యల గుర్తు రాలేదా

- **స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ చేస్తున్న కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మొద్దు**
- **పదేళ్ల పరిపాలనలో ఈతవాగు హైలెవల్ బ్రిడ్జి ఎందుకు నిర్మించలేదు**
- **గోదావరి పరివాహక ప్రాంత ప్రజల ఓట్లను అడిగే హక్కు బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు లేదు**
- **బీ ఎస్ పీ చర్ల మండల అధ్యక్షులు కొండా చరణ్**



చర్ల ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక) చర్ల మండల కేంద్రంలో బీఎస్పీ మండల కార్యాలయంలో పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు కొండా చరణ్ హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు గోదావరి పరివాహక ప్రాంత ప్రజల ఓట్లు అడిగే హక్కు ఇంత కూడా లేదన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినప్పటికీ ఆ ప్రాంతంలోనీ ఏ సమస్యల పరిష్కారం చేయలేదన్నారు. సమస్యల పరిష్కారం చేయకపోగా కొత్త సమస్యలు ఉత్పన్న మయ్యాయని విమర్శించారు. పదేళ్ల పరిపాలనలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజా సమస్యలు గుర్తుకు రాలేదని, మళ్లీ ఇప్పుడు ఎన్నికల సమయం వచ్చేసరికి అధికారంలోకి వస్తే ఆ సమస్యలు పరిష్కరిస్తామని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు రేగ కాంతారావు పేరుతోటి ప్రకటన చేయడం ఎంతో హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికలు వస్తే తప్ప బీఆర్ఎస్ పార్టీకి ప్రజా సమస్యలు గుర్తుకు రావా అని ప్రశ్నించారు. ఓట్ల కోసం ప్రజలను మోసం చేసే డ్రామాలు ఇకపై బీఆర్ఎస్ నాయకత్వం బంధు చెయ్యాలన్నారు. చర్ల మండల ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టటం ఎవ్వరికి సాధ్యం కాదని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే కోరేగడ్డ భూములు ముంచే కార్యక్రమనికి శ్రీకారం చుట్టబడిందని, దండుపేట నుంచి సీ కత్తిగూడెం వరకు ఉన్న రోడ్డు ధ్వంసం అయ్యిందన్నారు. ఫైర్ స్టేషన్, డిగ్రీ కాలేజ్ ఇవ్వలేదని అంతేకాకుండా వరద బాధితులకు 5 సెంట్ల ఇంటి స్థలం ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వంగా నిలిచిందని విమర్శించారు. చర్ల మండలంలో ఏ సమస్య పరిష్కరించకుండా సంక్షేమ పథకాలను ఎరగా చూపి ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెలగబెట్టినప్పుడు కాలం వెళ్ళబుచ్చారని మళ్లీ ఓట్ల కోసం డ్రామాలాడుతున్నారని, ఈ డ్రామాలను తక్షణమే బంద్ చేయాలని హెచ్చరించారు. స్థానిక ప్రాంత ప్రజల సమస్యలను ఏమాత్రం పట్టించుకోని బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను వచ్చే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బహుజనుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బీఎస్పీకి అధికారం ఇవ్వాలని తద్వారా సమాంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ చర్ల మండలం ఉపాధ్యక్షులు గోగికార్ రామలక్ష్మణ్, మండల కార్యదర్శి సామల ప్రవీణ్, మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్, మండల ఈసీ మెంబర్ కొండ కౌశిక్, మండల ఈసీ మెంబర్ పంబి కుమారి, మొగలపల్లి సెక్టార్ కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు , చిన్నపిల్లల రక్షణే పొలిస్ శాఖ తొలి ప్రాధాన్యత

**– మహిళలు సమస్యలపై నిర్భయంగా సంప్రదించవచ్చు.**

**– జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**

తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి: జిల్లాలోని మహిళలు, యువతులు ఎవరైనా హింసకు గురి అయినట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్



తెలిపారు. మహిళలు, చిన్నపిల్లల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీ టిజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై షీ టీం , భరోసా టీం మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఏదైనా హింసకు గురి అయినట్లయితే షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా జులై నెలలో షీటీం ద్వారా 108 హాట్స్పాట్ ప్రదేశాలను గుర్తించినట్టు, 25 అవేర్నెస్ ప్రోగ్రామ్స్, ద్వారా విద్యార్ధిని, విద్యార్థులకు అవగాహన కల్పించామని మరియు 11 మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు, 05 పిర్యాదులలో 03 ఎఫ్.ఐ.ఆర్, 02 కేసులలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. చిన్న పిల్లలు, మహిళల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా మహిళలు ,పిల్లలు హరాస్మెంట్ గురి అయినట్లు గమనిస్తే, పోలీసులను నేరుగా సంప్రదించలేని వారు షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా రెండు షి టీమ్ లు పనిచేస్తున్నాయని, లిఆసిఫాబాద్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670564 కాగజ్నగర్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670565 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# పోతంగల్ లో ఘనంగా 105వ. అన్నబాహు సాటే జయంతి వేడుకలు

**– మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల యాదవ రావు ఆధ్వర్యంలో**



పోతంగల్ తెలంగాణ పత్రిక ఆగస్టు 1. పోతంగల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణం వద్ద 105వ అన్న బాబు సాటే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమం సందర్భంగా మండలాధ్యక్షుడు ఎర్రోళ్ల యాదవరావు మాట్లాడుతూ... ఆయన చేసిన సేవలు మరువలేమని కొనియాడారు. ఆయన గొప్ప కవి రచయితగా పేరుపొందిన మహా వ్యక్తి అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు వీరయ్య నాయకులు జైరాం లింగం వెంకట నరసింహులు రాజు బాబు హరి నక్కేవార్ సాయిలు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం అందజేత



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 01 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మండల విద్యాధికారి గంగారం కు అందజేయడానికి కార్మికులు కార్యాలయానికి వెళ్ళగా ఆయన అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ కు వినతి పత్రం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులతో పాటు కోడిగుడ్ల 10 నెలల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి పిల్లలకు మెస్ చార్జీలు రావడం లేదు ఒక గుడ్డుకు ఆరు రూపాయల ప్రభుత్వం చెల్లిస్తే మార్కెట్లో ఏడు రూపాయల నుండి ఎన్ని రూపాయలు దొరుకుతుంది నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని పిల్లలకు మెస్ ఛార్జీలు పెంచకుండా రెండు కూరలు వండాలని అధికారులు ఒత్తిడి రెండు కూరలకు డబ్బులు రావడం లేదు ఒకటే కర్రీకి డబ్బులు వస్తున్నాయి ప్రభుత్వము పిల్లలకు మిస్ చార్జీలు పెంచాలి మెనూ ఛార్జీలు పెంచకుండా కాలయాపన జరుగుతుంది . జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని నిత్యవసర సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు ప్రభుత్వాలు గత 24 సంవత్సరాల నుండి మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు పెంచక నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని మెనూ ప్రకారంగా చార్జీలు చెల్లించకుండా వంటలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు ఆగస్టు 6 7 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు వంటలు బంద్ చేసి సమ్మెకు వెళుతున్నారు ఈ రాష్ట్రంలో 54,200 మంది మధ్యాహ్న భోజన కార్మికులు మధ్యాహ్న భోజన కార్మికులుగా చాలీచాలని జీతాలతో సతమతమవుతున్నారు సకాలంలో బిల్లులు రాక ప్రభుత్వం నెల బిల్లులు చెల్లించక కాలయాపన జరుగుతుంది మోదీ అధికారంలోకి వచ్చి మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే జీతం అక్షరాల 600 ఇది 600 జీతంతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలో సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని సెప్టెంబర్ ఒకటో తారీకు నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు వెళతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నాం ఆగస్టు 6 7 తారీకులలో జరిగే సమ్మెను మండలంలో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరుగుతుంది కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని 60 సంవత్సరాలు నిండిన కార్మికులందరికీ 9000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రాజమణి, మహేశ్వరి, రేఖ, జ్యోతి ,సున్నిత,లక్ష్మి, గోదారి, నరసవ్వ, శ్రీలత, లావణ్య, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్ ఫామ్ తోటలతో నిరంతర ఆదాయం

**– సిద్దిపేట జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జి. సువర్ణ**



నంగునూరు, ఆగస్టు 01(తెలంగాణ పత్రిక): ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తే నాలుగేళ్ల నుంచి నిరంతర ఆదాయం వస్తుందని ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారి జి. సువర్ణ చెప్పారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో మంగు హరిహరరావు కు చెందిన పది ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ పంటలు అంతర పంటలను సాగు చేసి అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంట వడగండ్ల వంటి ప్రకృతి విపత్తులను తట్టుకుంటుందని చెప్పారు. పంట ఉత్పత్తి ప్రారంభమైన నాటి నుండి 30 సంవత్సరాల వరకు నిరంతర ఆదాయం వస్తుందని తెలిపారు. సందర్భంగా ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. ఆయిల్ఫెడ్ జిల్లా మేనేజర్ పి. భాస్కర్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ మండల విస్తరణ అధికారి నితీశ్ కుమార్, రైతు మంగు హరి హరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదు

**– అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందిస్తాం**

**– ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్**



తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట తప్పదని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విటల్ అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజక వర్గంలో చింతలమానేపల్లి మండలంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే జెయింట్ కలెక్టర్ డేవిడ్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల తో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విఠల్ పంపిణీ చేశారు సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పాటు అధికారంలో ఉండి పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేసిందన్నారు. ప్రజ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు అందించి పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసం ప్రజా ప్రభుత్వం నిత్యం పాటు పడుతోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నానో యూరియా పై రైతులకు డీలర్లకు అవగాహణ

**– మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్.**



దుబ్బాక, ఆగస్టు01 (తెలంగాణ పత్రిక): దుబ్బాక మండల కేంద్రంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ నానో యూరియా పై రైతులకు, డీలర్లకు అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కొరకు రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం నానో యూరియాను అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. కేవలం అర లీటర్ ఒక యూరియా బస్తాతో సమానమని, ధర 255 మాత్రమేనని, నానో యూరియాని పురుగు మందు, గడ్డి మందులతో కలిపి చల్లవచ్చని, అన్ని ఫర్టిలైజర్ దుకాణాలలో నానో యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పంటల దశల ఆధారంగానే యూరియా సరఫరా

**– తోగుట మండల స్పెషల్ ఆఫీసర్ ఏడిఏ మల్లయ్య.**



దుబ్బాక, ఆగస్టు01 (తెలంగాణ పత్రిక): తొగుట మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్ ఏడిఏ మల్లయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియాను అందించడం జరుగుతుందని రైతులు సహకరించాలన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు పంటల దశలలో మాత్రమే యూరియాను సరఫరా చేయడం జరుగుతుందని, పంటలకు ఒకె విడతలో పూర్తిగా సరిపడా యూరియాను ఒకె సమయంలో తీసుకెళ్లడానికి రైతులు ఆడగడంతో ఇబ్బందులు వస్తున్నాయన్నారు. రైతులు యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వాడాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ రాజేష్, సొసైటీ సీఈవో గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ హెచ్ ఆర్ సి. గ్రేటర్ వరంగల్ ముఖ్య నాయకుల సమావేశం

**– హాజరైన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 1 తెలంగాణ పత్రిక హనుమకొండ: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) గ్రేటర్ వరంగల్ ముఖ్య నాయకుల సమావేశం హనుమకొండ పట్టణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ ముఖ్యఅతిథిగా హాజరై సంస్థ విధి విధానాలను తెలియజేశారు. అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం తమ సంస్థ చేస్తున్న కార్యక్రమాలలో విద్యావంతులు, మేధావులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ చట్టాలకు అనుగుణంగా రాజీలేని పోరాటాలు చేస్తూ అవినీతి అక్రమార్కులను సమాజంలో దోషులుగా చూపించడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. మంచిని పెంచడం మానవత్వాన్ని పంచడం వంటి కార్యక్రమాలు తమ సంస్థలో ప్రధాన అంశాలని తెలిపారు. రాష్ట్ర అధికార ప్రతినిధి, న్యాయవాది మాదాసు మొగిలయ్యతో కలిసి ఈ సందర్భంగా ఇటీవల రద్దు చేసిన గ్రేటర్ వరంగల్, హనుమకొండ, వరంగల్ జిల్లా నూతన కమిటీలను, పలు నియామకాలను ప్రకటించారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా: ఉచత శ్రీకాంత్, విసంపెల్లి నగేష్, భానోత్ జవహర్లాల్ నెహ్రూ నాయక్ ఉమ్మడి వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా: ఆవునూరి కిషోర్ గ్రేటర్ వరంగల్ కమిటీ గ్రేటర్ అధ్యక్షులుగా కోమండ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గూడూరు నరేందర్, హనుమకొండ జిల్లా కమిటీ: జిల్లా అధ్యక్షులుగా: డాక్టర్ బండి సదానందం ఉపాధ్యక్షులుగా: పడాల మురళీకృష్ణ ప్రధాన కార్యదర్శిగా: పల్లెవేని మహేష్ వరంగల్ జిల్లా కమిటీ: జిల్లా అధ్యక్షులుగా మేరుగు రాంబాబు, ఉపాధ్యక్షులుగా గుజ్జ సురేందర్, ప్రధాన కార్యదర్శిగా సంగెం రమేష్, అధికార ప్రతినిధిగా నర్మేట యాదగిరి,తదితరులను నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పాక శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర నాయకులు ఉమ్మడి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# వికలాంగుల సన్నాహక సభను విజవంతం చేయండి

**– ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు కిషన్**



గజ్వేల్, ఆగష్టు 01,(తెలంగాణ పత్రిక): ఆగస్టు మూడవ తారీఖున గజ్వేల్ జరిగే జరగబోయే వికలాంగుల సన్నాహక సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కుకునూరుపల్లి మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు కిషన్ పిలిపునిచ్చారు. శుక్రవారం కూనూరుపల్లి మండలం కొనాయిపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ కొనాయిపల్లి అధ్యక్షులు సురేందర్ ఆధ్వర్యంలో సభ విజయవంత కోసం ద్రుష్టి పెట్టె అంశాలపై చర్చించారు. ఈ సందర్బంగా కుకురుపల్లి మండల అధ్యక్షులు చిన్న రాజుగారి కిషన్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధుల పెన్షన్ ను 2016 నుండి 4016రూపాయలు పెంచుతామని, వికలాంగులకు 4016 నుండి 6016 రూపాయలకు పెంచుతామని హామీ ఇచ్చారు, కానీ 20 నెలలు గడుస్తున్నా గాని ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేకపోతున్నారనీ విమర్శించారు. అదేవిధంగా ఈ నెల మూడో తారీఖున పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ వికలాంగుల సన్నహాక సభ కార్యక్రమానికి వస్తున్నారు కాబట్టి పెన్షన్ దారులు అందరూ ప్రతి ఒక్కరు పాల్గొని యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుకునూరు పల్లి మండల ఉపాధ్యక్షులు బండారి మల్లేశం, కొనయిపల్లి ఎంఆర్పిఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు సురేందర్, వృద్దులు, వితంతువుల, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## మా పాఠశాలకు అదనంగా మరో ఇద్దరు సార్ల ను నియమించండి....సారు..



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ ఆగష్టు 01- ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడా మండలం లోని మారుమూల గ్రామం అయినటువంటి బాబ్జిపేట్ గ్రామం లమండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువు కునే 35...40 మంది విద్యార్థిని, విద్యార్థులున్నారు. ఆ పాఠశాలకు ఒకే ఉపాధ్యాయుడు ఉన్నారు. మా పాఠశాలకు అదనంగా ఇంకో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని మండల విద్యాధికారి ఏంఈఓ కేశవత్ భిక్కు నాయక్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది .

# జైపూర్ పర్యటనలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు





(తెలంగాణ పత్రిక ఆగస్టు 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు జైపూర్ ఎయిర్పోర్టులో ఘనస్వాగతం పలికిన రాజస్థాన్ కాంగ్రెస్ శ్రేణులు, రాజస్థాన్ వ్యవసాయ శాఖ అధికారులు, ఫిక్కీ, లఘు ఉద్యోగ భారత్ నాయకులు త్వరలో %ఖీ×+ూ×% ఫిక్కీ ఆధ్వర్యం లో ఖమ్మంలో గ్రానైట్ మార్బుల్ ఇండస్ట్రీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ స్థాపన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు జైపూర్ పర్యటనకు వెళ్లారు. జైపూర్ లోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన మంత్రి తుమ్మలకు జైపూర్ ఎయిర్పోర్టులో ఘన స్వాగతం లభించింది. రాజస్థాన్ వ్యవసాయ శాఖ అధికారులు, ఫిక్కీ, లఘు ఉద్యోగ భారత్, రాజస్థాన్ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ఘన స్వాగతం పలికారు. యువజన కాంగ్రెస్ నాయకుడు రాహుల్ పూణియా ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తుమ్మలకు ఘన స్వాగతం పలికారు. రాజస్థానీయులు తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను తుమ్మల తో ప్రస్తావిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని మంత్రి తుమ్మలను ప్రశంశల తో ముంచెత్తారు. పూణేలో ప్రవేట్ కార్యక్రమానికి హాజరైన తుమ్మలకు ఫిక్కీ చైర్మన్ ఇష్వీందర్ సింగ్ ఆహ్వానం పలికారు. ఇష్వీందర్ సింగ్ ఆహ్వానం మేరకు జైపూర్ లో ఫిక్కీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ గ్రానైట్ మార్బుల్ ఇండస్ట్రీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరావు సందర్శించారు. మార్బుల్ గ్రానైట్ పరిశ్రమకు సంబంధించి అక్కడ యువతకి ఇస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని తుమ్మల పరిశీలించారు. ఖమ్మం జిల్లాలో కూడా గ్రానైట్ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు తాము ప్రత్యేక కృషి చేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఫిక్కీ చైర్మన్ ఇష్వీందర్ సింగ్ తో పాటు నిర్వాహకులకు తెలిపారు. ఖమ్మం జిల్లాలో కూడా ఫిక్కీ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభించాలని, గ్రానైట్ మార్బుల్ ఇండస్ట్రీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ను స్థాపించాలని తుమ్మల ఫిక్కీ చైర్మన్ కు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారం అందిస్తే త్వరలోనే ఖమ్మంలో గ్రానైట్ మార్బుల్ ఇండస్ట్రీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ను ప్రారంభిస్తామని స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను ప్రారంభించి యువతకు అండగా నిలబడతామని ఇశ్వీందర్ సింగ్ మంత్రి తుమ్మలకు హామీ ఇచ్చారు. ఫిక్కీ ఆధ్వర్యంలో ఖమ్మం లో పర్యటించి అవసరమైన సహాయ సహకారాలను తన దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా అందజేస్తానని తుమ్మల ఫిక్కీ చైర్మన్ కు తెలిపారు. జైపూర్ పర్యటనలో మంత్రి తుమ్మల తో పాటు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సాదు రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

# పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించడమే జనయేత్రి లక్ష్యం

**– జనయేత్రి వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్**



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 01: సేవా దృక్పథంతో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. ప్రతి నెల మొదటి తారీకున నిర్వహించే ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో భాగంగా ఈ నెల మిర్యాలగూడ లోని 32 వ వార్డ్ బంగారుగడ్డలో వార్డు పెద్దలు మొయిాజ్ , మాజీద్,, మౌజం హుస్సేన్, యాదగిరి, వెంకటేశ్వర్లు ముఖ్యఅతిదులుగా పాల్గొని జమయేత్రి ఫౌండేషన్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖైరాలీ కాన్సెప్ట్ స్కూల్ నిర్వాహకులు జనయత్రీ ఫౌండేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు షేక్ అహ్మద్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకొని వైద్యుల సలహాలతో మంచి మందులు వాడుతూ జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని కోరారు. అను మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ బాలాజీ ఎండి జనరల్ ఫిజీషియన్ మాట్లాడుతూ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలలో పాల్గొని తమకు ఉన్న జబ్బు లకు సంబంధించి ఉచిత సలహాలు సూచనలు తీసుకొని కొద్దిపాటి మందులతో జీవిత కాలాన్ని మెరుగుపరుచుకోవడానికి జనయేత్రి ఫౌండేషన్ చేస్తున్న సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు. జనయేత్రీ ఫౌండేషన్ కార్యనిర్వాహణ అధ్యక్షుడు కొమరోజు యాదగిరి మాట్లాడుతూ ఫౌండేషన్ చేస్తున్న సేవలను గుర్తించి సభ్యులుగా చేరి తమ సంస్థ కి చేయూత ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు విజేందర్ పల్మనాలజిస్ట్, డాక్టర్ నాగు దంత వైద్యులు, డాక్టర్ వికాస్ కంటి వైద్యులు, డాక్టర్ భవాని రెడ్డి ఆక్యుతెరపిస్ట్ లు రోగులను పరిశీలించి తగిన సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది. ల్యాబ్ టెక్నీషియన్లు,నాగరాజు, కృష్ణ ఉచితం గా బీపీ, షుగర్ మరియు థైరాయిడ్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీలో గందరగోళంలో సమస్యను పరిష్కరించిన ఎంపీడీవో ప్రవీణ్ కుమార్



కామారెడ్డి, ఆగస్టు 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ఆనంద్ భవన్ లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మహిళలు గొడవలు గందరగోళము జరుగుతున్న తరుణంలో ఇట్టి సమస్యను తెలుసుకొని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, అందరికీ పంపిణీ జరిగేటట్లు చూడాలని సూచించారు. శనివారం కూడా పింఛన్ దారులకు పంపిణీ చేయాలని పోస్ట్ ఆఫీస్ మాస్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఈవో యాదగిరి బుర్రి లింగం పాల్గొన్నారు.

## మెడిసిన్ ఇంజనీరింగ్ సీట్లల్లో రోస్టర్ విధానం తీసివేయాలి

**– విద్యార్థుల జీవితాలు అంధకారంగా మారే ప్రమాదం ఉంది**

**– ప్రభుత్వం పునరాలోచించి 99 జీవో రద్దు చేయాలి**

**– జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి**



చర్ల, ఆగస్టు 1( తెలంగాణ పత్రిక) మాల విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మార్చే ఏకపక్ష రోస్టర్ 99 జీవోను వెంటనే రద్దు చేయాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలుపుతూ గత సంవత్సరం 2024లో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించడం, తదనంతరం రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేసి మాలల ఉనికే ప్రశ్నార్ధకంగా మారే పరిస్థితి వచ్చేలా విడుదల చేసిన ఏకపక్ష రోస్టర్ 99 జీవో ను రద్దు చేయాలంటూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆగస్టు 1న సామాజిక విద్రోహ దినంగా పాటించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో మాల మహానాడు చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు అధ్యక్షతన మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రోస్టర్ 99 జీవో వల్ల మాల జాతి నిర్వీర్యమే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలు భవిష్యత్తు అంధకారంగా మార్చే ఏకపక్ష రోస్టర్ 99 జీవోని వెంటనే రద్దు చేయాలని, ఎస్సీ 3 క్యాటగిరి రోస్టర్ పాయింట్లను తగ్గించాలని, తక్షణమే ఉద్యోగ ప్రమోషన్లు ఆపాలని, మెడికల్ సీట్లు,ఇంజనీరింగ్ సీట్లలో రోస్టర్ విధానాన్ని ఆపి 99 జీవోని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏకపక్షంగా మాలల ఉనికి లేకుండా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరా ఆలోచన చేసి 99 జీవో ను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు సీనియర్ నాయకులు తడికల లాలయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు కొంగూరు నరసింహారావు, దొడ్డా ప్రభుదాస్, మండల గౌరవాధ్యక్షులు మోతుకూరి ప్రభాకర్, నియోజకవర్గ నాయకులు తోటమల్ల విజయ రావు,రుంజా సుమన్,రుంజా రాజా, పాగా రాంప్రసాద్, సోషల్ మీడియా జిల్లా ఇన్ చార్జ్ బోళ్ల వినోద్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్ ఛార్జ్ నిట్ట అబ్బులు, నాయకులు తోటమల్ల కృష్ణారావు, కొంగూరు సత్యనారాయణ, జెట్టి వెంకటేశ్వర్లు, తోకల లక్ష్మణరావు, మాదరి శ్యామ్, శెట్టిపల్లి గణేష్, మంచాల బాలు తదితరులు పాల్గొన్నారు.

# 40 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**



కామారెడ్డి ,ఆగస్టు 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) 40 సంవత్సరాల వయసు పైబడిన వారందరూ క్రమం తప్పకుండా సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ జిల్లా ప్రజలకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని సందర్శించారు. ముందుగా సదరం బిల్డింగ్ ను సందర్శించి ఈ బిల్డింగ్ రిపేరింగ్ పనులు పరిశీలించి సౌకర్యవంతంగా ఉండేలా మరియు సుందరంగా కనబడేలా మరమ్మతులు చేయించాలని, అదేవిధంగా సదరం వైద్య పరీక్షలకు అవసరమైన వైద్య పరికరాలు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, ఫర్నిచర్ తదితర అన్ని సమకూర్చుకోవాలని ఆస్పత్రి సూపరింటిండెంట్ సూచించారు. మున్సిపల్ కమిషనర్ మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు వైద్య పరీక్షల నిమిత్తం నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య శిబిరంను సందర్శించి శిబిరంలో మహిళకు అందిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించడం జరిగింది. స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడి అందరూ కచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ఇట్టి ఆరోగ్య శిబిరంలో 86 మంది మహిళలకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మధ్య వయసులో అనేక కారణాల వలన మనుషులకు కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉంటదని అలాంటి వ్యాధులను ముందే గుర్తించి చికిత్స చేయడం వలన అనేక ఆరోగ్య సమస్యల నుండి బయటపడవచ్చు కాబట్టి 40 సంవత్సరాలు పైబడిన వారు అందరూ తప్పనిసరిగా సాధారణ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్ , జనరల్ సర్జన్( శస్త్ర చికిత్సా నిపుణులు), ఆర్థోపెడిక్ ( ఎముకల వైద్య నిపుణులు ), ఆప్తాల్మిక్ ( కంటి వైద్య నిపుణులు),ఈ.ఎన్.టి.(చెవి,ముక్కు గొంతు వైద్య నిపుణులు) గైనిక్ విభాగము ( స్త్రీ వైద్య నిపుణులు ) తదితర విభాగాల వైద్య నిపుణులు ఈ ఆరోగ్య శిబిరంలో పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. మరియు చికిత్సలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్, అడిషనల్ డి.ఎం.ఈ. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి ఆర్ .ఎం. ఓ. లు , వైద్యులు , నర్సింగ్ సూపరింటెండెంట్ , నర్సింగ్ సిబ్బంది , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయాలకు రూ.60 వేల విరాళం

**- ఆలయ నిర్వాహకులకు అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి**



నంగునూరు, ఆగస్టు 01(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్దన్నపేటలో దేవాలయాలకు యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి రూ.60 వేల విరాళం అందించారు. గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో బోర్ మోటార్ కోసం రూ.10 వేలు, రజక సంఘం ఆధ్వర్యంలో నిర్మించే మదేలేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రూ.50 వేలు అందించారు. ఈ మేరకు శుక్రవారం సిద్ధన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయా ఆలయాల నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మానవ సంకల్పానికి దైవ సహాయం ఎంతో అవసరం అన్నారు. గ్రామస్థులు అందరికీ ఎల్లవేళలా దైవ సహాయ సహకారాలు అందించాలని, శక్తిని ప్రసాదించాలని, వర్షాలు పడి ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు ఆలయ నిర్మాణానికి సహకారం చేసిన వంగ రాజేశ్వర్ రెడ్డిని రజక సంఘం సభ్యులు, హనుమాన్ దేవాలయాల ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సత్కరించి, ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగు పురేందర్, కత్తుల జనార్ధన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, భూపతి రెడ్డి, శ్రీకర్ రెడ్డి, రజక సంఘం సభ్యులు బండి ప్రశాంత్, గణేష్, పరశురాములు, మల్లేశం, గ్రామస్తులు కాచగోని నర్సింలు, సంగు బాలకిషన్, బొల్లు సంపత్, రాజు, గరిపల్లి మల్లయ్య, తాటికొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డులే ప్రామాణికం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**- వెల్దుర్తి మండంలో385 నూతన రేషన్ కార్డులు, 1489 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు**

**- ఆహార భద్రత కార్డుల ద్వారా అనేక ప్రయోజనాలు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**- అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో రేషన్ కార్డులు ప్రామాణికంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు**



వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,01 (తెలంగాణ పత్రిక): మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ , నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి ,ఇతర ప్రజాప్రతినిధులు , రెవిన్యూ అధికారులతో కలిసి ఆయన హాజరయ్యారు. వెల్దుర్తి మండలం 385 నూతన రేషన్ కార్డులు, 1489 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగిందన్నారు.వెల్దుర్తి మండలం లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరడంలో రేషన్ కార్డులే ప్రామాణికంగా నిలుస్తాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన వారి నుండి రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు సేకరించి క్షేత్రస్థాయిలో విచారించి అర్హులైన పేదవారికి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. , ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం చౌక ధరల దుకాణాల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తుందని, లబ్ధిదారులు సన్నబియ్యంను సద్వినియోగం చేసుకోవాలని, సన్న బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆహార భద్రత కార్డుల ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. రేషన్ కార్డు కుటుంబానికి గుర్తింపు అన్నారు, దీని ద్వారా బియ్యం తీసుకోవడంతో పాటు సంక్షేమ పథకాలకు విద్యా, స్కాలర్షిప్, సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలకు ఇది ఉపయోగపడుతుందన్నారుఅనంతరం లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డులు కలెక్టర్ ఎమ్మెల్యే అందించారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల తాసిల్దార్ బాల లక్ష్మి, ఎంపీడీవో ఉమాదేవి, మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ, సొసైటీ చైర్మన్ అనంతరెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నర్సింగ్ యాదవ్, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్, ప్రతాప్ రెడ్డి, అశోక్ గౌడ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# జోరుగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు...



తల్లాడ, తెలంగాణపత్రిక ఆగస్టు 1 తల్లాడ మండలం లోని పాత మిట్టపల్లి గ్రామంలో పలు వీధుల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగాయి వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు దరి చేరకుండా బ్లీచింగ్ చల్లడం దోమలు ప్రబలకుండా మురికి కాలువలో ఆయిల్ బాల్స్ వేయడం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం ప్రజలకు వివరిస్తూ పనులను పర్యవేక్షిస్తున్న పంచాయతీ కార్యదర్శి ముదిగొండ రమ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు పట్ల అందరూ జాగ్రత్త వహించాలని మురికినీరు నిల్వ ఉంచకూడదని పాత టైర్లు . కొబ్బరి బోండాలు లాంటివి పరిసర ప్రాంతాల్లో ఉండటం వల్ల నీరు నిలిచి వాటి లోపల దోమలు పెరుగుతాయని అలా దోమలు పెరగడం వల్ల అవి కుట్టడం గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధులైన డెంగ్యూ మలేరియా బారిన పడతారని ప్రజలతో మాట్లాడారు గ్రామ పారిశుధ్యంలో ప్రతి ఒక్కరూ తమవంతుగా భావించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు

# ఏమార్పియస్ కు అన్నివేళలా అండగా మాజీ ఎంపీటీసీ లక్ష్మి భరత్ నాయక్



మఠంపల్లి, ఆగస్టు 1(తెలంగాణ పత్రిక) ఎమార్పియస్ నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అల్లిపురం మాజీ ఎంపిటిసి లక్ష్మి భరత్ నాయక్ తెలిపారు. శుక్రవారం హుజుర్ నగర్ లో జరిగే ఏమార్పియస్, ఎం ఎస్ పి సూర్యాపేట జిల్లా సదస్సు కు తన స్వంత ఖర్చులతో వాహనాన్ని ఆయన సమాకూర్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమం మొదటి నుండి తనవంతుగా సహకారం అందిస్తున్నాని భవిష్యత్ కాలంలో కూడా అండగా ఉంటానని అన్నారు. అనంతరం ఎమ్మర్పియస్ నాయకులు మాట్లాడుతూ మేము ఏది అడిగిన వెంటనే నేనున్నా అంటు అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తూ తన సహాయ సహకారం అందిస్తున్న మాజీ ఎంపీటీసీ లక్ష్మి భరత్ నాయక్ కి అల్లిపురం ఎమ్మార్పిఎస్ గ్రామ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# దేశభక్తి జన్ అవార్డ్స్ ప్రధానోత్సవాన్ని జయప్రదం చేయండి



మఠంపల్లి, ఆగస్టు1(తెలంగాణ పత్రిక ) హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో తెలంగాణ భాషసాంస్కృతిక శాఖ సావిత్రి భాయి పూలె ఫౌండేషన్ సంయుక్తంగా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించే బాలకార్మిక నిర్మూలానా రాష్ట్ర సధస్సు ను జయప్రదం చేయాలని విన్నపం ఒక పోరాటం స్వచ్చంద సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు లీలావతి చీకూరి కోరారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఈసధస్సులో కవి సమ్మేళనం, స్వర్ణ యుగంలో స్త్రీ సంరక్షణ, నృత్య, సంగీత కళాకారులచే దేశభక్తి కళా ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు ఈకార్యక్రమానికి సావిత్రి బాయి పూలె ఫౌండేషన్ సి ఇ ఓ పరమేశ్వరి గౌడ్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సు కు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,ఎమ్మెల్సి మధుసూదనచారి,రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య,మాజీ పార్లమెంట్ సభ్యులు వి. హనుమంతరావు,సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, తదితరులు హాజరు కానున్నట్లు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఈనెల 3 న కోదాడ లో బోనాల పండుగ సంబరాలు.



కోదాడ : ఆగస్టు 01 కోదాడ పట్టణం లో ఈనెల 3, న గ్రామ దేవత ముత్యాలమ్మ బోనాల పండగ సందర్భంగా శుక్రవారం సల్లగుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణ మాసం శుక్రవారం ఊరి పెద్ద కాపు వట్టివేళ్ళ రవీందర్ రెడ్డి ఇంటి వద్ద నుండీ కుమ్మరి, చాకలి, మాదిగ ల ఆధ్వర్యంలో సల్లగుడు ఎత్తడం జరిగింది. సల్లగుడు మూడు రోజుల పాటు పట్టణం లో తిరిగి భక్తి శ్రద్ధలతో భక్తులు ఇచ్చే నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించడం జరుగుతుంది. దీంతో పట్టణంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో చలిగంటి రమణయ్య, చలిగంటి రాజయ్య, చలిగంటి రామారావు,చలిగంటి మురళి,ప్రసాద్, దామోదర్, రంగా, రమేష్, ఉపేందర్, ఎల్లయ్య, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించని ప్రముఖ హోటల్ సీజ్

**- 30 వేల రూపాయల భారీ జరిమానా**

**- రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు రెస్టారెంట్లలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారుల ఆకస్మిక దాడులు**



వేములవాడ, ఆగస్టు,01,తెలంగాణ పత్రిక. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ తర్వాత ఉన్నతాధికారులు మరియు డైరెక్టర్ ఐపిఎం డాక్టర్ సి శివలీల ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్, రోహిత్ రెడ్డి, శ్రీషిక ,పి.స్వాతి,అంకిత్ రెడ్డి లతో కూడిన బృందం వేములవాడ పట్టణంలో గల తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో భోజనం తయారు చేయడం, కిటికీలకు మెష్ లేకపోవడం,పెస్ట్ కంట్రోల్ పాటించకపోవడం,అపరిశుభ్రంగా ఉన్నటువంటి రిఫ్రిజిరేటర్లలో నిలువ చేసిన దుర్వాసనతో కూడిన మాంసపు ఉత్పత్తులను భారీ మొత్తంలో గుర్తించడం, అలాగే మరియు ఎగ్జాస్టర్ ఫాన్స్ పై నూనెతో కూడినటువంటి నూనె మరియు దుమ్ము ధూళితో పేరుకుపోవడం, ఫుడ్ హ్యాండ్లర్స్ హెయిర్ క్యాప్ మరియు హ్యాండ్ గ్లోవ్స్ ధరించకపోవడమ్,అపరిశుభ్ర ప్రాంతంలో మూతలు తీసిన దుమ్ము ధూళి ఈగలతో కూడిన వండిన ఆహార పదార్థాలను, కుళ్లిపోయిన ఉడికిన గుడ్లు మరియు హానికర రసాయనాలతో కూడినటువంటి కృత్రిమ రంగులను బిరియాని మరియు ఇతర ఆహార తయారీకి ఉపయోగించడం,గుర్తించడం జరిగింది. రెస్టారెంట్ నందు 20 వేల 500 రూపాయల విలువ గల సుమారు 70 కిలోల నిల్వ ఉంచిన మాంసం, కాలం చెల్లిన టీ పౌడర్ మరియు ఇతర ముడి సరుకులు, లేబుల్ డిఫెన్స్ కలిగినటువంటి కాజు, మసాలా పొడులు, మిగిలి ఉంచిన బిర్యాని, మరియు ఇతర ఆహార పదార్థాలను ప్రజల ఆరోగ్య నిమిత్తం హోటల్ యాజమాన్యాన్ని ఫుడ్ సేఫ్టీ టాస్కోర్స్ హెడ్ వి.జ్యోతిర్మయి హెచ్చరించి అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది, మరియు ఎఫ్ఎస్ఎస్ 2006 చట్టం ఉల్లంఘించినందుకుగాను వారికి నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా మునిసిపల్ అధికారుల సమన్వయంతో హోటల్ నందు పూర్తిగా అపరిశుభ్ర వాతావరణ ఉన్నందున మరియు ఎఫ్ఎస్ఎస్ చట్టం 2006 మున్సిపల్ చట్టం 2019 ని ఉల్లంఘించినందుకు గాను వేములవాడ మున్సిపల్ అధికారులచే 30 వేల రూపాయల జరిమానా విధించి రెస్టారెంట్ ను సీజ్ చేయించడం జరిగింది.

# ప్రాథమిక పాఠశాలకు ఆర్థిక సాయం



నంగునూరు, ఆగస్టు 01(తెలంగాణ పత్రిక): సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని బీసీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు చేపడుతున్న అభివృద్ధి పనులు చూసి ప్రేరణ పొందిన పలువురు తమ వంతు సహకారాలు అందించడానికి ముందుకు వస్తున్నారు. టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి రూ.6,500లను పాఠశాలకు అందించారు. ఈ డబ్బులను గురువారం జంగిటి శ్రీనివాస్, అనరాజు నాగరాజు, చెలికాని యాదగిరి యాదవ్, దాసరి కిషన్, దేవులపల్లి శ్రీకాంత్ తదితరులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయపాల్ యాదవ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, రామక్రిష్ణ, శ్వేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయపాల్ యాదవ్ సంతోషం వ్యక్తం చేసి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జెన్నారెడ్డి విజయ కు నివాళులర్పించిన మట్టా దయానంద్



పెనుబల్లి, ఆగష్టు 01 (తెలంగాణ పత్రిక) పెనుబల్లి మండలం, వి.యం బంజర్ గ్రామంలో రిటైర్డ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జెన్నారెడ్డి నర్సింహారావు సతీమణి జెన్నారెడ్డి విజయ మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# బావిలో పడ్డ కుక్కను కాపాడిన అగ్నిమాపక సిబ్బంది




జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక) జన్నారం లోని గాంధీ నగర్ లో ప్రమాదవశాత్తు బావిలో పడ్డ కుక్కను అగ్నిమాపక సిబ్బంది కాపాడారు. ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ కథనం ప్రకారం గాంధీ నగర్ కు చెందిన ఒక వ్యక్తి ఇంటి ఆవరణలో ఉన్న బావిలో శుక్రవారం కుక్క పడిపోయిందని తెలిపారు. దీనిపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని బావిలో పడ్డ కుక్కను అతి కష్టం మీద బయటకు తీశారు. వినియోగించని బావులపై కప్పులు వేయాలని ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో.



తుర్కపల్లి ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక) తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి, కోనాపురం, ఇబ్రహీంపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను శుక్రవారం ఎంపీడీవో లెంకల గీతారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని అన్నారు. అనంతరం దత్తాయిపల్లి గ్రామంలో వృద్ధాప్య పెన్షన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. వృద్ధులకు పెన్షన్ సరిగా అందుతుందా లేదా అని వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు నరసింహ, సందీప్ రెడ్డి, అల్తాఫ్ పాల్గొన్నారు.

# పార్లమెంట్ వద్ద నిరసన గళం ఎత్తిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి




(తెలంగాణ పత్రిక ఆగస్టు 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా, ఇతర ఎంపీలతో పాల్గొన్న రామసహాయం ఢిల్లీ: భారత ఎన్నికల సంఘం ( %జుజ×%), ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( %హ×=%) తీరుకు వ్యతిరేకంగా పార్లమెంట్ వద్ద శుక్రవారం జరిగిన నిరసన కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి గళమెత్తారు. %హ×=% అని రాసి ఉన్న ప్లకార్డులను చేతబట్టి.. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, ఇతర లోక్ సభ సభ్యులతో కలిసి కేంద్ర ప్రభుత్వ తీరును ఖండిస్తూ నినాదాలు చేశారు. ఇది ముమ్మాటికీ ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అంటూ.. నిరసనతో హోరెత్తించారు.

# పాఠశాల అభివృద్ధిలో దాతల పాత్ర మరువలేనిది

**- జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రామస్వామి**



నంగునూరు, ఆగస్టు 01(తెలంగాణ పత్రిక): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో దాతల పాత్ర మరువలేనిదని జిల్లా విద్యా శాఖ సెక్టోరియల్ అధికారి రామస్వామి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం దాత మాజీ ఎంపీటీసీ శనిగరం స్వాతి- బాబు దంపతులు రూ.18 వేల విలువగల ప్రీ ప్రైమరీ పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా సెక్టోరియల్ అధికారి రామస్వామి, మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు దాతలు ముందుకు రావాలని కోరారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రగతి పథంలోకి నడిపించేందుకు తాము ఎల్లవేళలా కృషి చేస్తామని చెప్పారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం హెచ్ఎం మనీష్ కుమార్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి దాతల సహకారం గొప్పదని, దాతలు శనిగరం బాబు స్వాతిని అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లింగంపల్లి రజిత కుమార్, ఉపాధ్యాయులు తహసీన్ సుల్తానా, హర్షద్, సునీత, లలిత, నిఖిల, సంధ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దశలవారీగా డిగ్రీ అధ్యాపకుల నిరసనలు

అమరావతి, ఆగస్టు 1: వివిధ సమస్యలపై దశలవారీగా నిరసనలు చేపట్టేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల జేఏసీ పిలుపునిచ్చింది. ఈనెల 7న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని, 11వ తేదీ నుంచి భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని, 18న విజయవాడలోని ధర్నాకు హాజరుకావాలని లెక్చరర్లను కోరింది. 'ఎన్నిసార్లు అడిగినా డిగ్రీ అధ్యాపకుల బదిలీలు చేపట్టడంలేదు. గతంలో ఎయిడెడ్ కాలేజీలకు గ్రాంట్ నిలిపివేసినప్పుడు జీవో 42 తీసుకొచ్చిన ప్రభుత్వ లెక్చరర్ పోస్టుల్లో ఎయిడెడ్ లెక్చరర్లను నియమించింది. అనంతరం ఎయిడెడ్ కాలేజీలకు గ్రాంట్ పునరుద్ధరించినా వారిని అక్కడే కొనసాగిస్తోంది. దీనిపై ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా స్పందించలేదు' అని శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# చేయూత వికలాంగుల సన్నాహాన్న సమావేశానికి బయలుదేరిన గరిడేపల్లి మండల పెన్షన్ దారులు





(తెలంగాణ పత్రిక) ఆగస్టు01 గరిడేపల్లి: చేయూత, ఆసరా, వికలాంగుల మినీ మహాగర్జన మందకృష్ణ మాదిగ తేది అనగా 01-08-2025నాడు హుజూర్నగర్ పట్టణంలో లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ లో జరిగిన కార్యక్రమానికి హాజర్త తను పిలుపునిచ్చిన ఆగస్టు13 హైదరాబాదులో జరిగే చేయూత,వికలాంగుల మహాగర్జన కార్యక్రమాన్ని జిల్లా నుంచి అందరూ కదిలి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి రవి గరిడేపల్లి గ్రామాల నుంచి అత్యధిక పెన్షన్ దారులని తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ కోఆర్డినేటర్ కుక్కల వెంకన్న, మండల కమిటీ ఉపాధ్యక్షులు దూరే వినోద్,చింతల సైదాబాబు, అధికార ప్రతినిధి గుండెపంగు అబి, ప్రధాన, మండ శేఖర్,కార్యదర్శి బరిగెలసతీష్,ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు పోలె రాంబాబు, ఎంజెఫ్ మండల అధ్యక్షులు బరిగెల విజయ్ కుమార్, సహాయ కార్యదర్శి ఆలపల్లి శేఖర్, ఎంఎస్ఎఫ్ మండల కన్వీనర్ పోలే ప్రేమ్,కొత్తపల్లి పవన్, గ్రామ శాఖ అధ్యక్షులు రేపూరి సాయి కిరణ్, పెట్టా వెంకటేష్, పిట్ట సతీష్, కోట దుర్గయ్య, పిడమర్తి రవి, జై భీమ్ నకిరేకంటి రవి, మొదలైన వారు పాల్గొన్నారు.

# ఆ పిల్లలను అంగన్వాడిలోనే కొనసాగించాలి

**– తెలంగాణ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఎంఈఓ కు వినతి.**



దుబ్బాక, ఆగస్టు01 (తెలంగాణ పత్రిక): తొగుట మండలంలోని వివిధ గ్రామాలలో 5సంవత్సరాల లోపు అంగన్వాడి పిల్లలను, ప్రీ ప్రైమరీ పేరుతో ప్రభుత్వ పాఠశాలలో చేర్చుకోవడం నిలపాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి నర్సయ్యకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా టీచర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ నాయకురాలు, సిఐటియు తొగుట మండల కన్వీనర్ వసంత మాట్లాడుతూ ఐసిడిఎస్ అంగన్వాడీ సెంటర్ పరిధిలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం పౌష్టికాహారం అందించడం కొరకు ఐసిడిఎస్ ఏర్పడిందన్నారు. 5 సంవత్సరాల వరకు పిల్లలను అంగన్వాడీలోనే కొనసాగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రీ ప్రైమరీ పేరుతో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను నమోదు చేయడం సరైనది కాదని, చిన్నపిల్లలను ప్రీ ప్రైమరీ, పేరుతో ప్రభుత్వ పాఠశాలలో చేర్చుకోవడంతో అంగన్వాడి కేంద్రాలలో పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి ఉద్యోగులకు, ఐసిడిఎస్ సేవలకు భద్రత లేకుండా పోతుందన్నారు. చిన్న పిల్లలను అంగన్వాడి కేంద్రాలలోనే కొనసాగే విధంగా అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రాణి, రేణుక, విజయ, రజిత, మరియ, రాణి, రేణుక, పద్మ, భారతమ్మ, సుమలత, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ, సైనిక్ పాఠశాలలో సీటు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం.



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 1. కోటగిరి మండల కేంద్రంలోని పెద్ద హనుమాన్ మందిరం వద్ద మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు పంది ముక్కుల గౌతమ్ కృష్ణ నిజామాబాద్ నవోదయ పాఠశాల యందు, కర్నె బిస్వజిత్ కర్తాటకలోని బెల్గావ్ సైనిక్ పాఠశాల యందు సీట్ సాధించడం జరిగిందని పత్తి లక్ష్మణ్ తెలిపారు. విద్యార్థులు ప్రతిభ కనబరిచి వారి చదువుపట్ల మంచి నైపుణ్యతను కనబరిచి అత్యంత మార్కులు సంపాదించడంతో గౌతమ్ కృష్ణకు బిశ్వజిత్ కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పత్తి లక్ష్మణ్ మాట్లాడుతూ... కోటగిరి మండల విద్యార్థులు గౌతమ్ కృష్ణ బిశ్వజిత్ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నతమైన చదువులు చదివి నవోదయ సైనిక్ పాఠశాలలో సీటు సంపాదించాలని సూచించారు. విద్యార్థి తల్లిదండ్రులకు విద్యార్థులు చదివిన పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు కూచి సిద్దు కాపుగాండ్ల శ్రీనివాస్ గోపి కృష్ణ బర్ల సాయిలు అనిల్ శ్యామ్ సతీష్ భూపేందర్ కప్పు సంతోష్ గ్రామ పెద్దలు కాలనీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండపాకలో ఘనంగా సాగిన తల్లిపాల వారోత్సవాలు...

**– పుట్టిన బిడ్డ ఆరోగ్యానికి ముర్రుపాలే శ్రేష్టం..**

**– వీణవంక సెక్టర్ సూపర్వైజర్ రమాదేవి..**





వీణవంక ప్రతినిధి, ఆగస్టు 1( తెలంగాణ పత్రిక): వీణవంక మండలం కొండపాక గ్రామంలో శుక్రవారం సభ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను, హుజురాబాద్ ప్రాజెక్ట్ పరిధిలోని, వీణవంక సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలను, బాలింతలను, తల్లులను ఉద్దేశించి సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ..పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాగించాలని, ముర్రు పాలు పిల్లలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, రెండు సంవత్సరముల వరకు తల్లిపాలు కొనసాగించవచ్చునని, పిల్లలు ముర్రుపాలతో ఎంతో ఆరోగ్యంగా ఉంటారని, తల్లులు సౌందర్యం పోతుందని పిల్లలకు పాలు ఇవ్వడం మానేయ వద్దని, పాలు ఇచ్చే తల్లులు, గర్భిణీలు పోషకాలు కలిగిన ఆహారలైన పాలు,గుడ్లు, ఆకుకూరలు, పండ్లు, మాంసం, చేపలు వంటి ఆహార పదార్థాలను ఎక్కువ తీసుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం గర్భిణీల, బాలింతల, పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, అంగన్వాడి కేంద్రాలలో పాలు, గుడ్లు, పప్పు, కురుకురేలు, బాలామృతం అధిక పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను వినియోగించుకోవాలని, గర్భిణీలకు, తల్లులకు వివరించారు. మహిళలలో ఎక్కువగా రక్తహీనత కలుగుతుందని, గర్భిణీ సమయంలో జాగ్రత్తతో ఉండాలని, పల్లె దవఖాన డాక్టర్ సూచించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతాలు ఘనంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీ టీచర్స్ మాధవి, మల్లేశ్వరి,హెల్పర్లు, కార్యదర్శి,పల్లె దావఖాన డాక్టర్ జయంతి, ఆశాలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తాం.



కోదాడ : ఆగస్టు 01 కోదాడ మండలం యర్రవరం గ్రామంలోని కొలువై ఉన్న ధూళ్ళ గుట్ట బాల ఉగ్రనరసింహ స్వామి దివ్య క్షేత్రానికి ఆలయ అభివృద్ధికి యర్రవరం గ్రామం పి ఏ సి ఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు రాణి దంపతుల కుమార్తె జాహ్నవి ఆమె భర్త హేమంత్ లు ఆలయ అభివృద్ధికి 1,లక్ష రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ నలజాల జగన్నాథం కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అమెరికాలో తన కుమార్తెకు బాల ఉగ్ర నరసింహ స్వామి ఆశీస్సులతో ఉద్యోగం లభించిన సందర్భంగా వారి మామగారైన పోపూరి సుబ్బారావు మణి దంపతులతో కలిసి దేవాలయ నిర్మాణానికి విరాళంగా అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పి ఎ సి ఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ. గ్రామంలోని బాల ఉగ్రనరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి నిర్మాణానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నలజాల గోవర్ధన్ జనార్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి.

**– ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ( జేఏసీ )**



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 1 భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ.శుక్రవారం కొమరం భీం విగ్రహ ఆవరణలో ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ముఖ్య నాయకుల సమావేశంలో, గోండ్వానా సంక్షేమ పరిషత్ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ సొంది వీరయ్య మాట్లాడుతూ. తెలంగాణ విభజన వల్ల పార్లమెంట్ నియోజకవర్గం మహబూబాబాద్ వెళ్లిపోవడం వల్ల,మహబూబాబాద్ లో బంజారా సామాజిక వర్గానికి చెందిన వారే ఎంపీలు అవుతున్నారని అన్నారు. భవిష్యత్తులో ఎప్పుడు కూడా ఆదివాసి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థుల పోటీ చేసే అవకాశం కనుచూపు మెరలో కనబడడం లేదని ఆయన అన్నారు.గత ప్రభుత్వం బంజారా సామాజిక వర్గాన్ని ఆకట్టుకునేందుకు కొత్తగూడెం కేంద్రంగా మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారని,ఈ దేశంలో అన్ని వర్గాల కంటే ఆదిమ జాతులే వెనకబడిపోయారని ఐక్యరాజ్యం సమితి సైతం స్పష్టం చేసిందని తెలిపారు.ఆదిమ జాతులని విద్యారంగంలో ముందుకు రాణించేందుకు భద్రాచలం కేంద్రంగా నాయకుల మంజూరు చేస్తే,భవిష్యత్ తరాలు పోలవరం లాంటి పెను విపత్తుల నుండి తమను తాము కాపాడుకునేందుకు న్యాయ కళాశాల ఎంతో కొంత మెట్టుగా నిలబడుతుందని సొంది వీరయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. భద్రాచలం కేంద్రంగా ఏ కళాశాల ఏర్పాటు చేయకపోతే, భవిష్యత్తు లో అంగాల ఐక్యతతో ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గోండ్వన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్,ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు ఉయిక శంకర్,ఆదివాసి నవనిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి,వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు,కుంజ మహేష్,అదివాసి లాయర్ చింత సమ్మయ్య,మహిళా నాయకురాలు రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం, గరుడ సేవ



మఠంపల్లి, ఆగస్టు 1(తెలంగాణ పత్రిక ) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు శుక్రవారం శ్రీ స్వామి వారికి స్వాతి నక్షత్రం సందర్భంగా స్వాతి కళ్యాణం, గరుడ సేవ దేవాలయ అర్చకులు తూమాటిరామాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఈ కళ్యాణం లో పీటలపై తూముల వెంకట రామారావు ప్రమీల, ఎం నాగరాజు నాగమణి దంపతులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థానం అనువంశిక ధర్మకర్త చెన్నూరు విజయ్ కుమార్, కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్ వారలు పాల్గొన్నారు.

# రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖలో డైరెక్టర్ గా చల్లా నారాయణరెడ్డి

**– అందరికీ సర్ప్రైజ్ ఇచ్చిన మంత్రి సీతక్క**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం– ఆగస్టు 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గా చల్లా నారాయణ రెడ్డిని నియమినస్తూనట్లు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అనసూయ ప్రకటించారు. కొత్తగూడ మండలం, సాధిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన చల్ల నారాయణ రెడ్డి, మొదటి నుండి పార్టీకి పలు రకాలు గా సేవలు అందించారు. ఆయన సేవలను గుర్తించి పంచాయతీ రాజ్ డైరెక్టర్ గా నియమించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కలకు నారాయణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# 77 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు.

**– రక్తదానం చేసే వారికి క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువ.**



కామారెడ్డి టౌన్,ఆగస్టు 01 (తెలంగాణ పత్రిక) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ వైద్యశాలలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు శుక్రవారం 77 వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే తోటి వారి ప్రాణాలను కాపాడడం మాత్రమే కాకుండా రక్తదానం చేసిన వారికి ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం గుండె సంబంధిత,కొలెస్ట్రాల్,క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని అన్నారు రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని రక్తదానం చేయడానికి ఇప్పటికీ సమాజంలో కొంతమంది వెనకడుగు వేస్తున్నారని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ,టెక్నీషియన్ ప్రమోద్ లు పాల్గొనడం జరిగింది.

# మారుమూల ప్రాంతాలకు బ్యాంకు సేవలు చేరాలి

**– ప్రజలందరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి**



మేడిపల్లి (తెలంగాణ పత్రిక) ఆగస్టు 01 జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ఎల్ డివో యశ్వంత్ సాయి, డిప్యూటీ రిజినల్ హెడ్ శ్రీలత, ఆర్వో వైభవ్ సింగ్ సిసోడియా,జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ కుమార్, ఎంపిడివో పద్మావతి లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆగస్టు 01 నుండి సెప్టెంబర్ 30 వరకు బ్యాంకింగ్ సేవలపై ప్రత్యేక కార్యక్రమం ఉంటుందని, ప్రతి గ్రామానికి ఒక బ్యాంకు బాధ్యత వహిస్తుందని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ఖాతాలు లేని వారికి జన్ ధన్ ఖాతాలు తెరిపించడం, ఖాతాలున్నా వినియోగంలో లేకపోతే ఈ కేవైసీ చేయించడం,పీఎంఎస్బివై, పీఎంజేజేబివై, రూపే కార్డు ఆక్టివేషన్, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, లాంటి బ్యాంకు పథకాలు ప్రజలు చేరవేయడమని, ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపై ఫిర్యాదు కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1930 లో ఫిర్యాదు చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమం లో యూనియన్ బ్యాంకు ఆర్ డివో అంకుష్ ,బ్యాంకు సిబ్బంది జావీద్,పంచాయతీ కార్యదర్శి ఇషాక్, యూనియన్ బ్యాంకు బీసీలు లత,లావణ్య, మయూరి,మౌనిక,ఎఫ్ ఎల్ సి మధుసూదన్,మేడిపల్లి సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు నవీన్, మహేష్,వివోఏ లు సత్యం, మమత, రచన ,మహిళలు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఓబుల్ రావు బంజారా గ్రామ శాఖ అధ్యక్షులుగా యరమల. సత్యనారాయణ రెడ్డి

**– కార్యదర్శిగా భూక్యా కృష్ణ**





కల్లూరు ఆగస్టు 1(తెలంగాణ పత్రిక) కల్లూరు మండలం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహిస్తున్నారు. ఓబుల్ రావు బంజార గ్రామపంచాయతీ గ్రామ శాఖ ఎన్నికలు శుక్రవారం గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరసింహ, వైకుంఠ శ్రీను ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా యరమల. సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులుగా భూక్యా కృష్ణ, కార్యదర్శిగా భూక్యా కృష్ణ, కోశాధికారిగా బోడ పుల్లారావు, కార్యవర్గ సభ్యులుగా 16మందిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అధ్యక్షులుగా అవకాశం కల్పించిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరికి సీటు ఇచ్చిన వారి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, ప్రభుత్వం ఇస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గోవిందారం పాఠశాల విద్యార్థి ఎంపిక



భీమారం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 01 భీమారం మండలం గోవిందారం ఉన్నత పాఠశాల కి చెందిన బత్తుల రుచిత మెట్ పెల్లి లో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన చేసి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు అథ్లెటిక్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యం రెడ్డి తెలియచేసారు. రాష్ట్ర స్థాయి కి ఎంపికైన రుచిత ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆస్ఫాక్ హుస్సేన్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ పుల్లూరి ఉమరాణి మరియు గ్రామ పెద్దలు అభినందించారు. ఆగస్టు 3%ꢁ%4 న హన్మకొండ జె యన్ స్టేడియం లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటుంది అని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రశాంత్ తెలియచేసారు.

# ఆటో కార్మిక ర్యాలీ ని ప్రారంభించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి




నర్సంపేట ఆగస్టు 1 తెలంగాణ పత్రిక దుగ్గొండి మండలం గిర్నిబావి గ్రామం శుక్రవారం రోజు ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవం సందర్భంగా గిర్నిబావి సెంటర్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆటో ర్యాలీని ప్రారంభించిన కార్యక్రమ ముఖ్య అతిథి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి. ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవం సందర్భంగా ఆటో డ్రైవర్ లు ఆటోల్లో ర్యాలీ తీయగా వారి ఆటోల్లో కాంగ్రెస్ నాయకులు ప్రయాణించి కార్మికులకు మద్దతు తెలిపారు,ఈ కార్యక్రమానికి దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు చుక్కా రమేష్ ,దుగ్గొండి మండల ఎస్సై రావుల రణధీర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ లు ఎర్రల్ల బాబు,హింగోలి రాజేశ్వర్ రావు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు చెన్నూరి కిరణ్ రెడ్డి,ఒలిగే నర్సింగరావు,నర్సంపేట ఏఎంసి డైరెక్టర్ దంజ్య నాయక్,క్లస్టర్ ఇంచార్జి లు ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి,ఆవుల నర్సింహా రెడ్డి,మండల పార్టీ కార్యదర్శి అమ్మ రోహిత్,మండల ప్రచార కార్యదర్శి కురతోట సురేష్,నర్సంపేట నియోజకవర్గ ఎస్టి సెల్ అధ్యక్షులు నూనావత్ జయరాం నాయక్,మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ,నర్సంపేట బ్లాక్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ,నియోజకవర్గ యూత్ కార్యదర్శి కోరె రాజేష్,సీనియర్ నాయకులు బండి శ్రీనివాస్,జంగిలి నగేష్,మారొడుగొండ రాజేశ్వరా చార్యులు,అజ్మీర తిరుపతి,రేవూరి వెంకట్ రెడ్డి,రాంపీస శివాజీ,మండల యూత్ నాయకులు బుసాని ఏకాంబరం,ఇజ్జగిరి నరేష్,కోలుగూరి సుమంత్,బండారి ఉదయ్,బూర్గుల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



డోర్నకల్ ఆగస్టు 01 (తెలంగాణ పత్రిక) మరిపెడ మండలంలోని ఆనేపురం గ్రామపంచాయతీలో శుక్రవారం అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడి టీచర్ శిరీష మాట్లాడుతూ ఆగస్టు ఒకటి నుండి ఏడవ తారీఖు వరకు ప్రతి సంవత్సరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈరోజు ఆనేపురం అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు, అన్న ప్రసన్న, అక్షరాభ్యాసాలను ఘనంగా నిర్వహించారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టాలని అలాగే తల్లిపాలు పట్టడం వల్ల బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలకు సంబంధించిన విశిష్ట పోషక విలువలను తెలియజేశారు. ఈకార్యక్రమం అంగన్వాడి హెల్పర్, తల్లులు బొడ్డు కృష్ణవేణి, తలకొండ యా, గొప్పగాని గౌతమి, వివో అధ్యక్షురాలు సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

# గ్రాప్లింగ్ ఛాంపియన్ షిప్ లో తెలంగాణ విజయం,

**– స్వర్ణ రజిత పథకాలు సాధించిన భౌమిక్ యాదవ్,**




శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక ఆగస్టు 01, మారబోయిన భౌమిక్ యాదవ్ కు ఘన స్వాగతం 5వ జాతీయ సబ్–జూనియర్ గ్రాప్లింగ్ ఛాంపియన్షిప్ 2025లో స్వర్ణ, రజత పతకాలు సాధించిన భౌమిక్కు శేరిలింగంపల్లిలో ఘన స్వాగతం చత్తీస్గఢ్లోని బిలాస్పూర్లో జరిగిన 5వ జాతీయ సబ్–జూనియర్ %ꢁ% కేడెట్ గ్రాప్లింగ్ (రెస్లింగ్) ఛాంపియన్షిప్ 2025లో స్వర్ణ మరియు రజత పతకాలు సాధించిన మారబోయిన భౌమిక్ యాదవ్ (15 సం.) కు ఈ రోజు శేరిలింగంపల్లిలోని మస్జిద్ బండ ప్రాంతంలో ఘన స్వాగతం ఇవ్వబడింది మసీద్ బండ సర్కిల్ నుండి భౌమిక్ నివాసం వరకు ఘన ర్యాలీ నిర్వహించారు ప్రజలు రోడ్లో నిలిచి భౌమిక్కు అభినందనలు తెలిపారు శాలువా ధరించించి, బుకే, మిఠాయిలు పంపిణీ చేసి గౌరవించారు స్థానిక నాయకులు, క్రీడా ప్రేములు హాజరయ్యారు , తండ్రి మారబోయిన రవి యాదవ్ మాటల్లో నా కుమారుడు భౌమిక్ యాదవ్ సాధించిన ఈ విజయం మా కుటుంబానికి, శేరిలింగంపల్లి ప్రజలకు గర్వప్రదం. ఈ విజయం తెలంగాణ యువకులకు ప్రేరణనిస్తుందని విశ్వసిస్తున్నాను అన్నారు,

# ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో దశాబ్దాల తర్వాత ప్రభుత్వ ఆసుపత్రి కు మహర్దశ

- ఎమ్మెల్యే కృషితో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ప్రభుత్వ ఆసుపత్రి భవనం
- ఎమ్మెల్యే పర్యవేక్షణ తో అందుబాటులో మెడిసిన్స్, ఆధునిక పరీక్ష పరికరాలు
- డయాలసిస్ కేంద్రం కోసం అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే







కల్లూరు, ఆగస్టు1 (తెలంగాణ పత్రిక) సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో కల్లూరు డివిజన్ ప్రజల చిరకాల కోరిక సాధ్యమైందని ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తున్నాయి. కాంగ్రెస్ ప్రజా పాలనలో కేవలం15 నెలల కాలంలో రాష్ట్ర మంత్రులు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే మట్టా దంపతులు శ్రమకు తగ్గట్టుగా సంక్షేమం అభివృద్ధి లో రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో సత్తుపల్లి నియోజకవర్గాన్ని నిలబెట్టే కార్యక్రమంలో భాగంగా కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని అత్యాధునిక సౌకర్యాలతో ఎమ్మెల్యే మట్టా దంపతులు ప్రారంభోత్సవానికి సిద్ధం చేశారు. స్వతహాగా ఎమ్మెల్యే దంపతులు డాక్టర్స్ అయినందున పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో అత్యాధునిక టెక్నాలజీతో ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ నిధులు సమకూరుస్తూ ఆస్పత్రి భవన నిర్మాణాన్ని అన్ని హంగులతో కార్పొరేట్ స్థాయికి మించి నిర్మించారంటే వారి కార్య దక్షతకు అద్దం పడుతుందంటే స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దంపతుల కృషికి హర్షం వ్యక్తం చేస్తున్నారు. కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి ఐదు దశాబ్దాల తర్వాత సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా దంపతుల కృషితో నూతన జీవంతో ప్రభుత్వ ఆసుపత్రి కు మహర్దశ కలగనుందని నగర, శివారు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయి నుండి 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం గా అభివృద్ధి చెందుతున్న ఈ ఆసుపత్రి, సుమారు 1,5 కోట్ల నిధులతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో నిర్మాణ పనులు పూర్తిచేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. ఈ ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణతో ప్రజల ఆరోగ్యానికి సరికొత్త శకం మొదలుకానుంది. 1977వ దశకంలో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేతుల మీదుగా ప్రారంభమైన ఈ ఆసుపత్రి, ఎన్నో ఏళ్లగా అనేక మంది రోగులకు చికిత్స అందిస్తూ ఆరోగ్య సేవల విషయం లో చుట్టుపక్కల గ్రామ ప్రజల విశ్వాసాన్ని కూడగట్టుకుంది.

ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో వేలాది మందికి వైద్య సేవలు అందించిన ఈ ఆసుపత్రి, ప్రజల నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రత్యేక చొరవతో అహర్నిశలు కృషి చేసి నిధులు సమకూర్చి ఆసుపత్రి భవనాన్ని పూర్తి చేయించారు. ప్రతి విభాగానికి నిపుణులు, ప్రత్యేక వార్డులు.. ప్రతి విభాగానికి నిపుణులు, ప్రత్యేక వార్డులు ఉండేలా ఎమ్మెల్యే మట్టా సూచించారు. ప్రస్తుతం ఆధునీకరణ పనులు పూర్తయిన తర్వాత, ఆసుపత్రిలో ఆధునిక పరికరాలు వెంటిలేటర్, అల్ట్రాసౌండ్ స్కానింగ్, ఎక్స్‌రే, ఈసీజీ, ఆక్సిజన్ సిలిండర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్నారు. అదనంగా, సర్జికల్ వార్డ్, ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్, మార్చురీ, పురుషులు – మహిళల కోసం ప్రత్యేక వేరువేరు వార్డులు, అంబులెన్స్ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. అయితే, ఆధునీకరించిన ఈ ఆసుపత్రి నిజంగా ప్రజలకు ఉపయోగపడాలంటే తగినంత సిబ్బంది నియామకమే కీలకం అని స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అభిప్రాయపడుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులతో పోటీ పడగలిగే స్థాయికి ఈ ప్రభుత్వ ఆసుపత్రిని తీసుకు వెళ్లడం తో పాటు దీన్ని మోడల్ హాస్పిటల్‌గా అభివృద్ధి చేయాలన్నదే ఎమ్మెల్యే మట్టా దంపతుల ఆకాంక్ష. ప్రస్తుతం మారుతున్న కాలంలో ఎదుర్కొంటున్న ఆరోగ్య సవాళ్ల నేపథ్యంలో జనరల్ మెడిసిన్ తో పాటు, మాతా శిశు సంరక్షణ, డయాబెటిక్, న్యూరో, హార్ట్ చెకప్, ఆర్థో, డెంటల్, డయాలసిస్ వంటి విభాగాలు ఉండటంతో పాటు, ప్రతి విభాగానికి నిపుణులు, నర్సులు, టెక్నీషియన్లు అవసరమని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. అందుబాటులో మెడిసిన్స్, ఆధునిక పరీక్ష పరికరాలు ఉండేలా ఆదేశించిన ఎమ్మెల్యే.... ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో ఎల్పీ ద్వారా స్థానికంగా మందులు కొనుగోలు చేసి అందించవచ్చని వెల్లడించారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, కిడ్నీ టెస్టులు స్థానికంగా అందుబాటులో వుండగా, థైరాయిడ్ పరీక్షలు ఖమ్మంకు పంపించి నిర్వహిస్తున్నామని డాక్టర్ రమేష్ వివరించారు. గతంలో అందుబాటులో లేని బిల్ రుబిన్ టెస్ట్ మిషన్‌ను డాక్టర్ రమేష్ స్వయంగా తెప్పించడం జరిగింది. డయాలసిస్ కేంద్రం కోసం అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే మట్టా... తెలంగాణ రాష్ట్రంలోని చాలా మున్సిపాలిటీల్లో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. కల్లూరు మున్సిపాలిటీలో ఇటువంటి కేంద్రం లేకపోవడంతో స్థానిక రోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేకించి గుం డె, మూత్రపిండ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు ఖమ్మం, సత్తుపల్లి వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కల్లూరులోనే డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే. ఆసుపత్రి భవనం పూర్తయ్యాక డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే మట్టా తెలిపారు. సిబ్బంది క్వార్టర్స్ కట్టించాలి.. గత రెండున్నర దశాబ్దాల క్రితం వరకు ఆసుపత్రిలో పనిచేసే సిబ్బందికి క్వార్టర్స్ అందుబాటులో ఉండేవి. అయితే కాలక్రమేణా అవి శిథిలమైనాయి. ప్రస్తుతం సిబ్బందికి క్వార్టర్స్ లేకపోవడంతో వారు బయట అద్దెకు నివాసం ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే కల్లూరు ప్రాంతంలో అద్దె ధరలు ఖమ్మం, హైదరాబాద్ స్థాయిలో ఉండడంతో ఆర్థిక భారం పెరుగుతోందని వారు పేర్కొంటున్నారు. ఆసుపత్రి పరిధిలో ఖాళీగా ఉన్న స్థలంలోనే ఉద్యోగుల కోసం కొత్త క్వార్టర్లు నిర్మించాలని సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నారు. తద్వారా అత్యవసర వైద్య సేవల సమయంలో సిబ్బంది తక్షణమే అందుబాటులో ఉండే అవకాశం ఉంటుంది అని ఉద్యోగులు అన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ప్రభుత్వానికి శాశ్వత క్వార్టర్స్ నిర్మించే విధంగా నివేదిక సమర్పిస్తామని తెలిపారు. హోమియో సేవలపై అసంతృప్తి.. అయితే, ఆసుపత్రిలో హోమియోపతీ సేవలపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. హోమియో వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండడం లేదని, మందులు ఇచ్చేవారు కనిపించరని వాపోతున్నారు. హోమియో సిబ్బంది ఒకరు స్థానికంగా నివసించకుండా ఖమ్మం నుండి రాకపోకలు చేయడం ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్న అంశం తెలంగాణ పత్రిక దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో హోమియో సేవల పునరుద్ధరణ, మెరుగైన ఫార్మసీ నిర్వహణ, 24 గంటల అత్యవసర వైద్య సేవల కల్పన తదితర అంశాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. సామాన్యులు ప్రైవేట్ ఆసుపత్రుల ఖర్చులను భరించలేని పరిస్థితుల్లో ఈ ప్రభుత్వ ఆసుపత్రి వారికి ఆశాజ్యోతి కావాలని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆకాంక్షించారు.

## నూతన తహసీల్దార్ గా బాధ్యతల చేపట్టిన గ్రేస్ బాయ్

- మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా కార్యాలయంలో సంప్రదించాలి
- సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తా
- తహశీల్దార్ గ్రేస్ బాయ్



నార్సింగి ఆగస్టు 01 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల నూతన తహశీల్దార్ గా గ్రేస్ బాయ్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన షేక్ కరీం గురువారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో విధులు నిర్వహిస్తున్న గ్రేస్ బాయ్ ను ఇక్కడకు తహశీల్దార్ గా బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. తహశీల్దార్ మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ తన పరిధిలోని సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. రెవెన్యూ, కుల, ఆదాయ ధృవీకరణ మొదలగు సేవలను అర్హులకు అందిస్తానని అన్నారు. మండల ప్రజలకు భూ సమస్యలు ఉంటే భూ భారతీ చట్టం ప్రకారం తమ పరిధిలో ఉంటే వెంటనే లేదా పై అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తానని ప్రజలు తనను నేరుగా తన కార్యాలయం లో తమ సమస్యలను తెలుపాలని చెప్పారు. మండల అభివృద్ధి కోరకు ప్రజలు నాయకులు సహకారం అందించాలని తహశీల్దార్ విజ్ఞప్తి చేశారు.

## పార్లమెంట్ వద్ద నిరసన గళం ఎత్తిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి




(తెలంగాణ పత్రిక ఆగస్టు 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా, ఇతర ఎంపీలతో పాల్గొన్న రామసహాయం ఢిల్లీ: భారత ఎన్నికల సంఘం (, ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తీరుకు వ్యతిరేకంగా పార్లమెంట్ వద్ద శుక్రవారం జరిగిన నిరసన కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి గళమెత్తారు. %ూ×=% అని రాసి ఉన్న ప్లకార్డులను చేతబట్టి.. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, ఇతర లోక్ సభ సభ్యులతో కలిసి కేంద్ర ప్రభుత్వ తీరును ఖండిస్తూ నినాదాలు చేశారు. ఇది ముమ్మాటికీ ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అంటూ.. నిరసనతో హోరెత్తించారు.

## ప్రజాపాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి
- ఆరుట్లలో ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత బిల్లులు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



మంచాల ఆగష్టు 01 (తెలంగాణ పత్రిక ):-కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆరుట్ల గ్రామంలో బేస్ మెంట్ వరకు నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు మొదటి విడత బిల్లుల పత్రాలను,గ్రామంలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు సన్నబియ్యం తదితర పథకాల ద్వారా పేదలందరూ లబ్ధి పొందుతున్నారని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా పేదలకు ప్రయోజనం చేకూరుతుందని నిరుపేదలు దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షకార్యదర్శులు రావుల భాషయ్య,దాసరమోని రమేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహ్,బుట్టి కృష్ణ,కంబాలపల్లి బుగ్గరాములు,మార లక్ష్మణ్,కోరే బాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య,మార సురేష్,అంతటి రాజుగౌడ్,వెదిరే రమణారెడ్డి,పంబాల బుగ్గరాములు,మాణిపాటి వెంకటేష్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి,తలారి కృష్ణ,ఎండి గాలెబ్,భాస్కర్,రైనా,పాండాల శ్రీనివాస్,కావలి దర్శన్,చిందం ఐలయ్య,ఆర్ల శ్రీకాంత్,రావుల నాగరాజు,ఎండి అశ్రఫ్,మంకు ప్రవీణ్,విశ్వనాథ్ చారి,సుంకరి దానయ్య,మాణిపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటలో తెగులు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు

- మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ



వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,01 (తెలంగాణ పత్రిక): మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం చర్లపల్లి గ్రామంలోని ఆముద ఆంజనేయులు వ్యవసాయ క్షేత్రాన్ని మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ సందర్శించారు. వ్యవసాయ క్షేత్రంలో వరి పొలాలను ఆమె పరిశీలించారు. భారీ వర్షాలకు ఆకు ముడత తెగుళ్లు సోకినట్టు గుర్తించారు. తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై యాజమాన్య పద్ధతులను వివరించారు. భారీ వర్షాల నేపథ్యంలో వరి పంటకు తెగులు సోకే అవకాశం ఉన్నందున రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు మజీద్ అలి, వందన, సాయి కిరణ్ పాల్గొన్నారు

## ఫీల్డ్ అసిస్టెంట్లకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వంకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు

- ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రాజు



ఇల్లంతకుంట ఆగస్టు 1 తెలంగాణ పత్రిక ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల జీవితాలలో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రాజు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం తెచ్చిన సర్కిల్ నెంబర్ 4779ను పూర్తిగా రద్దు చేయాలని. ఫీల్డ్ అసిస్టెంట్లకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని. విధి నిర్వహణలో చనిపోయిన ఫీల్డ్ అసిస్టెంట్లకు పది లక్షల బీమా సౌకర్యం కల్పించాలని. ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరు నమోదు చేయుట కొరకు కొత్త సెల్ ఫోన్ లేదా ట్యాబ్లు ఇవ్వాలని. ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు పెంచి ఫిక్స్ టెన్యూర్ ఎంప్లాయ్ గా చేసి పే స్కేలు వర్తింప చేయుట వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూసిన డాక్టర్ జి సంజీవరెడ్డి . ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు, ఆర్డీ చంద్రశేఖర్, ఎర్రగాన్ నాగన్న గౌడ్ కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్ల వెంకటేశ్వర్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్లరి రవి కోశాధికారి. అవాల ప్రసాద్ పాల్గొన్నారు.

## రహదారికి అడ్డుపడుతున్నరైతులపై చర్యలు తీసుకోండి

- జల్లేపల్లి గ్రామంలో దేవుని గుట్టకు వెళ్లే రోడ్డుకు అడ్డుపడుతున్న ఇద్దరు రైతులు.....
- గ్రామస్తులు అందరూ ఏకీభవించిన ఆ ఇద్దరు మాత్రం ఏకీభవించడం లేదు....



తెలంగాణ పత్రిక ఆగస్టు 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో దేవుని గుట్ట వెళ్ళు మట్టి రోడ్డు పనులకు అడ్డుపడుతున్న ఇద్దరు రైతులపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం తహసిల్దార్ లూథర్ విల్సన్ కు ఆ వినతి పత్రం అందజేశారు . వివరాలలోకి వెళితే జల్లేపల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి భక్త బృందము వ్యవసాయ రైతులు అందరూ కలిసి హైదర్ సాయిపేట వెళ్ళు ఆర్ అండ్ బి రోడ్డు నుండి దేవుని గుట్టకు వెళ్ళు భక్తుల సౌకర్యార్థమై వ్యవసాయ రైతుల సౌకర్యమై రోడ్డు సరిగా లేనందున గతంలో ఎన్నో మార్లు ఎన్నో ప్రభుత్వాలకు విన్నవించుకున్నా గాని చివరికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణం శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి విన్నవించగా. తక్షణమే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రోడ్డు మంజూరు చేయడం జరిగింది. రోడ్డుపరులకు గాను 14/7 2025 వ తారీకున రోడ్డు పోయేటప్పుడు ప్రారంభోత్సవ కార్యక్రమం చేసి రోడ్డు మంజూరు చేసిన ఈ రోడ్డును ప్రజలు రైతులు అందరూ ఉపయోగించుకునేలాగా చేయాలని కోరినారు. కానీ ఆ మార్గంలో ఉన్న రైతులు అందరూ రోడ్డు సౌకర్యార్థమై తమకు కావలసినంత భూమిని ఇవ్వటానికి గుర్తుకొచ్చారు కానీ ఇద్దరు రైతులు మాత్రం చిర్రా యాకయ్య, తురక వెంకన్న రోడ్డు నిర్మాణానికి సహకరించ పోగా ఆటంకం కలిగిస్తున్నారు. రోడ్డు నిర్మాణ క్రమంలో వీరి యొక్క భూమి నామమాత్రం గానే తరుగు వస్తుంది మిగతా రైతులందరూ వారి యొక్క భూములను ఎవరికి వారు స్పష్టంగా స్వచ్ఛందంగా ఇవ్వటానికి ముందుకు వచ్చారు కేవలం పైన తెలిపిన ఇద్దరు వ్యక్తులు మాత్రమే రోడ్డు పనులకు ఆటంకం కలుస్తున్నారు. అట్టి వారిపై సరియైన క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి వారి ఇరువురిని సమన్వయపరిచి ప్రజలకు ఉపయోగపడే రోడ్డు నిర్మాణం జరిగే విధంగా సహకరించాలని ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని మండల కాంగ్రెస్ నాయకులు కోట్ల కిరణ్ గ్రామ ప్రజలు తెలిపారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



ఆమనగల్లు ఆగస్టు ఒకటి తెలంగాణ పత్రిక రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామానికి చెందిన బైరపాక ఆంజనేయులు మృతి చెందిన విషయం గ్రామ మాజీ సర్పంచ్ గౌత రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 (మూడువేల రూపాయలు) , జే. ఉదయ్ కిరణ్ 2000 మొత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గౌత రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, గోపాల్, జంగయ్య, శేఖర్, యాదయ్య, చుక్కయ్య, పెద్దయ్య, కృష్ణయ్య, చిన్న జంగయ్య, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ బోనాల పండుగ సంబరాలకు ఘన ఏర్పాట్లు.

– సాంప్రదాయపరంగా పండుగకు ఎర్నేని ఆధ్వర్యంలో ఎడ్లబండ్ల ముస్తాబు – ముఖ్యఅతిథిగా కోదాడ ఎమ్మెల్యే కు పద్మావతి రెడ్డికి ఆహ్వానం.



కోదాడ : ఆగస్టు 01 కోదాడ పట్టణంలో ఆగస్టు 3 ఆదివారం సాంప్రదాయపరంగా జరగనున్న ముత్యాలమ్మ పండుగకు మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో ముమ్మరంగా ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. అమ్మవారికి పూజలు చేసేందుకు ఎడ్ల బండ్లను ముస్తాబు చేసి సిద్ధం. ముత్యాలమ్మ పండుగకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ని ఎర్నేని శుక్రవారం కోదాడ పట్టణంలో ఆహ్వానించారు ముత్యాలమ్మ పండుగ తెలంగాణ ప్రజల సంస్కృతిలో భాగమన్నారు గ్రామ ప్రజలు మహమ్మారుల నుండి సుభిక్షంగా ఉండేందుకు పాడి పంటలు కలిగి ప్రజలు సుఖసంతోషాలతో ఉండేందుకు అనాదిగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ పండుగలో కోదాడ మండలం పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు ముందస్తుగా పట్టణ ప్రజలకు ముత్యాలమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## జమ్మికుంట ఏపీఎం గా బాధ్యతలు స్వీకరించిన బొల్లారపు కొమురయ్య..

- పూల గుచ్ఛలతో స్వాగతం పలికిన సిబ్బంది..



జమ్మికుంట/వీణవంక ప్రతినిధి, ఆగస్టు 1( తెలంగాణ పత్రిక). వీణవంక మండలంలో ఏపీఎంగా సుదీర్ఘకాలం సేవలందించిన బొల్లారపు కొమురయ్యను, తెలంగాణ ప్రభుత్వం సాధారణ బదిలీల భాగంగా జమ్మికుంట మండలానికి బదిలీ చేయగా,శుక్రవారం మండల ఏపిఎం గా పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సిసిలు, ఆఫీస్ సిబ్బంది స్వాగతం పలుకుతూ, పూల గుచ్ఛాలు అందజేస్తూ, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలోని డ్వాక్రా గ్రూపుల బలోపేతానికి, స్వయం సహాయక బృంద సభ్యులతో కలిసి,పేదల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## ప్రజల ఉద్యమానికి సిపిఎం మద్దతు

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక) భారీ వాహనాలను అనుమతించాలని కోరుతూ జన్నారం మండల ప్రజలు చేస్తున్న ఉద్యమానికి సిపిఎం తరఫున పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.ఆశయ్య అన్నారు. భారీ వాహనాల రాకపోకలకు అనుమతించాలని కోరుతూ జన్నారం సామాజికవేత్తలు, ప్రజలు చేస్తున్న దీక్షకు మద్దతుగా వారు శుక్రవారం సాయంత్రం జన్నారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రధాన రహదారిపై ఆందోళన నిర్వహించారు. అటవీ ఆంక్షలు జన్నారం మండల అభివృద్ధికి శాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంక్షలతో భారీ వాహనాలు రావడం లేదని, దీంతో ఉపాధి దొరకక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం భారీ వాహనాలను అనుమతించకుంటే సిపిఎం ప్రత్యక్ష పోరాటాలకు దిగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, మండల కార్యదర్శి కనికరపు అశోక్, అంబటి లక్ష్మణ్ దాసండ్ల రాజన్న, పలువురు సిపిఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కామరెడ్డి బిసి డిక్లరేషన్ పేరిట బీసీలను మోసం

**– కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి నిరసిస్తు బిజెపి పార్టీ ఓబీసీ మోర్చా ధర్నా**



ఊరుకొండ ఆగస్టు 01 (తెలంగాణ పత్రిక) కామరెడ్డి బిసి డిక్లరేషన్ పేరిట బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి నిరసిస్తు బిజెపి పార్టీ ఓబీసీ మోర్చా ధర్నా చేపట్టడం జరిగింది. తేది 2/8/25 శనివారం హైద్రాబాద్ ఇందిరా పార్క్ వద్ద సమయం ఉదయం 10గంటలకు, నిర్వహిస్తున్న సభకు సంబంధించిన మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నేడు రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణాయతో పాటు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ తో పాటుగా పాల్గొన్న నాగర్ కర్నూల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు నిరంజన్ గౌడ్ మీడియా సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ఓబీసీ నాయకులు కార్యకర్తలు, బిజెపి నాయకులు కార్యకర్తలు కుల సంఘ నాయకులు మేధావులు మహిళలు వేలాదిగా పాల్గొని కామారెడ్డి బిసి డిక్లరేషన్ ధర్నాను విజయ వంతం చేయాలని కోరడం జరిగింది. బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు వాగుల్దాస్ నిరంజన్ గౌడ్ ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాగర్ కర్నూలు జిల్లా నుండి కూడా బీసీ నాయకులు ప్రజలు రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ యువ నాయకులు బోల్గాం దివాకర్ గౌడ్, బీజేవైఎం తెలంగాణ యువ నాయకులు టీ అరవింద్ గౌడ్, సీనియర్ నాయకులు విక్రమాచారి తాడం చిన్న ,శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలి

**– టి ఏ డి యు రాష్ట్ర అడ్వాయిజరి బోర్డు మెంబర్ శానబోయిన రాజ్ కుమార్.**
**– ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్సై రావుల రణధీర్ రెడ్డి.**







నర్సంపేట ఆగస్టు 1 తెలంగాణ పత్రిక ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంఘా టిఏడియు ఆధ్వర్యంలో దుగ్గొండి మండలం గిర్నీబావిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా దుగ్గొండి ఎస్ ఐ రావుల రణధీర్ రెడ్డి పాలుగొని కార్మికులకు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయడం జరిగింది. 1 ఆగస్టు ప్రపంచ ఆటో డ్రైవర్ దినోత్సవ వర్ధిల్లాలి! కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ప్రతి ఆటో డ్రైవరికి 12000/-రూపాయలు తక్షణమే అమలు చేయాలి, ప్రతి కార్మికునికి లేబర్ కార్డ్ వచ్చే విధంగా కృషి చేయాలి, ప్రతి డ్రైవరికి 5లక్షల ఎక్స్ గ్రెషియా ప్రకటించాలి, 1000 కోట్ల ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ కోసం ఆటో డ్రైవర్లు అందరూ పాటు పడాలి అని పిలుపునిచ్చారు. ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన మహా లక్ష్మి పథకం వలన ఆటో డ్రైవర్ కార్మికులు రోడ్డున పడ్డాయి. తెలంగాణ రాష్ట్రంలో 6 లక్షల మంది ఆటో డ్రైవర్ల త్యాగపూరిత ఉద్యమాన్ని, 22 మంది ఆటో డ్రైవర్ల ఆత్మబలిదానాలు 6000 మంది ఆటో డ్రైవర్ల పై నమోదైన క్రిమినల్ కేసులు, 700 రోజులు బందులు సజీవంగా చరిత్రలో నిక్షిప్తం చేస్తూ వారి ఆత్మగౌరవాన్ని నిలిపేవిధంగా వారి శ్రమను,శక్తిని కొలిచేవిధంగా ఒకరోజు ఉండాలని తలచి 1 ఆగస్టు రోజున ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవంను సగౌరవంగా 2014లో వేలాది మంది ఆటో డ్రైవర్ల సమక్షంలో ప్రకటించుకొని 11 సంవత్సరాలుగా 1 ఆగస్టు రోజున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్లు ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవం ఘనంగా జరుపుకొంటున్నారు. ఈ ఒక్కరోజు, ఒక్క పూట ఆటో డ్రైవర్లు తాము అనుభవిస్తున్న బాధలను,దుఃఖాన్ని, కష్టాలను,నష్టాలను మరచి ఆనందంతో తమ భవిష్యత్తు కోసం చేయవలసిన కార్యక్రమాలకు రూపకల్పన చేసుకుని ఆచరిస్తూ తమ హక్కుల కోసం నినదిస్తున్నారు. ఎంతో త్యాగపూరిత చరిత్ర కలిగిన 1 ఆగస్టు రోజున 6 లక్షల మంది ఆటో డ్రైవర్లు పవిత్రంగా భావిస్తూ పండుగ జరుపుకుంటున్నారు. మీ ఎదుగుదల కోసం మీ తోటి ఆటో డ్రైవర్ల కోసం ఆలోచించి, ఆచరణాత్మక నిర్ణయాలు తీసుకునే రోజు మీ అస్తిత్వాన్ని ప్రపంచాన్ని చాటుకునే రోజు,గర్వంగా రొమ్ము విరిచి మేము ఆత్మగౌరవంతో జీవించే ఆటో డ్రైవర్లము అని చాటి చెప్పే రోజు,365 రోజులు ఒక్కరోజు మనం రోజు మన గురించి ఆలోచించే రోజు,మన పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించే రోజు,మన రాజ్యాంగ హక్కుల గురించి ఆలోచించే రోజు. మనం ఒక్కటిగా నింగిని తాకేలా నినదించే రోజు,మన హక్కులను ప్రస్తావించే రోజు,మన సంఘటిత శక్తిని చాటి చెప్పే రోజు. ఇంత మహోన్నతమైన రోజున విస్మరించవద్దు తెలంగాణ రాష్ట్ర సాధనతోనే ఆటో డ్రైవర్ సంక్షేమం సాధ్యమని భావించి 2000 సంవత్సరంలో ప్రముఖ గుడిమళ్ళ రవికుమార్ ఆటో డ్రైవర్ల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ స్థాపించారు. ఆనాటి తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆటో డ్రైవర్లను మమేకం చేస్తూ తెలంగాణ రాష్ట్ర బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని నినదిస్తూనే మరోవైపు ఆటో డ్రైవర్లకు 1000 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ముందుకు కదిలారు. 1 ఆగస్టు 2011 పార్లమెంటులో తెలంగాణ రాష్ట్రం బిల్ ప్రవేశపెట్టాలి. 1000 కోట్లతో ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పోచమ్మమైదాన్ నుండి హన్మకొండలోని ఏనుగుల గడ్డ వరకు వేలాది మంది ఆటో డ్రైవర్లతో మహార్యాలీ చేపట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి అయ్యాయి కానీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 6లక్షల మంది ఆటో డ్రైవర్ల చిరకాల వాంఛ 1000 కోట్ల ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ మాత్రం కలగానే మిగిలింది. ఆటో కార్మికులపై చేస్తున్న దాడులు మాములు కాదు ఆర్టీవో మొదల్కొని ఆటో ఫైనాన్స్ దాకా ఫిట్నెస్ లేదు అని అధికారులు, ఫైనాన్స్ కిస్తీలు కట్టాలి అని ఫైనాన్స్ బ్రోకర్స్ అనేక ఇబ్బందులకు గురి చేస్తూ వారు కనీసం కుటుంబం తొ మనశాంతిగా ఉండలేని పరిస్థితి ఆటో డ్రైవర్లు రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి కార్మికులది! బడా ఫైనాన్స్ ఆగడాలు, అధికారుల లాలుచు వేవహారాలకు అడ్డు కట్ట వేసి న సంఘం ఏమిటి అంటే ఒక టిఏడియు అని చెప్పవచ్చును. ఆటో డ్రైవర్లు ఆర్థికంగా స్థిరంగా ఉండాలంటే వ్యవహారికంగా దృఢంగా ఉండాలంటే, దర్జాగా జీవించాలంటే 1000 కోట్ల ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ ఒకటే మార్గం. తాడు రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు 1000 కోట్ల ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ సాధన కోసం,మహాలక్ష్మి పథకం రద్దు కోసం, ఆటో డ్రైవర్ల హక్కుల కోసం ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ ఉద్యమించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టిఏడియు మండల గౌరవ సలహాదరుడు మోడెం విద్యాసాగర్, టిఏడియు సీనియర్ నాయకులు నరసింహ, టి ఏ డి యు మండల అధ్యక్షులు బూర రామకృష్ణ గౌడ్,కార్యదర్శి దండు రాజు, అడ్డాల అధ్యక్షులు పొగాకు దేవేందర్, తెప్పే శెంకర్, గణేష్, రాజేందర్, రహీం, ప్రశాంత్, దేవేందర్, అశోక్,రాజు, నాగరాజు, రాంరాజు, సాంబయ్య, నరేష్,సాంబమూర్తి మండలములోని అన్ని అడ్డాల డ్రైవర్ కార్మికులు పాలుగోన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కళాజాత.



నల్లబెల్లి ఆగస్టు 1 తెలంగాణ పత్రిక వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, డీపీఆర్ఓ సూచనలో భాగంగా ఈరోజు మేడేపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల చేత పరిసరాల పరిశుభ్రత పై కళాజాత నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టి ఎస్ ఎస్ నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ మాట్లాడుతూ.. ఈగలు దోమలు పెరగకుండా ఇంటిముందు సైడ్ కాలువలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చిన్న దోమ కాటు వల్ల చేట్టంత మనిషి చనిపోవడం జరుగుతుంది. కాబట్టి ప్రజలు డయేరియా ఫైలేరియా చికెన్ గున్య డెంగ్యూ జ్వరాలు రాకుండా వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాల్సిందిగా, చెత్తాచెదారం ఎక్కడబడితే అక్కడ వేయకుండా చెత్తకుండీలో వేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ వర్షాకాలంలో నిల్వ ఉన్న నీటిలో ఈగలు దోమలు గుడ్లు పెట్టి మనల్ని సాయంకాలం ఇండ్లలో కుట్టడం మూలంగా ప్రజలంతా కూడా విష జ్వరాల బారిన పడి దావకానల చుట్టూ తీరడం జరుగుతుంది కాబట్టి అందరూ జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తాళ్ల సునీల్ నెల్లుట్ల సుమన్ యోచన పడిదం రాజేందర్ గాదేపాక బాబు బరిగెల రవీందర్ గ్రామస్తులు ప్రశాంత్ భాస్కర్ నవీన్ శంకర్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

# కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఏర్పాటు...



ఆమనగల్లు ఆగస్టు 1 తెలంగాణ పత్రిక నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. అధ్యక్షునిగా మహమ్మద్ దస్తగిరి, ఉపాధ్యక్షులుగా యద్మ శేషిరెడ్డి, పోలే రవి, గుండె బాలకృష్ణయ్య గౌడ్, ఆవ గణేష్,రామాంజనేయులు,కార్యనిర్వాహక అధ్యక్షులుగా అదిరాల యాదయ్య,ప్రధాన కార్యదర్శిగా తాండ్ర వెంకటయ్య, కార్యదర్శులుగా చాకలి శ్రీశైలం, తిరుపతయ్య, మేకల కురుమయ్య, మహమ్మద్ సికిందర్,చెదురుపల్లి శ్రీశైలం,కోశాధికారిగా %+%. సుధాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కొత్త్రోల్ల పరుష రాములు, టి శ్రీకాంత్ రెడ్డి ,మోటాపురం ఆంజనేయులు ,గౌడుగు శ్రీనివాసులు, నామముని శ్రీనివాసులు, గోరేటి చిన్న జంగయ్య ,ఒట్టేపు రామస్వామి ,నామని రామకృష్ణ ,తలారి నరేష్, ఏ కిరణ్ రెడ్డి, కొత్త్రోల్ల చెన్నయ్యా,మోటాపురం రవి, ఓర్సా రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య సలహాదారులుగా తలసాని లక్ష్మారెడ్డి, రామిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, నిజామోద్దీన్ , పలుస రామచంద్రయ్య గౌడ్, గౌడుగు జలాల్, మేకల పాండు , సాధు అంజారెడ్డి, పర్వత రెడ్డి,జి. రాంరెడ్డి,ఆవ రామచంద్రయ్యా, యాదయ్య గౌడ్ లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. గతంలో అధ్యక్షుడిగా పనిచేసిన తలసాని శ్రీధర్ రెడ్డికి, నూతన అధ్యక్షుడు దస్తగిర్ లకు సన్మానించారు.

# సంగారెడ్డి ముఖ్య నాయకులతో ఏఐసిసి ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సమావేశం.



సంగారెడ్డి ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం.. సంగారెడ్డి జిల్లాలో పర్యటించినటువంటి ఎసిసి ఇన్చార్జి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, సంగారెడ్డి ప్రభుత్వ అతిథి గృహంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలను సిద్ధం చేయాలని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో మరియు అన్ని మండలాల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ యొక్క ఆరు పథకాలను కాంగ్రెస్ చేస్తున్నటువంటి అభివృద్ధిని చాటి చెప్పే విధంగా ప్రచారం చేయాలని ఆమె సూచించారు. రైతు బంధు పథకం, ఉచిత బస్సు మహిళలకు, ఇందిరమ్మ ఇళ్ళను అర్హులైన ప్రతి ఒక్కరికి పంచాలని, అర్హులందరికీ రేషన్ కార్డులు, రాష్ట్రంలో 60 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఆమె తెలిపారు. ఇలాంటి పథకాలను ప్రతి గ్రామంలోనూ ప్రతి మండలంలోనూ తెలుపుతూ గ్రామస్థాయి నుండి మన కాంగ్రెస్ పార్టీ పెరగాలని రాష్ట్ర ఇన్చార్జి మంత్రి సమావేశంలో తెలిపారు. ఎలక్షన్స్ తొందరలో ఉన్నాయి కాబట్టి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పనులను గ్రామాల్లోకి తీసుకెళ్లి గ్రామ గ్రామాన కమిటీలు వేసి ప్రతి గ్రామానికి సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి అయి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటప్పుడు మన జిల్లాకు రాష్ట్ర ఇంచార్జ్ అయినటువంటి నటరాజ్ మేడం గారు రావడం గర్వంగా ఉందని, రెండు రోజులపాటు అందోల్ మండల్ లో ఆమె నడకతో పాటు సమావేశాలు నిర్వహించి అనేక పరిస్థితులను సమీక్షించి నేరుగా సంగారెడ్డిలో సమావేశం నిర్వహించి మంచి ఆలోచనలతో ముందుకు వెళ్లాలని తెలిపారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, టి జి ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మలారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పాల్గొన్నారు.

## 55వ స్నాతకోత్సవానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ముస్తాబు:ఉపకులపతి అల్దాస్ జానయ్య

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 55వ స్నాతకోత్సవాన్ని ఆగస్టు2వ తేదీ (శనివారం) నిర్వహించనున్నట్లు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య పిజెటిఏయు ఆడిటోరియంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రకటించారు. విశ్వవిద్యాలయ కులపతి,రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అధ్యక్షత వహించే ఈ స్నాతకోత్సవానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ నూతన డైరెక్టర్ జనరల్,డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ కార్యదర్శి అయిన డాక్టర్ మంగీలాల్ జాట్ ముఖ్యఅతిథిగా హాజరయి స్నాతకోత్సవం ప్రసంగం చేయనున్నారని అల్దాస్ జానయ్య వివరించారు. 2021– 22 సంవత్సరాల మధ్య విద్యనభ్యసించిన సుమారు 830 మంది విద్యార్థులకు పట్టాలు అందజేయనున్నట్లు జానయ్య తెలిపారు. ఇందులో 690 మంది యూజీ,154 మంది పీజీ,పిహెచ్ డి విద్యార్థులున్నారని పేర్కొన్నారు. సుమారు 30 మందికి బంగారు పతకాలు అందచేయనున్నట్లు తెలిపారు. ఈ స్నాతకోత్సవం విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,బంధువులకి ఒక మధుర జ్ఞాపకం అని జానయ్య అభివర్ణించారు. 1966లో వ్యవసాయ విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవం జరిగిందని దానికి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సి.సుబ్రహ్మణ్యం హాజరయ్యారని తెలిపారు. ఆనాటి నుంచి ఇందిరాగాంధీ,పివి నరసింహారావు,మన్మోహన్ సింగ్ వంటి మాజీ ప్రధానమంత్రులు,మర్రి చెన్నారెడ్డి,జలగం వెంగళరావు,డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వంటి మాజీ ముఖ్యమంత్రులు డాక్టర్ ఎమ్మెస్ స్వామినాథన్,డాక్టర్ వర్గీస్ కురియన్,అబిద్ హుస్సేన్,ఆర్ఎస్ పరోడా,మాంటెక్ సింగ్ అహ్లువాలియా,రమేష్ చంద్,ప్రస్తుత ఎస్బిఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి వంటి ఎందరో ప్రముఖులు వ్యవసాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవాలకి హాజరయ్యారని జానయ్య వివరించారు. తాను బాధ్యతలు చేపట్టే నాటికి నాలుగు స్నాతకోత్సవాలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. వాటిలో రేపొకటి నిర్వహిస్తున్నామన్నారు. రానున్న నవంబర్ లో 56,57 స్నాతకోత్సవాల్ని సంయుక్తంగా నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు జానయ్య తెలిపారు. ఆ కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను ఆహ్వానించనున్నామనీ,ఈ సందర్భంగా భారీ కిసాన్ మేళాని నిర్వహించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. నాల్గవ పెండింగ్ స్నాతకోత్సవం 2026 మార్చ్,ఏప్రియల్ లో నిర్వహిస్తామని జానయ్య తెలిపారు. 1966 నుంచి 2014 వరకు 32 వేల మంది యూజీ,15 వేలమంది పీజీ,9 వేల మంది పిహెచ్ డి వ్యవసాయం దాని అనుబంధ రంగాల కోర్సుల్లో పట్టాలు పొందారని జానయ్య తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో 7 వ్యవసాయ కళాశాలలు,1కమ్యూనిటీ సైన్స్ కళాశాల,రెండు వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలు,9పాలిటెక్నిక్ లు,15 పరిశోధన స్థానాలు ఉన్నాయన్నారు. అలాగే డాట్ సెంటర్లని కూడా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రాలుగా మార్చినట్లు జానయ్య వివరించారు. మీడియా సమావేశం అనంతరం రిజిస్ట్రార్ జిఈ.సిహెచ్ విద్యాసాగర్ తో కలిసి జానయ్య ఆడిటోరియంలో స్నాతకోత్సవ ఏర్పాట్లని పరిశీలించారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేయటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

**– ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి –**




మోతే : ఆగస్టు 01 మోతే మండల కేంద్రంలోని రైతు వేదిక లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఆహార భద్రత కార్డుల మంజూరు పత్రాలను శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. గత పాలకులు పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయకుండా ప్రజలను ఇబ్బందులు పెట్టారని, ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన మాట మేరకు రేషన్ కార్డులు ఇవ్వడమే గాక రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మన్నారు. ప్రజాపాలనలో ప్రతి గడపకు సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించి ఆర్థికంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మాజీ జెడ్పిటిసి పి పుల్లారావు, మాజీ ఎంపీపీ ముప్పాని ఆశ శ్రీకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు మైనంపాటి గురువారెడ్డి, సామ చిన్న వెంకటరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న, సోషల్ మీడియా మండల అధ్యక్షులు అరవపల్లి గణేష్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ జిల్లా ఆపరేషన్ లో 54 మంది బాల కార్మికులకు విముక్తి

**– జిల్లా ఎస్ పీ రోహిత్ రాజు ఐపీఎస్**




కొత్తగూడెం ఆగస్టు 1(తెలంగాణ పత్రిక) బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ -11వ విడుతలో జిల్లా వ్యాప్తంగా 54 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ శుక్రవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్ -11వ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఇందులో 54 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని, ఇందులో 44 మంది మగ పిల్లలు,10 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. ఈ 53 మందిని వారి తల్లిదండ్రులకు, ఒకరిని హోమ్ కి అప్పగించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 39 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని,13 మందికి నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100, 112 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. ఆపరేషన్ ముస్కాన్ -11 లో భాగంగా బాలకార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్ పీ అభినందించారు.

# మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ

**– జిల్లా ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ**



కొత్తగూడెం ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక) సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు 2025 గోడపత్రికలను ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా జిల్లాలోని 11 ప్రాజెక్టుల పరిధిలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని పుట్టిన ప్రతి బిడ్డకు మొదటి గంటలోపు తప్పనిసరిగా తల్లిపాలు పట్టాలని, బిడ్డకు మొదటి 6 నెలల వరకు కేవలం తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారమని, దీనిని ప్రతి తల్లి పాటిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వారోత్సవాలలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల సిబ్బంది, ఆశాలు, స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోలు, డి ఆర్ డి ఏ, లైన్ డిపార్ట్మెంట్లు సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా ట్రేని కలెక్టర్ సౌరభ్ శర్మ తల్లిపాల వారోత్సవాల పోస్టర్లు ఆవిష్కరించి వారం రోజుల షెడ్యూల్ విడుదల చేసారు. ఆగస్టు 1వ తేదిన ప్రతి అంగనవాడి కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపెయిన్ నిర్వహించనున్నారు. ఇందులో తల్లులకు తల్లిపాల ప్రాధాన్యతను వివరిస్తారు, 2వ తేదీన ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతను తల్లులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తారని, 4వ తేదీన అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి, అంగనవాడి టీచర్స్, ఆశా వర్కర్లు బ్రెస్ట్ ఫీడింగ్ పై అవగాహన కల్పిస్తారని, 5వ తేదీన ఇంటింటికి వెళ్లి తల్లిపాల ప్రాధాన్యతపై ప్రచారం చేస్తారు. 6న చేతులను శుభ్రం చేసుకునే అంశంపై అవగాహన కల్పిస్తారని, 7వ తేదిన స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా, సెర్ఫ్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, బ్రెస్ట్ ఫీడింగ్ పై విస్తృత అవగాహన కల్పిస్తారని, ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయలక్ష్మి, సిడిపివో లక్ష్మీ ప్రసన్న, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ పి సంపత్, సూపర్వైజర్ రమా దేవి, పోషణ అభియాన్ జిల్లా ప్రాజెక్టు అసిస్టెంట్ బి రాము, బ్లాక్ కోఆర్డినేటర్ సోనీ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత ఓబీసీ 10వ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



జమ్మికుంట ఆగస్టు 01 (తెలంగాణ పత్రిక) స్థానిక ఇల్లందకుంట మండల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 07న గోవా రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల ఆరాధ్యులు బిపి మండల్ డే సందర్భంగా అఖిల భారత ఓబీసీ 10 వ మహాసభ నిర్వహించడం జరిగింది. కావున ఇల్లందకుంట మండలంలో నీ బీసీ సంక్షేమ మరియు బీసీ కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మహా సభ ను విజయ వంతం చేయాలని. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మొత్కూరి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కారింగుల రాజేందర్, ప్రధాన కార్యదర్శి జంపాల రితేష్, కోశాధికారి చింతల కౌశిక్, తోట రాజు,గుండారపు సాయి, మురహరి రాజు, సమ్మేట రామక్రిష్ణ, రౌతు రాజు, నల్లగొండ రాజు, బోయ చంద్రయ్య, మధుకర్, గోవర్ధన్, శ్రావణ్, రాజు, రవీందర్, శ్రీకాంత్, వంశీ, హరిక్రిష్ణ, రమేష్ లు పాల్గొన్నారు.

# ఇట్లాంటి పంచాయితీలు కూడా చేస్తారా సారు!

- కుటుంబ కలహాలలో చిచ్చు పెడుతున్న రాచరికం?
- ఎవరికి చెప్పుకోవాలో తెలియక తికమక పడుతున్న వైనం?
- అధికార పార్టీ నాయకుల వల్ల సంసారాలలో విభేదాలు...
- ఇటువంటి వాటిని రాజకీయం మీకే సాధ్యమా!
- పేట అధికార పార్టీ నాయకులతో రచ్చ రంబోలాలు

అశ్వారావుపేట ఆగష్టు 1(తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని అధికార పార్టీ హిందూస్థాయి నాయకులు వల్ల కుటుంబ కలహాలలో చిచ్చు పెడుతూ రాచరికం నడిపిస్తున్నారు. బాధితులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక తికమత పడుతూ అష్టకష్టాల పాలవుతున్నారు అధికార పార్టీ చిన్న పార్టీ నాయకులు వల్ల సంసారాలల్లో విభేదాలు ఏర్పడి చివరికి కుటుంబ కలహాలతో విడిపోయే ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి ఇటువంటి వాటిని కూడా రాజకీయం చేయటం నీకే సాధ్యమా! అంటూ విమర్శిస్తున్నారు అంతేకాకుండా బడ నాయకులు వెంట తిరిగే చోట మోట కార్యకర్తల పనులు వల్ల మండలంలోనే కాకుండా నియోజకవర్గం లో కూడా చెడ్డ పేరు పార్టీపై పడుతుందని భారీ స్థాయిలో విమర్శలు లేకపోలేదు ఏది ఏమైనా గత బిఆర్ఎస్ పార్టీ కంటే అధికార పార్టీ వల్ల నియోజకవర్గంలో ఉన్న మండలాల్లో సామాన్య ప్రజలు కార్యకర్తల వల్ల అనేక ఇబ్బందులకు గురికావడమే కాకుండా నష్టాలను సైతం చూస్తున్నట్లు తెలుస్తుంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని పేరాయి గూడెం పేట మాలపల్లి, దొంతుకుంట, వంటి గ్రామాలే కాకుండా ఏజెన్సీ ప్రాంతాలైన వినాయకపురం, మావుళ్ళవారిగూడెం, ఆసుపాక, బండారి గుంపు, సున్నం పట్టి, అనంతారం, కావిడిగుడ్ల, కండ్లం, రామన్నగూడెం. వంటి ప్రాంతాలలో చోట మోట నాయకులు పచ్చని సంసారాలలో సైతం చిచ్చులు పెట్టటం కుటుంబ ఆస్తుల పంపకాలలో ఒక పక్కన వారికి భుజం కాయటం వంటి పనులే కాకుండా భూతంధాలు, సెటిల్మెంట్లు. రకరకాల పంచాయితీలు తమ వద్ద జరపాలని న్యాయస్థానాన్ని సంప్రదిస్తే వేరే రకంగా ఉంటుందని బాధితులకు బెదిరింపులు సైతం చేయటం నిత్యం ఒక సాంప్రదాయంగా మారుతుంది అంతేకాకుండా ప్రజల్లో ఒక భయం ఆందోళన గురిచేసి ప్రధాన నాయకులు సపోర్టింగ్ ఉందంటూ చివరికి రక్షణ శాఖ సైతం మా కట్టడి అంటూ కల్లబొల్లి మాటలు పలికి ఆందోళన పరిస్థితిని ఏర్పాటు చేసి భారీ స్థాయిలో లబ్ధ్యం చేరుకునే విధంగా అనుకూల పరిస్థితిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇటువంటి వ్యవస్థ వల్ల అధికార పార్టీ అంటే ప్రజలకు ఒక ఆందోళన కలిగే విధంగా పరిస్థితి ఏర్పడి అసహ్యించుకునే దారికి తెస్తున్నాయని ఇటువంటి వాటిని ప్రధాన నాయకులు




పర్యవేక్షణ కొనసాగాలని ఇటువంటి విధానాన్ని చీకట్టకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో భారీ స్థాయిలో ఓటమిపాలు అయ్యే అవకాశం ఉంటుందని దీనికి ముందే విరుగుడు కనిపెట్టాలంటూ సీనియర్ నాయకులు వాదన! ఏ కాకుండా పట్టణంలోని కొందరు భూమికి సంబంధించిన కౌలు పద్ధతిలో కూడా చొరవ తీసుకొని అన్నదమ్ముల మధ్య గొడవలు పెట్టే పరిస్థితిని ఏర్పాటు చేసి ఇరు వర్గాల వద్ద నుండి లాభం పొందే విధంగా వీరు చేయటం అశ్వారావుపేట పట్టణంలో భారీ స్థాయిలో సంచలనం సృష్టిస్తుంది. అధికార పార్టీ చోటామోటా నాయకులు ఇటువంటి కార్యక్రమాలు చేయటం వల్ల ప్రధాన నాయకులకు చెడ్డ పేరు రావటం ఇప్పుడు కొత్తవి కాదని గతంలోనే అనేక సంఘటనలు జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు వెళ్లి గాంధీభవనంలోని చర్చించుకున్న సందర్భాలు ఉన్నాయంటూ సీనియర్ నాయకులు విమర్శిస్తున్నారు ఇప్పటికైనా ఇటువంటి వాటిని అరికట్టే విధంగా జిల్లా స్థాయి నాయకులు చొరవ తీసుకోవాలంటూ కాంగ్రెస్ కార్యకర్తలు కోరుకుంటున్నారు.

## గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



తెలంగాణ పత్రిక (న్యూస్) ఆగస్టు1:ఆళ్లపల్లి మండలం: మండల పరిధిలోని కార్ అడవిలో ఉన్న అడవి రామవరం గ్రామపంచాయతీలో ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి మండల ప్రాథమిక వైద్యురాలు డాక్టర్ సంఘమిత్ర మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు ఫ్లడ్ ఎఫెక్ట్ ఏరియాస్ లో ఉన్న గర్భిణీ స్త్రీలకు తగిన జాగ్రత్తలు సూచించి వారిని సురక్షితంగా మండల ఆరోగ్య కేంద్రానికి తరలించడం జరిగిందని తెలిపారు ప్రతి ఇంటిని క్షుణ్ణంగా సందర్శించి ప్రతి గర్భిణీ స్త్రీ తో నేరుగా మాట్లాడి వారి యొక్క ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని న్యూట్రిషన్ గురించి మంచి పోషకాహారాలు తీసుకోవాలని చెప్పడం జరిగిందన్నారు సీజనల్ వ్యాధుల కారణంగా ఊర్లో జ్వరాలు ఎక్కువగా ఉంటున్నాయి అని ప్రతి ఒక్కరు జ్వరం వచ్చిన వెంటనే మండల ప్రాథమిక వైద్య కేంద్రం దగ్గరకు వచ్చి రక్త పరీక్షలు చేయించుకొని వైద్యం తీసుకోవాలని తెలిపారు పరిశుభ్రత పర్సనల్ హైజిన్ గురించి ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ టి రమాదేవి, హెల్త్ అసిస్టెంట్ ఏం నరేష్,శ్రీధర్ బాబు,ఏఎన్ఎం సావిత్రి, ఎం ఎల్ హెచ్ సి రేవతి,ఆశాకార్యకర్త సమత,అడవి రామవరం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీయిజానికి పాల్పడుతున్న వ్యక్తిపై పిడి యాక్ట్ నమోదు

- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.(తెలంగాణ పత్రిక) అదిలాబాద్ జిల్లా ఆగస్టు 1
- నిందితుడు షేక్ సలీం ఏ క్రైంచి సలీం (బంగారిగూడ) అరెస్టు, చంచలగూడ జైలుకు తరలింపు.
- షేక్ సలీం ఏ క్రైంచి సలీం పై హత్య, రౌడీయిజం, కిడ్నాప్, బెదిరింపుల కేసులలో ప్రధాన నిందితుడు.
- ఆదిలాబాద్ వన్ టౌన్, రూరల్, మావల పోలీస్ స్టేషన్లో ఇతనిపై 8 కేసులు నమోదు.
- పదేపదే వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న వారిపై నిఘా ఏర్పాటు, పిడి యాక్ట్ నమోదు.
- గంజాయి తరలిస్తూ, వ్యాపారం చేస్తూ ఉన్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక.




రౌడీయిజం చేస్తూ, బెదిరింపులకు పాల్పడుతూ, మారనాయుధాలతో పబ్లిక్ స్థలాలలో విన్యాసాలు చేస్తూ, తీసిన వీడియోలను సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న షేక్ సలీం (30) ఏ క్రైంచి సలీం పై పిడి యాక్ట్ నమోదు చేసి అరెస్టు చేసి చంచల్ గూడా జైలుకు తరలించడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలియ చేశారు. నిందితునిపై ఇదివరకే ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో పోలీస్ స్టేషన్లో 8 కేసులలో ప్రధాన నిందితుడుగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యంగా ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో హత్య కేసు, రూరల్ పోలీస్ స్టేషన్ నందు(6 కేసులు) మారణాయుధాలతో విన్యాసాలు చేస్తు ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్న కేసు, ఆటో డ్రైవర్ ని కిడ్నాప్ చేసి రూమ్ లో బంధించి బాధితుని బట్టలు విప్పదీసి, మూకుమ్మడిగా దాడి చేసి వీడియోలు తీసి విచక్షణారహితంగా కొట్టిన సందర్భంలో పలు కేసులు నమోదైన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యంగా సెటిల్మెంట్లు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ వేధించిన సందర్భాలలో ఇతనిపై కేసు నమోదు అవ్వడం జరిగిందన్నారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తప్పు చేసిన వారిపై జిల్లా పోలీసు యంత్రాంగం కఠిన చర్యలతో పీడీ యాక్ట్ సైతం నమోదు చేయడానికి వెనకాడ బోధని తెలిపారు. అదేవిధంగా వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే వారిపై, రౌడీయిజం చేసే వారిపై గంజాయి స్మగ్లర్లు, అమ్మేవారిపై తగు చర్యలను తీసుకుంటుందని తెలిపారు. నిందితుడు షేక్ సలీం ఏ క్రైంచి సలీం 2019 సంవత్సరంలో హత్య కేసు 2025 సంవత్సరం రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఆమ్స్ యాక్ట్ కేసులు, రౌడీయిజం కేసు నమోదు అయినాయని తెలిపారు. ప్రవర్తన మార్చుకొని రౌడీలు, వ్యవస్థీకృత నేరాలు చేసే వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసి పరిశీలించడం జరుగుతుందని అదేవిధంగా నేరాలకు పాల్పడుతున్న వారిపై పిడి యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ అరెస్టు లో ఆదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిదర్,రూరల్ ఎస్ఐ విష్ణు వర్ధన్ పాల్గొన్నారు.

## ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన హుస్నాబాద్ ఎ ఎస్ ఐ మణెమ్మ



తెలంగాణ పత్రిక..01 హుస్నాబాద్ హుస్నాబాద్ జిల్లా పరిషత్ హై స్కూల్ బాయ్స్ విద్యార్థులకు, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన హుస్నాబాద్ ఎఎస్ఐ మణెమ్మ, హుస్నాబాద్ షీటీమ్ బృందం క్రమశిక్షణ జీవితంపై ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలి అన్ని సమస్యలకు పరిష్కారం విద్యనే,చదువు సంస్కారం ఉంటే ఎక్కడైనా బతకవచ్చు సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే అంత మంచిది చెడు అలవాట్లకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి విద్యార్థి దిశలో 16 నుండి 25 సంవత్సరాల వరకు కష్టపడి ఇష్టపడి చదివితే భవిష్యత్తు బాగుంటుంది. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు ఎఎస్ఐ మణెమ్మ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మికుల పనిచేసే చోట వేధింపులు, గుడ్ టచ్ బాడ్ టచ్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాలు సైబర్ బెదిరింపులు, మైనర్ డ్రైవింగ్, అపరిచిత వ్యక్తుల పట్ల ఉండవలసిన జాగ్రత్త చర్యలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన మీ చుట్టుపక్క ఏరియాలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ వాసుదేవరెడ్డి, మరియు ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ‘ వేడుకగా ఎమ్మెల్యే పుట్టినరోజు...

- రక్తదాన శిబిరంలో పాల్గొన్న కార్యకర్తలు!



ఎల్లారెడ్డి, ఆగస్టు1(తెలంగాణ పత్రిక): ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ రావు జన్మదినం ఆత్మీయులు,పార్టీ అభిమానుల సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.సదాశివనగర్ మండలంలో వానవి కన్యక పరమేశ్వరి కళ్యాణమండపంలో రక్తదాన శిబిరం నిర్వహించి రక్తదానం చేశారు.అభిమానులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి వారి సమక్షంలో కేక్ కట్ చేశారు.కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అభిమానులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ.. ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు.తన పుట్టిన రోజున అన్నదానం,వైద్య శిబిరాలు,పండ్లు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులకు కృతజతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సంగారెడ్డి,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు లింగాగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్యనాయక్,సీడీసీ చైర్మన్ ఇర్షాద్,జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు భాగయ్య,సొసైటీ చైర్మన్ గంగాధర్,సదాశివారెడ్డి,ఏఐబిఎస్ జిల్లా అధ్యక్షుడు సురేందర్ రాథోడ్,మాజీ వైస్ ఎంపీపీలు శ్రీనివాస్ రెడ్డి,రూపేందర్ రెడ్డి,మాజీ ఏఎంసి వైస్ చైర్మెన్ రాజేందర్,ఎల్లారెడ్డి యూత్ మాజీ అధ్యక్షులు సంపత్ గౌడ్,మండల అధ్యక్షుడు అన్వేష్ గౌడ్,నాయకులు మహేందర్ రెడ్డి,భూంరెడ్డి,దేవేందర్,సాధక్ అలీ,సాగర్,శ్రీనివాస్ గౌడ్,రమేష్ నాయక్, చిన్నన్న,పొన్న సాయిలు,వివిధ గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలపై ఐక్య పోరాటాలు చేయాలి




మంగపేట,ఆగస్టు 01(తెలంగాణ పత్రిక) అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్య పోరాటాలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే సమ్మక్క పిలుపునిచ్చారు. రాజుపేటలో రామచంద్రను పేట మల్లూరు సర్కిల్ కు చెందిన 100 మంది అంగన్వాడి టీచర్లు ఆయాలు సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి కే సమ్మక్క సమక్షంలో సీఐటీయూలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కావాలంటే ఐక్య పోరాటాలే శరణ్యమని వారు అన్నారు. గతంలో అంగన్వాడీలు సిఐటియు నాయకత్వంలో అనేక పోరాటాలు చేసిన ఫలితంగా ఇప్పుడున్న కొన్ని సౌకర్యాలు సాధించడం జరిగిందని అన్నారు. పీఎం శ్రీ పేరుతో ప్రభుత్వ పాఠశాలలలో ప్రీ స్కూల్ ప్రారంభిస్తున్నామని ప్రభుత్వం చెప్పిందని అంగన్వాడి సెంటర్లలో ప్రీస్కూల్ దీనివల్ల ప్రశ్నార్థకం అవుతుందని అన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు సరిత, భాగ్యలక్ష్మి , లక్ష్మీనరసింహ, మల్లికార్జున, ప్రభావతి, రమ, వెంకట నరసమ్మ, తార, వాణిశ్రీ, నాగలక్ష్మి, వెంకాయమ్మ, ఆదిలక్ష్మి ,వజ్ర ,శశి, విజయలక్ష్మి భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్ సాధన కోసం 72 గంటల నిరాహార దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

- తెలంగాణ జాగృతి భద్రాద్రి జిల్లా ఇంచార్జ్ వీరన్న, తెలంగాణ రాష్ట్ర యూపీఎఫ్ కోఆర్డినేటర్ మంజుల




భద్రాచలం ఆగస్టు 01 (తెలంగాణ పత్రిక) హైదరాబాద్ ఇందిరా పార్క్ లో ఆగస్టు 4 ,5 ,6 తేదీలో బీసీ బిల్ సాధన కోసం తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జరగనున్న 72 గంటల నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం డివిజన్ ఆంధ్రలో కలిసిన 5 గ్రామ పంచాయతీలు గుండాల, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం, కన్నాయిగూడెం, ఎటపాక ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఒంటరి పోరాటం చేస్తున్నారని అన్నారు. ఇందులో ముస్లిం సోదరులకు ఎంత రిజర్వేషన్ ఇస్తున్నారని రేవంత్ రెడ్డి తెలపాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇద్దరు ఒకటేనని, ఇద్దరు కలిసి నాటకాలు ఆడుతున్నారని రేవంత్ రెడ్డికి తెలంగాణ పై ఎటువంటి చిత్తశుద్ధి ఉన్నా బిసి సంక్షేమ సాధన కోసం రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని, ఆగస్టు 4 ,5, 6 తేదీలలో హైదరాబాదులో ఇందిరా పార్క్ లో జరుగుతుందని, 72 గంటల నిరాహార దీక్షను ముంపూ ప్రాంతప్రజలు భద్రాచలం నియోజకవర్గం ప్రజలు కూడా విజయవంతం చేయాలన్నారు. ఆంధ్రాలో కలిసి నటువంటి రాముల వారి భూములు కూడా తిరిగి తెలంగాణలోకి రావాలి అంటే 5 గ్రామ పంచాయతీలు తిరిగి తెలంగాణలోకి రావాలని వారు అన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

- ఎస్సై సునీల్.



పోతంగల్ తెలంగాణ పత్రిక ఆగస్టు1. పోతంగల్ మండలంలోని కోడిచర్ల గ్రామంలో సైబర్ నేరాలపై గ్రామ ప్రజలకు యువకులకు కోటగిరి ఎస్సై సునీల్ అవగాహన సదస్సును నిర్వహించారు. మొబైల్ లకు ఓటిపి నంబర్లు వచ్చాయని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడతారని గ్రామస్తులకు సూచించారు. సైబర్ నేరాల మోసాలను నమ్మి చారవాణిలకు వచ్చిన ఓటిపి నంబర్లు చెప్పవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి ఎస్సై సునీల్ పోలీస్ సిబ్బంది మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 126 మంది బాల కార్మికులకు విముక్తి జిల్లా ఎస్పీ




సంగారెడ్డి ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం. ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా జిల్లాలో 126 మంది బాల కార్మికుల కు విముక్తి కల్పించినట్లు శుక్రవారం సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతూస్ పంకాజ్ తెలిపారు. బాల కార్మికులను చేర్పించుకున్నటువంటి 81 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. బాల కార్మిక నిర్మూలన కోసం ప్రతి సంవత్సరం జనవరి, జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బాల కార్మికులను ఎవరైనా పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నో సంవత్సరాలుగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం పోలీసులు ఆపరేషన్ ముస్కాన్ లో పనిచేస్తున్నారు. అందులో భాగంగా జిల్లాలో ఈ సంవత్సరం 126 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించినట్లు ఆయన తెలిపారు. మరెప్పుడూ బాల కార్మికుల అభివృద్ధి కోసం పాటుపడేవారు కూడా ఉండాలని ఆయన తెలిపారు. బాల కార్మికులు ఎక్కడ పనిచేసిన పోలీసులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు.

## బీజేపీ మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి అధ్యక్షతన సంఘటన సంరచన అభియాన్ కార్యక్రమము



అక్కన్నపేట్ మండల్..01. తెలంగాణ పత్రిక. ఈరోజు అక్కన్నపేట మండల కేంద్రంలో దుర్గమ్మ గుడి మర్రిచెట్టు ఆవరణలో లో బీజేపీ మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి అధ్యక్షతన సంఘటన సంరచన అభియాన్ కార్యక్రమము నిర్వహించుకోవడం జరిగింది అక్కన్నపేట మండల అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలో ఉన్న 43 బూత్ కమిటీల కార్యవర్గ ల లిస్ట్ %డ% క్రియశిలా సభ్యత్వ జాబితా తో పాటుగా అక్కన్నపేట మండల బీజేపీ దాని అనుబంధ 7మోర్చా ల కార్యవర్గల కు ఆసక్తి గల నాయకుల పేర్లను సమావేశం లో తీసుకొని జిల్లా పార్టీ కీ పంపించడం జరిగింది, జిల్లా పార్టీ ఆమోదం తో ఈ నెల లోపు పూర్తిస్థాయి కార్యవర్గనీ ప్రకటించుకొని మండలం లో బీజేపీ పార్టీ నీ బలోపేతం చేసుకుంటూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానులు గెలుపించుకునేందుకు ప్రజా సమస్యల పై పోరాటం సాగిస్తామని ఈ సమావేశం లో నిర్ణచుకున్నాం. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జడ్పిటిసి మండల కన్వీనర్ గొల్లపల్లి వీరాచారి జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణకంటి నరేష్. మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్ .బీజేపీ నాయకులు మోహన్ . తిరుపతి నాయక్. మాజీ సర్పంచ్లు భానోత్ రవీందర్ .సందబోయిన కుమార్., మాలోత్ రాజ్ కుమార్. జంగపల్లి శ్రీనివాస్. చందుపట్ల నాగరాజు. తీగల శ్రీనివాస్ గౌడ్. ఎరుకల లింగయ్య గౌడ్ కుంట సప్నారెడ్డి. సన్ సంతోష్. మేకల బాబురావు శ్రీధర్ రెడ్డి. సమ్మిరెడ్డి . అనిల్. రైనా నాయక్. కళ్యాణ్ విష్ణు. జగదీశ్వర చారి. ప్రభాకర్ రెడ్డి. రమేష్. లక్ పతి. సంజీవరెడ్డి %ఎ%.కుమార్ స్వామి సత్యనారాయణ. దారుణ రాజు. జయంత్. నరేష్.ఆవుల కుమార్. సాయిలు. లక్ష్మారెడ్డి .రాజిరెడ్డి. పంగ శ్రీనివాస్ రెడ్డి . వంగల శ్రీనివాస్ రెడ్డి.చొక్కా రెడ్డి. జిల్లా కనకయ్య యాదగిరి చొప్పరి కుమార్.వివిధ బాధ్యత లో వున్నా బీజేపీ శ్రేణులు, 32గ్రామల నాయకులు %డ%కార్యకర్తలు పాల్గొన్నారు

## వీణవంక ఏపిఎం గా బాధ్యతలు స్వీకరించిన ఎలుక పెల్లి సుధాకర్..

- పూలగుచ్చాలతో స్వాగతం పలికిన సీసీలు..



వీణవంక ప్రతినిధి,ఆగస్టు 1(తెలంగాణ పత్రిక) వీణవంక మండలం నూతన ఏపీఎం గా ఎల్కపల్లి సుధాకర్ శుక్రవారం పదవి భాధ్యతలు స్వీకరించారు.సాధారణ బదిలీ భాగంగా వీణవంక ఏపీఎం కొమురయ్య జమ్మికుంట ఏపీఎం గా బదిలీ కాగా, శంకరపట్నం ఏపీఎం గా పనిచేస్తున్నా ఎల్కపల్లి సుధాకర్ ను వీణవంక ఏపీఎం గా బదిలీ అయ్యారు. వీణవంక మండలంకు విచ్చేయగా, సీసీలు, ఆఫీస్ సిబ్బంది, పూలగుచ్చాలు అందజేస్తూ,శాలువ కప్పి ఘనంగా స్వాగతం పలికారు.

# రైతులు తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**- ఏఓ నెడునూరి చేరాలు**

మంగపేట,ఆగస్టు 01(తెలంగాణ పత్రిక) మండలంలో డిజిటల్ పట్టా పాస్ బుక్ కలిగిన ప్రతీ రైతు కూడా ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పకుండా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నెడునూరి చేరాలు తెలిపారు.ఫార్మా రిజిస్ట్రేషన్ చేసే విధానాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు.రైతులు తమ ఆధార్ కార్డు,ఆధార్ కార్డు అనుసంధానించబడిన ఫోన్ తో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద ఫార్మర్ రిజిస్టర్ నమోదు చేసుకోవాలని తెలిపారు.ఆధార్ తో దేశంలోని ప్రతీ పౌరునికి గుర్తింపు ఇచ్చినట్టుగానే ప్రతీ రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య(యూనిక్ కోడ్)ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందన్నారు.వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు.భూమి ఉన్న ప్రతీ రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ చేయనున్నట్లు పేర్కొన్నారు.పీఎం కిసాన్ లబ్దిదారులకు తదుపరి విడత లబ్ధి పొందేందుకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈవో లు గాయత్రీ ఆక మహేష్ కుంట మౌనిక చిలకమర్రి భావన రైతులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు సౌకర్యంతో రోడ్డున పడుతున్న ఆటో కార్మికుల కుటుంబాలు

**- ఆటో యూనియన్ జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి గుడికాడి మహేష్**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 01 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జిల్లా ఆటో యూనియన్ జేఏసీ ప్రధాన కార్యదర్శి గుడికాడి మహేష్ శుక్రవారం రోజున పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆటో కార్మికులకు 12 వేల రూపాయలు అందిస్తామని చెప్పి మోడి చేయి చూపించిందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి కనీసం 12 రూపాయలు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని వారిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఆర్టీసీ ఉచిత బస్ సౌకర్యం వల్ల రాష్ట్రంలోని ఎనిమిది లక్షల మంది ఆటో కార్మికులకు ఆర్థికంగా నష్టం జరుగుతుందన్నారు. మహాలక్ష్మి పథకం ప్రారంభం నుండి నేటి వరకు దాదాపుగా 50 మంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. కనీసం రాష్ట్ర ప్రభుత్వం కానీ, స్థానిక ఎమ్మెల్యేలు కానీ ఏ ఒక్కరు కూడా ఆటో కార్మికులను పరామర్శించకపోవడం బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఆటో కార్మికులకి సంవత్సరానికి రూ.12 వేల రూపాయల ఆర్థిక సహాయం కాకుండా రూ.15 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించడంతో పాటు ఆటో కార్మికుల సంక్షేమానికి ఆటో సంక్షేమ బోర్డు గాని, ఆటో కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల లాంటి సంక్షేమ పథకంలో ఆటో కార్మికులకు 10 శాతం ఇళ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. చనిపోయిన ఆటో కార్మికులకు ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలని కోరారు

# జాతీయ రహదారిపై ఏర్పడిన గుంటలను పూడ్చాలని వినతి




భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 01 ఆగస్ట్( తెలంగాణ పత్రిక) సిపిఐ పార్టీ పట్టణ సమితిఆధ్వర్యంలో శుక్రవారం ఒకటవ తారీఖున ఎన్ హెచ్ డి ఈ కార్యాలయంనందు ధర్నా నిర్వహించి మెమోరాండం ఇచ్చిన అనంతరం సిపిఐ పార్టీ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య మాట్లాడుతూ రాంపురం నుండి పాలవంచ నాగారం వరకు జాతీయ రహదారిపై భారీ వర్షాల కారణంగా ఏర్పడిన గుంటలను తక్షణమే పూడ్చాలి అదేవిధంగా రామవరం గోధుమ వాగు బ్రిడ్జిపై పై ఏర్పడిన గుంటల వలన వర్షం నిండిపోయి టూ వీలర్ వాహనదారులు ఆటో డ్రైవర్లు పాదాచారులు అనేక ఇబ్బందులు పడుతూ అనేక యాక్సిడెంట్లు జరిగిన సందర్భంగా తక్షణమే గోధుమ పై ఉన్న గుంటలను పూడ్చాలని నేషనల్ హైవే అధికారులను డిమాండ్ చేశారు నేషనల్ హైవే అధికారులు నామ మాత్రము ఇసుక కంకర వేసి గుంటలు నింపుట వలన ప్రయోజనం లేదు శాశ్విత పరిష్కారం చూపాలి అందువలన గుంటలలో నీరు నిలుస్తున్న సందర్భంగా టు వీలర్ వాహనదారులు అదేచోట్లలో ప్రాణం పెట్టుకుని ప్రయాణించవలసిన అవసరం ఏర్పడుతుంది ఈ మధ్యకాలంలో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని అనేక ప్రమాదాల బారిన పడి కాళ్లు చేతులు విరిగి వికలాంగులుగా మారి మారటం ఇది చాలా బాధాకరమైన విషయం వెంటనే పరిగణించి గోధుమ బ్రిడ్జిపై గుంటలను మొర్రెడు బ్రిడ్జిపై ఉన్న గుంటలను తక్షణమే పూడ్చి ప్రమాదాల నుండి ప్రజలను కాపాడవలసిన అవసరం నేషనల్ అధికారులపై ఎంతైనా ఉంది జాతీయ రహదారి నిర్మాణం పనులు ఆపివేసిన కాంట్రాక్టర్ పై తగులు చర్యలు తీసుకొని రోడ్డుకి ఇరువైపులు ఉన్న డ్రైనేజీని బ్రిడ్జిపై గుంటలను తక్షణమే పూర్తి చేయవలసిందిగా నేషనల్ అధికారులని డిమాండ్ చేశా రు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మునిగడప వెంకటేశ్వర్లు నేరెళ్ల రమేష్ జిల్లా సమితి సభ్యులు భుక్య శ్రీనివాస్ వన్ టౌన్ ఏరియా సహాయ కార్యదర్శి కొల్లాపూర్ ధర్మరాజు త్రీ టౌన్ ఏరియా సహాయ కార్యదర్శులు విజయకుమార్ పోలోజు చారి కూరపాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# హత్యాయత్నం కేసులో నిందుతులకు 05 సంవత్సరాల జైలు శిక్ష వేయి రూపాయల జరిమాన




వేములవాడ,ఆగస్టు,01, తెలంగాణ పత్రిక. హత్యాయత్నం కేసులో నిందుతులకు 05 సంవత్సరాల జైలు శిక్ష,1000 రూపాయల జరిమాన విధిస్తూ అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాధవ్ శుక్రవారం రోజున తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ సి.ఐ వీరప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ. బోయినపల్లి కి చెందిన పిర్యాది అలువాల లచ్చవ్వ భర్త ముత్తయ్య కులం%ఠ% యాదవ అనునామె తేదీ 17.2.2023 రోజున వేములవాడ పోలీస్ స్టేషన్ లో చేసిన పిర్యాదు ఏమనగా పిర్యాది కొడుకు శ్రీనివాస్ కి 15 సంవత్సరాల క్రితం వివాహం జరుగగా ఇద్దరు పిల్లలు సంతానం కలుగగా పిర్యాది కోడలు కొద్దీ రోజుల క్రితం పురుగుల మందు త్రాగి చనిపోవడంతో ఆమె మరణానికి ఆమె భర్త మరియు కుటుంబ సభ్యులే కారణమని భావించిన ఆమె తండ్రి అయిన భూపతి మల్లయ్య అన్న విజయ్ గ్రామం ఆర్ అండ్ ఆర్ కాలనీ చింతల్ ఠాన తేదీ 17.2.2023 రోజున జరిగిన శ్రీనివాస్ మరియు అతని స్నేహితుడు మోహన్ లు చింతల్ఠాన గ్రామ శివారులోని తన ప్లాట్ వద్దకు వచ్చేసరికి నిందితులు ఇద్దరు కలిసి శ్రీనివాస్ ని కర్ర మరియు ఇనుప రాడుతో కొట్టగా తీవ్ర గాయాలు కాగా చికిత్స కొరకు ఆసుపత్రికి తరలించినారని తెలుపగా అప్పటి యెస్ఐ ఎండి రఫీక్ ఖాన్ ఎస్సై కేసు నమోదు చేయగా దర్యాప్తు అధికారి అయిన సి.ఐ, ఓ. వెంకటేష్ దర్యాప్తు అనంతరం కోర్టు లో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా సి ఎం ఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు, కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ సురేష్ లు కోర్టు లో సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గౌరు రాజిరెడ్డి వాదించగా కేసు పూర్వపరాలు పరిశీలించి అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ జాధవ్ నిందుతులకు 05 సంవత్సరాల జైలు శిక్ష,1000 రూపాయల జరిమాన విధించినట్లు వేములవాడ టౌన్ సి.ఐ వీర ప్రసాద్ తెలిపారు.పైకేసులో నింధితునికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారులను ఎండి రఫీక్ ఖాన్ ఎస్సై, సిఐ ఓ. వెంకటేష్, ప్రస్తుత సి.ఐ వీర ప్రసాద్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గౌరు రాజి రెడ్డి, సిఎం ఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు, సిఎంఎస్ కానిస్టేబుల్ మధుసుదన్ కోర్ట్ కానిస్టేబుల్ సురేష్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# కామారెడ్డి జిల్లాలో మహిళా బ్లూ కోల్ట్? విధులు ప్రారంభించాం

**- ఎస్పీ రాజేష్? చంద్ర**



కామారెడ్డి, ఆగస్టు 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాలో మహిళా బ్లూ కోల్ట్ విధులు ప్రారంభించినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. బ్లూ కోల్ట్ విధులను శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లూ కోల్ట్ విధులు నిర్వర్తించే మహిళా పోలీసులు స్వీయ రక్షణ పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించి వాహనాన్ని జాగ్రత్తగా నడుపుతూ నేర నియంత్రణకు, 100 కాల్స్?కు తక్షణం స్పందించాలన్నారు. మహిళా పోలీసులతో కూడిన బ్లూ కోల్ట్ విధులను కామారెడ్డి దేవునిపల్లి, భిక్కనూరు, బాన్సువాడ, ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లలో అమలు చేస్తున్నామన్నారు. వారి విధులను శుక్రవారం లాంఛనంగా ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్న తరుణంలో ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. తొలుత కామారెడ్డి జిల్లాలోని ఐదు పోలీస్ స్టేషన్లలో అమలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, ఏఎస్పీ చైతన్య రెడ్డి, కామారెడ్డి, సదాశివనగర్ ఇన్ స్పెక్టర్లు నవీన్, కృష్ణ, సంతోష్ కుమార్, రిజర్వ్ ఇన్?స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు

# మాకు రావలసిన పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని అన్నారు



అక్కంపేట మండల్..01.. తెలంగాణ పత్రిక. మంత్రిని మేము విమర్శించలేదు కాంగ్రెస్ నాయకుడే కాంగ్రెస్ పైనే బురద జల్లుతున్నాడు మైసమ్మ వాగు తాజా మాజీ సర్పంచ్ లావణ్య కుమార్ మైసమ్మ వాగు గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మేము విమర్శించామని అనడం సిగ్గు చేటు అని తాజా మాజీ సర్పంచ్ సంతబోయిన లావణ్య కుమార్ అన్నారు.పూర్తి వివరాల్లోకి వెళ్తే సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మైసమ్మ వాగు తండా గ్రామంలో వారు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము ఎన్నో అభివృద్ధి పనులు చేసి నష్టపోయి ఇల్లు లేకుండా ఉన్నామని తెలిపారు. మాకు ఇందిరమ్మ ఇల్లు కావాలని అడిగాము. అలాగే మాకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ప్రశ్నించాం. కానీ కాంగ్రెస్ పార్టీ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఎక్కడ కూడా మేము విమర్శించలేదని తెలిపారు. కావాలనే కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మాపై లేనిపోని ఆరోపణలు చేసి తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని అన్నారు. నాకు గ్రామపంచాయతీ నుంచి పది లక్షల వరకు బిల్లులు రావాలని, దానికి సంబంధించి అన్ని రకాల ప్రూఫ్స్ నా దగ్గర ఉన్నాయని, గ్రామం నడిబొడ్డున బహిరంగ చర్చకు కూడా నేను సిద్ధమని అన్నారు.

# గ్రామ పంచాయతీ నిర్మాణం స్మశాన వాటిక పక్కన నిర్మించొద్దు

**- పాత భవనం స్థలంలోనే నూతనంగా జీపి ఏర్పాటు చేయాలి**




రంగారెడ్డి జిల్లా ఆగస్టు 01(తెలంగాణ పత్రిక ):-నూతన గ్రామపంచాయతీ కార్యాలయం స్మశాన వాటిక పక్కన ఏర్పాటు చేయడం తమకు ఇష్టం లేదని ప్రస్తుతం ఉన్న గ్రామపంచాయతీ ప్రదేశంలోనే నూతన పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేయాలని చెన్నంపల్లి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసం కొంతమంది గ్రామానికి చివర్లో స్మశాన వాటిక ప్రక్కన గ్రామపంచాయతీ కార్యాలయం ఏర్పాటు కోసం ముగ్గు పోసారని పనులను నిలిపివేసి ప్రస్తుతమున్న ప్రదేశంలోనే పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యేను కోరుతున్నారు.గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కోసం గ్రామస్తుల నిర్ణయం తీసుకోకుండానే కొంతమంది ఏక అభిప్రాయంతో ఈ నిర్మాణానికి పూనుకున్నారని విమర్శించారు.ఉన్నత స్థాయి అధికారులు కల్పించుకొని తక్షణమే స్మశాన వాటిక పక్కన ఏర్పాటు చేస్తున్న భవన నిర్మాణం ఆపివేయాలని కోరుతున్నారు.లేనిపక్షంలో తామే భవన నిర్మాణ పనులు అడ్డుకుంటామని హెచ్చరించారు.

# శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు...



తెలంగాణ పత్రిక. హుస్నాబాద్ 01 సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసంలో, శ్రావణ శుక్రవారం కుంకుమ పూజా నిర్వహించారు. ఈ కుంకుమ పూజలో 63 మంది మహిళలు, 150 మంది భక్తులు పాల్గొన్నారు. ప్రధాన అర్చకులు వంశీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ పూజలో మహిళలు ఆలయ కమిటీ డైరెక్టర్లు రాగి కవిత, నార్ల విజయలక్ష్మి కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని అన్న ప్రసాదము తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ వరయోగుల మురళీధర్ స్వామి, ప్రధాన కార్యదర్శి అనంత స్వామి, కోశాధికారి శ్రీనివాస్ స్వామి, కమిటీ డైరెక్టర్లు అశోక్ కుమార్, నార్ల చంద్రశేఖర్, గౌరిశెట్టి ప్రకాష్ గందె చంద్రమౌళి ఉన్నారు.

# రాజన్న ఆలయంలోని పలు విభాగాలను పర్యవేక్షించిన ఆలయ ఈఓ



వేములవాడ ఆగస్టు 01 తెలంగాణ దినపత్రిక శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లోని ముఖ్యమైన విభాగాలైన ప్రసాదముల తయారీ విభాగము, ప్రసాద విక్రయ విభాగము, ప్రోటోకాల్ విభాగములను ఆలయ కార్యనిర్వహణాధికారి రాధా బాయి శుక్రవారం పర్యవేక్షించారు. ప్రసాదములకు వినియోగిస్తున్న సరుకుల నాణ్యత, భక్తుల సమాచార కేంద్ర విభాగంలోని రిజిస్టర్ల నిర్వహణ మరియు ప్రసాద విక్రయ విభాగంలో టికెటింగ్ సిస్టం మున్నగునవి సక్రమంగా నిర్వహణ జరగాలని ఉద్యోగులను సూచించారు. భక్తుల సమాచార కేంద్ర విభాగానికి విచ్చేయు భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలని, ప్రసాదం నాణ్యత లో ఎటువంటి సమస్య లేకుండా చూసుకోవాలని, ఉద్యోగులు అందరూ సమయ పాలన పాటించాలని సూచించారు.

# తల్లిపాల వారోత్సవాలు



శివంపేట/తెలంగాణ పత్రిక 01 ఈరోజు శివంపేట కేంద్రాలలో మొదటిరోజు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా శివంపేట్ అంగన్వాడి కేంద్రం 2 లో సూపర్వైజర్ సంతోష మాట్లాడుతూ ప్రతి గర్భిణీ కి పుట్టబోయే బిడ్డ కోసం తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలియపరచడం జరిగింది మరియు ప్రతి బిడ్డకు పుట్టగానే ముర్రుపాలు పట్టించాలని అదనపు పోతపాలు పట్టవద్దని తెలిపారు అనంతరం బాలింత గృహ సందర్శన చేసి బాలింత జాగ్రత్తలు మరియు పిల్లల సంరక్షణ ఏ విధంగా చేసుకోవాలో తెలియవ పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట పంచాయతీ కార్యదర్శి మరియు ఆశ అంగన్వాడీ టీచర్ తల్లులు పిల్లలు పాల్గొన్నారు

# బాక్సింగ్ పోటీల్లో స్వర్ణ పతాకం గెలుపొందిన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థిని

**- అభినందించిన ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి**



చుంచుపల్లి ఆగస్ట్ 1(తెలంగాణ పత్రిక) ధన్బాద్ గ్రామపంచాయతీలో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు 9వ తరగతి చదువుతున్న ఎస్ కే అరహన్ అలీ జులై నెల 30 తేదీ ప్రగతి మైదాన్, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ ఛాంపి 2025 పోటీల్లో సబ్ -జూనియర్స్ బాయ్స్ అండర్ 15 ఇయర్స్ కేటగిరీ విభాగంలో స్వర్ణం పతాకం సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్ కే అరహన్ ని అభినందించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీల్లో మరెన్నో పథకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తపరిచారు.

# పోతిరెడ్డిపల్లి లో 130 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక ను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు...



వీణవంక ప్రతినిధి, ఆగస్టు 1( తెలంగాణ పత్రిక) వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం రెవెన్యూ, పోలీస్ అధికారులు సంయుక్తంగా విచారణ జరిపి, సర్వేనెంబర్ 349 లో గల భూమిలో నిల్వ ఉన్న 130 ట్రాక్టర్ ట్రిపుల నిలువ ఉన్న మానేరు ఇసుకను రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి, కానిస్టేబుల్ వినీత్, రెవెన్యూ సిబ్బంది కలిసి సీజ్ చేసి తహసిల్దార్ కు నివేదిక పంపారు.

# సీజనల్ వ్యాధులపై గ్రామస్థులకు అవగాహన.. ఏఎన్ఎం వసంత..




బోయినపల్లి (తెలంగాణ పత్రిక,ఆగస్టు 01) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో శుక్రవారం సీజనల్ వ్యాధులపై గ్రామస్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఏఎన్ఎం వసంత తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టడానికి వ్యాధుల లక్షణాలు, వ్యాప్తి, నివారణ మార్గాల గురించి అవగాహన . వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ఆహారపు అలవాట్లు, నీటిని శుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాల పై సూచనలు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం వసంత, ఆశా వర్కర్లు అనసూయ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళలకు ఆర్థిక తో డ్పాటుకు ఏపిఎం మాధవ్ చేసి న కృషి చిరస్మరణీయం



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 01 :- ఇందిరా క్రాంతి పథం ఐకెపి బోత్ మండల ఏపిఎం మాధవ్ నిరుపేద మహిళలకు చేసిన కృషి చిరస్మరణీయమని బోథ్ మండల మహిళా సమైక్య అ ధ్యక్ష, కార్యదర్శులు వసంత, శోభ కొనియాడారు. అదిలా బాద్ జిల్లా బోథ్ మండల మ హిళా సమాఖ్యలో గత పది సంవత్సరాలుగా విధులు నిర్వ హిస్తూ పేద మహిళా సంఘాల కు విశేషంగా తోడ్పాటు అందిం చి ఆర్థికంగా బలోపేతం చేయ డంలో ఏపీఎం మాధవ్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఏపీఎంల బదిలీలో భాగంగా బోథ్ మండల మహి ళా సమైక్య కార్యాలయంలో గురువారం సాయంత్రం వీడ్కోలు సమావే శం నిర్వహించారు. ఈ సంద ర్భంగా సిబిఓ ఆడిటర్ గంగా ధర్, సీసీలు సంజీవ్, గంగాధ ర్, లక్ష్మయ్య, వివో ఏ రాజు, అకౌంటెంట్ సర్వేశ్వర్, ఆపరేట ర్ అశోక్ లు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి బోథ్ మండల మహిళా సమా ఖ్య గ్రామ సంఘాల బలోపేతం కోసం, వివో ఏలు సీసీలు సి బి ఓ కార్యాలయ సిబ్బంది సహ కారంతో ఆదిలాబాద్ జిల్లాలో నే బోథ్ మండల మహిళా స మాఖ్యను అభివృద్ధి పథంలో నడిపించినందుకు అభినందిం చారు. నిరుపేద మహిళల సం క్షేమం కోసం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని నిరుపేద మహిళలకు అందించి ఏపీఎం మాధవ్ చేసి న సేవలు చాలా గొప్పవని కొని యాడారు. పాత మండల మ హిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా మండల మ హిళా సమాఖ్య కు అధ్యక్షురా లుగా ఒక అదృష్టంగా భావిస్తు న్నామని, ఏపీఎం మాధవ్ మ హిళా సంఘాల బలపేతం కో సం చేసిన సేవలు ఎప్పటికి మ రిచిపోలేనివని అన్నారు. ఈ సందర్భంగా ఏ పీఎం మాధవ్ మాట్లాడుతూ పది సంవత్సరా లు బోథ్ మండల మహిళా స మాఖ్యలో ఏపీఎంగా గొప్ప అనుభూతిని ఇచ్చిందని, వివో ఏలు, సీసీలు, మండల సమా ఖ్య ఓబీలు, గ్రామ సంఘాల ఓబిల కార్యాలయ సిబ్బంది, బ్యాంక్ మిత్రుల సహాయ సహ కారాలతో బోథ్ సెర్ప అమలు చేస్తున్న అన్ని పథకాలను నిరు పేద మహిళలకు అందించడం లో సహాయం ఏనాటికే మర్చి పోలేనివి అని అన్నారు. అనం తరం మండల సమాఖ్య ఓబీ లు సీసీలు వివో ఏలు బ్యాంకు మిత్రాలు అందరు కలిసి ఏపిఎ మాధవ్ ను శాలువాతో సన్మా నించి జ్ఞాపికలను బహుకరించి స్వీట్ తినిపించి ప్రేమ అభిమా నాన్ని పంచుకున్నారు. ఈ కా ర్యక్రమంలో గంగాధర్, సంజీవ్, గంగాధర్, విజయలక్ష్మి, సుభ ద్ర, పోసాని, శకుంతల, మాజీ ఎమ్మెస్ అధ్యక్షురాలు ప్రేమల, సాయిబాబా వివో కార్యదర్శి ఈ సారపు జ్యోతి కార్యాలయ సిబ్బంది సర్వేశ్, అశోక్, వివో ఏలు రాజు, శ్యా మ్ రావు, బ్యాంకు మిత్రాలు విజయలక్ష్మి, జ్యోతి, ఆఫీస్ బాయ్ పోశెట్టి,మహిళా వివో ఏలు గంగామణి భాగ్యలక్ష్మి, లక్ష్మి, సవిత, నాగరాణి, సునీత, స్వామి, శ్రీనివాస్, రంజిత్, అలీ పాషా, మధుసూ దన్, మనోహర్, దత్తు, దిక్కు కాశీరాం, పలు గ్రామాల వివోఏ లు పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ లోని 800 మెగావాట్ల విద్యుత్ ను జాతికి అంకితం

- 970 కోట్ల రూ.. వ్యయంతో వైటీపీఎస్ లో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ పనులకు శంకుస్థాపన
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల ప్రజలకు సహాయ సహకారాలు అందించాలి
- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి
- పుష్పగుచ్చంతో ఉప ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం- ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్






తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 01:యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని స్టేజ్ -1 లోని 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన ఒకటవ యూనిట్ ను జాతికి అంకితం చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ,ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్క మల్లు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ డిసెంబర్ చివరి నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని అన్ని యూనిట్లను పూర్తిచేసి 2026 జనవరి నుండి పూర్తిస్థాయిలో విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్కమల్లు తెలిపారు. ఇందుకుగాను నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పని చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇదివరకే రూపొందించిన క్యాలెండర్ ను తూ.చా తప్పకుండా పాటించాలన్నారు.. శుక్రవారం ఆయన రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అట్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లతో కలిసి నల్గొండ జిల్లా, దామరచర్ల మండలం, వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన స్టేజ్ -1 లోని ఒకటవ యూనిట్ జాతికి అంకితం చేశారు. అంతేకాక 970 కోట్ల రూపాయలతో వై టి పి ఎస్ ఆవరణలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే వనమహోత్సవం కింద మొక్కలు నాటారు.అనంతరం వైటిపిఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష లో నిర్దేశించిన సమయంలో గా అన్ని యూనిట్ల ద్వారా విద్యుత్ అందించేందుకు వైటిపీఎస్ అధికారులు పనులను ప్రాధాన్యత క్రమంలో విభజించుకోవాలన్నారు .సంవత్సర కాలంలోనే స్టేజ్ వన్ లోని రెండు యూనిట్లను పూర్తి చేసి విద్యుత్ అందించడం పట్ల ఆయన వైటీపీఎస్ అధికారులు, సిబ్బందిని అభినందించారు . డిసెంబర్లో గా అన్ని యూనిట్లను పూర్తి చేసి జనవరి 1 ,2026 నుండి. పూర్తి స్థాయిలో విద్యుత్ అందించేలా సమయాన్ని, అన్ని జాగ్రత్తలు పాటిస్తూ పని చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి ప్రోటోకాల్ ను పాటించాలని ,అంతేకాక యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో అన్ని సౌకర్యాలు బాగున్నాయనే విధంగా అభివృద్ధి చేయాలని ,అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల ,ఆస్పత్రులు నిర్మించి పరిసర ప్రాంతాల ప్రజలకు మేలు జరిగేలా చూడాలని చెప్పారు. పవర్ ప్లాంట్ ఆవరణలోని డిఏవి పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల ను పవర్ ప్లాంట్ లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా పనికొచ్చే విధంగా ఆసుపత్రి నిర్మాణం, అంబులెన్స్ ఏర్పాటు చేయాలన్నారు. బొగ్గు లారీలు ,బూడిద లారీలతో రోడ్లు దెబ్బతిన్న కారణంగా సిసి రోడ్లను మంజూరు చేయడం జరిగిందని ,యుద్ధ ప్రాతిపదికన సిసి రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేయాలని, ఇందుకు సంబంధించి నష్టపరిహారం ,భూసేకరణకు సంబంధించిన పనులు సైతం వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సమయంలోనే విష్ణుపురం డబుల్ రైల్వే లైన్ మంజూరు కావడం జరిగిందని, అయితే ఇప్పటివరకు పనులు పూర్తికాలేదని,త్వరితగతిన పనులు పూర్తి చేయాలని చెప్పారు. 93 కిలోమీటర్ల డబుల్ లైన్ రైల్వే పనులకు సరైన నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి రానందున ఆలస్యం అవుతున్నట్లు తెలిపారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రహదారుల పూర్తికి 280 కోట్ల రూపాయలు మంజూరు చేయడమే కాక క్లియరెన్స్ ఇచ్చినట్లు తెలిపారు.మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసినప్పటికీ సామాజిక బాధ్యతగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ప్రాజెక్టు నుండి ఎలాంటి సహకారం అందించడం లేదని తెలిపారు.రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సిఎస్ఆర్ కింద నిధులు విడుదల చేశామని, ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత 10 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు.వై టి పి ఎస్ లోని అన్ని విభాగాలలో లాగ్ బుక్ ఆన్లైన్లో నమోదు తప్పనిసరిగా చేయాలని, ప్రతి ఉద్యోగి కార్డుతోనే యాక్సెస్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని,అన్ని యూనిట్ల లో పాటించే ప్రోటోకాల్ ను పై చార్ట్ లు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు ప్రోటోకాల్ అప్డేట్ చేయాలని, పాఠశాల ఆస్పత్రుల ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని యూనిట్లను నిర్దేశించిన ప్రకారం డిసెంబర్లో గా పూర్తి చేసి వచ్చే సంవత్సరం జనవరి ,ఫిబ్రవరి నాటికి అనుకున్న స్థాయిలో విద్యుత్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ హరీష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వైటీపీఎస్ ప్రస్తుత పరిస్థితిని వివరించారు.వైటీపీఎస్ కు సంబంధించి రెండు యూనిట్లను పూర్తి చేయడం జరిగిందని, స్టేజి -2లో ఉన్న మూడు యూనిట్లు ఇదివరకే నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పూర్తి చేయడం జరుగుతుందని, కంట్రోల్ యూనిట్లు, రైల్వే లైన్, ఇతర పనులపై ఆయన వివరాలు తెలియజేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వై టి పి ఎస్ లోని యూనిట్ వన్ ద్వారా 800 మెగావాట్ల విద్యుత్తు అందించే యూనిట్ ను జాతికి అంకితం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జనవరి 21 2025 న రెండవ యూనిట్ ను జాతికి అంకితం చేశామని, స్టేజ్ వన్ లోని అన్ని యూనిట్లు పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేస్తుండగా ,స్టేజి- 2 కు సంబంధించిన యూనిట్లలో టార్గెట్ ఏర్పాటు చేసుకొని, డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు జనవరి 26 నుండి పూర్తిగా అంకితం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.గత ప్రభుత్వం రెండు సంవత్సరాలు వైటిపిఎస్ కు సంబంధించిన పర్యావరణ అనుమతులను క్లియరెన్స్ తీసుకురాక పోవడం వల్ల రెండు సంవత్సరాలు ప్రాజెక్టు పనులు ఆలస్యం అయ్యాయని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక సమయాన్ని నిర్దేశించుకొని అనుకున్న కార్యాచరణ ప్రకారం సంవత్సరం, నెల, వారానికి చేయాల్సిన పనులపై క్యాలెండర్ ప్రకారం ముందుకు వెళ్లి సంవత్సర కాలంలోని రెండు యూనిట్లు పూర్తి చేయడమే కాక, ఈ డిసెంబర్ నాటికి తక్కిన యూనిట్లు పూర్తి చేసేందుకు ముందుకు వెళుతున్నట్లు తెలిపారు .విద్యుత్ యూనిట్ పనులు ఆలస్యం కావడం వల్ల ప్రజలపై పడే భారాన్ని తగ్గించాలని క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. విద్యుత్ ఉత్పదనతో పాటు, వైటిపిఎస్ లో అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని,అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల ఏర్పాటు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రి, అంబులెన్స్ సేవలు ఏర్పాటు చేస్తున్నామని, సిబ్బందికి క్వార్టర్స్ కట్టిస్తున్నామని,ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. రహదారులు దెబ్బ తినకుండా సిసి రోడ్డు పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. భూములు కోల్పోయిన వారికి గత ప్రభుత్వం పరిహారాన్ని గాలికి వదిలేస్తే తాము ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి ఉద్యోగాలు, పునరావాస కల్పన చేస్తున్నమని, పులిచింతల కింద చిట్యాల మండలంలో నష్టపోయిన రైతులకు కూడా ఉద్యోగాలు ,పరిహారం అందజేస్తున్నట్లు వెల్లడించారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ ,నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, హైడల్ డైరెక్టర్ బాలరాజు, కోల్ డైరెక్టర్ నాగయ్య, థర్మల్ డైరెక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి ,జెన్కో సివిల్ డైరెక్టర్ అజయ్, జెన్కో హెచ్ఆర్ డైరెక్టర్ వి. కుమార్ రాజు తోపాటు, వైటీపీఎస్ పర్యవేక్షక ఇంజనీర్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ వికలాంగుల మహా గర్జన

- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు ఒకటి 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, పెద్ద గూడూరు మండలం కేంద్రంలో, వీ హెచ్ పి ఎస్. మండల అధ్యక్షుడు గుర్రం ప్రభాకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ, విహెచ్ పి ఎస్. జిల్లా అధ్యక్షులు ఎండి. పాషా లు పాల్గొని మాట్లాడుతూ.. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు, ఆగస్టు 13న చలో హైదరాబాదు వికలాంగుల మహా గర్జనను విజయవంతం చేయడానికి, గూడూరు మండలం కేంద్రంలో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేయూత పెన్షన్ దారులు మహా గర్జన కు మండలంలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని, సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల ముందే వికలాంగులకు 6000, వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ దారులు అందరికీ 4000 పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఒకవేళ పెన్షన్లు పెంచకుంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓటమి పాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్. రాష్ట్ర సీనియర్ నాయకులు పాశం సాంబయ్య, వి హెచ్ పి ఎస్. రాష్ట్ర ఉపాధ్యక్షుడు చలగోల వెంకన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగే శ్రీరాములు, జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మొలుగురి కుమార్, ఎడ్ల అశోక్ రెడ్డి, అడ్డూరి వెంకన్న, బొల్లం లక్ష్మణ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బాల భవతి కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు.

ఇల్లంతకుంట ఆగస్టు 1 తెలంగాణ పత్రిక కలెక్టర్ ఆదేశాల మేరకు "బాల భవతి" కార్యక్రమం లో భాగంగా ఇల్లంతకుంట మండలం లోని గురుకుల పాఠశాల, కే జి బి స్కూల్ రహీంఖాన్ పేట గ్రామంలోని మోడల్ స్కూల్ లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత పర్యవేక్షణ లో రెసిడెన్షియల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. విద్యార్థులకు పరిశుభ్రత,ఆహారపు అలవాట్లు, వర్షా కాలంలోప్రభలే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఆయా రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్, సిబ్బంది మరియు మండల వైద్యాధికారులు డాక్టర్ జీవన జ్యోతి, డాక్టర్ ప్రేమ్, హెచ్ ఎల్ హెచ్ పి లు సంధ్య, ప్రత్యూష, నవనీత మరియు సూపర్వైజర్లు తారా భాయ్,జవహర్, శోభా రాణి తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి:మల్లు నాగార్జునరెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి



మఠంపల్లి, ఆగస్టు 1(తెలంగాణ పత్రిక) జిల్లాలో గిరిజన,ఇతర పేద రైతులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తరతరాలుగా గుట్టలనుచెట్లను బాగు చేసుకొని పంటలు పండించుకుంటున్న పోడు భూములకు ప్రభుత్వాలు పట్టాలిస్తామని ఎప్పటికప్పుడు చెప్తూనే కాలయాపన చేస్తున్నారని, వెంటనే పట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లాలో వేలాది ఎకరాల భూముల్లో పేదలు సాగు చేసుకుంటున్నారన్నారు. మండలంలో వందలాది మంది గిరిజనులు ఎకరం,రెండెకరాలు సాగు చేసుకుంటున్నారని,అందరికీ పట్టాలిస్తామని కొందరికే పట్టాలి ఇవ్వడం సరైన కాదన్నారు. వానకాల సీజన్ ప్రారంభమైందని ముమ్మరంగా నాట్లు వేస్తున్నారని, రైతులకు సరిపడా అదుగు ముందు,యూరియా అందుబాటులో ఉంచాలన్నారు. యూరియా కృత్రిమ కొరత కల్పిస్తే రైతాంగనుండి వ్యతిరేకత తప్పదన్నారు.వేసంగిలో ఐకెపి కేంద్రాలకు వేసిన ధాన్యానికి బోనస్ పూర్తిగా అందించాలన్నారు.ఇంకా కొందరికి రుణమాఫీ,రైతుబంధు అందలేదని వారందరికీ సాంకేతిక కారణాలను తొలగించి అమలు చేయాలన్నారు.ఈసమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు,పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం,మండల కార్యదర్శిలు మాలోత్ బాలు నాయక్, పోసనబోయిన హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శీను,రైతు సంఘం జిల్లా నాయకులు రేపాకల మురళి,శీలం వెంకన్న,మండల కమిటీ సభ్యులు తిరుపయ్య,భద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ లను ట్రాక్టర్ డ్రైవర్ గా పెట్టుకోకూడదు

- ప్రతి డ్రైవర్ కి లైసెన్స్ తప్పనిసరి
- ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్ గణేష్




ముస్తాబాద్ ఆగష్టు 01(తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై గణేష్ శుక్రవారం రోజున ముస్తాబాద్ మండల ట్రాక్టర్ డ్రైవర్లు,ఓనర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రాక్టర్ డ్రైవర్ లు,ఓనర్లు పాటించవలసిన నియమ నిబంధనలు తెలిపారు.ప్రతి ట్రాక్టర్ కి నంబర్ ప్లేట్,ఇన్సూరెన్స్,ఆర్ సి తప్పకుండ ఉండాలని మైనర్లను డ్రైవర్ లుగా పెట్టకూడదని ప్రతి డ్రైవర్ తప్పకుండ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు.అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక,మట్టిని తరలిస్తే చట్ట ప్రకారం కేసులు చేస్తామని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తెలియజేశారు. ఈ సమావేశంలో ముస్తాబాద్ మండల ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహాలక్ష్మి పథకం వల్ల ఆటో కార్మికులకు తీరని కష్టాలు

- ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రమేష్



దమ్మపేట ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట పట్టణంలోని శుక్రవారం ఆటో అడ్డా కార్మికుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆటో కార్మికులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడం వల్ల ఆటో కార్మికులకు జీవన ఉపాధి దెబ్బతిన్నదని, తక్షణమే ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ 12,000 లు ఇస్తామని హామీ ఇచ్చి నేరవేర్చలేదని, తక్షణమే ఆటో కార్మికులకు ప్రభుత్వ హామీని అమలు చేయాలని కోరారు. ఆటో కార్మికులకు పట్టణాలలో ఆటో స్టాండ్ కొరకు స్థలం కేటాయించి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఆటో విడివిభాగాలపైన పన్ను శాతం తగ్గించి ఆటో కార్మికులు ఆదుకోవాలని ఆయన కోరారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డుఏర్పాటు చేసి సంక్షేమ పథకాల అమలు చేయాలని ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో సంకు రమేష్, హరిప్రసాద్, ఎస్ కె మౌలాలి, గట్ల కుమారస్వామి, ముత్తిని రామకృష్ణ, పందూరి ప్రసాద్, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్ రికార్డ్ స్థాయిలో బాల కార్మికులకు విముక్తి

- జూలై లో 90 కేసులలో 106 మంది బాల కార్మికుల రెస్క్యూ..కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగింత
- బాల కార్మికులకు చేత పనులు చేయించుకుంటే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఆగస్టు 01: పలకా బలపం పట్టి బడిబాట పట్టాల్సిన బాలలను వెట్టిచాకిరీతోనే బంధీ అయిపోతున్న పసిబాల్యాన్ని తమ చేతులతో ఒడిసి పట్టుకుని వారిని విముక్తుల్ని చేసింది నల్లగొండ జిల్లా పోలీసు.ఒక్కరు కాదు.. ఇద్దరు కాదు.. ఏంకంగా 106 మంది పసిపిల్లల భవితవ్యం అంధకారంలో మునిగిపోకుండా కాపాడింది. కేంద్ర హోంశాఖ ఆదేశాల ప్రకారం రాష్ట్ర పోలీస్ శాఖ నేతృత్వంలో ప్రతీ ఆరు నెలలకొసారి ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ పేరుతో బాలకార్మికులు, వ్యభిచార కూపంలో చిక్కుకుపోయిన మైనర్లను, వీధిబాలలను, ఇటుకబట్టీలో నిర్బంధ కార్మికులుగా ఉన్నవారిని, ముష్టి మాఫియా చేతుల్లో బందీలుగా ఉన్నవారిని,ఇండస్ట్రియల్ కంపెనీల్లో పని చేసే వారిని కాపాడేందుకు ఈ కార్యక్రమాలను చేపడుతున్న సంగతి అందరికీ తెలిసిందే.నల్లగొండ జిల్లా పరిధిలోని మూడు సబ్ డివిజన్లలో ఎస్పీ నేతృత్వంలో పోలీస్ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంటు అధికారుల సమన్వయంతో టీమ్ లుగా ఏర్పడి ఒక్క జూలై నెలలోనే 90 కేసుల్లో 106 మంది పిల్లలను రెస్క్యూ చేయడం వీరిలో 94 మంది బాలలు 12 మంది బాలికలు వీరంతా ఎక్కువగా ఇతర రాష్ట్రాలు బీహార్, చత్తీస్గఢ్, ఒరిస్సా, యూపీ, ఆంధ్రప్రదేశ్ కి చెందిన వారు కావడం గమనార్హం.బాల కార్మికులకు చేత పనులు చేయించుకుంటే కఠిన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ జిల్లాలో బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని అన్నారు.బాల కార్మికులకు చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.వీధి బాలలను, బాల కార్మికులను చూసినప్పుడు, డయల్- 100 లేదా 1098 లేదా స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

## శ్రావణ మాస ప్రవచనాలు ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో





జహీరాబాద్ తెలంగాణ పత్రిక ఆగస్టు 01 జహీరాబాద్ శ్రావణ మాస ప్రవచనాలు ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నెల రోజులు కర్ణాటక రాష్ట్రంలో ఉన్న బసవేశ్వరుని భక్తులు శరణుల పిలిపించి మంచి ప్రవచనాలు చెప్పే వారితో ప్రవచనాలు చెప్పించి విన్నవారికి రోజు అన్న ప్రసాదం కూడా ఏర్పాటు చేయడం గొప్ప విషయమని శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు అన్నారు పరమ పూజ శ్రీ బసవేశ్వర మాతాజీ బసవ ధామ అత్తివేరి కారవార జిల్లా కర్ణాటక రాష్ట్రం గారు మహాత్మా బసవేశ్వరులు విశ్వగురు లో కోట్ల మందిని భక్తి పరవశులుగా చేశారు రాజులు సైతం అతని మార్గాలలో నడిచారు అని చెప్పారు వందల శరణులను తయారు చేశారు 12,000 మంది వేశ్యలను భక్తి మార్గంలో నడిపి పెళ్లిళ్లు చేశారు రోజు లక్ష 96 వేల మంది కి అన్నదానం చేసేవారని బసవ కళ్యాణం కైలాసం అయిందని చెప్పారు కార్యక్రమంలో లింగాయత్ అధ్యక్షులు రాజశేఖర్ ప్రధాన కార్యదర్శి ఆర్ సుభాష్ కమిటీ సభ్యులు లింగాయతులు స్త్రీలు పురుషులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు

## హన్మాజీపేటలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందజేత




వేములవాడ రూరల్ ఆగస్టు 01తెలంగాణ దినపత్రిక తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల్లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరుపేద ప్రజలను ఎంతోగానో ఆకట్టుకుంటుంది. అయితే లబ్ధిదారులకు మంజూరైన రేషన్ కార్డులను వేములవాడ గ్రామీణ మండలం హన్మాజీపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన రేషన్ కార్డులను రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ వంశి చేతులమీదుగా అందించారు. గ్రామానికి దాదాపు 55 నూతన రేషన్ కార్డులు మంజూరు అయినట్లు రేషన్ డీలర్ సిద్ధం శెట్టి రాజ్యలక్ష్మి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ కార్డు లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బెజ్జంకి మండలంలో కలెక్టర్ పర్యటన

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 01 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో జిల్లా కలెక్టర్ కె.హైమావతి శుక్రవారం పర్యటించారు. మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్యాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉదయం 10.15 గంటల వారికైనా స్టాఫ్ నర్స్ లక్ష్మీ, అటెంటర్ తప్ప ఆసుపత్రిలో సిబ్బంది ఎవరూ లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రికి సమయానికి రాని రోజుల్లో కంప్లైంట్ రాసి డిఎం అండ్ హెచ్ ఓ కి పంపించి సమయానికి రాని వారిపై యాక్షన్ తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. మండలంలో పలు గ్రామాల్లో ఏఎన్ఎం సిబ్బంది ఫీల్డింగ్ కి వెళ్లారని తెలుపగా ఇతర అధికారులతో ఫోన్ మాట్లాడి ఎంక్వైరీ చెయ్యాలని తెలిపారు. కుక్క కాటు ఆసుపత్రికి వచ్చిన రోగితో మాట్లాడుతూ వైద్యం బాగా చేస్తున్నారా సమయానికి వస్తున్నారా అనే విషయాలను ఆరా తియ్యగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని నివారణ ఇంజక్షన్ వేయాలని నర్సుని ఆదేశించారు. అటెండర్ ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. మెరుగైన వైద్యం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రంలో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు అందించి ఎరువుల వివరాలను ఆరా తీశారు. కేంద్రంలో బోర్డుపై రోజు స్టాక్ వివరాలను నమోదు చేయాలని యజమాని మధు కి తెలిపారు. రిజిస్టర్ లు వెరిఫై చేస్తూ రైతులకు భూమి ప్రకారము ఎరువుల అందజేయాలని ఇష్టానుసారంగా ఇలా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్టాక్ రికార్డు రాయడంలో పలు సూచనలు చేశారు. గోదాంలో ఎరువులు పరిశీలించి, స్టాక్ రిజిస్టర్, సేల్స్ రిజిస్టర్ లో ఉన్న వివరాలకు మ్యాచ్ కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మసీ రిజిస్ట్రీ ఎన్ని చేశారని ఆరా తీసి పూర్తిచేయాలని ఏఈఓ కి తెలిపారు. స్టాకు గోదాం లో ఎరువులు సేల్స్ రిజిస్టర్ పూర్తి సమాచారాన్ని తీసుకురావాలని ఏడిఏ కి తెలిపారు. మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 73 శాంక్షన్ కి 59 గ్రౌండింగ్ అయ్యాయని సెక్రటరీ తెలిపారు. నిర్మాణం లో కల్లూరు మంజుల, బండి పల్లి మానేవ్వ, బండిపల్లి రాజవ్వ, బండి పల్లి లక్ష్మీ ఇండ్లను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణం పూర్తి చేస్తే అంతే వేగంగా మీ అకౌంట్ లో డబ్బులు పడతాయని తెలిపారు. బేసిపేట్ పూర్తయినా కూడా పేమెంట్ రాలేదని లబ్ధిదారులు అడగగా, సెక్రటరీ బ్యాంక్ అకౌంట్ లో సాంకేతిక ప్రాబ్లం ఉందని, దానికి ఈ కేవైసీ చేసుకుంటే త్వరగా పేమెంట్ కి ఎలాంటి ఇబ్బంది కలగదని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. అలాగే ఇందిరమ్మ నిర్మాణాల వలన నిర్మాణం సామాగ్రికి రేట్లు ఎక్కువ పెంచారని లబ్ధిదారులు తెలుపగా తాసిల్దార్, ఎంపీడీవో పలు దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించి ధరలను స్థిరీకరణ చేయాల్సిందిగా ఆదేశించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి భూభారతి అవగాహన సమస్యల ద్వారా వచ్చిన దరఖాస్తులను డిస్పోజల్ ప్రక్రియను గూర్చి ఆరా తిశారు. భూ భారతి చట్టంలోనీ మార్గదర్శకాలు ప్రకారం దరఖాస్తుల పరిష్కారం వేగంగా పూర్తి చేయాలని తహసిల్దార్ శ్రీనివాస్ ఆదేశించారు. మండలంలోని గుండారం గ్రామంలోని జిల్లా






పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శించారు. ఉదయం 11.40 గంటల వరకు కూర మరియు అన్న%శీ% వండకుండా ఆలస్యం చేస్తున్నందున వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కూరగాయలు తెస్తున్నారని సిబ్బంది లంచ్ సమయానికి పూర్తి అవుతుందని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. రోజు వారిగా ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు ప్రకారం రైస్, కూరగాయలు వివిధ సరుకులు కొలత ప్రకారం ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్నం భోజన ప్రక్రియను పరిశీలించారు. హాజరైన విద్యార్థులకు సరిపడ కూర వండట్లేదని సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు రోజు మానిటర్ చేయాలని ఆదేశించారు. మెనూ ప్రకారం తప్పనిసరిగా ఉండాలని లేనియెడల సిబ్బందిని మార్చాలని ప్రిన్సిపల్ లను ఆదేశించారు. మండలాధికారులైన తాసిల్దార్, ఏం పి డి ఓ, ఎంఈఓ, తలో కొన్ని స్కూళ్లను పర్యవేక్షణ చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్ ఐ సౌజన్య, ఎంపీవో తదితరులు ఉన్నారు.

## ఘనంగా జల ఉత్సవాలు రఘునాథపాలెం మండలం



(తెలంగాణ పత్రిక ఆగస్టు 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చొరవతో... 66 కోట్ల రూపాయలతో ప్రారంభించబడిన మంచు కొండ లిఫ్ట్ ఇరిగేషన్ పైప్ లైన్ ద్వారా రఘునాథపాలెం మండలంలోని 33 చెరువులను కృష్ణా జలాలతో నింపాలని సంకల్పంతో ఈరోజు బావోజి తండా రేగులకుంట చెరువు అలుగు పోయించుకున్న సందర్భంలో జల ఉత్సవాల్లో భాగంగా గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు తుమ్మల నాగేశ్వరరావుకి పాలాభిషేకము మరియు పుష్పాభిషేకము చేయడం జరిగినది. ఈ కార్యక్రమం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వాంకుడోత్ దీపక్ నాయక్ అధ్యక్షతన జరగగా. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు మరియు ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు రఘునాథపాలెం సొసైటీ చైర్మన్ తాత రఘురాం రెంటాల ప్రసాద్ దుంపటి నగేష్, చెరుకూరి పూర్ణచంద్రరావు ,మోతిలాల్ , బండి వెంకన్న , సుధాకర్ ,మంచుకొండ రైతు సంఘం అధ్యక్షులు బద్రు నాయక్ , మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్,రిమాండ్ కు తరలింపు




ముస్తాబాద్ ఆగష్టు 01(తెలంగాణ పత్రిక) గురువారం రోజున సాయంత్రం అవునూర్ గ్రామ శివారులో అక్రమంగా మానేరు వాగులో నుండి ఇసుకను లోడ్ చేసుకొని తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీస్ లు పట్టుకున్నారు.ట్రాక్టర్ డ్రైవర్ మామిండ్ల పర్శరాములు(38) తండ్రి నారాయణ గ్రామం: వెంకటాపూర్ మరియు ఓనర్ పాక రామస్వామి(40)తండ్రి పర్శరాములు గ్రామం:రామలక్ష్మణ పల్లి అనువారిని పట్టుకొని రిమాండ్ కి తరలించామని ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ తెలిపారు.

## ఎమ్మెల్యే ఆశీర్వాదం, పరామర్శ



సత్తుపల్లి, ఆగష్టు 01 (తెలంగాణ పత్రిక) హైదరాబాద్, తెల్లాపూర్ లో శుక్రవారం జరిగిన వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి మేనల్లుడు వివాహ వేడుకలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కాసర చంద్రశేఖర్ రెడ్డి అమ్మకి ఇటీవల ఆపరేషన్ జరగగా వారిని పరామర్శించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



కల్లూరు, ఆగష్టు 01 (తెలంగాణ పత్రిక) చంద్రుపట్ల గ్రామం వద్ద ఖమ్మం నుండి దేవరపల్లి వెళ్ళే గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే రహదారి వంతెనను దాటుతున్న టవర్ లైన్ల మార్పిడి పని జరుగుతున్న సందర్భంగా అట్టి టవర్ లైన్ల పనులకు అడ్డుగా యున్న 11 కెవి లైన్ల (11 కెవి చంద్రుపట్ల ఫీడర్) కు శనివారం ఉదయం గం.07.00ని. నుండి రాత్రి గం.07.00ని.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రఘునాథగూడెం గ్రామమునకు గృహ, వ్యవసాయ విద్యుత్ పూర్తిగాను, చంద్రుపట్ల గ్రామమునకు వ్యవసాయ విద్యుత్ మాత్రము సరఫరా నిలిపివేస్తున్నట్లు వ్యవసాయ విద్యుత్ 3ఫేజు సప్లై రాత్రి గం.09.00 ని. నుండి ఇవ్వబడును. కావున అన్ని కాటగిరీ ల విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరని కల్లూరు విద్యుత్ శాఖ వారు విజ్ఞప్తి చేశారు.

## నేడు ప్రకాశం జిల్లాలో సీఎం పర్యటన

ఒంగోలు, ఆగస్టు 1 : సీఎం చంద్రబాబు శనివారం ప్రకాశం జిల్లాలో పర్యటించనున్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన అన్నదాత సుఖీభవ పథకానికి దర్శి నియోజకవర్గం తూర్పువీరాయపాలెం గ్రామం నుంచి శ్రీకారం చుట్టనున్నారు. కేంద్రం పీఎం కిసాన్ పథకం ద్వారా ఏటా ఇచ్చే రూ.6 వేలకు రాష్ట్రప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.14 వేలు కలిపి ఒక్కొక్కరికీ రూ.20 వేలు ఇవ్వాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అందులో తొలి విడత రూ.7 వేలను శనివారం రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ప్రకాశం జిల్లాలో ఈ పథకం కింద 2,68,165 మంది రైతులను అర్హులుగా గుర్తించారు.

## జర్నలిస్టు రఘు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మందక్రిష్ణ మాదిగ.



కోదాడ : ఆగస్టు 01 కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా మాజీ అధ్యక్షుడు మాదిగ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు ఇటీవలి కాలంలో మృతి చెందగా, సూర్యాపేట జిల్లా మాదిగ జర్నలిస్టులు 50,వేల రూపాయలను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా రఘు భార్య పడిశాల మౌనికాకు 50వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఎంజెఎఫ్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్ సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంద క్రిష్ణ మాదిగ మాట్లాడుతూ.. ఏ బి సి డి వర్గీకరణ కోసం పోరాడిన పడిశాల రఘు ను ఎమ్మార్పీఎస్ ఎప్పుడు గుర్తుపెట్టుకుంటుందని రఘు కుటుంబానికి ఎమ్మార్పీఎస్ అండదండలు ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. రఘు భార్య మౌనికను ఆదుకునేందుకు ప్రభుత్వంతో మాట్లాడతా అంటూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు బంక వెంకటరత్నం జిల్లా నాయకులు తోటపల్లి నాగరాజు, హుజూర్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోదాడ నియోజకవర్గ ఎం జె ఎఫ్ ఉపాధ్యక్షులు చీమ చంద్రశేఖర్, ఏపూరి సునీల్, బయ్యారపు రవీంద్ర, రాకేష్ ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జాడి మంజులను పరామర్శించిన తెలంగాణ

**- జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం**

**- ప్రభుత్వం దృష్టికి తీసుకెళతాం**

**- జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రషీద్**



కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 1 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం జిల్లా కేంద్రం లోని రైటర్ బస్తి ఏరియాలో పేద కుటుంబానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకురాలు, విద్యార్థి,మహిళా నాయకురాలు జాడి మంజుల గత కొంత కాలంగా గుండె, లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. తెలంగాణ ఉద్యమంలో పని చేసినటువంటి మహిళా నాయకురాలు అనారోగ్య పరిస్థితి చూసి చలించి పోయారు. సోషల్ మీడియా లో విషయం తెలుసుకొని , వారి స్వగృహం కు వెళ్ళి కొంత ఆర్థిక సహాయం చేసి, పూర్తి విషయాలు తెలుసుకుని ధైర్యం చెప్పి ఈ విషయాన్నీ ప్రజా ప్రభుత్వం అయినటువంటి ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి, మాట్లాడి పూర్తి సహకారం మీ కుటుంబానికి ఉంటుందని హామీ ఇచ్చారు అయితే ప్రస్తుతం మంజుల హైదరాబాద్ లోని మహావీర్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. వారి కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తామని రషీద్ అన్నారు.అలాగే తోటి ఉద్యమ మిత్రులు, శ్రేయోభిలాషులు, సామాజిక, విద్యార్థి, యువజన, మహిళ,రాజకీయ,ప్రజా సంఘాల నాయకులు మానవత్వంతో స్పందించి మహిళ ఉద్యమకారురాలు మంజులని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తమకు తోచినంత సాయం చేయాలని అన్నారు వారి వెంట ఐలయ్య,బుడగం నాగేశ్వరరావు, రేగళ్ల శ్రీనివాస్, ఎస్ డి టి ఉసేన్, తాజుద్దీన్, వీరభద్రం, పాల్గొన్నారు

## ఆగని ఇసుక దందా... అక్రమ ఇసుక దందా కు సహకరిస్తున్నదెవరు..?

**- ఉదయం 6 గంటలకు.. రైలు లాంటి వేగం.. ముందు ఎస్కార్ట్ పయనం..**

**- వందే భారత్ రైలు ను మించిన ట్రాక్టర్ల వేగం..**



వీణవంక ప్రతినిధి, ఆగస్టు 1( తెలంగాణ పత్రిక). వీణవంక మండలంలో శుక్రవారం ఉదయం 6 గంటలకు అక్రమ ఇసుక రవాణా ఇసుక ట్రాక్టర్లు రై రైయ్యిమంటూ, రైలు కంటే వేగంగా వందే భారత్ ఎక్స్ప్రెస్ ను కళ్ళ ముందే చూసినట్టుగా, ఇసుక ట్రాక్టర్ల వేగం రైతులను భయభ్రాంతులను గురిచేసింది. ఒక్క టాక్టర్ వెంబటి,మరో ట్రాక్టర్ అధిక వేగంతో దూసుకెల్లడంతో ప్రక్కన ఏం జరుగుతుందో ఆలోచించలేని పరిస్థితుల్లో ఉన్నామంటూ, రైతులు భయపడుతున్నారు . ప్రభుత్వ అధికారులు ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపి, రెడ్డిపల్లి గ్రామంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసిన నిష్ప్రయోజనంగా మారిందంటూ, అధికారుల పనితీరుపై మండల ప్రజలు పలు విమర్శలు గుప్పిస్తున్నారు. మండల కేంద్రంలో ఏకంగా ఒకేసారి ఉదయం పూట పది ట్రాక్టర్లు స్పీడును మించిన అధిక స్పీడ్ తో వెళ్తుంటే, అధికారులు ఏం చేస్తున్నారని, అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునే వారెలేరని, తూ..తూ.. మంత్రంగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారని, అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తుంది ఎవరు..?? అంటూ..సామాన్యులు సైతం అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఉదయం పూట పొలాలకు వెళ్లాలంటే ఇసుక ట్రాక్టర్లతో భయంగా ఉందంటూ, రైతు సోదరులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని, అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని, ప్రకృతి సంపదను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## గ్రంథాలయ చైర్మన్ ని సన్మానించిన కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు వేముల నరేష్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 1 తెలంగాణ పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన వీరబాబును అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు సాల్వాతో పసుపులేటి వీరబాబు సన్మానించారు, ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ.. జిల్లాకి సంబంధించిన గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు అదేవిధంగా మండల యువజన అధ్యక్షుడు వేముల నరేష్ బాబు మాట్లాడుతూ ... అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో కూడా గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రానికి గ్రంథాల ఏర్పాటు కోసం నా సహాయశక్తుల ప్రయత్నం చేస్తానని, గ్రంథాలయాలకు గతంలో చాలా ప్రాముఖ్యత ఉండేదని, భవిష్యత్తు తరాలకు గ్రంథాలయాలు ప్రత్యేక చొరవ చూపెట్టాలని, గ్రంథాలయంలో ప్రచురింప చేసే పుస్తకాల ఆచరణ తీసుకుంటే ఎంతో ఆత్మీయతతో కూడి ఉంటాయని సమన్వయపాలనతో పాటించాల్సిన విషయాలన్నీ గ్రంథాలయంలో ఏర్పర్చిన పుస్తకాల్లోనే సవ్యంగా దొరుకుతుందని తెలియజేశారు, ఇదే క్రమంలో అన్నపురెడ్డిపల్లి కేంద్రానికి గ్రంథాల ఏర్పాటును తప్పక నిర్మించే ప్రయత్నాలు చేస్తామని రాబోయే తరాలకు కనుమరుగయ్యే పరిస్థితిని ఏర్పరచకూడదని దానిపై పూర్తి బాధ్యత అనుభవజ్ఞుల మీదే ఆధారపడి ఉంటుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అహ్మద్, షేక్ ఖాదర్ బాబా, లేల భారత్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ మహాశక్తి దేవాలయం

**అమ్మవార్లకు ఓడి బియ్యం సమర్పించిన మహిళలు**

**ఘనంగా కుంకుమ పూజలు**



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఆగష్టు 1: శ్రావణ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా కరీంనగర్ పట్టణం చైతన్యపురి లోని మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. మహిళలు అశేష సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్లకు ఓడి బియ్యం సమర్పించారు. శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారాలకు ఎంతో విశిష్టత ఉ ండడంతో, ముఖ్యంగా అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో పూజించే వారంగా శ్రీ మహాశక్తి దేవాలయంలోని ఆ అమ్మవార్లను పూజించడం వల్ల ఐశ్వర్యం, సౌభాగ్యం సిద్ధిస్తాయని మహిళలు ప్రగాఢంగా విశ్వసిస్తుంటారు. దేవాలయంలోని ముగ్గురు శక్తివంతమైన అమ్మవార్లను పూజిస్తే తమ కుటుంబసభ్యులు సుఖ సంతోషాలతో ఉంటారని శ్రీ మహాశక్తి దేవాలయానికి వచ్చే భక్తుల విశ్వాసం. సాయంత్రం దేవాలయంలో సామూహిక కుంకుమ పూజలు కూడా ఘనంగా జరిగాయి. మహిళలు లక్ష్మి దేవి పూజలో పాల్గొని, వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు.

## 3వ వార్డు మాధవి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలసి సమస్యలపై కమిషనర్ కు పిర్యాదు:రాముడు యాదవ్.




రాజేంద్రనగర్ ప్రతినిధి తెలంగాణ పత్రిక ఆగస్టు 01 .బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 3వ వార్డు మాధవి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలసి కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన అసోసియేషన్ అధ్యక్షులు బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వి.రాముడు యాదవ్.ఈ సందర్భంగా రాముడు యాదవ్ మీడియాతో మాట్లాడుతూ...మాధవి నగర్ కాలనీలో సమస్యల పైన అభివృద్ధి పైన కమిషనర్ కు వినత్పత్రం సమర్పించడం జరిగిందని రాముడు యాదవ్ అన్నారు.ముఖ్యంగా రోడ్లు,డ్రైనేజీ,వీధి దీపాలు,పారిశుద్ధ్యం,వంటి సమస్యలను పరిష్కరించాలని అన్నారు.ముఖ్యంగా మాధవి నగర్ కాలనీలో రోడ్లు దెబ్బతిన్నాయని వాటర్ పైపులైన్లు కోసం గోతులు తీసి మరమ్మతులు చేయకుండా వదిలిపెడుతున్నారని,సీసీ రోడ్డు కటింగ్ చేసి పైప్ లైన్ వేస్తున్నారని నల్ల కనెక్షన్ తీసుకోవాలన్న రోడ్ కటింగ్ చేస్తున్నారని,రోడ్లు దెబ్బ తింటున్నాయని,డ్రైనేజీ లైన్ తీసుకోవాలన్నీ,రోడ్డు కటింగ్ చేస్తున్నారని,సీసీ రోడ్స్ దెబ్బతింటున్నాయని వెంటనే మున్సిపల్ డిపార్ట్మెంట్ వారు రోడ్లు మరమ్మత్తులు పూర్తి చేయాలని లేకుంటే వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని రోడ్లు అద్వానంగా తయారవుతాయని కమిషనర్ కు జరిగిందని రాముడు యాదవ్ అన్నారు.వీధి దీపాల సమస్య ఉ ందని,కొన్ని స్తంభాలకు కొత్త లైట్లు వేయాలని పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరచాలని,కమ్యూనిటీ హాల్,టాయిలెట్స్ రూములు త్వరగా పూర్తి చేయాలని,దోమల బెడద తీవ్రంగా ఉందని,దోమల నివారణకి క్రమం తప్పకుండా పిచికారి చేయాలని,మూసి పరివాహక కాలనీలలో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా బాధిస్తున్నాయని,మూసి నది తీరాన సుందరీకరణ పనులు చేపట్టాలని రాముడు యాదవ్ అన్నారు.వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రజలను అప్రమత్తం చేయాలని,పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య రక్షణ కోసం పరిసరాల శుభ్రత పాటించేలా చూడాలని కమిషనర్ కు తెలియజేయడం జరిగిందని రాముడు యాదవ్ అన్నారు.మాధవి నగర్ కాలనీలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని,మాధవి నగర్ పార్కులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,హైమాస్ట్ లైట్స్ కొన్ని వెలగడం లేదని మరమ్మతులు చేయాలని,కమిషనర్ ను కోరామని రాముడు యాదవ్ అన్నారు. కాలనీలో కొందరు మున్సిపల్ అనుమతి లేకుండా కుక్కలు పిల్లులు,పెంచుతున్నారని దుర్వాసన వెదజల్లుతుందని అటువంటి వారిపై సత్వర చర్యలు తీసుకోవాలని కమిషనర్ కలసి కోరడం జరిగిందని రాముడు యాదవ్ అన్నారు.కమిషనర్ ను కలిసిన వారిలో అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్,శివారెడ్డి,దినేష్ తదితరులు పాల్గొన్నారు.